సమావేశము - VI
వాల్యూము - VI
నెం. 4

వెల : రూ. 40-00
6 జనవరి, 2017
శుక్రవారము,
(శక సం. 1938,
పుష్యం -16)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

### విషయ సూచిక


| | | | పేజి నెం. |
|---|---|---|---|
| 1. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | ... | 1 |
| 2. | నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు వ్రాతపూర్వక సమాధానాలు (అనుబంధం - 1) | ... | 17 |
| 3. | ముఖ్యమంత్రి గారి వివరణ: "ఒంటరి స్త్రీలకు జీవనభృతి" గురించి | ... | 25 |
| 4. | సభా కార్యక్రమము: వాయిదా తీర్మానాల అనుమతి గురించి | ... | 26 |
| 5. | జీరో అవర్ | ... | 26 |
| 6. | సంతాప తీర్మానము | ... | 37 |
| 7. | లఘుచర్చ: "ఎస్.సి - ఎస్.టి. ఉప ప్రణాళిక మరియు వారి సంక్షేమం కొరకు అమలుపరచిన ఆర్థిక మద్దతు పథకాల" గురించి | ... | 37 |


*****

J. 347 (p.c.)

# తెలంగాణ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూదనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా.వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

*****

# తెలంగాణ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

( ఆరవ సమావేశము – మూడవ రోజు)

## శుక్రవారం, జనవరి 6, 2017

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

**MR.SPEAKER: -** Please resume your seats. Now Question No.158(C) Minister for Panchayat Raj.

### ఆసరా పింఛను పథకం

*ప్రశ్న నెం.135(158-సి)

శ్రీ ఆరూరి రమేష్ (వర్థన్నపేట): – పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని ఆసరా పథకం ద్వారా ఎంతమంది లబ్ధి పొందుతున్నారు;

ఆ) అందుకోసం ఎంత పరిమాణంలో నిధులను ఖర్చు చేస్తున్నారు?

**పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ జూపల్లి కృష్ణారావు):**

అ) రాష్ట్రంలో ఆసరా పథకం క్రింద మొత్తం 35,92,134 మంది లబ్ధి పొందుతున్నారు.

ఆ) ఆసరా పథకాన్ని ప్రారంభించినప్పటి నుండి మొత్తం రూ. 9651.39 కోట్లను ఖర్చు చేయడమయింది.

**శ్రీ ఆరూరి రమేష్:-** అధ్యక్షా, నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రిగారు భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆసరాలేని వృద్ధులకు ఆసరాగా, వితంతువులకు, నేతన్నలకు, గీతన్నలకు, బీడీ కార్మికులకు మరియు హెచ్.ఐ.వీ. పేషెంట్లకు, వికలాంగులకు పెద్ద ఆసరాగా నిలిచి తెలంగాణ రాష్ట్రంలో గొప్ప ముఖ్యమంత్రిగా మన ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు ప్రజల హృదయాలలో నిలిచినందుకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ, ఆసరా పెన్షన్‌లకు సంబంధించి కొన్ని ప్రజల నుంచి డిమాండ్లు కూడా ఉన్నందున వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. భారతదేశంలో ఇప్పటికీ స్త్రీలు ఒంటరిగా కొన్ని గ్రామాలలో మిగిలి ఉన్నారు. కాబట్టి అటువంటి ఒంటరి స్త్రీలను కూడా గుర్తించి పెద్ద మనసుతో గౌరవ ముఖ్యమంత్రిగారు వారికి కూడా పెన్షన్ ఇచ్చే విధంగా చూడాలని కోరుతున్నాను.

అదే విధంగా అభయహస్తం పథకం కూడా చాలా కాలం నుంచి పెండింగులో ఉన్నది. ఈ అభయహస్తం కూడా అమలులోకి వచ్చే విధంగా ముఖ్యమంత్రిగారు చర్యలు చేపట్టాలని మీద్వారా కోరుతున్నాను. అదే విధంగా పెద్దనోట్ల రద్దుతో పెన్షన్‌లలో కొంత ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. దానిని ఇప్పటివరకు ఏమైనా సర్దుబాటు చేశారా లేదా? దానివల్ల ఇబ్బంది రాకుండా చూడాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా ఆసరా పెన్షన్‌లను పోస్టాఫీసుల ద్వారా పేమెంట్లు చేయడం వలన ఒక్కొక్క పోస్టాఫీసుకు రెండు గ్రామాలు వస్తున్నాయి. ఉదాహరణకు నా నియోజకవర్గంలోనే సుజనపల్లి, మల్లారెడ్డిపల్లికి ఒకటే పోస్టాఫీసు ఉన్నందున ఆ రెండు గ్రామాలలో పెన్షన్‌లను పంచడం చాలా ఆలస్యమవుతున్నది. కాబట్టి దానికి ఆల్టర్‌నేటివ్‌గా ప్రభుత్వమేమైనా ఆలోచన చేస్తున్నదా? నగదురహిత విధానంలో భాగంగా లబ్ధిదారులకు బ్యాంకు అకౌంట్లు ఓపెన్‌చేసి, ATM కార్డులిచ్చే విధంగా ప్రభుత్వమేదైనా ఆలోచన చేస్తున్నదా?

అదే విధంగా మొన్నటికి మొన్న దండోరా, డప్పు, చెప్పు అనే కార్మికులకు కూడా పెన్షన్ అవకాశం కల్పించాలనే డిమాండ్ కూడా

కొన్ని వర్గాల వారు చేశారు. ఈ సమాజంలో 65 సంవత్సరాలు నిండిన వెనుకబడిన వారికి ఆసరా పెన్షన్ వర్తిస్తుంది. కానీ 50 సంవత్సరాలు పైబడిన దండోరా, డప్పు, చెప్పు అనే కార్మికులకు ప్రభుత్వం ఆసరా పెన్షన్ అందించే విధంగా చూడాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

అదే విధంగా పోస్టాఫీసులలో కొన్ని వేలిముద్రలు పడక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. నా నియోజకవర్గంలోని వర్ధన్నపేట్ మండలంలోని కటికాల గ్రామానికి నేను స్వయంగా వెళ్లినప్పుడు వారి బాధలు చెప్పుకున్నారు. కాబట్టి నగదురహిత పరిపాలన కోసం ATM కార్డుల ద్వారా వృద్ధులకు ఇబ్బంది కలుగకుండా పెన్షన్ అందించేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

**శ్రీ సి. వంశీచంద్ రెడ్డి (కల్వకుర్తి):-** అధ్యక్షా, ఈనెల ఆసరా పెన్షన్‌కి సంబంధించి ప్రభుత్వం రూ. 397 కోట్లు విడుదల చేయగా ఇప్పటికీ 21 లక్షా 72వేల మందికి గాను 236.81 లక్షలు డిస్‌బర్స్‌మెంట్ అయ్యాయి. అంటే ఇంకా 14 లక్షలా 24వేల మందికి సంబంధించిన రూ. 160 కోట్ల 79 లక్షలు డీమానిటైజేషన్ వల్ల వారికి ఇంకా చేరలేదు. అంటే బ్యాంకులలో జమ అయిన డబ్బులను కూడా లబ్ధిదారులు తీసుకోలేకపోతున్నారు. ప్రభుత్వం ఈ విషయం గురించి ఆలోచించి ఆసరా పెన్షన్ అందరికీ అందేవిధంగా చర్యలు చేపట్టాలి.

అలాగే మా కాంగ్రెస్ పార్టీ గతంలో కోరినప్పుడు ముఖ్యమంత్రిగారు సానుకూలంగా స్పందించి ఒంటరి మహిళలకు అంటే భర్తలు వదిలేసిన వారికి, వివాహం కాకుండా ఉన్న వారికి కూడా పెన్షన్ వచ్చే విధంగా ఆలోచన చేద్దామని ముఖ్యమంత్రి గారు ఇదే సభలో చెప్పారు. మేం మళ్లీ కూడా ప్రభుత్వాన్ని కోరేది ఒంటరి మహిళలకు కూడా ఆసరా పెన్షన్ అందించాలి.

అభయహస్తానికి సంబంధించి చాలా డిలే అవుతున్నది. మన శాసనసభలో నిధులు విడుదల చేశామనే మాట చెప్పారు. కానీ ఇప్పటివరకు వారికి డబ్బులు రాలేదు. గతంలో మాదిరిగా కాకుండా ఇప్పటి నుంచి ప్రతినెలా అభయహస్తం పథకం ఏ మాత్రం డిలే కాకుండా ప్రతినెలా అభయహస్తం లబ్దిదారులకు డబ్బులు అందేలా చర్యలు చేపట్టాలి. అలాగే అభయహస్తంలో లబ్ధిదారులుగా ఎవరైతే 65 సంవత్సరాలు దాటిన వారున్నారో వారందరూ మమ్మల్ని కోరుతున్నదేమిటంటే అభయహస్తం పథకం కింద డబ్బులు నెలనెలా ఇవ్వడం లేదు. కాబట్టి వారందరినీ అభయహస్తం నుంచి ఆసరా పెన్షన్ స్కీములోకి మార్చమని అడుగుతున్నారు. ఎందుకంటే అభయహస్తంలో అయితే రూ.500 మాత్రమే వస్తున్నాయి, అదే ఆసరా పెన్షన్‌లో అయితే రూ. 1000 వస్తాయని చెబుతున్నారు. అదే విధంగా అభయహస్తం క్రింద జి.ఓ.నెం.36 ప్రకారం వారికి ప్రతినెలా ఇచ్చే రూ. 500 పెన్షన్‌తోబాటు వాళ్లపిల్లలు చదువుకోవడానికి ఒక్కొక్కరికి రూ. 1200 స్కాలర్‌షిప్పు కూడా ఇవ్వాలి. అవి ఇస్తున్నారా? ఒకవేళ ఇస్తే ఇప్పటివరకుఎంతమందికి ఇచ్చారు? లేదంటే ఇవ్వడానికేమైనా చర్యలు తీసుకున్నారా అనేది గౌరవ మంత్రిగారు చెప్పాలని మీద్వారా కోరుతున్నాను.

**శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ (ఉప్పల్):-** అధ్యక్షా, వితంతువులను, వృద్ధులను ఆదుకోవడం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రత్యేకపథకమిది. దీనిద్వారా చాలామంది లబ్ధి పొందుతున్న విషయం కూడా మనందరం చూస్తున్నాము. అయితే కొత్త జిల్లాలు ఏర్పడిన తరువాత పెన్షన్‌లు చాలా ఆలస్యంగా అందుతున్నాయి. దానిని ఎంత తొందరగా సెటిల్‌చేసుకుంటే అంత మంచిదని నేను భావిస్తున్నాను. వీటితోబాటుగా కులవృత్తులలో కొన్ని కులాలకు సంబంధించి మాత్రమే నిధులు కేటాయిస్తున్నారు. కుమ్మరి, దర్జీ, కంసాలి, వడ్రంగి వంటి అనేక కులాల వారికి కూడా అనేక రకాల వ్యాధులు శ్వాసకోశ, ఉదర వ్యాధుల వంటి జబ్బులు వారు నివశిస్తున్న ప్రాంతాలలోని పొల్యూషన్ ఆధారంగా వృద్ధాప్యంలో వచ్చే అవకాశమున్నది. కాబట్టి 50 సంవత్సరాలు దాటిన తరువాత వారి జీవనం గడపడం కూడా చాలా కష్టమవుతుంది.

**10.10 ఉ.** దర్జీలకు, కుమ్మరి వారికి, విశ్వ బ్రాహ్మణుల్లోని 5 తెగల్లో ఉన్న వారి పరిస్థితి అలాగే ఉంది. కొన్ని చేతి వృత్తుల వారికి ఇస్తున్నందున, దానిని మనం సవరించి, ఈ కుల వృత్తులు ఆధారంగా జీవించే వారికి కూడా ఇచ్చినట్లైతే బాగుంటుందని మనవి. 75–80 సంవత్సరాల వయస్సు ఉన్న వారి జనన, మరణ ధృవీకరణ పత్రాల విషయంలో కొంత ఇబ్బందికర పరిస్థితి ఏర్పడుతోంది. ఈ విషయమై ఎమ్మార్వో స్థాయిలో గ్రామంలో పంచనామా చేసినట్లైతే బాగుంటుంది. పెన్షన్ కోసం ఏభార్య కూడా భర్త చనిపోయాడని అబద్ధం చెప్పదు. కానీ, వాస్తవంగా కొన్ని సందర్భాల్లో డెత్ సర్టిఫికేట్ తెచ్చుకోలేని పరిస్థితి ఎదురౌతోంది. అలాగే, భర్త వదిలేసిన భార్యలను, భార్య వదిలేసిన భర్తలను ఏరకంగా ఈ పథకం పరిధిలోకి తీసుకువస్తామనే అంశాన్ని ఆలోచన చేయాలని కోరుకుంటున్నాను. విస్తృత పరిధిలోకి ఈ పథకాన్ని తీసుకురావాలని మనవి చేస్తున్నాను. చేతి వృత్తుల వారికి పింఛన్‌ను ఇచ్చేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

جناب جعفر حسین (Janab Jaffar Hussain): محترم اسپیکر صاحب! آج کا آسرا پنشن کا جو question ہے، میں سب سے پہلے حکومت کو مبارکباد دیتا ہوں کہ آسرا پنشن اسکیم تو بہت اچھی ہے۔ Widows, old aged and disabled لوگوں کو 1000-1500 روپے پنشن دی جاری ہے۔ جیسا کہ جواب میں بتایا گیا ہے کہ 35 لاکھ سے زیادہ لوگوں کو اس کا فائدہ مل رہا ہے۔ یہ خوشی کی بات ہے۔ مگر سب سے بڑا جو مسئلہ آرہا ہے وہ اس میں amount میں تاخیر ہو رہی ہے۔ No doubt ابھی کچھ دن پہلے بینک میں ٹرانسفر ہوا ہے، مگر ایسے وقت میں بینک میں ٹرانسفر ہوا ہے۔۔۔ آسرا پنشن 65 سال سے زیادہ عمر کے لوگوں کے لئے ہے، بیواؤں کے لئے ہے، اور handicapped لوگوں کے لئے ہے۔ مگر unfortunately نوٹ بندی کی وجہ سے ان لوگوں کو آج بینک کی لائن میں جاکر ٹھہرنا پڑ رہا ہے۔ تو آج ہم جو آسرا پنشن دے رہے ہیں، جب تک یہ بینکس کی لائن ختم نہیں ہوتی، کوئی اور اسکیم نکال کر تحصیل کے ذریعہ اگر ہم اس کو فراہم کریں گے تو زیادہ بہتر رہے گا۔ اور آج جو fresh applications دئے جا رہے ہیں، پچھلے چار پانچ مہینے سے ہم ان applications کی بالکل انکوائری نہیں کر رہے ہیں، تاخیر ہونے کی وجہ سے اس کو pending ڈال کر رکھ دے رہے ہیں۔ ایک سب سے بڑا اہم مسئلہ یہ ہے کہ 58 years میں ایک ملازم retired ہو جاتا کیونکہ اس کی عمر ہو جاتی ہے۔ ہم آسرا پنشن 65 سال کی عمر کے بعد دے رہے ہیں۔ تو میں سمجھتا ہوں کہ اگر آپ اس کی age limit 60 years کر دیں گے تو اس سے کافی لوگوں کو فائدہ ہوگا اور حکومت کی بھی نیک نامی ہوگی۔ اور Death Certificate کے بارے میں میں کہوں گا کہ کئی لوگ orthodox families کے رہتے ہیں۔ ان کو پورے طور پر معلوم نہیں ہے۔ شمشان میں جلا دئے ہیں یا قبرستان میں دفن کر دئے ہیں تو ان پرانے بوڑھے لوگوں کے پاس proper Death Certificates نہیں ہیں۔ ان کے لئے بھی اگر حکومت کوئی سہولت دے اور proper verification کرے اور ان کا affidavit لے کر ان کے پڑوسیوں سے معلوم کرے اور ان کو بھی پنشن دے تو بہت اچھا رہے گا۔ مجھے یہ موقع دئے جانے پر میں آپ کا شکریہ ادا کرتا ہوں صاحب۔

**శ్రీమతి బి.శోభ (చొప్పదండి): -** అధ్యక్షా, ఆసరా పెన్షన్స్ అందిస్తూ ముఖ్యమంత్రి గారు చాలాకుటుంబాలకు అండదండగా ఉంటున్నారు. మేము గ్రామాల్లో పర్యటనకు వెళ్లిన సందర్భంలో గత ఆరేడు నెలలుగా మాకు పింఛన్లు రావడంలేదని బీడి కార్మికులు బాధను వ్యక్తం చేస్తున్నారు. ఉత్తర తెలంగాణలో వేముల వాడ రాజన్న పేరు మీద పెళ్లి చేసుకొని గత కొన్ని సంవత్సరాల తరబడి ఇండ్ల మీద ఉన్న వారికి కూడా పెన్షన్స్‌ను ఇచ్చినట్లైతే ఆ కుటుంబాలను కూడా ఆదుకున్నట్లుగా ఉంటుందని మీ ద్వారా మంత్రివర్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. తెలంగాణ ప్రాంతంలో వీరిని మాతంగి, బసవి, దేవదాసి పేర్లతో పిలుస్తారు. ఆసరా పింఛన్ల వల్ల అభయహస్తం తీసుకునే వాళ్లు లాస్ అవుతున్నామని కొడుకులు అందుబాటులో లేని పెద్ద తల్లులు చాలా మంది బాధపడుతున్నారు. అభయహస్తం పెన్షన్‌ను త్వరగా అందజేసి ఆ తల్లులను ఆదుకోవాలని మనవి. నేను ఒక ఊర్లో పెళ్లికి వెళ్లినప్పుడు అక్కడ ఉన్న ముసలి అవ్వకు వంద రూపాయలు ఇవ్వగా, బిడ్డా నా పెద్ద కొడుకు కెసిఆర్ నాకు వెయ్యి రూపాయల పింఛను ఇచ్చాడు. నేను ప్రభుత్వం ఇచ్చే కంట్రోల్ బియ్యం, వెయ్యి రూపాయల పింఛన్‌తో బ్రతుకుతున్నాను. గతంలో వచ్చినప్పుడల్లా వందా, రెండొందలిచ్చే దానివి ఇప్పుడైతే వద్దు బిడ్డా అనడం జరిగింది. అలాంటి తల్లుల దీవెన ఈప్రభుత్వానికి, ఈ ముఖ్యమంత్రిగారికి ఉన్నది. అభయహస్తం, పింఛన్ల విషయాన్ని ప్రాధాన్యత గల అంశాలుగా గుర్తించాలని మనవి చేస్తున్నాను.

**శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట): -** అధ్యక్షా, భర్తలు వదిలేసిన భార్యలందరికి పెన్షన్స్ ఇస్తామని గత బడ్జెట్ సమావేశాల్లో నాటి పంచాయతీ రాజ్ మినిస్టర్‌గా ఉన్న కె.టి.ఆర్. గారు ఈ సభకు హామీ ఇచ్చారు.కెటిఆర్ గారిచ్చిన మాటను నిలబెట్టుకోవాలని వారికి మనవి చేస్తున్నాను. ఆసరా పింఛన్ల విషయంలో చేతి వేలి ముద్రలు మ్యాచ్ కావడం లేదనే సమస్యను మేము హైదరాబాద్‌లోని బస్తీల్లో తిరుగుతున్నప్పుడు ప్రజలు మాకు తెలియజేయడం జరిగింది. నిన్న ఉదయం కూడా 80 సంవత్సరాల వృద్ధురాలు పింఛన్ రావడం లేదని మా ఇంటికి వచ్చి చెప్పడం నాకు చాలా బాధ కలిగిస్తోంది. వృద్ధుల, మహిళల ఫింగర్ ప్రింట్స్ విషయంలో సమగ్రంగా ఆదేశించాలని మనవి చేస్తున్నాను. గత మూడు, నాలుగు నెలలుగా పింఛన్స్ రావడం లేదని మా చుట్టూ, అధికారుల చుట్టూ వృద్ధులు తిరుగుతున్నారు. పింఛన్లు ఇస్తూ వారిని ఈ విధంగా గోస పెడుతున్నాము. ఫింగర్ ప్రింట్స్ విషయంలో ఇబ్బంది లేకుండా అర్హులకు ఆటోమెటిక్‌గా పింఛన్ లభించేలా చూడాలని మంత్రి గారిని కోరుతున్నాను. ఇంతకు ముందు చెప్పినట్లుగా ఇంకా ఆసరా పింఛన్ల ధరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి. అనేక మంది వృద్ధులు ఆసరా పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారు. కావున, వాటిని ఎప్పటిలోగా అందిస్తారనే విషయాన్ని తెలియజేయాలని కోరుతున్నాను.

**శ్రీ ఎస్. వెంకట వీరయ్య(సత్తుపల్లి): -** అధ్యక్షా, చాలా మందికి మారు మూల గ్రామాల్లో ఆధార్, బ్యాంకు అకౌంట్ అనుసంధానం లేకుండా ఇబ్బంది పడుతున్న గ్రామాల్లో ఇబ్బందులను తొలగించడానికి ఎటువంటి చర్యలు చేపడుతున్నారనే విషయాన్ని తెలియజేయాలని కోరుతున్నాను. రెండు వేల నోటును పింఛన్ వచ్చే ఇద్దరు వ్యక్తులకు కలిపి ఇస్తున్నారు. చిల్లర దొరక్క వారు ఇబ్బందులు పడే పరిస్థితి ఉన్నది. ఇలాంటి సమస్యలను పరిష్కరించడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు. బ్యాంకుల్లోని ప్రాంతాల్లో

ఎమ్.డి.ఒ.ల ద్వారా పింఛన్లను పంపిణి చేస్తున్నారు. కానీ, రూ. 24000 వరకు మాత్రమే విత్ డ్రా పరిమితి ఉన్నందున వారు ఎక్కువ నిధులను డ్రా చేసే పరిస్థితి లేదు. ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలను తెలియజేయండి. చిన్న చిన్న ప్రైవేట్ కంపెనీల్లో నెలకు రూ. 4,000-5,000 జీతానికి పని చేస్తున్న వారిని, మీకు ఉద్యోగం ఉన్నందున మీకు పింఛన్ వచ్చే అవకాశం లేదని చెబుతున్నారు. ఈ విధంగా చేయడం వల్ల సాధారణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కావున, ఈ విషయాన్ని పరిశీలించాలని కోరుతున్నాను. జోగిని లకు మూడు వేల రూపాయల వరకు భృతి ఇవ్వాలని ప్రభుత్వం గతంలోఆలోచన చేయడం జరిగింది. దేవుడి పేరు మీద పెళ్లిళ్లు చేసుకున్న వాళ్లను సర్టిఫికేట్స్ తేవాలని ఇబ్బంది పెడుతున్నారు. తెలంగాణ ప్రాంతంలో 14,632 జోగినులు ఉన్నారు. వారికి సంబంధించి నిజామాబాద్‌లో అధికంగా, నల్లగొండ స్వల్పంగా ఉన్నారు. జోగిని వ్యవస్థను రూపుమాపి వారికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలి, ప్రస్తుతం వారు దుర్భర జీవితాన్ని గడుపుతున్న పరిస్థితి ఉంది. దేవుడి భార్యలుగా చలామణి అయ్యే వారు నిరాదరణకు గురయ్యే పరిస్థితి వస్తోంది. ఈ 14, 623 మందికి 3000 రూపాయల చొప్పున భృతిని ఇవ్వడానికి అవకాశం ఉందని ప్రభుత్వం గతంలో చెప్పినందున, వీరి దుర్భర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వీరికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. సమాజంలో అణిచివేతకు గురైన వారిపై, సానుభూతితో ఉండి వారికి రూ.3000 భృతిని ఇవ్వాలని, వారికి మంచి చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

**10.20 ఉ.** సమాజంలో అణచివేతకు గురై, జోగిని వ్యవస్థకు గురైన వారిని ఆదుకునే విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకుని రూ.3000 భృతిని ఇవ్వాలని మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ ఏనుగు రవీందర్ రెడ్డి (ఎల్లారెడ్డి):-** అధ్యక్షా, వృద్ధుల తంబ్ ఇంప్రెషన్ సరిగా లేదు. కనుక అందుకు సూచన ఏమంటే ఏ ఊళ్లో ఎంత మంది ఉన్నారు అని చూసి డైరెక్టుగా వారి బ్యాంకు అకౌంట్ల ద్వారా ఏమైనా చేస్తే పోస్టాఫీసుకు వెళ్లకుండా ఇబ్బంది లేకుండా ఉంటుంది. మావద్ద ముగ్గురు కొడుకులు ఉంటే వారి భార్యలు ముగ్గురు బీడీ పని చేస్తారు. ఒక కుటుంబంలోని ముగ్గురికి పింఛన్ తీసుకునే ఎలిజిబిలిటి ఉంది. సమగ్ర కుటుంబ సర్వేలో అత్తకు పింఛను ఇస్తున్నారని కోడలికి పింఛను ఇవ్వడం లేదు. ఈ విషయమై అత్తా కోడలికి గొడవలు అవుతున్నాయి. భర్తలు కోల్పోయిన భార్యలకు కూడా పింఛను ఇచ్చే విధంగా ఆలోచించాలి.

**శ్రీ కె. విద్యాసాగర్ రావు :-** అధ్యక్షా, ఆసరా పింఛన్లు 200 నుండి 1000 రూపాయలు, వికలాంగుల పింఛన్లు 500 నుండి 1500 వరకు రాష్ట్రంలో హైయెస్ట్‌గా నా నియోజక వర్గంలో 63 వేల మంది నెలకు పింఛన్లు తీసుకుంటున్నారు. ఒక్కొక గ్రామంలో 5 నుండి 10 మంది వరకు భర్తలు వదిలిపెట్టిన భార్యలు తల్లిదండ్రుల వద్ద పోషణ చేసుకుంటూ బ్రతుకుతున్నారు. వారికి కూడా పింఛన్లు ఇచ్చే విధంగా చూడాలని మంత్రి గారిని కోరుతున్నాను. 63 వేల మందిలో ఈ మధ్య కాలంలో కొంత మంది చనిపోయారు. కాబట్టి వారి స్థానంలో పింఛన్లకు అర్హులైన కొత్త వారికి కూడా పింఛన్లు ఇవ్వాలని కోరుతున్నాను.

**శ్రీ ఎ. రేవంత్ రెడ్డి (కొడంగల్): -** అధ్యక్షా, పింఛన్ల విషయంలో కుటుంబంలో ఎవరికైనా ప్రభుత్వ ఉద్యోగం ఉంటే పింఛన్ ఇవ్వమనే కండిషన్ పెట్టారు. కుటుంబంలోని పిల్లలు ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నప్పటికీ కన్న తల్లిదండ్రులను పట్టించుకోక నిరాదరణకు గురి అవుతున్నారు. ప్రభుత్వం నిబంధన పెట్టే ముందు ఎవరైతే ఉద్యోగం చేసే కుమారులు ఉంటారో వారి జీతంలో నుండి కట్ చేసి ఆ తల్లి దండ్రులకు పింఛను ఇప్పించండి. ఊళ్లోని తల్లిదండ్రులను పట్టించుకునే పరిస్థితి లేదు. ఈ విషయంలో నా నియోజక వర్గంలో నాకు చాలా అనుభవాలు ఉన్నాయి. కొడుకు ఎక్కడో హైదరాబాదులో ఉద్యోగం చేస్తూ మమ్మల్ని పట్టించుకోవడంలేదని ముసలి తల్లిదండ్రులు చెబుతున్నారు. ఉద్యోగాలు చేస్తున్న కొడుకులను లిస్టౌట్ చేసి వారి జీతంలో డిడక్ట్ చేసి ముసలి తల్లిదండ్రులకు పింఛను ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

రెండవది జోగిని వ్యవస్థకు సంబంధించి రఘునాథరావు కమిషన్ వేశారు. 26.06.2013 నాడు కమిషన్ రిపోర్ట్ కూడా ఇచ్చింది. ఆరోజు రెండు రాష్ట్రాలకు కలిపి రిపోర్ట్ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని 14 వేల మంది పైచిలుకు జోగినులు ఉన్నారు. కమిషన్ ప్రభుత్వానికి ఇచ్చిన రిపోర్టులో జోగినులకు ఉన్న సమస్యలను ఏ విధంగా నివారించాలనేది ఉంది. మహబూబ్ నగర్‌లో అత్యధికంగా జోగిని వ్యవస్థ ఆచారం ఉన్నది. దన్వాడ, మహబూబ్ నగర్ జిల్లాలో బాలమ్మ మాట్లాడిన స్టేట్‌మెంట్ ఒక్కసారి చదివి వినిపిస్తాను.

"జోగినిగ చేసి ఇంట్లో నుండి పంపించిండ్రు, బలం ఉన్నన్ని రోజులు బ్రతికినం, ఇప్పుడు చేత కావట్లేదు, పింఛను అడిగితే రికార్డులు అడుగుతున్నారు. వితంతువు పింఛను అడిగితే మొగుడు చచ్చినట్లు కాగితం తెమ్మంటుండ్రు, దేవుడుకిచ్చి పెళ్లి చేశారు, దేవుడు సచ్చినట్లు కాగితం రాసియ్యడు కదా సార్, కాబట్టే, ముసలోళ్లకిచ్చిన పించను కూడా ఇస్తలేరు. కాసింత కూడు కోసం కిందో మీదో పడి బీడీలు చేసుకుని బతుకుతున్నం."బాలమ్మ, దన్వాడ, మహబూబ్ నగర్ జిల్లా.

అంటే దేవుడికిచ్చి పెళ్లి చేస్తే దేవుడు చచ్చిపోయినట్టు మేము కాగితం తేలేము కదా, మా పరిస్థితులను అర్థం చేసుకోండని వ్రాసారు. పేపర్లలో వచ్చిన పేపర్ కటింగులను కూడా తమరికి పంపిస్తున్నాను. వీటిని ప్రభుత్వానికి పంపించి, మానవీయ కోణంలో ఆలోచించి వీరి పట్ల దృష్టి పెట్టాలి.

మూడవది చాలా సంవత్సరాల క్రితమే భర్తలు వదిలేసిన భార్యలు తల్లి గారి ఇంట్లో జీవనం గడుపుతున్నారు. 15 నుండి 20 సంవత్సరాల క్రితం వదిలేసిన భర్తలను . . .

(మైక్ కట్ చేయబడింది.)

**శ్రీ టి. రాంమోహన్ రెడ్డి (పరిగి): -** అధ్యక్షా, చాలా గ్రామాల్లో ఐడింటిటి క్రింద ఏజ్ చాలా తక్కువ పడింది. ఓటరు లిస్టు ఇంకా ఏ ధృవ పత్రంలో చూసినా వారి ఏజ్ తక్కువగా ఉంది. ఈ విషయంలో నేను స్వయంగా కమీషనర్ రూరల్ డెవలెప్మెంట్ మేడమ్ గారిని కలిసినప్పుడు కూడా చెప్పాను. గ్రామాలకు వెళినప్పుడు మా వయస్సు ఎక్కువ ఉంది కాని మాకు పింఛను ఇవ్వడం లేదని ముసలివాళ్లు చెబుతున్నారు. సదరం క్యాంపుల ద్వారా వయస్సును నిర్ధారించి వాళ్లకు పింఛను ఇస్తే బాగుంటుంది. అభయహస్తం పథకానికి సంబంధించి చాలా రోజులుగా పెండింగ్‌లో ఉంది. ఊర్లోకి వెళ్లగానే అభయహస్తం పేమెంట్ రావడం లేదని ప్రజలు చెబుతున్నారు. ఖచ్చితంగా పాత బకాయిలు చెల్లించడంతోబాటు మరల అభయహస్తం కార్యక్రమాన్ని కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ తరపున కోరుతున్నాను.

**శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం):-** అధ్యక్షా, 50 సంవత్సరాలు వయస్సు దాటిన గిరిజనులు ఏ ఆధారం లేకుండా ఉన్నారు. కాబట్టి, వారికి పింఛన్ ఇవ్వాలి. ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులకు 7 నుండి 8 ఎకరాల భూమి ఉండే వాళ్లకే పింఛను ఇస్తామని ఆంక్షలు పెట్టారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పంటలు పండే పరిస్థితి ఉండదు కాబట్టి, వారికి 8 నుండి 9 ఎకరాల భూమి ఉన్నప్పటికీ పింఛను ఇవ్వాలని కోరుతున్నాను. 60 నుండి 70 సంవత్సరాలు దాటిన పండు ముసలి వాళ్లు పింఛను తీసుకోడానికి వారి వేలి ముద్రలు పడడం లేదనే పేరుతో 3, 4 నెలలుగా పింఛన్లు రాక ఇబ్బంది పడుతున్నారు. పింఛన్ల విషయంలో గత బడ్జెట్ సమావేశాల్లో 2015 సంవత్సరంలో ఈ అంశం గురించి మాట్లాడినప్పుడు ముఖ్యమంత్రి గారు, మంత్రి గారు చాలా స్పష్టమైన హామీ ఇచ్చారు. అంగన్ వాడి టీచర్లకు, ఆయాలకు సంవత్సరానికి వార్షిక ఆదాయం రూ. 1.20 లక్షలు మాత్రమే వస్తుంది. అటువంటి వారికి నీ కూతురు ఆయాగా పని చేస్తుంది లేదా టీచరుగా పని చేస్తుందన్న నెపంతో ముసలి వాళ్లకు పింఛను ఇవ్వకపోవడంతో చాలా ఇబ్బంది ఏర్పడుతోంది. చిన్న చిన్న ఉద్యోగాలు చేసే వారిని కూడా పరిగణనలోకి తీసుకుని వారికి పింఛన్లు ఇవ్వాలని కోరుతున్నాను.

**శ్రీ జూపల్లి కృష్ణారావు (పంచాయతీరాజ్ శాఖమంత్రి):-** అధ్యక్షా, ఆసరా పింఛన్ల విషయంలో గౌరవ సభ్యులు ఆరూరి రమేష్ గారు, వంశీ చంద్ గారు, ప్రభాకర్ గారు, జాఫర్ హుస్సేన్ గారు, బోడిగ శోభ గారు, కిషన్ రెడ్డి గారు, వెంకట వీరయ్య గారు, ఏనుగు రవీందర్ రెడ్డి గారు, విద్యా సాగర్ గారు, రేవంత్ రెడ్డి గారు, రాంమోహన్ రెడ్డి గారు, సున్నం రాజయ్య గారు 12 మంది సభ్యులు అరగంట సేపు ప్రశ్నలు అడగడం జరిగింది. ఈ సభ ద్వారా ప్రజానీకానికి వాస్తవాలు చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ కార్యక్రమం అతి గొప్ప సంక్షేమ కార్యక్రమం. తెలంగాణ రాష్ట్రసాధనలో భాగంగా ప్రధానంగా నీళ్లు, నిధులు, నియామకాలతో బాటు ఆత్మ గౌరవంకూడా ముఖ్యమని ముఖ్యమంత్రి గారు చెప్పారు.

**10.30 ఉ.** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఏ మహిళ కాని, వయోవృద్ధుడు కాని రూ. 400 నుంచి 500లు అవసరం వచ్చినప్పుడు, ఆడ బిడ్డ పుట్టింటికి వచ్చినప్పుడు సారె, చీర పెట్టాలన్నప్పుడు కొడుకు, అల్లుడి వద్ద చేయి చాచి దేహీ అనే పరిస్థితి ఉండకూడదని, అదే విధంగా వారి ఆత్మగౌరవానికి భంగం వాటిల్లకూడదన్న ఉద్దేశంతో గౌరవ ముఖ్య మంత్రి గారు పెద్దమనసుతో ఈ గొప్ప సంక్షేమ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలియజేస్తున్నాను. కొత్త రాష్ట్రం ఏర్పడ్డ సందర్భంలో కుటుంబ సర్వే చేసినప్పుడు, పెన్షన్లు తీసివేయడానికి, ఉన్న రేషన్ కార్డులను తగ్గించడానికి సర్వే చేస్తున్నారని రక రకాల ఆరోపణలు రావడం జరిగింది.

గతంలో 29,21,825 మందికి పెన్షన్ ఇస్తుంటే, ఈనాడు 35,92,134 మందికి పెన్షన్లను అందిస్తున్నాము. పెన్షన్లను అందిస్తున్నందు వల్ల సంవత్సరానికి రూ. 4 వేల,729 కోట్ల,86 లక్షల, 51 వెయ్యి భారం రాష్ట్రప్రభుత్వంపై పడుతున్నదని తెలియజేస్తున్నాను. ఒక ప్రభుత్వం 5 సంవత్సరాల టర్మ్‌లో సుమారుగా రూ. 25 వేల కోట్లు పేదల సంక్షేమం కోసం ఈ కార్యక్రమం చేపడుతున్నామని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు ఒంటరి స్త్రీలకు సంబంధించి, జోగినులకు సంబంధించి, మాతంగినులకు సంబంధించి, బసవిలకు సంబంధించి కొన్ని అంశాలను ప్రస్తావించారు. అంటే, వివిధ కారణాల వల్ల ఒంటరి జీవితాన్ని గడుపుతున్న వారికి కూడా న్యాయం జరగాలని,

సహాయం అందించాలన్న ఉద్దేశంతో చేపడుతున్న కార్యక్రమం, ప్రభుత్వం ఇంకా తుది నిర్ణయం తీసుకోవలసి ఉందని, గౌరవ ముఖ్య మంత్రి గారి పరిశీలనలో ఉందని తెలియజేస్తున్నాను.

గతంలో పెన్షన్ రూ.75, 100, 200 ఉన్న వాటిని ఈనాడు రూ. 1,000 నుంచి 1,500 పెన్షన్ అందించే కార్యక్రమం జరుగుతోంది. గడచిన రెండున్నర సంవత్సరాల కాలంలో రూ. 9 వేల, 651 కోటి, 39 లక్షలు పెన్షన్లకు ఖర్చు పెట్టడం జరిగింది. చాలా అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయని, కొత్త పెన్షన్స్ అందరికీ ఇవ్వాలని సభ్యులు ప్రస్తావించారు. 35 లక్షలతోపాటు అదనంగా ప్రతి నెలా వివిధ గ్రామాల నుంచి, వివిధ జిల్లాల నుంచి వచ్చిన పెన్షన్లకు సంబంధించిన విజ్ఞప్తులను ప్రభుత్వం పరిశీలన చేస్తున్నది. ఉదాహరణకి, 2016, జనవరి నెలలో 30,824 మందికి, ఫిబ్రవరి నెలలో 15,575 మందికి, మార్చి నెలలో 17,608 మందికి, ఆగస్టు నెలలో 13 వేల మందికి, సెప్టెంబర్ నెలలో 12 వేల మందికి, కొత్తగా పెన్షన్ ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో 23,333 పెన్షన్ల ప్రపోజల్స్ కన్సిడరేషన్‌లో ఉన్నాయని, వచ్చే మాసంలో వీటిపై నిర్ణయం తీసుకునే కార్యక్రమం చేయడం జరుగుతుంది. అర్హత కలిగి, న్యాయంగా ఉన్న వారు ఎవరికైనా ఎటువంటి ఇబ్బంది కలగకుండా కొత్త వారికి పెన్షన్ ఇచ్చే కార్యక్రమం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

పెన్షన్ల పేమెంట్‌కి సంబంధించి ఎన్ని ఇబ్బందులు, ఎన్ని సమస్యలు ఉన్నా రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి ప్రతి మాసం బ్యాంకులకు, పోస్టాఫీసులకు డబ్బులను చెల్లించడం జరుగుతోంది. జూన్ నెలకి సంబంధించి, జూలై నెల 5వ తేదీ బ్యాంకులకు, పోస్టాఫీసులకు నిధులను విడుదల చేయడం జరిగింది. జూలై నెలకి సంబంధించి ఆగస్టు నెల 10వ తేదీన డబ్బును చెల్లించడం జరిగింది. ఒకటి, రెండు సందర్భాల్లో కొంత డిలే అయ్యింది. ఎందుకు డిలే అయ్యిందంటే, గ్రామాల్లో పెన్షన్లను మ్యానువల్‌గా ఇస్తున్న సందర్భంలో ఎన్నో అవకతవకలు జరిగాయి. కనుక ఇటువంటి తప్పులు జరగకుండా ఉండడంకోసం పారదర్శకంగా, ప్రతి పేదవాడికి డబ్బును అందించాలన్న ఉద్దేశంతో బ్యాంకులు, పోస్టాఫీసుల ద్వారా పెన్షన్లను ఇచ్చే ఏర్పాటు చేయడం జరిగింది. పోస్టాఫీసుల్లో పెన్షన్లను బయోమెట్రిక్ ద్వారా అందించే ఏర్పాటు చేస్తున్నాము. బ్యాంకులకు సంబంధించి పెన్షనర్ల అకౌంట్స్ ఉన్న వాటికి, బయోమెట్రిక్‌లో ఫీడ్ చేసి వారికి కూడా పేమెంట్ చేసే కార్యక్రమం చేయడం జరుగుతున్నది. బ్యాంకులకు సంబంధించిన బిజినెస్ కరస్పాండెంట్ గ్రామాల్లో తక్కువగా ఉన్నందున, బ్యాంకర్స్‌తో మీటింగ్ పెట్టి మాట్లాడడం జరిగింది, అదే విధంగా పెన్షనర్ల సంఖ్యను పెంచే విధంగా చేస్తున్నాము. డీమానిటైజేషన్ వల్ల వచ్చిన ఇబ్బందుల కారణంగా పెన్షన్ పేమెంట్ కోసం బ్యాంకు అధికారులతో, రిజర్వ్ బ్యాంక్ అధికారులతో, రెండు, మూడుసార్లు పెన్షనర్ల లిమిట్స్‌ని పెంచమని అడగడం జరిగింది. బ్యాంకులకు ప్రభుత్వం డబ్బు చెల్లిస్తే వీటి ద్వారా పోస్టాఫీసులకు వెళ్లేవి. దీని వలన ఇబ్బందులు వచ్చి, వారం రోజులు ఆలస్యం అవుతున్నందున, నేరుగా రాష్ట్ర ఖజానా నుంచి డైరెక్ట్‌గా పోస్టాఫీసులకు అమౌంట్‌ని క్రెడిట్ చేయించే ఏర్పాటు చేయడం జరిగింది. గడచిన మూడు రోజుల క్రితం రిజర్వ్ బ్యాంక్ నుంచి క్యాష్ ఇబ్బందులు రాకుండా రూ. 30 కోట్లు పోస్టాఫీసులకు విడుదల చేయడం జరిగింది. ఎటువంటి ఇబ్బందులు రాకుండా వీటిని ప్రత్యేకంగా పోస్టాఫీసులకు నేరుగా డబ్బును పంపించేటటువంటి ఏర్పాటు చేస్తాము.

షెడ్యూల్డ్ కులాలకు 17 శాతం, షెడ్యూల్డ్ తెగలకు 9 శాతం, మైనారిటీలకు 7 శాతం, అర్హత గల అన్ని వర్గాల వారికి పెన్షన్ ఇచ్చే ఏర్పాటు చేశామని తెలియజేస్తున్నాను. భారతదేశంలోని ఏ రాష్ట్రానితో పోల్చినా, మన రాష్ట్రంకంటే పెద్ద రాష్ట్రాలైన బీహార్ రూ. 300, 39 లక్షల మందికి, కర్ణాటక రూ. 500, తమిళనాడులో రూ. 1,000, 19 లక్షల మందికి ఇస్తున్నారు. గ్రామాల్లో మ్యానువల్‌గా అందచేసే డబ్బు ఆలస్యంగా అందుతుందని, పొరపాట్లు జరుగుతున్నాయని గౌరవసభ్యులు అంటున్నారు. మ్యానువల్‌గా సుమారుగా 4,50,000 పెన్షన్లను, బ్యాంకులకు, పోస్టాఫీసులకు కన్వర్ట్ చేసినందున లక్షా,11 వేలకు తగ్గించడం జరిగింది. మిగిలిన వాటిని వచ్చే మాసానికి పోస్టాఫీసు, బ్యాంకుల బయోమెట్రిక్ ద్వారా పేమెంట్ చేస్తామని తెలియజేస్తున్నాను. వృద్ధులకు సంబంధించి వేలి ముద్రల సమస్య వల్ల అవస్థలు పడుతున్న వారికి, ఐరిష్ విధానం ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. పోస్టాఫీసు, బయోమెట్రిక్ ద్వారా 19.69 లక్షల మందికి, 57 శాతం పేమెంట్ చేస్తున్నాము. కోర్ బ్యాంకింగ్ ద్వారా 42 శాతం ఇస్తున్నాము. కేవలం 1.1 లక్ష మందికి మ్యానువల్‌గా పేమెంట్ జరుగుతోంది. వీరికి ఇబ్బందులు రాకుండా ఐరిష్ ద్వారా పేమెంట్ చేసే అవకాశం కల్పిస్తామని తెలియజేస్తున్నాను.

హైదరాబాద్ నగరంలో పెన్షన్ లబ్ధిదారులకు సంబంధించి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతున్నది. వీరితో వేలిముద్రలు తీసుకోవలసిన అవసరం లేకుండానే, ఎ.టి.ఎమ్ ద్వారా అమౌంట్‌ను డ్రా చేసుకునే అవకాశం కల్పించడం జరిగింది. గత మాసానికి సంబంధించి పేమెంట్స్ పెండింగ్‌లో ఉన్నాయని గౌరవ సభ్యులు

చెప్పడం జరిగింది. డీమానిటైజేషన్ ద్వారా కొంత ఆలస్యం జరిగినందున, ఈ నెల 10వ తేదీలోపు బ్యాంకులు, పోస్టాఫీసుల ద్వారా పంపిణీ చేస్తామని తెలియజేస్తున్నాను.

**10.40 ఉ.** గౌరవ ముఖ్యమంత్రిగారు డీమానిటైజేషన్ ద్వారా వచ్చినటువంటి ఇబ్బందిని పోగొట్టడానికి భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రం క్యాష్‌లెస్ సొసైటీగా ఉండడం కోసం చర్యలు చేపడుతున్నది. దీనికి బయోమెట్రిక్ సిస్టమ్, స్వైపింగ్ మిషన్, ఆన్‌లైన్ ట్రాన్‌జాక్షన్స్ ద్వారా, అలాగే పంచాయతీ రాజ్ డిపార్ట్‌మెంట్ ద్వారా పంచాయతీ రాజ్‌లోని యంత్రాంగాన్ని ఉపయోగించుకొని వాళ్లకు అవగాహన కల్పించి సెల్‌ఫోన్ల ద్వారా బ్యాంక్ అకౌంట్లకు సీడింగ్ చేయించి అంటే సులభ పద్ధతి ద్వారా ఎవరిపైన ఆధారపడకుండా, వెయిట్ చేయవలసిన అవసరం లేకుండా ఏ రోజు రాష్ట్ర ఎక్స్‌చెకర్ నుంచి బ్యాంకులకు పోస్ట్ అవుతుందో అదే రోజు వాళ్లు తీసుకునే విధంగా ఈ యొక్క లావాదేవీలు జరపడం కోసం ప్రయత్నం కొనసాగిస్తున్నాము. ఎం.పి.డి.వో.లు, మున్సిపల్ కమీషనర్లు డబ్బులు బ్యాంకు నుంచి తీసుకోవడం కోసం రూ. 24 వేలు లిమిట్ ఉన్నది. పెన్షనర్స్‌కు ఈ ఇబ్బందులను తొలగించడం కోసం ఆ యొక్క లిమిట్‌ను పెంచమని బ్యాంక్ అధికారులను కోరడం జరిగింది.

అభయహస్తం గురించి గౌరవసభ్యులు ప్రస్తావించడం జరిగింది. ఈ అభయహస్తానికి సంబంధించి ఇప్పటికి రూ. 46 కోట్లను జనవరి నుంచి సెప్టెంబర్ వరకు రిలీజ్ చేయడం జరిగింది. అలాగే మిగిలినటువంటి రూ. 30 కోట్లు కోసం ప్రభుత్వం బి.ఆర్.ఓ.ను రిలీజ్ చేయడం జరిగింది. అభయహస్తానికి సంబంధించి మొత్తంగా 18 సంవత్సరాల వయస్సు నుంచి 60 సంవత్సరాల వరకు రాయితీ పొందే వారు 20.15 లక్షల మంది ఉన్నారు. 60 సంవత్సరాల వయస్సు పైబడినటువంటి వాళ్లు 9832 మందికి ఈ అభయహస్తం పెన్షన్‌లను ఇవ్వవలసి ఉన్నది. వీటికి సంబంధించి రూ. 46 కోట్లు రిలీజ్ చేయడం జరిగింది. బ్యాలెన్స్ రూ.35కోట్లు కూడా బి.ఆర్.ఓ.ను ఇవ్వడం జరిగింది. ఈ అభయహస్తానికి సంబంధించి గతంలో ఉన్న స్కీమ్‌ల కంటే మెరుగైన స్కీమ్‌ను తీసుకొని రావాలనే ఆలోచనతో ప్రభుత్వం కొత్త స్కీమ్‌ను తీసుకొని వచ్చింది. ఇప్పుడున్న 20 లక్షల మందికే కాకుండా కోటి మందికి అంటే కొంత మంది మహిళల భర్తలు ప్రమాదవశాత్తు చనిపోతే వాళ్లకు కూడా బీమా పెంచే ఉద్దేశంతో గతంలో రూ.20వేలు, రూ. 30 వేల పెన్షన్ స్కీమ్ ఉండేది. దీన్నీ రెండు లక్షల రూపాయలతో ఆ కుటుంబానికి సహాయం చేసే విధంగా రాష్ట్రప్రభుత్వానికి భారమైనా అదనంగా రూ. 150 కోట్లు వెచ్చించాలనేటువంటి ఒక స్కీమ్ పరిశీలనలో ఉన్నది. ఈ విషయంలో పాజిటీవ్‌గా పరిశీలన చేస్తాము. అభయహస్తం గురించి ఎవరూ ఆందోళన పడవలసిన అవసరం లేదు.

పెన్షన్ పేమెంట్‌కు సంబంధించి డిలే తగ్గించడం కోసం one stop shop అని శ్రీనిధి బ్యాంక్ ద్వారా సమగ్ర సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. అంటే కమర్షియల్ బ్యాంక్ చేసే లావాదేవీల మాదిరిగానే ఈ శ్రీనిధి బ్యాంక్ ద్వారా సమగ్ర సేవా కేంద్రాలతోపాటు అన్ని రకాల కార్యకలాపాలను చేస్తూ ఈ పెన్షన్లను అక్కడ ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాము. ఇప్పటికే 839గ్రామాలల్లో మొత్తంగా ఫుల్‌ఫ్లెడ్జ్‌డ్‌గా పని చేస్తున్నాయి. వీటిని ఇంకా ఇతర గ్రామాలకు పెంచే ఏర్పాటు చేస్తాము. ఈనాడు పెన్షన్ డిలే అయి ఎందుకొస్తుంది. ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం దశాబ్దాల నుంచి ఉన్నా కూడా మనం దాన్ని అడాప్ట్ చేసుకోని కారణంగా ఇబ్బందులు వచ్చాయి. అందుకే గౌరవ ముఖ్యమంత్రిగారు మిషన్ భగీరథ ద్వారా ఏవైతే మనం పైప్‌లైన్స్ వేస్తున్నామో దానికి గ్రామాలను అంటే ఓ.ఎఫ్.సి. కేబుల్‌లను వేసి ప్రతి గ్రామానికి కూడా ఇంటర్‌నెట్ కనెక్షన్ ఇచ్చి దాని ద్వారా శీఘ్రమైనంత త్వరగా ఈ పనులు జరుగుతున్నాయి కాబట్టి అది పూర్తి అయితే ఈ పెన్షన్ల బాధనే కాదు అన్ని రకాలుగా ఇబ్బందులను తొలగించే కార్యక్రమాలు చేస్తాము.

## సంక్షేమ వసతి గృహాలలో మెస్ ఛార్జీలు

*ప్రశ్న నెం. 136 (1799)

శ్రీ ర్యాగ కృష్ణయ్య (ఎల్.బి.నగర్):– ఇంధన,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ ) కళాశాలలు, పాఠశాలలకు చెందిన సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలను పెంచాలనే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా; అయితే ఆ వివరాలేమిటి;

ఆ ) సొంత భవనాలు ఉన్నట్టి సంక్షేమ హాస్టళ్ల జిల్లావారీ వివరాలు ఏమిటి; గత రెండు సంవత్సరాలలో నిర్మించిన సంక్షేమ హాస్టళ్ల సంఖ్య ఎంత;

ఇ ) సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు బెడ్లు, కంప్యూటర్లను సరఫరా చేయడానికి ప్రభుత్వం అంగీకరించిన విషయం వాస్తవమేనా;

ఈ) అయితే, ఇప్పటివరకు సౌకర్యాలను సమకూర్చిన హాస్టళ్ల సంఖ్య ఎంత?

**ఇంధన, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ జి.జగదీష్ రెడ్డి ):**

అ) లేదండీ, రూ. 1 లు సబ్సిడీ రేటుకు సన్నబియ్యం సరఫరా చేయడం, సంబంధిత పాఠశాలలలోని హాస్టల్ విద్యార్థులందరికి మధ్యాహ్న భోజనాన్ని సమకూర్చడం ద్వారా పెరిగిన జీవన వ్యయానికి తగినంతగా పరిహారాన్ని సమకూర్చడమయింది.

ఆ) సొంత భవనాలు ఉన్న సంక్షేమ హాస్టళ్ల జిల్లావారి వివరాలు సభాసమక్షంలో ఉంచడమయింది. అంతేకాక, గత రెండు సంవత్సరాలలో 76 సంక్షేమ హాస్టల్ భవనాలను నిర్మించడమయింది.

ఇ) కళాశాలలకు వెళ్లే విద్యార్థుల కోసం శాఖాపరమైన అనుబంధ హాస్టళ్లకు సంబంధించి జిల్లా కొనుగోలు కమిటీ ద్వారా 5సంవత్సరాల మన్నిక గల బెడ్ ఒక్కింటికి రూ. 8000ల చొప్పున బంకర్ బెడ్ల కొనుగోలు కోసం 18.11.2016 తేదీ గల షెడ్యూల్ కులాల అభివృద్ధి విద్యాశాఖ, హాస్టళ్లకు కంప్యూటర్లను సరఫరా చేయడం కోసం ఎటువంటి ప్రతిపాదన లేదు.

ఈ ) బంకర్ బెడ్ల సేకరణ కోసం జిల్లా షెడ్యూల్ కులాల అభివద్ధి అధికారులందరికి ఆదేశాలను జారీ చేయడమయింది. సేకరణ ప్రాసెస్‌లో ఉన్నది.

**శాసనసభ ప్రశ్న నె. 1799 (బి) ఖండానికి సమాధానం**

**ప్రభుత్వ భవనాలలో ఉన్న జిల్లావారీ ప్రీ–మెట్రిక్ హాస్టళ్ళను తెలియజేసే వివరణ**

| వరుస సంఖ్య | జిల్లా పేరు | మొత్తం భవనాల సంఖ్య | | |
|---|---|---|---|---|
| | | బాలుర | బాలికల | ప్రభుత్వ భవనాలలో హాస్టళ్ళ సంఖ్య |
| (1) | (2) | (3) | (4) | (5) |
| 1. | నల్గొండ | 15 | 16 | 31 |
| 2. | యాదాద్రి (భువనగిరి) | 10 | 8 | 18 |
| 3. | మహబూబ్‌నగర్ | 23 | 7 | 30 |
| 4. | సంగారెడ్డి | 28 | 8 | 36 |
| 5. | సిద్దిపేట్ | 17 | 8 | 25 |
| 6. | వరంగల్ (పట్టణ) | 18 | 5 | 23 |
| 7. | వనపర్తి | 14 | 4 | 18 |
| 8. | సూర్యాపేట్ | 11 | 3 | 14 |
| 9. | రాజన్న సిరిసిల్ల | 7 | 3 | 10 |
| 10. | హైదరాబాదు | 4 | 7 | 11 |
| 11. | ఖమ్మం | 27 | 15 | 42 |
| 12. | వికారాబాద్ | 16 | 7 | 23 |
| 13. | ఆరంగారెడ్డి (శంషాబాద్) | 24 | 10 | 34 |
| 14. | గద్వాల్ (జోగులాంబ) | 11 | 2 | 13 |
| 15. | చార్య జయశంకర్ (భూపాలపల్లి) | 14 | 8 | 22 |
| 16. | వరంగల్ (గ్రామీణ) | 14 | 3 | 17 |
| 17. | మహబూబాబాద్ | 17 | 6 | 23 |
| 18. | కరీంనగర్ | 17 | 5 | 22 |
| 19. | నాగర్‌కర్నూల్ | 21 | 5 | 26 |
| 20. | జగిత్యాల | 9 | 4 | 13 |
| 21 . | మేడ్చల్ (మల్కాజిగిరి) | 4 | 2 | 6 |
| 22. | భద్రాద్రి (కొత్తగూడెం) | 16 | 7 | 23 |
| 23. | నిజామాబాద్ | 25 | 7 | 32 |
| 24. | నిర్మల్ | 11 | 4 | 15 |
| 25. | అసిఫాబాద్ (కొమురం భీమ్) | 2 | 5 | 7 |
| 26. | పెద్దపల్లి | 8 | 4 | 12 |
| 27. | జనగాం | 13 | 3 | 16 |
| 28. | మెదక్ | 14 | 7 | 21 |
| 29. | కామారెడ్డి | 21 | 5 | 26 |
| 30. | మంచిర్యాల | 13 | 3 | 16 |
| 31. | అదిలాబాద్ | 14 | 3 | 17 |
| | వెరశి మొత్తం: | 458 | 184 | 642 |

**శ్రీ ఆర్.కృష్ణయ్య:–** అధ్యక్షా, మంత్రిగారిని మెస్ ఛార్జీలను పెంచాలని అడిగితే లేదు పెంచము, రూపాయికి కిలో బియ్యం ఇస్తున్నాము, మధ్యాహ్నం భోజనం పెడుతున్నాము, అని అన్నారు. అది వాస్తవమే. ఈ మెస్ ఛార్జీలను రెసిడెన్షియల్ హాస్టళ్లకు, రెసిడెన్షియల్ పాఠశాలలకు అనుబంధంగా ఉన్న హాస్టళ్లకు మరియు కాలేజీ హాస్టళ్లు అని మూడు క్యాటగిరిలకు ఇస్తున్నారు. 2012 నుంచి కిలో రూ. 1 బియ్యం ఇస్తున్నారు. కానీ, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత దొడ్డు బియ్యం స్థానంలో సన్నబియ్యాన్ని ఇస్తున్నారు. కాబట్టి ఈ మెస్ ఛార్జీల విషయంలో మార్పు అవసరం ఉంది. రెసిడెన్షియల్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పెట్టడం లేదు. కాలేజీ హాస్టళ్లకు మధ్యాహ్న భోజనం అప్లై కాదు. హైస్కూల్ హాస్టళ్లల్లో సెలవులల్లో మధ్యాహ్న భోజనం ఉండదు. ఈ పథకాలన్నీ కూడా 2012లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 2012లో కోడిగుడ్డు ధర రెండున్నర రూపాయాలు ఉంటే, ఈ రోజు నాలుగున్నర అయింది. మంచి

నూనె రూ. 45లు ఉంటే, ఈ రోజు రూ. 90 అయింది. కంది పప్పు రూ. 30 లు ఉంటే, ఇప్పుడు రూ. 90 అయింది. కూరగాయలు సగటున రూ. 10లు ఉంటే, ఇప్పుడు రూ. 30 అయింది. కాబట్టి నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయి. కాబట్టి మెస్ ఛార్జీలను పెంచవలసి ఉన్నది.

పాఠశాల హాస్టల్ విద్యార్థులకు 7వతరగతి వరకు మెస్ ఛార్జీలు రూ.750లు ఇస్తున్నారు. 8,9,10 తరగతుల వాళ్లకు రూ.850 ఇస్తున్నారు. కాలేజీ హాస్టళ్లకు రూ.1050 ఇస్తున్నారు. వీటిని మనం ఒక పద్ధతిలో చూసినట్లయితే రోజుకు హాస్టల్ విద్యార్థులకు రూ.25వస్తున్నాయి. పూటకు రూ.8.30పైసలు వస్తున్నాయి. రూ.8.30పైసలతో భోజనం పెట్టడం సాధ్యం కావడం లేదు. ఈ మధ్య ధరలు పెరగడంతో హాస్టల్ విద్యార్థులు మెనూ కూడా మార్చారు. ఒకప్పుడు రోజు గుడ్డు ఇచ్చేవారు. ఇప్పుడు రోజు మార్చి రోజు ఇస్తున్నారు. కాబట్టి పెరిగిన ధరలకు అనుగుణంగా ఈ విద్యార్థుల యొక్క మెస్ పెంచడానికి మంత్రిగారు ముఖ్యమంత్రిగారితో మాట్లాడి చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే హాస్టళ్ల పరిస్థితి చూస్తే ఇటీవల నేను షాబాగ్, వికారాబాద్, జిల్లాలల్లో పర్యటించాను. అక్కడ హాస్టళ్ల జీవితం నరకప్రాయంగా తయారయింది. విద్యార్థులను పట్టించుకోవడం లేదు. వార్డెన్ లు లేరు. ఒకవార్డెన్ మూడు హాస్టళ్లకు ఇన్‌ఛార్జ్‌గా ఉన్నారు. అదే విధంగా చాలా హాస్టళ్లకు టీచర్లే వార్డెన్‌లుగా ఉన్నారు. ఎస్.సి. హాస్టళ్లల్లో ఒక్క వర్కరు కూడా లేరు. ఈ విధంగా హాస్టళ్ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా తయారయ్యాయి.

ఎస్.సి., ఎస్.టి., బి.సి, వంటి పేదవారు చదువుతున్నారా అనే కోణంలో మనం చిన్న చూపు చూస్తున్నారనే భావజాలం విద్యార్థుల్లో వస్తుంది. అది మంచిది కాదు. మనం ఏ కులంలో పుడతామో చెప్పి పెట్టలేదు. కులం అభివృద్ధికి ఆటంకం కారాదు. తెలంగాణ వచ్చిన తర్వాత ఉద్యోగుల జీతాలు పెంచారు. అన్ని వర్గాల వారి జీతాలు పెంచారు. తెలంగాణ కానుక అందరికి వస్తుంది. కానీ, విద్యార్థుల మెస్ చార్జీలకు, స్కాలర్‌షిప్‌లకు మాత్రం తెలంగాణ కానుక రాలేదు. ముఖ్యమంత్రిగారు గతంలో అనేక సందర్భాలల్లో తెలంగాణ కానుక విద్యార్థులకు ఇస్తామని చెప్పారు. అదే విధంగా ఇతర సౌకర్యాలను కూడా కాస్మోటిక్ చార్జీలను పెంచవలసినటువంటి అవసరం ఉన్నది. అదే విధంగా హెయిర్ కటింగ్ , ఛార్జీలు రూ. 12లు ఇస్తున్నారు. అవి సరిపోవు. రెండు జతల బట్టలు కుట్టించుకోవడానికి రూ. 40 ఇస్తున్నారు. ఇప్పుడు ఒక జత బట్టలు కుట్టడానికి రూ. 40లు అవుతుంది. కాబట్టి ఈ ఛార్జీలు వారికి సరిపోవు. కాస్మోటిక్ ఛారీకర్చులు అబ్బాయిలకు రూ. 50లు, అమ్మాయిలకు ఏడవ తరగతి వరకు రూ.55, ఎనిమిదవ తరగతి నుంచి ఉన్న విద్యార్థులకు రూ.75 ఇస్తున్నారు. వాటిని కాలేజీ హాస్టల్ విద్యార్థులకు ఇవ్వడం లేదు. వాటిని ఎక్స్‌టెండ్ చేయవలసిన అవసరం ఉన్నది.

**10.50 ఉ.** గతంలో పాకెట్ మనీ క్రింద నెలకు రూ. 50 ఇచ్చేవారు. ఇప్పుడది డ్రాప్ అయింది దాన్ని తిరిగి ప్రారంభించి ఆ మొత్తాన్ని పెంచాల్సిన అవసరం ఉంది. విద్యార్థులకు పండుగలకు గాని, రిపబ్లిక్ డే లేదా, 15 ఆగష్టుకు గాని ఒక్క రూపాయి మాత్రమే ఇస్తున్నారు. ఒక్క రూపాయికి స్పెషల్ భోజనాన్ని గతంలో పెంచ లేదు. కనీసం మీరైనా దాన్ని గుర్తించి ఆ ఒక్క రూపాయిని రూ.100 చేస్తే వాళ్లు పండుగ జరుపుకుంటారు. 200 మంది విద్యార్థులున్నా ఇద్దరే వర్కర్లు ఉంటున్నారు. ఒక్కొక్క వార్డెన్‌కు నాలుగు నాలుగు హాస్టళ్లు ఉన్నాయి. ఈ విధంగా హాస్టళ్ల పరిస్థితి అత్యంత దుర్భరంగా, దయనీయంగా తయారయ్యాయి. ఒక్కొక్క రూమ్‌లో 5 మంది ఉండాల్సిన దగ్గర 15, 20 మందిని పందుల దొడ్డిలో కట్టేసినట్లుగా వీరిని కూడా ఆ విధంగా ఉంచుతున్నారు. ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఇది చాలా ముఖ్యమైన విషయం, వేరే విషయాలు ఏమీ మాట్లాడ్డం లేదు. ఇప్పుడు మీరు ప్రజలకు సంబంధించి రేషన్ కార్డుల మీద మాట్లాడ్డానికి మంచి సమయం ఇచ్చారు. దాన్ని మేమంతా అప్రీషియేట్ చేస్తున్నాము. అలాగే హాస్టల్ విద్యార్థులు భావి భారత పౌరులు కాబట్టి ఈ విషయాన్ని మానవీయ కోణంలో చూడాలి. విజ్ఞానాన్ని పెంపొందించే కేంద్రాలుగా, భారతీయ సమాజాన్ని అభివృద్ధి చేసి, కులము, పేదరికము లేని అగ్ర దేశంగా భారతదేశాన్ని అభివృద్ధి చేసే విధంగా హాస్టళ్లు అభివృద్ధి చెందాలి. ఆ విధంగా అభివృద్ధి చెందడానికి మౌలిక సదుపాయాలు కల్పించాలి. విద్య, భోజనం, మొదలైన విషయాల మీద పరిణామాత్మకమైన మార్పులు తీసుకు రావాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఈ విషయంలో తమరు జోక్యం చేసుకొని మెస్ ఛార్జీలను పెంచే విధంగా చూడాలి. మాకు రాజకీయాలు వద్దు, లక్ష్య సాధనే ముఖ్యం పిల్లలు బాగా చదువుకోవాలి, పిల్లలకు మంచి ఆహారం పెట్టాలి. ఈ విషయంలో మంత్రి గారు పెద్ద మనసు చేసుకొని ముఖ్యమంత్రి గారితో మాట్లాడి పెరిగిన ధరల ప్రకారం మెస్ ఛార్జీలను పాఠశాల, కళాశాల హాస్టల్ విద్యార్థులకు పెంచాలి. ఈ మెస్ ఛార్జీలను రెసిడెన్షియల్ పాఠశాలల హాస్టళ్లకు కూడా పెంచాలి.

సొంత భవనాల విషయానికి వస్తే, బి.సి. వెల్ఫేర్, ఎస్.సి. వెల్ఫేర్, ఎస్.టి. వెల్ఫేర్ లకు ప్రతి సంవత్సరం వందల కోట్ల రూపాయల

బడ్జెట్‌ను కేటాయిస్తున్నారు. గత మూడు సంవత్సరాల నుంచి బి.సి. వెల్ఫేర్‌కు సంబంధించి స్టడీ సెంటర్లకు గాని కాలేజ్ హాస్టల్స్‌కు సంబంధించి గాని ఒక బిల్డింగ్ కూడా కట్టలేదు. దాని మీద ఒక రివ్యూ మీటింగ్ కూడా జరుగ లేదు. వెంటనే సొంత భవనాల నిర్మాణం జరగాలి. ఎస్.సి. వెల్ఫేర్‌కు సంబంధించి బడ్జెట్ కేటాయింపుల్లో సబ్ ప్లాన్ బడ్జెట్‌లో రెండు రకాలుగా బడ్జెట్ ఉంటుంది. కానీ ఒక బిల్డింగ్ కూడా కట్టకుండా ఆ బడ్జెట్ ల్యాప్స్ అయిపోతోంది. అదే విధంగా రెసిడెన్షియల్ పాఠశాల విషయంలో ప్రభుత్వం తీసుకున్న శ్రద్ధను మేము అభినందిస్తున్నాము. ఇదే సమయంలో కాలేజ్ హాస్టళ్ళు, బి.సి. హాస్టళ్లు, పాఠశాల హాస్టళ్లకు సొంత భవనాలను అన్ని సౌకర్యాలతో నిర్మించినట్లైతే అక్కడ చదువుకొనే వారిని డాక్టర్లు, ఇంజనీర్లు, ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడానికి అవకాశం ఉంటుంది. వారికి మంచి చదువును అందించి జ్ఞానవంతులుగా తయారు చేసి సమాజంలో వారిని ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దాలని తమరి ద్వారా ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

**డా. జి. చిన్నా రెడ్డి(వనపర్తి):–** గౌరవ మంత్రి వర్యులు కళాశాలల, పాఠశాలల సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థుల మెస్ ఛార్జీలను పెంచే ప్రతిపాదన ఏదన్నా ఉందా అని అడిగితే లేదన్నారు. ఇది సరైన సమాధానం కాదు. ఈ మధ్య విజ్ఞేశ్ అనే ఫార్మసీ విద్యార్థి పాలమూరు యూనివర్సిటీలో ఆమరణ నిరాహార దీక్ష చేయడం జరిగింది. కారణమేమంటే ప్రభుత్వం మెస్ ఛార్జీల క్రింద ఎస్.సి. విద్యార్థులకు నెలకు రూ. 820, బి.సి. విద్యార్థులకు నెలకు రూ.620 ఇస్తుంటే మా మెస్ బిల్లులు మాత్రం రూ. 1,400, రూ. 1,500 వస్తున్నాయి. మిగిలిన డబ్బులు మా బీద కుటుంబాలు కట్టలేవు అందుకే ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నామని చెప్పడం జరిగింది. ఈ విషయం మీద మానవీయ కోణంలో మరొకసారి పరిశీలన చేసి ఈ మెస్ ఛార్జీలను పెంచాలని తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

గౌరవ మంత్రి గారు వారిచ్చిన లిస్ట్‌లో ప్రీ మెట్రిక్ హాస్టళ్ల బిల్డింగ్స్ ఎక్కడెక్కడ ఉన్నాయి సంఖ్య ఎంత అని ఇచ్చారు. పోస్ట్ మెట్రిక్ మీద కూడా మనం దృష్టి పెట్టాలని సవినయంగా మనవి చేస్తున్నాను. ఉదాహరణకు వనపర్తి నియోజక వర్గంలో హెడ్ క్వార్టర్ ఈ రోజు జిల్లా కేంద్రం కూడా అయింది. అక్కడ పోస్ట్ మెట్రిక్ కళాశాల, ఎస్.సి. హాస్టళ్లు రెండూ నడుస్తున్నాయి. వాటికి సొంత భవనాలు లేవు, భవన యజమానులు ఎవరు కూడా వారికి అద్దెకు ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. ఒకవేళ అద్దెకు ఇచ్చినా అరకొర వసతులతో అబ్బాయిలు చాలా ఇబ్బంది పడుతున్నారు. అమ్మాయిల సంగతి చెప్పాల్సిన అవసరం లేదు. రెండు అమ్మాయిల పోస్ట్ మెట్రిక్ ఎస్.సి. హాస్టళ్లు ఉన్నాయి. వారికి కూడా చాలా ఇబ్బందిగా ఉంది. మేము ప్రభుత్వ స్థలాన్ని కూడా సేకరించాము. ఎస్.సి. సబ్ ప్లాన్ క్రింద మీరు నిధులు కేటాయించి ఈ నాలుగు భవనాలను కట్టాల్సిందిగా నేను కోరుతున్నాను. బి.సి. అమ్మాయిలు, అబ్బాయిల హాస్టళ్లకోసం కూడా స్థలాలు సేకరించాము. వారికి కూడా మీరు నిధులు కేటాయించి నాణ్యతతో కూడిన సౌకర్యవంతమైన భవనాలను కట్టిస్తే వారు బాగా చదువుకోవడానికి అవకాశం కల్పించిన వారమౌతాము. ఎస్.టి. సబ్ ప్లాన్ ద్వారా మేము ఇచ్చిన స్థలంలో చందూలాల్ గారి శాఖ ద్వారా గిరిజన బాలుర కళాశాల, బాలికల కళాశాల హాస్టళ్లు కూడా నిర్మించుకోవడం జరిగింది. అందుకే పోస్ట్ మెట్రిక్ విద్య మీద కూడా దృష్టి పెట్టాలని సవినయంగా మనవి చేస్తున్నాను. బీద పిల్లలే హాస్టళ్లలో ఉంటున్నారు కాబట్టి మెస్ ఛార్జీలను మేము పెంచము అనకుండా ఇప్పుడున్న ధరల ప్రకారం మెస్ ఛార్జీలను పెంచాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి మనవి చేస్తున్నాను. వారికి సరైన వసతిని, భోజనాన్ని కల్పిస్తేనే వారు బాగా చదువుకుని వృద్ధిలోకి వచ్చే అవకాశం ఉంటుందని తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

**శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట): –** నా నియోజక వర్గంలో సీనియర్ స్టూడెంట్స్ హాస్టల్ ఉంది. తెలంగాణ రాష్ట్రంలో గాని సమైక్య ఆంధ్రలో గాని అతి పెద్ద హాస్టల్ అది. అక్కడుండి చదువుకున్న వాళ్లలో చాలా మంది మంత్రులు, ఎమ్.ఎల్.ఏ.లు, ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్.లు అయ్యారు. నేనే స్వయంగా ఎస్.టి.పి. ఫండ్ నుంచి లైబ్రరీ కూడా నిర్మాణం చేయించాను. దాన్ని నిర్మించి రెండు సంవత్సరాలు అయినా ఇంత వరకు అందులో ఒక కుర్చీ, బెంచీలేదు. అందులో ఉండాల్సిన పుస్తకాలు కూడా లేవు. తెలంగాణ రాష్ట్రంలోని అదిలాబాద్ మొదలుపెడితే మహబూబ్ నగర్ వరకు అన్ని జిల్లాల సీనియర్ స్టూడెంట్స్ ఆ కాచీగూడ హాస్టల్లో వెయ్యి మంది పైన ఉంటారు. మేము పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కు వెళ్లడానికి కావాల్సిన కాంపిటీటివ్ బుక్స్ పెట్టి లైబ్రరీని ఏర్పాటు చేయమని అక్కడ ఉండే స్టూడెంట్స్ అడుగుతున్నారు. లైబ్రరీల్లో చదువుకోవాలన్నా కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కు వెళ్లాలన్నా కంప్యూటర్లు కూడా ఉంటే బాగుంటుంది. బయటకు వెళ్లి వారు సైబర్ కేఫ్‌లలో డబ్బులు పెట్టి చదువుకోలేరు. పెద్ద హాస్టళ్లలో కంప్యూటర్లు పెట్టి ఇంటర్నెట్ కనెక్షన్ ఇచ్చినట్లైతే అక్కడున్న ఎస్.సి. మరియు దళిత విద్యార్థులు చదువుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈరోజు రోడ్ల మీద ఎవరి కోసం వైఫై ఇస్తున్నాము. వసతి గృహాల్లో స్పోర్ట్స్ మెటీరియల్ లేదు, బాత్‌రూమ్‌లు

కట్టి రెండు సంవత్సరాలైనా పేమెంట్ ఇవ్వలేదని ఆ బాత్‌రూమ్‌లకు వాటర్ కనెక్షన్ ఇవ్వలేదు. ఓపెన్ ప్లేసుల్లో పిల్లలు స్నానాలు చేస్తుంటే ఆ చుట్టు ప్రక్కల కాలనీల వారంతా ఇబ్బంది అవుతోందని కంప్లైంట్ చేస్తున్నారు. అలాగే సి.సి. టి.వి. కెమెరాలు కూడా పెట్టాలి, ఎందుకంటే చాలా మంది వస్తుంటారు వెళ్తుంటారు, ఎప్పుడు ఎలా ఉంటుందో తెలీదు. ఆ హాస్టల్ బిల్డింగ్ కూడా దాదాపు 40, 50 సంవత్సరాల క్రితం కట్టినది, శిథిలావస్థలో ఉంది. క్రొత్తబిల్డింగ్‌ను నిర్మాణం చేయాలని అడిగాము. గతంలో న్యూస్ పేపర్లు ఇచ్చేవారు కానీ ఇప్పుడు ఆ ఎస్.సి. హాస్టల్‌కు న్యూస్ పేపర్ కూడా ఇవ్వడం లేదు. పరిస్థితి అంత దారుణంగా ఉంది. ఈ హాస్టల్ ప్రక్కన కొంత డిస్ప్యూటెడ్ ల్యాండ్ ఉంది అది అక్విజేషన్ చేసి హాస్టల్ కోసం క్రొత్తబిల్డింగ్ నిర్మాణం చేపట్టాలి. వెయ్యి మంది దాకా విద్యార్థులు పి.జి. చేసి కాంపిటేటివ్ ఎగ్జామ్స్‌కు ప్రిపేర్ అయ్యే వాళ్లు ఆ హాస్టల్లో ఉన్నారు. కాబట్టి మంత్రి గారు మీరు ఒకసారి ఆ హాస్టల్‌ను విజిట్ చేసి అభివృద్ధి చేసే విధంగా చర్యలు చేపట్టాలని మీ ద్వారా కోరుతున్నాను.

11.00 ఉ. **శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ (మహబూబ్‌నగర్): –** అధ్యక్షా, బీసి, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ హాస్టల్స్‌లో చదువుకోడానికి గ్రామీణ ప్రాంతాల నుండీ పేద ప్రజలు వస్తారు. ఇన్ని సంవత్సరాల నుండి ఏ ప్రభుత్వం కూడా హాస్టల్స్ గురించి ఆలోచించ లేదు. గతంలో హాస్టల్స్‌లో దొడ్డు బియ్యం, పురుగుల బియ్యం అన్నం తినేవాళ్లు. ఇప్పుడు హాస్టల్స్‌లో సన్నబియ్యంతో అన్నం పెడుతున్నారు. చరిత్రలో ఈ విధంగా ఎప్పుడూ పెట్టలేదు. ఇప్పుడు ఈ రాష్ట్రంలో పెట్టారు. హాస్టల్స్‌కు సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వం ఆలోచించింది. హాస్టల్స్‌లో చాలా మంది విద్యార్థులు కింద పడుకుంటున్నారు. వారికి బెడ్స్ ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉందా? వాస్తవంగా హాస్టల్స్‌కి సంబంధించి చాలా అభివృద్ధి జరిగింది. కంప్యూటర్లను ప్రతి హాస్టల్‌లోని ప్రతి రూమ్‌లో ఏర్పాటు చేస్తున్నారు. ఒక రూమ్‌కి ఇంత మంది విద్యార్థులే ఉండాలన్న ప్రతిపాదన ఏమైనా ఉందా? బీసి రెసిడెన్షియల్ హాస్టల్స్‌కి సంబంధించి గతంలో 23 ఉంటే, ఒక్క సంవత్సరంలోనే 119 హాస్టల్స్‌ను మంజూరు చేసి, నియోజకవర్గానికి ఒక హాస్టల్‌ను కేటాయిస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. సొంత భవనాలలో వాటిని ఏర్పాటు చేసుకొని అన్ని బిల్డింగ్స్‌కి ఒకేసారి ఇనాగరేషన్ చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

**శ్రీ ఎస్.ఏ. సంపత్ కుమార్ (ఆలంపూర్): –** అధ్యక్షా, ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు అందించిన వెల్ఫేర్ స్కీమ్స్ ద్వారా మేము ఈ స్థాయి వరకూ వచ్చాము కనుక వారి గురించి మాట్లాడవలసిన బాధ్యత మా మీద ఉంది. గౌరవ ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రెసిడెన్షియల్ స్కూల్స్‌కి సంబంధించి ప్రభుత్వం చూపుతున్న చొరవకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. గతంలో రూ. 13 కోట్లతో రెసిడెన్షియల్ స్కూల్స్ కడితే, పెరిగిన ఖర్చులకు అనుగుణంగా ఇప్పుడు వాటి కోసం రూ. 20 కోట్లు వెచ్చిస్తున్నారు. వీకర్ సెక్షన్స్‌కి చెందిన వారిలో అకడమిక్ స్టాండర్డ్స్ పెంచాలని డబ్బు ఖర్చుపెడుతున్నారు. మెస్ ఛార్జెస్ పెంచడానికి ఎక్కువ నిధులు అవసరం పడదు. ఆ విషయాన్ని మానవీయ కోణంలో ఆలోచించాలి. మీరు జిల్లాల వారీగా లిస్ట్ ఇచ్చారు. వివిధ జిల్లాలలో 642 ప్రీ మెట్రిక్ హాస్టల్స్ ఏ రకంగా ఉన్నాయో చెప్పారు. ఈ రెండున్నర సంవత్సరాలలో 76 సంక్షేమ హాస్టల్స్ నిర్మించబడ్డాయి. ఆ 76 హాస్టల్స్ ఎక్కడున్నాయో చెప్పాలి. కృష్ణయ్య గారు అన్ని విషయాలు చెప్పారు. మేము హాస్టల్స్‌కి అప్పుడప్పుడు వెళ్లి విద్యార్థులతో భోజనం చేస్తున్నాము. హాస్టల్స్‌లో విద్యార్థులకు పెట్లు, దుస్తులు ఉండడంలేదు. అదే విధంగా ఒక టాయిలెట్‌ను రిపేర్ చేయడానికి మూడు నుండి అయిదు వేల రూపాయల ఖర్చు అవుతోంది. దాని కోసం ఫైల్ కింది నుండి పై స్థాయి వరకూ వెళ్లి అప్రూవ్ అయి వచ్చేసరికి పుణ్యకాలం గడిచిపోతుంది. ఆ డబ్బును మేము ఇచ్చి టాయిలెట్స్ రిపేర్ చేయించుకుంటున్నాము. ఈ విషయంలో కలెక్టర్, డీసీడబ్ల్యూఓలకు అధికారం ఇచ్చి చేయిస్తే సరిపోతుంది. ఇవి చిన్న విషయాలు అయినప్పటికి వారి జీవితాలలో పెద్దఉత్తున ప్రమాదం చూపే అవకాశం ఉంది. దాని వల్ల వారు చదువులో ఇంట్రస్ట్ చూపడం తగ్గిపోతుంది. అకడమిక్ స్టాండర్డ్స్ తగ్గిపోయే ప్రమాదం ఉంది. హాస్టల్ బిల్డింగ్స్ ఇరుకుగా ఉంటున్నాయి. హాస్టల్స్‌లో ఫ్యాన్లు తిరుగుతుంటే గర గర శబ్దం వస్తోంది. ఆ బిల్డింగ్స్ ఎప్పుడు కూలిపోతాయో తెలియదు. ఈ రకమైన ఇబ్బందులు హాస్టల్స్‌లో ఉంటున్నాయి. మనం డబ్బులు కేటాయిస్తున్నాము, బాగానే ఉంది. మూడవ ప్రశ్నకు సంబంధించి గౌరవ మంత్రి గారు, నవంబర్, 2016 నుండి ఒక బెడ్‌కి రూ.8000 ఇచ్చే విధంగా జీఓ 49 ఇష్యూ చేశారు. మీరు ఈ విషయమై సంబంధిత అధికారులతో చర్చించండి. గ్రౌండింగ్ అవ్వడం లేదు. ప్రాసెస్‌లో డిలే అవుతుంది. Accelerated Mode లో ముందుకు వెళ్తే బాగుంటుందని నా సూచన. ఎడ్యుకేషన్ విషయంలో మా జిల్లా వెనుకబడింది. చాలా తక్కువ హాస్టల్స్ మా జిల్లాలో ఉన్నాయి. గద్వాల జిల్లాలో 11 బాయిస్ హాస్టల్స్, 2 గర్ల్స్ హాస్టల్స్ ఉన్నాయి. మిగిలిన చోట్ల దాదాపు 20-30 దాకా ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో అకడమిక్ స్టాండర్డ్స్‌ను పెంచవలసిన అవసరం ఉంది.

**శ్రీ జి. జగదీశ్ రెడ్డి (ఎస్సీ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి):–** అధ్యక్షా, ప్రశ్నకు సంబంధించి కృష్ణయ్య గారు, చిన్నారెడ్డి గారు, కిషన్ రెడ్డి గారు, శ్రీనివాస్ గౌడ్ గారు, సంపత్ కుమార్ గారు మాట్లాడారు. ఉన్న పరిస్థితులను గురించి చెప్పారు. నిజమే అధ్యక్షా. 2014 వరకూ ఉన్న పరిస్థితులను గురించి చాలా స్పష్టంగా చెప్పారు. అందులో ఎటువంటి సందేహం లేదు. తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత హాస్టల్స్ విషయంలో చర్చ వచ్చింది. గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు, ఆర్థిక మంత్రి గారు ముఖ్యమంత్రి గారితో హాస్టల్స్ గురించి చర్చిస్తున్నప్పుడు, హాస్టల్స్ పరిస్థితి ఏ విధంగా ఉందని ముఖ్యమంత్రి గారు అడిగినప్పుడు, వారు ఏమన్నారంటే, మేము ఇన్ని రోజులు పురుగుల అన్నం తిన్నాము, పెరుగు అన్నం తినలేదని విద్యార్థులు అనుకుంటున్నారని చెప్పారు. అప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక్క నిమిషం కూడా ఆలోచించకుండా ఈ టేబుల్ మీద మనం ఏ అన్నం తింటున్నామో అదే విధంగా హాస్టల్స్ విద్యార్థులకు సన్నబియ్యం పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు. నేను మెస్ ఛార్జెస్ పెంచము అని చెప్పలేదు, పెంచే ప్రతిపాదన ప్రస్తుతానికి లేదని చెప్పాను. సభ్యులు అర్థం చేసుకుంటారని చెబుతున్నాను. నేను ఉన్న విషయం చెప్పాను. 2014-15లో ఉత్తీర్ణత శాతం 86 ఉంటే, ఇప్పుడు 95 శాతానికి చేరింది. హాస్టల్స్ విషయంలో ఈ ప్రభుత్వం ఎంత శ్రద్ధ తీసుకుందో ప్రభుత్వానికి ఎంత శ్రద్ధ ఉందో దీనిని బట్టి అర్థం అవుతోంది. హాస్టల్స్ నిర్మాణం గురించి చిన్నారెడ్డి గారు ప్రస్తావించారు. 2014 జూన్‌నాటికి 73 హాస్టల్స్ ఉంటే, ఇప్పుడు 160 కాలేజ్ హాస్టల్స్ నిర్మాణం చేశామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా కృష్ణయ్య గారు, సంపత్‌కుమార్ గారు, శ్రీనివాస్ గౌడ్ గారు అడిగారు. ప్రత్యేకమైన బడ్జెట్ పెట్టి ఎక్కడిక్కడ అవసరాలు తీర్చే విధంగా స్థానిక అధికారులకు, జిల్లా కలెక్టర్స్‌కు పర్మిషన్ ఇస్తే సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. దానిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ సంవత్సరం రూ. 100 కోట్లు ప్రత్యేక హెడ్ కింద నిధులు కేటాయించడం జరిగింది.

**11.10 ఉ.** ప్రీ మెట్రిక్ హాస్టళ్లకు కూడా రూ. 190 కోట్లు కేటాయించడం జరిగింది. హాస్టళ్లకు, పాఠశాలలకు సంబంధించిన పక్కా భవనాలను నిర్మాణం చేసుకోవాల్సిన ఆవశ్యకతను ప్రభుత్వం గుర్తించింది. అదే విధంగా స్టడీ సర్కిళ్లకు సంబంధించి కూడా గౌరవ సభ్యులు ఆర్. కృష్ణయ్య గారు అడిగారు. స్టడీ సర్కిళ్లు గతంలో హైదరాబాదులో ఒకటే ఉంటే ఇప్పటివరకు స్టడీ సర్కిళ్లు ఎస్సీలకు తొమ్మిది, ఎస్.టిలకు నాలుగు, బి.సిలకు అయిదు జిల్లాలలో ప్రారంభించాం. వీటికి సంబంధించిన పక్కా భవనాలను బి.సిలకు ఇప్పటికే మూడు భవనాల నిర్మాణాలను కూడా ప్రారంభించాం.

అదే విధంగా ఎస్.సి అమ్మాయిలకు సంబంధించిన హాస్టళ్లను ఏర్పాటు చేయడంకోసం ఎక్కడ కూడా బిల్డింగులు అద్దెకు ఇవ్వడం లేదని గౌరవ సభ్యులు సంపత్ గారు చెప్పిన మాట వాస్తవం. ముఖ్యమంత్రిగారు అది దృష్టిలో పెట్టుకొని హాస్టల్ బిల్డింగులే కాదు, రూములు అడిగితే కూడా ఇచ్చే పరిస్థితి లేదు, ఇంకా ఆ వివక్ష కొనసాగుతున్న దారుణమైన పరిస్థితులున్నాయని ఆలోచించి మహిళల కొరకు ప్రత్యేకంగా రెసిడెన్షియల్ కళాశాలలను ఏర్పాటుచేయాలనే నిర్ణయం తీసుకున్నారు. కేసీఆర్ గారు ముఖ్యమంత్రి కాకముందే ఉద్యమ సమయంలోనే అంటే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకంటే రెండు సంవత్సరాల ముందే వారు సూర్యాపేటలో పెద్ద బహిరంగ సభ పెట్టినప్పుడు ఆ సభలోనే రేపటి తెలంగాణ ఎలా ఉండాలనే అంశాన్ని చర్చకు తీసుకొచ్చి ఈ రాష్ట్రంలో 85 శాతానికి పైగా బడుగు, బలహీన వర్గాలు, గిరిజన, దళిత, మైనారిటీ వర్గాల ప్రజలున్నారు, వారి అభివృద్ధి కోసమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కొట్లాడుతున్నాం, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఆయా వర్గాలకు ఏ రకమైన ఉపయోగాలుంటాయనే విషయాన్ని ఆరోజే చెప్పారు. దళితులకు మూడెకరాల భూమి పాలసీ కావచ్చు, కేజీ టు పీజీ ఉచిత విద్య కావచ్చు, ఇవన్నీ గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టిలో ఉన్నాయి.

కాబట్టే విద్యా ప్రమాణాలను పెంచే విషయంలో ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకమైన విజన్ ఉంది. కేవలం సంక్షేమం కోసం నిధులిస్తున్నామనే భావన కాకుండా ఒక్క తరాన్ని గనుక ప్రభుత్వం అనుకున్న స్థాయిలో విద్యా ప్రమాణాలను అందిస్తే ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరిని సరైన ప్రమాణాలతో చదివిస్తే ఒక అద్భుతమైన జాతి నిర్మాణమవుతుందని గౌరవ ముఖ్యమంత్రిగారు ఎన్నో సందర్భాలలో చెప్పారు. ఇవ్వాళ గౌరవ సభ్యులు చెప్పిన అన్ని సూచనలను పరిగణనలోనికి తీసుకుంటాం. తప్పకుండా విద్యా ప్రమాణాలను పెంచడానికి ఒకవైపు అకాడమిక్‌గా చర్యలు తీసుకుంటూనే వసతుల విషయంలో కూడా తప్పనిసరిగా గౌరవ సభ్యులు వెలిబుచ్చిన ఆందోళనను పరిగణనలోనికి తీసుకుంటాం. ఇంకా మెస్ చార్జీలు పెంచడం, కంప్యూటర్ల విషయం, బెడ్లు ఇచ్చే విషయమే కాకుండా గ్రామీణ ప్రాంతాలలో ఈ మధ్య చలి ఎక్కువగా ఉన్నందున హాస్టల్ విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారంటే వెంటనే గౌరవ ఉపముఖ్యమంత్రిగారు నేను కూర్చొని మాట్లాడి సుమారు 3 లక్షల మంది హాస్టల్ విద్యార్థులకు రగ్గులు కొనివ్వాలని ఆర్డర్ ఇచ్చాం, అవి

కూడా వారం, పది రోజుల్లో ఇవ్వడానికి ఏర్పాటు చేస్తాము. ఈ రకంగా విద్యార్థులకు సంబంధించి ఎక్కడ ఏ చిన్న సమస్య వచ్చినా తప్పకుండా ప్రభుత్వం స్పందిస్తుంది. ప్రభుత్వానికి ఆ కన్సర్న్ ఉంది. గౌరవ సభ్యులకు కూడా అంతే కన్సర్న్ ఉండి చెప్పారని నేను భావిస్తున్నాను. అది మనందరి బాధ్యత. తప్పకుండా ఇంకా విద్యార్థుల జీవితాలు మెరుగుపడటానికి, విద్యా ప్రమాణాలు పెంచడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో అలాంటి చర్యలు తీసుకుందాం. నేను గౌరవ శాసనసభ్యులకు కూడా రిక్వెస్ట్ చేసేదేమిటంటే ఇప్పుడు సభ్యులు చెప్పిన ప్రతి సమస్యను నోట్ చేసుకున్నాను. ప్రతి సమస్య గురించి పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. ఇంకా కూడా శాసనసభ్యులు తమ నియోజకవర్గాలలో ఎక్కడ పర్యటించినా తప్పనిసరిగా ఎస్సీ, ఎస్టీ, బి.సి, మైనారిటీ హాస్టల్స్‌లో దేనినైనా సందర్శించండి. ప్రభుత్వం అందజేస్తున్నవి ఏమిటి, ఎక్కడైనా లోపాలు జరుగుతున్నాయా అనేవి గౌరవ శాసనసభ్యులు కూడా ఎప్పటికప్పుడు చెక్ చేయాలని, దానిద్వారా విద్యా ప్రమాణాలు పెంచడానికి, హాస్టళ్లలో వసతులు మెరుగుపర్చడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Question No.2041 Minister for Information & Technology.

## పారిశ్రామిక కారిడార్లకు ప్రోత్సాహం

*ప్రశ్న నెం. (2041)

సర్వశ్రీ దాస్యం వినయ్‌భాస్కర్(వరంగల్) వెస్ట, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, (జనగాం), ఆరూరి రమేష్, (వర్ధన్నపేట్), పైళ్ళ శేఖర్ రెడ్డి, (భువనగిరి):– సమాచార సాంకేతిక విజ్ఞాన, పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో నూతన పారిశ్రామిక కారిడార్లను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించిన విషయం వాస్తవమేనా; అయితే ఆ వివరాలేమిటి;

(ఆ) హైదరాబాద్ వరంగల్ పారిశ్రామిక కారిడార్ల మధ్య అభివృద్ధి చేయాలని ప్రతిపాదించిన క్లస్టర్ల సంఖ్య ఎంత, ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన పరిశ్రమల క్లస్టర్ వారీ వివరాలు ఏమిటి;

(ఇ)ఎప్పటిలోగా ఈ కారిడార్ పనులను ప్రారంభించడము వుతుంది;

(ఈ) ఈ కారిడార్ల ద్వారా ఎంతమంది వ్యక్తులకు ఉపాధి అవకాశాలను నేరుగా, పరోక్షంగా సమకూర్చడమువుతుంది?

సమాధానం

(అ) మెదక్‌లోని జాతీయ పెట్టుబడి తయారీ జోన్ (ఎన్.ఐ.ఎం.జెడ్.), హైదరాబాదు ఫార్మా సిటీ (హెచ్.పి.సి.)తో పాటుగా, హైదరాబాదు – వరంగల్ మార్గాన ప్రత్యేకించి పారిశ్రామిక క్లస్టర్లను ఏర్పాటు చేయడాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఇటీవలె ఆమోదించిన జాతీయ పెట్టుబడి కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్టు (ఎన్.ఐ.సిడి.ఐటి.)లో హైదరాబాద్ – వరంగల్ కారిడార్‌ను చేర్చాలని కేంద్ర ప్రభుత్వానికి ఒక అభ్యర్థనను చేయడము వుతున్నది.

(ఆ) ఆరంభ సాధ్యాసాధ్యతల ఆధారంగా, హైదరాబాదు – వరంగల్ పారిశ్రామిక కారిడార్‌పై 3 క్లస్టర్లను ప్రతిపాదించడమయింది.

1. యాదగిరి క్లస్టర్:
   . ఐటి/ ఐటి ఇ ఎస్
   . మెడికల్ హబ్
   . ఖనిజ ఆధారిత పరిశ్రమలు
   . డ్రై పోర్ట్ – లాజిస్టిక్ హబ్
   . రవాణా హబ్
2. జనగాం క్లస్టర్:
   .ఖనిజ ఆధారిత పరిశ్రమలు
   . ఆహార ప్రాసెసింగ్ యూనిట్లు
   . తోళ్ళ సంబంధిత యూనిట్లు
3. వరంగల్ క్లస్టర్:
   . ఐటి / ఐటి. ఇ. ఎస్.
   . జౌళి పార్కు
   . వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు
   . సంస్థాగత / విద్యాపరమైన క్లస్టర్

(ఇ) రంగం యొక్క నిర్దిష్ట అభివృద్ధిని నిర్ధారించడం కోసం సామర్థ్యాన్ని గుర్తించడంలో సవిరమైన ప్రణాళికను రూపొందించడమవుతున్నది. ఇప్పటివరక, ఒక మెగా జౌళి పార్కు (కాకతీయ జౌళి పార్కు)ను ప్రతిపాదించడమయింది, 1000 ఎకరాల కోసం అంటే 1వ దశకు డిపి ఆర్‌ను రూపొందించడమయింది.

(ఈ) పారిశ్రామిక యూనిట్లను ఏర్పాటు చేసిన తర్వాత వివరాలు తెలుస్తాయి.

**శ్రీ వినయ్ భాస్కర్:–** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే విధంగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతోబాటు పెద్దపెద్ద పరిశ్రమలు వచ్చేందుకు కృషి చేయడం నిజంగా అభినందించదగిన విషయం. హైదరాబాదు తరువాత వరంగల్‌ను అతి పెద్ద నగరంగా గుర్తించి వరంగల్‌కు అనేక అభివృద్ధి కార్యక్రమాల గురించి అనేకమైన నిధులు కేటాయిస్తున్నందుకు వరంగల్ ప్రజల పక్షాన గౌరవ ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ గతంలో సమైక్య రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వాలు పరిశ్రమల అభివృద్ధికి ఒక పాలసీ అంటూ లేక వేలాది మంది నిరుద్యోగ యువకులు బాధ పడుతున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత నిరుద్యోగ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక కొత్త ఇండస్ట్రియల్ పాలసీని తీసుకురావడం సింగిల్ విండో సిస్టం ద్వారా కొత్తకొత్త ఇండస్ట్రీలు మన రాష్ట్రానికి రావడం చాలా సంతోషదాయకం.

అదే రకంగా వరంగల్ నగరంలో పదివేల మందికి ప్రత్యక్షంగా మరో ఇరవై వేల మందికి పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నటువంటి ఆజంజాహిమిల్స్ గత ప్రభుత్వాల పుణ్యమా అని అవి మూతబడ్డాయి. అదే స్థాయిలో కొత్త ఇండస్ట్రీ పాలసీ కారణంగా ఐ.టి రంగం, అదే విధంగా మ్యాన్యుఫ్యాక్చరింగ్ రంగాన్ని తీసుకొచ్చేందుకు ఈ పాలసీ దోహదపడుతుంది. గత సంవత్సరమే ఐ.టి శాఖామాత్యులు గౌరవనీయులు కేటీఆర్ గారి ఆధ్వర్యంలో పెద్ద ఐ.టి కంపెనీ సైల్ టెక్నాలజీని అక్కడ స్థాపించడం జరిగింది. ఇంకా అటువంటి కంపెనీలు వరంగల్‌కు రాబోతున్నాయా? ఇప్పటికే వరంగల్‌కి రైలు కనెక్టివిటీ ఉంది, రోడ్డు కనెక్టివిటీ ఉంది. నీటి సరఫరా ఉంది. అదే విధంగా మామునూరు ఎయిర్‌పోర్టును గనుక పునరుద్ధరించినట్లైతే హైదరాబాదు తరువాత ఇంత పెద్ద నగరం ఉన్నందుకు ఇంకా కొత్త ఇండస్ట్రీలు రావడానికి అవకాశముంటుంది. అదే విధంగా వరంగల్‌లో టెక్స్‌టైల్ పార్కు కూడా రాబోతున్నది. దానికోసం వెయ్యి ఎకరాల భూమిని తీసుకోవడం జరిగింది. ఈ టెక్స్‌టైల్ పార్కు ద్వారా ఎన్ని యూనిట్లను స్థాపించబోతున్నారు? ఎంతమంది నిరుద్యోగ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి? వరంగల్ ఎడ్యుకేషనల్ హబ్ వేలాది మంది ఇంజనీరింగ్ విద్యార్థులు వస్తున్నారు కాబట్టి ఐ.టి రంగాన్ని ఇంకా అభివృద్ధి చేయాలని మీద్వారా గౌరవ మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**11.20 ఉ.** **శ్రీ ఆరూరి రమేష్: –** అధ్యక్షా, వరంగల్– హైదరాబాద్ ఇండస్ట్రియల్‌కారిడార్ ప్రకటన చేయడాన్ని, గత సంవత్సరం నుంచి ఐటి మరియు ఇతర పరిశ్రమలు ఆ కారిడార్‌లో రావడాన్ని స్వాగతిస్తు వరంగల్ జిల్లా ప్రజలు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదములు తెలపడం జరిగింది. ఇండస్ట్రియల్ కారిడార్‌లో టెక్స్‌టైల్ పార్కుతోబాటుగా, ఐటి కంపెనీలేవైనా వస్తున్నాయా? వర్ధన్నపేట ఔటర్ రింగ్ రోడ్ దగ్గర ప్రభుత్వ భూములు ఉన్నాయి. తోళ్లయిండస్ట్రీ ఏర్పాటు కోసం ప్రభుత్వం సహకరించినట్లైతే అక్కడి నిరుద్యోగులకు ఉపాధి లభించే అవకాశం ఉన్నది. గతంలో తోళ్లపరిశ్రమ ఏనుమాముల మార్కెట్‌ను ఆనుకోని ఉండగా ప్రస్తుతం అది సిటీగా నిర్మాణం జరిగింది. కావున, దయచేసి ఆ పరిశ్రమను ఔటర్ రింగ్ రోడ్డు వైపుకు తీసుకురావలని ఐటి శాఖ మంత్రి గారిని కోరుతున్నాను. కారిడార్ ప్రకటించి ఇప్పటికే సంవత్సరం గడిచిపోయింది. ఇంకా ఎంత కాలంలో పరిశ్రమలు వస్తాయని, ఆ ప్రాంత నిరుద్యోగ సమస్య ఎప్పటికి తీరుతుందనే విషయాన్ని తెలియజేయాలని తమరి ద్వారా ఐటి మంత్రి గారిని కోరుతున్నాను.

**డా.జె. గీత (జహీరాబాద్): –** అధ్యక్షా, In addition to the National Investment Manufacturing Zone, Medak అని చెప్పారు. మరొక మ్యానుఫాక్చరింగ్ జోన్ మెదక్‌లో వచ్చిందా, జహీరాబాద్‌లో ఉన్నదేనా, రెండోదేమైనా వచ్చిందా అనేది కరెక్టుగా కనబడటం లేదు. It is known as Zaheerabad. మీరు అంత కష్టపడి అక్కడ 12,500 ఎకరాలను ఐడెంటిఫై చేయడంతోబాటుగా ఫస్ట్ ఫేజ్ ల్యాండ్‌ని కూడా కొనుగోలు చేయడం జరిగింది. మూడు లక్షల ఉద్యోగాలు వస్తాయని ప్రజలు ఎదురు చూస్తున్నారు. జహీరాబాద్‌కు మ్యానుఫ్యాక్చరింగ్ జోన్‌గా, మ్యాన్ ఫ్యాక్చరింగ్ హబ్‌గా పేరొందించిన వచ్చిన తరువాత ఇప్పుడు దానిని మెదక్ హబ్‌గా అంటున్నారు. అక్కడి రైతులు తమ భూములను ఈ జోన్‌కు ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం మెదక్ మా జిల్లా కాదు. We are not in Medak but in Zaheerabad. సంగారెడ్డి జిల్లా కిందకు వస్తున్నాము. కావున, మెదక్ 'నిమ్జ్' అని పేర్కొన్న దానిని జహీరాబాద్ నిమ్జ్‌గానే పెట్టుకోవాలని మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీమతి కొండా సురేఖ (వరంగల్ ఈస్ట్): –** అధ్యక్షా, నేను సిగ్నేటరీని కాకపోయినప్పటికి వరంగల్ పట్టణానికి సంబంధించిన అంశం గురించి మాట్లాడే అవకాశాన్ని ఇచ్చినందుకు మీకు ధన్యవాదములు. హైదరాబాద్ తరువాత అతి పెద్ద నగరమైన

వరంగల్‌ను ఐటి, ఇండస్ట్రియల్, ఎడ్యుకేషన్ రంగాల్లో అభివృద్ధి చేయాలని వచ్చే ప్రతి యూనివర్సిటిని వరంగల్‌లో మంజూరు ఇవ్వడం, కొత్తగా వచ్చే ఐటి కంపెనీలకు కూడా వరంగల్‌లోనే శాంక్షన్ ఇస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత టెక్స్‌టైల్ పార్కు కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మన మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ప్రభుత్వం కొన్ని చర్యలు కూడా చేపట్టడం జరిగింది. పట్టణంలోని అనేక మంది మహిళలు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారు. వీలైనంత త్వరలో వరంగల్‌లో టెక్స్‌టైల్ పార్కుని పూర్తి చేసేలా ప్రణాళికలను రూపొందించాలని కోరుతున్నాను. వరంగల్ నడిబొడ్డున లెదర్ ఫ్యాక్టరీలు ఉండటం వల్ల పొల్యూషన్‌తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ల్యాండ్ చూపించినట్లైతే లెదర్ పార్కులను ఔట్‌స్కర్ట్స్‌కి మార్చుకోవడానికి యజమానులు సిద్ధంగా ఉన్నారు. కావున, ఈ రెండు విషయాలపై సమాధానాన్ని తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ చెన్నమనేని రమేష్ (వేములవాడ): –** అధ్యక్షా, వ్యవసాయ రంగంలో కొన్ని కారణాల వల్ల భూములు కోల్పోయిన వారు ఉన్న ప్రాంతంలో, రిహాబిలిటేషన్ జరిగిన ప్రాంతాల్లో ఈ పారిశ్రామిక కారిడార్‌లను పెట్టాల్సిన ఆవశ్యకత ఉన్నదని గౌరవ మంత్రివర్యులు కెటిఆర్ గారు చెప్పడం జరిగింది. మా రాజన్న, సిరిసిల్లలు కొత్త జిల్లాలు. మా నియోజకవర్గం వేముల వాడ, మంత్రిగారి సిరిసిల్ల, చొప్పదండి నియోజకవర్గాల్లోని రైతులు మిడ్‌మానేరు రిహాబిలిటేషన్‌లో భాగంగా తమ వ్యవసాయ భూములను కోల్పోయారు. కావున, వారిప్పుడు వ్యవసాయం చేసుకునే అవకాశమే లేదు. నా నియోజకవర్గంలో 20,000 మంది జనాభ నివాసాలు ఏర్పర్చుకుంటున్నారు. గత పాలకుల దూరదృష్టి లేని కారణంగా ప్రజలు వ్యవసాయ భూములు కోల్పోయి కేవలం ఇండ్లను మాత్రమే కలిగి ఉన్నారు. మంత్రి గారి నియోజకవర్గంలోని రెండు ముంపు గ్రామాలు కూడా నా నియోజకవర్గంలోకే వచ్చాయి. చొప్పదండి నుంచి మరో రెండు గ్రామాలు నా నియోజకవర్గంలోకి రావడం జరిగింది. ఇక్కడ యిండస్ట్రియల్ కారిడార్‌ను అంచలంచెలుగా చేయడానికి అవకాశం ఉన్నది. ఈ విషయమై మంత్రి గారు గతంలో సానుకూలంగా స్పందించారు. ఎంత డబ్బిచ్చినప్పటికి శాశ్వతోపాధి లేనప్పుడు మనం ముంపు గ్రామాల వారికి మంచి చేసిన వారం కాము. కావున, అక్కడ యిండస్ట్రియల్ కారిడార్‌లను చేసినట్లైతే అక్కడి యువతకు ఉపాధి లభించే అవకాశం ఉంటుంది. రాజన్న, సిరిసిల్ల మిడ్‌మానేరుకు సంబంధించిన 20,000 మంది భూ నిర్వాసితులు ఒకే చోటకు వస్తున్నందున గౌరవ మంత్రి వర్యులు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించి, ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని కోరుతున్నాను.

**శ్రీ కె. తారక రామా రావు (ఐటి శాఖ మంత్రి):–** అధ్యక్షా, గౌరవనీయులు వినయ భాస్కర్ గారడిగిన విషయంలో వరంగల్‌లో ఇప్పటికే 50 ఎకరాల స్థలంలో ఐటిపార్కుని నెలకొల్పడం జరిగింది. ఇందులో 4 ఐటి కంపెనీలకు ల్యాండ్ అలాట్ చేయగా రెండు కంపెనీలు కార్యకలాపాలు ప్రారంభించడం జరిగింది. మొదటి మరియు రెండవ ఫేజులో 15,000 స్క్వేర్ ఫీట్ల చొప్పున రెండు ఇంక్యుబేషన్ సెంటర్స్‌ని ఏర్పాటు చేశాము. మెగాటెక్స్‌టైల్స్ పార్కు కోసం 1200ఎకరాల భూమిని సేకరించడం జరిగింది. డిపిఆర్ కూడా దాదాపుగా పూర్తి కావచ్చింది. దాదాపుగా లక్ష మంది దీని ద్వారా ఉపాధి లభిస్తుందని మా అంచన.

గౌరవ సభ్యులు ఆరూరి రమేష్ గారడిగిన ఘన్‌పూర్ లెదర్ పార్కు విషయంలో 117 ఎకరాల స్థలాన్ని సేకరించడం జరిగింది. ప్రాజెక్టు కాస్టు రూ. 270 కోట్లు. దీనిలో 105 కోట్ల రూపాయలకు కేంద్ర ప్రభుత్వానికి డిపిఆర్ తో సహా వివరాలు పంపించడం జరిగింది. కేంద్రం కూడా ఈ విషయంలో సానుకూలంగా స్పందిస్తుందని ఆశిస్తున్నాము. హైదరాబాద్–వరంగల్ కారిడార్ లో టెక్స్‌టైల్స్, లెదర్ పార్కుల ద్వారా పెద్ద మొత్తంలో ఉపాధిని కల్పించడానికి ప్రభుత్వం కృషిచేస్తోంది. గౌరవ సభ్యురాలు డా.జె. గీత గారడిగిన విషయంలో, గతంలో మనం రిజిస్టర్ చేసిన స్పెషల్ పర్పస్ వెహికిల్‌కు మెదక్–నిమ్జ్ పేరిట రిజిస్టర్ చేయడం జరిగింది. కానీ, మీరడిగిన విధంగా కంపెనీస్ యాక్ట్‌లో ఆ పేరును మార్పు చేసి దానిని జహీరాబాద్–నిమ్జ్‌గా మారుస్తామని తెలియజేస్తున్నాము.

గౌరవ సభ్యురాలు శ్రీమతి కొండా సురేఖ గారు మహిళల ఉపాధి గురించి కోరిన విషయంలో, ముఖ్యమంత్రిగారిచ్చిన ఆదేశం ప్రకారం తెలంగాణలో ఉత్పత్తి అవుతున్న కాటన్ మొత్తాన్ని ఉపయోగించుకొని ఫైబర్ టూ ఫ్యాబ్రిక్ మరియు అపరల్ యూనిట్ పెట్టడం వల్ల మహిళలకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కలుగనున్నాయని, ఈ కార్యక్రమానికి త్వరలో గౌరవ ముఖ్యమంత్రి గారితో శంఖు స్థాపన చేయించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. 2018వ సంవత్సరంలో ఆపరేషనలైజేషన్ జరగాలని చర్యలు చేపడుతున్నాము. వరంగల్ పట్టణంలోని లెదర్ యూనిట్లను తరలించాలనే విషయమై ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయా యాజమాన్యాలతో మాట్లాడి వారొప్పుకుంటే ఆ పరిశ్రమలను

ఘన్‌పూర్‌కు తరలించడానికి ప్రయత్నిస్తామని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు చెన్నమనేని రమేష్ రాజన్న, సిరిసిల్ల జిల్లాలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్‌ని స్థాపించాలని కోరిన విషయంలో అగ్రి బేస్డ్ కానీ, ఫుడ్ రిలేటెడ్ యూనిట్స్‌ని నెలకొల్పే అవకాశాలను సానుకూలంగా పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను.

11.30 ఉ. **శ్రీ జి. కిషన్ రెడ్డి :–** అధ్యక్షా, మనిషి శరీరానికి వెన్నెముక ఏ రకంగా అవసరమో అదే విధంగా తెలంగాణకు వరంగల్‌కు వెళ్లే కారిడార్ వెన్నెముకగా ఉంటుంది. అంత కేంద్రీకృతమైన ఈ కారిడార్‌ను మనం జాగ్రత్తగా ఆలోచించి అభివృద్ధి చేసుకున్నట్లైతే తెలంగాణకు చాలా ఉపయోగం ఉంటుంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రూ.1400 కోట్లతో ఎల్ అండ్ టి కంపెనీతో నేషనల్ హైవే నిర్మాణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. వరంగల్‌ను హెరిటేజ్ సిటీగా, అమృత్ సిటీగా చేశారు. వరంగల్‌కు ఎయిర్‌పోర్ట్ కూడా వచ్చే విధంగా చూడాలి. యాదగిరి గుట్ట కారిడార్‌లో టూరిజమ్‌ను యాడ్ చేయాల్సిన అవసరం ఉంది. ఐటి, మెడికల్ హబ్, ఖనిజ, రవాణా, డ్రైపోర్టు ఇచ్చారు. ఐటి ఈ జోన్‌లో ఇచ్చినట్లైతే గ్రామీణ ప్రాంతాల వారు హైదరాబాదుకు వచ్చి హైటెక్ సిటీకి వెళ్లి టూరిజమ్ సెంటర్లు చూడరు. కాబట్టి, టూరిజమ్ సెంటర్లు గ్రామీణ ప్రాంత ప్రజలకు, జిల్లాలకు అందుబాటులో ఉండే విధంగా హైదరాబాదు టు వరంగల్ మరియు హైదరాబాదు టు కరీంనగర్ వైపు కూడా దృష్టిని కేంద్రీకరించి టూరిజమ్ హబ్‌ను కూడా ఏర్పాటు చేయాల్సిందిగా కోరుతున్నాను.

**డా. టి. రాజయ్య (స్టేషన్ ఘన్‌పూర్): –** అధ్యక్షా, స్టేషన్ ఘన్‌పూర్ నియోజక వర్గం దాదాపు 53 కిలో మీటర్లు రెండు జిల్లాల పరిధిలో ఉంటుంది. జనగాం కారిడార్‌లో ప్రత్యేకంగా కల్లెం మాణిక్యపురం గ్రామాల మధ్యలో గతంలో 345 ఎకరాల స్థలాన్ని టెక్స్‌టైల్ పార్క్ నిమిత్తం నిర్ణయించి అక్వైర్ చేసుకోవడం జరిగింది. ఆ స్థలంలో టిఎస్ఐఐసిని జనగాం జిల్లా పరిధిలో చేస్తే ఆ గ్రామానికి అనేక పరిశ్రమలు రావడానికి అవకాశం ఉంటుంది. ఫుడ్ పార్క్ కూడా రావాలనే ఆలోచన కూడా ఉంది. ఘన్‌పూర్ జఫర్‌గాట్ కిలాషాపూర్, సర్దార్ సాపన్న, నిజామ్స్ పాలించిన స్థలాలు కూడా అక్కడ ఉన్నాయి. జనగాం జిల్లాను కేంద్రంగా చేసుకుని టూరిజం కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుంది. రాంపూర్‌లో వరంగల్ అర్బన్ క్రింద టిఎస్ఐఐసి క్రింద చాలా స్థలాలు సేకరించడం జరిగింది. చిన్న పరిశ్రమలతో మొదలు పెట్టి వచ్చే అవకాశం ఉంది. గతంలో ఉప్పారం దేవులూరు మధ్యలో కాని అక్కడ 150 ఎకరాల వరకే స్థలాలు సేకరించడం జరిగింది. అందులో ఏదైన ఒక ప్రాజెక్టు ఏర్పాటుచేయడానికి ప్రపోజల్ ఉందా, ఆ రకంగా ఏర్పాటు చేస్తే బాగుంటుందని గౌరవ ఐటి శాఖా మాత్యులను కోరుతున్నాను.

**శ్రీ కె. చంద్రశేఖర రావు (ముఖ్యమంత్రి):–** అధ్యక్షా, పారిశ్రామిక విధానానికి సంబంధించి హైదరాబాదు చుట్టూ పూర్వపు మెదక్ జిల్లా పశ్చిమ భాగం, ప్రస్తుత సంగారెడ్డి జిల్లా మహబూబ్ నగర్ జిల్లాలో కొత్తూరుకు వెళ్లాము. గౌరవ సభ్యులు కిషన్ రెడ్డిగారు అడిగిన అంశానికి నేను చెబుతున్నాను. ఏకాగ్రత అంతా ఒకే వైపు పోవడం, ఉదాహరణకు హుస్సేన్ సాగర్ అద్భుతమైన లేక్, హైదరాబాదుకు సముద్ర కొరత తీర్చే లేక్ అది. కాని, దుర్వాసన వచ్చే లేక్‌గా తయారయ్యింది. దానికి కారణం జీడిమెట్లలో ఉన్న ఫార్మాసిటికల్ పరిశ్రమలు. ఆ కాలుష్యమంతా వచ్చి అందులో చేరుతోంది. మురికి పోవడానికి ట్రీట్‌మెంట్ ప్లాంట్స్ ఏర్పాటు చేశాము. అయినప్పటికి కెమికల్ వచ్చి చేరడం వలన ఆ లేక్ మొత్తం పాడైపోయింది. డైవర్షన్ కోసం రూ.60కోట్లు ఖర్చు పెట్టి పైప్‌లైన్ కూడా పూర్తి చేయడం జరిగింది. ఈ మురికి నీరంతా హోటల్ మారియట్ వద్ద కలవడం వలన ట్రీట్‌మెంట్ కావడంలేదు. తెలంగాణ రాష్ట్రంలోని చాలా గర్వించి చెప్పుకున్న పరిశ్రమ ఫార్మా పరిశ్రమ. దేశం మొత్తం మీద జరిగే ఉత్పత్తిలో 40 నుండి 45 శాతం ఫార్మా ఉత్పత్తులను తెలంగాణ రాష్ట్రం చేస్తోంది. ఈ విధంగా జరగడానికి కారణం ఐడిపిఎల్ ఇక్కడ ఉండడం, అది పోయిన తరువాత డా. అంజిరెడ్డి, రెడ్డి ల్యాబ్స్ చాలా పెద్ద ఎత్తున ఇక్కడ వచ్చింది. ఆ విధంగా రావడం వలన ఫార్మాకు ఎకో ఫ్రెండ్లీ ఎంప్లాయీస్ ఇక్కడ ఉండడం వలన ఆ వాతావరణం ఏర్పడ్డది. మనకు క్లైమేట్ కూడా బాగా సూట్ అవుతోంది. కాని చౌటుప్పల్ పోతే అక్కడ దివీస్‌లో ధర్నాలు చేయడం మాకు ఇది వద్దని పంచాయతీ పెడుతున్నారు. కొత్తూరు పోతే అక్కడ ఉన్న కెమికల్ ఫ్యాక్టరీల మీద పంచాయతీలు జరుగుతాయి. ఈ పంచాయతీలన్నీ లేకుండా అంతర్జాతీయంగా ఏ విధంగా చేస్తున్నారో ఆ విధంగా మనం చేయలేమా, మనకు సామర్థ్యం లేదా, అసలు ఆ హజార్డ్స్‌ను నివారించలేమా అని తీవ్రంగా తీసుకుని నా పేషీలో పని చేసే ప్రిన్సిపల్ సెక్రెటరీ శాంతి కుమార్‌గారితో సహా టిఎస్ఐఐసి ఎమ్‌డి నర్సింహా రెడ్డి గారిని ఇతర అధికారులను 5,6 దేశాలు పంపించడం జరిగింది. వాళ్లు 5,6 దేశాలు తిరిగి వచ్చి ఇచ్చిన రిపోర్ట్ ఏమిటంటే ఒక ఫార్మాసిటికల్ ఇండస్ట్రీ ముందు నుండి వెళ్తున్నప్పటికీ అక్కడ మాత్రం లోపలికి పోయే వరకు వాసన రాదు. మన రాష్ట్రంలో ఫ్యాక్టరీల ముందు నుండి ప్రయాణం చేస్తుంటే వాసన వస్తుంది. ఇక్కడ ఫార్మా ఫ్యాక్టరీ

ఉందని మనకు తెలుస్తుంది. ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకునే ఈరోజు ఫార్మాసిటి కంపెనీల నుండి వచ్చిన వాసనను నియంత్రణ చేసుకోవాలని నిర్ణయించుకున్నాము. అదే విధంగా పరిశ్రమల వారికి, ఐటి శాఖల వారికి నేను స్పష్టంగా చెప్పాను. I fully agree with Mr. Kishan Reddy. అందరూ ఒకే ప్రక్క కాన్సన్‌ట్రేషన్ చేశారు. అది కరెక్ట్ అప్రోచ్ కాదు. హైదరాబాదుకు నలుమూలలా అభివృద్ధి రావాల్సిన అవసరం ఉంటుంది. అన్ని ప్రక్కల అభివృద్ధి వస్తేనే ఓవరాల్ గ్రోత్ వస్తుంది. వరంగల్ సెకెండ్ లార్జెస్ట్ టౌన్ కాబట్టి, వరంగల్ జిల్లా పట్టణ అభివృద్ధి దృష్ట్యా టెక్స్‌టైల్ మేజర్ ఇనీషియేటివ్ అక్కడ తెస్తున్నాము. మిత్రులు రాజయ్య గారు అన్నట్టు స్టేషన్ ఘన్‌పూర్ నియోజక వర్గంలో చూశారు కాని అందుకు సరిపడిన స్థలం దొరకనందున సంగ్యాం మండలంలో ఈస్ట్ సైడ్ చేస్తున్నారు. వరంగల్ హైదరాబాదు ఇండస్ట్రియల్ కారిడార్‌తోబాటు, వరంగల్ చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం జరుగుతోంది. హైదరాబాదుకు కూడా రీజనల్ రింగ్ రోడ్డు కూడా మంజూరు చేసుకున్నాము. ఈ విషయంలో నితిన్ గడ్కరీ గారికి థాంక్స్ కూడా చెప్పాను. వారు దయతో 330 కిలో మీటర్ల రింగ్ రోడ్డు మంజూరు కూడా చేశారు. డిపిఆర్ తయారవుతోంది. ఇప్పుడున్న ఔటర్ రింగ్ రోడ్డు కాకుండా రీజనల్ రింగ్ రోడ్డు కూడా వస్తోంది. ఔటర్ రింగు రోడ్డుకు సిటీకి మధ్య మరియు ఔటర్ రింగు రోడ్డుకు రీజనల్ రింగ్ రోడ్డుకు మధ్య డెవలెప్‌మెంట్ జరుగుతోంది. ఈ విషయమై అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి అన్ని ఫ్లోర్ లీడర్స్‌ని పిలిచి ఏమి జరుగుతుందనే విషయంపై పూర్తి స్థాయిలో ఎక్స్‌ప్లేన్ చేస్తే వారికి ఒక అండర్‌స్టాండింగ్ వస్తుందని ఐటి మంత్రి గారిని కోరుతున్నాను. ఇది అందరం కలిసి చేసుకోవాల్సిన పని. హైదరాబాదు సమగ్రమైన అభివృద్ధి గాని, హైదరాబాదు వరంగల్ కారిడార్ గాని, కొత్తగా ఏర్పడ జిల్లాల్లో అవలంభించే విధానాలు గాని అన్ని విషయాలపై సమగ్రమైన చర్చ జరిపితే అందరు సభ్యులకు, అన్ని పార్టీలకు తెలుస్తుంది కాబట్టి, ఒక సమగ్రమైన విధానంతో ముందుకు పోయే అవకాశం ఉంటుంది. కాబట్టి, ఈ విషయమై సభ్యులు చెప్పిన అంశాలను గమనంలోకి తీసుకుని అన్ని దిక్కుల గ్రోత్ వచ్చే విధంగా చూస్తాము. ఏ విధంగా కొత్త జిలాలను రూపు దిద్దాలనే విషయమై ఎజెండాలో పెట్టమని మొన్న నేను రిక్వస్ట్ చేశాను. అక్కడ అధికారులు వచ్చారా, రాలేదా అనే విషయాలను అందరు శాసన సభ్యులు చర్చలో పాలుపంచుకుని చెప్తే దానికి ఒక సమగ్రత వస్తుంది అందరం కలిసి చేయగలుగుతాము. 17, 18 తేదీల్లో తమరు ఎలాగు సభ ఏర్పాటు చేస్తున్నారు. కాబట్టి, అవసరమైతే ఒక రోజు పొడిగించైనా కొత్త జిల్లాల వ్యవస్థపై చర్చ చేస్తే బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధం – 1)

### DROP OUTS IN GOVERNMENT SCHOOLS

**36--**

**2030-Q.-** Sri Srinivas Goud, V. :- Will the Deputy Chief Minister (Education) be pleased to state:

(a) whether the Government have any information with regard to drop out students at all levels of the schools ;

(b) if so, the district-wise details thereof ;

(c) whether there is any comprehensive plan to bring back the drop out students to the schools ;

(d) whether any study has been conducted in this regard ;

(e) if so, the reason for the dropping out the students and steps taken to reduce the drop out rate ?

**36--**

**2030-A.-** (a) Yes, Sir.

(b) The District wise details are as shown in Annexure - I.

(c), (d) & (e) Yes, Sir. Details of the plan, survey conducted and steps taken to reduce and bring back the dropout students to the schools are as shown in Annexure -II. The dropout rate is more in the Upper Primary and High School level. The main reasons for the dropouts are :-

(i) Boys are engaged in work so that they add to the income of the family.

(ii) Girls are engaged in the fields particularly in the cotton picking, etc., and early marriages, distance of the schools are also some of the reasons for the dropouts among the girls.

(iii) Migration of the parents for work also adds to the dropouts.

## ANNEXURE - I

Part (b)

Sarva Shiksha Abhiyan, Telangana, Hyderabad

District - wise Details of the Dropout Children in 2016 -17

| Sl. No. | Name of the District | Dropout Children | | |
|---|---|---|---|---|
| | | Boys | Girls | Total |
| 1. | Adilabad | 328 | 222 | 550 |
| 2. | Mancherial | 190 | 107 | 297 |
| 3. | Nirmal | 127 | 129 | 256 |
| 4. | Komram Bheem | 385 | 302 | 687 |
| 5. | Karimnagar | 74 | 67 | 141 |
| 6. | Jagitial | 54 | 39 | 93 |
| 7. | Peddapalli | 132 | 116 | 248 |
| 8. | Rajanna | 26 | 22 | 48 |
| 9. | Nizamabad | 178 | 115 | 293 |
| 10. | Kamareddy | 227 | 206 | 433 |
| 11. | Warangal (U) | 40 | 31 | 71 |
| 12. | Warangal (R) | 48 | 43 | 91 |
| 13. | Jayashanker | 258 | 134 | 392 |
| 14. | Janagoan | 9 | 2 | 11 |
| 15. | Mahabubabad | 69 | 54 | 123 |
| 16. | Khammam | 79 | 65 | 144 |
| 17. | Bhadradri | 293 | 161 | 454 |
| 18. | Medak | 55 | 42 | 97 |
| 19. | Sangareddy | 114 | 113 | 227 |
| 20. | Siddipet | 59 | 35 | 94 |
| 21. | Mahabubnagar | 638 | 781 | 1419 |
| 22. | Wanaparthy | 158 | 182 | 340 |
| 23. | Nagarkurnool | 198 | 256 | 454 |
| 24. | Jogulamba | 539 | 861 | 1400 |
| 25. | Nalgonda | 272 | 73 | 345 |
| 26. | Suryapet | 229 | 182 | 411 |
| 27. | Yadadri | 33 | 21 | 54 |
| 28. | Vikarabad | 508 | 559 | 1067 |
| 29. | Ranga Reddy | 112 | 134 | 246 |
| 30. | Medchal | 66 | 54 | 120 |
| 31. | Hyderabad | 2149 | 1984 | 4133 |
| | Total | 7647 | 7092 | 14739 |

## ANNEXURE - II

Part (c,d & e)

Comprehensive Plan to bring back the Dropout Chidlren to Schools

(a) Every School is maintaining Village Education Registers. In this register the particulars of all the children in the age group of 6 to 14 (Whether they are studying in Govt. Schools/Private Schools/ Welfare Schools and Dropouts) is being recorded.

(b) The concerned Village Education Registers are being updated every year by conducting house hold survey by the Head Master (HM) concerned/Cluster Resource Persons/School Management Committees.

(c) Basing on the data in the Village Education Registers, every year in the months of October and November drop outs are identified.

(d) The Head Masters concerned shall submit the details of drop out children (name wise, gender wise, age wise and the class in which the child dropped out) to the concerned Mandal Educational Officers.

(e) Consolidation of data and compilation shall be done by MIS coordinators at Mandal Resource Centres concerned and submit the Mandal data to the District Educational Officers.

(f) At District Level, Sectoral Officers of District Educational Office consolidate the data received from Mandals and the District wise data finally gets compiled.

For the year 2016-17, the Survey was conducted to identify the Drop Outs and the figures are as shown below.

| No. of Districts | Drop Outs | | |
|---|---|---|---|
| | Boys | Girls | Total |
| 31 | 7647 | 7092 | 14739 |

To Mainstream the above identified Drop Outs, the following measures are planned for the year 2016-17 and got approved in Project Approval Board (PAB) :

(a) Non - Residential Special Training Centres (NRSTCs) :

*Under SSA if a Child is a Dropout of more than 1 year and is in the age group of 10 to 14 years, the child shall be provided Special Training in Non-Residential mode, based on the academic assessment done by the HM concerned. These NRSTCs are set up at School point and run by the

HM concerned. For this purpose, the HM engages Special Volunteers who teach these Children to mainstream them into age appropriate class.

STATEMENT SHOWING BUDGET ALLOCATION FOR NON RESIDENTIAL SPECIAL TRAINING CENTRES FOR THE YEAR 2016-17

Rs. in Lakhs

| Sl. No. | Name of the District | NRSTCs 2016-17 | |
|---|---|---|---|
| | | Physical | Financial |
| 1. | Adilabad | 347 | 20.82 |
| 2. | Mancherial | 188 | 11.28 |
| 3. | Nirmal | 162 | 9.72 |
| 4. | Komram Bheem | 434 | 26.04 |
| 5. | Karimnagar | 105 | 6.3 |
| 6. | Jagitial | 70 | 4.2 |
| 7. | Peddapalli | 186 | 11.16 |
| 8. | Nizamabad | 148 | 8.88 |
| 9. | Kamareddy | 211 | 12.66 |
| 10. | Jayashanker | 134 | 8.04 |
| 11. | Mahabubabad | 71 | 4.26 |
| 12. | Bhadradi | 231 | 13.86 |
| 13. | Sangareddy | 141 | 8.46 |
| 14. | Mahabubnagar | 1201 | 72.06 |
| 15. | Wanaparthy | 198 | 11.88 |
| 16. | Nagarkurnool | 231 | 13.86 |
| 17. | Jogulamba | 1202 | 72.12 |
| 18. | Nalgonda | 131 | 7.86 |
| 19. | Suryapet | 111 | 6.66 |
| 20. | Vikarabad | 311 | 18.66 |
| 21. | Ranga Reddy | 121 | 7.26 |
| 22. | Hyderabad | 2200 | 132 |
| | Total : | 8134 | 488.04 |

Duration : 6 Months @ Rs. 6000/- per child

**(b) Seasonal Hostels :–**

*Some children become Out of School as their parents migrate seasonally leaving the children with elders in look out for a work to other districts/states. And these children also migrate along with their parents. This can be prevented by admitting these children in Seasonal Hostels which have boarding and lodging facilities so that they can attend regular Schools. These Hostels are run by the NGOs.

**Budget allocation for the year 2016-2017**

Rs. in Lakhs

| Sl. No. | Name of the District | Seasonal Hostels | |
|---|---|---|---|
| | | Physical | Financial |
| 1. | Karimnagar | 174 | 17.4 |
| 2. | Mahabubnagar | 401 | 40.1 |
| 3. | Jogulamba | 1202 | 120.2 |
| 4. | Wanaparthy | 181 | 18.1 |
| 5. | Nagarkurnool | 602 | 60.2 |
| 6. | Nalgonda | 150 | 15.0 |
| 7. | Mahabubabad | 109 | 10.9 |
| | Total : | 2819 | 281.9 |

Duration: 6 Months @ Rs. 10,000/- per child

**(c) Worksite Schools (Inter-State migration):–**

*Every year, there is a seasonal migration from Odisha State to Telangana State, to work in Bricklins during November and they go back during May/ June. Worksite Schools are setup for the education of children of migrant parents by giving Mid-day Meal, Special Volunteers for teaching and Teaching Learning Material. These Hostels are run by NGOs to teach in their Language. Such Schools prevent Dropouts.

**Budget allocation for 2016-2017**

Rs. in Lakhs

| Sl. No. | Name of the District | Worksite Schools | |
|---|---|---|---|
| | | Physical | Financial |
| 1. | Peddapalli | 161 | 4.83 |
| 2. | Karimnagar | 171 | 5.13 |
| 3. | Jagithyal | 72 | 2.16 |
| 4. | Mahabubnagar | 69 | 2.07 |
| 5. | Nalgonda | 101 | 3.03 |
| 6. | Suryapet | 92 | 2.76 |
| 7. | Nizamabad | 202 | 6.06 |
| 8. | Kamareddy | 191 | 5.73 |
| 9. | Vikarabad | 1323 | 39.69 |
| | Total : | 2382 | 71.46 |

Duration: 6 Months @ Rs. 3,000/- per child

**(c) Summer Camps in KGBVs :–**

*From the year 2015-16 onwards in the selected KGBVs in each District, Summer Camps were organized for the Out of School Children and for the never enrolled girl Children to train them for age appropriate and class appropriate readiness with

relevant curriculum to mainstream them directly into regular Schools, Welfare Schools & KGBVs as per their readiness.

**(e) Urban Residential Schools and Hostels :–**

*Urban Schools and Urban Hostels are functioning in the State for Urban Deprived Children who are in difficult circumstances like Children without Adult Protection (CWAP), Orphans, Rag-pickers, Beggars, Children of broken families, etc. These Children are provided lodging and boarding facilities in these Hostels along with Education.

**URBAN RESIDENTIAL SCHOOLS**

**Budget Allocation for the year 2016-2017**

Rs. in Lakhs

| Sl. No. | Name of the District | URS 2016-2017 | |
|---|---|---|---|
| | | Physical | Financial |
| 1. | Hyderabad | 100 | 38.20 |
| 2. | Khammam | 100 | 38.20 |
| | Total : | 200 | 76.4 |

Duration: 12 Months

**URBAN HOSTELS**

**Budget allocation for the year 2016-2017**

Rs. in Lakhs

| Sl. No. | Name of the District | URS 2016-2017 | |
|---|---|---|---|
| | | Physical | Financial |
| 1. | Hyderabad | 600 | 163.22 |
| 2. | Karimnagar | 100 | 27.22 |
| 3. | Mahabubnagar | 100 | 27.22 |
| 4. | Nizamabad | 200 | 54.44 |
| 5. | Ranga Reddy | 400 | 108.88 |
| 6. | Warangal | 100 | 27.22 |
| | Total : | 1400 | 408.2 |

Duration: 10 Months

## POLICE OFFICERS OPTED TO TELANGANA STATE

**37--**

**1987-Q.-** Sri Srinivas Goud, V.:- Will the Minister for Home be pleased to state:

(a) the number of Police Officers in all cadres from Andhra Pradesh opted for allocation in the Telangana State;

(b) the number of Police Officers in all cadres from Telangana State opted for Andhra Pradesh for allocation; and

(c) the number of Police Officer allocated to Telangana and Andhra Pradesh as per their option?

**37--**

**1987-A-** (a) Total 743 Police Officers in all gazetted cadres and other ranks from Andhra Pradesh opted for allocation to Telangana State.

(b) Total 72 Police Officers in all gazetted cadres and other ranks from Telangana State opted for allocation to Andhra Pradesh.

(c) In all gazetted cadres and other ranks, 6690 Police Officers are allocated to Telangana and 10,884 Police Officers are allocated to Andhra Pradesh, as per their option (Total: 18389).

## A.I.B.P. PROGRAMME

**38--**

**2132-Q.-** Sri N.V.S.S. Prabhakar:- Will the Minister for Irrigation and Command Area Development be pleased to state:

(a) the quantum of funds sanctioned for small, medium irrigation projects under A.I.B.P. Scheme by the Central Government during 2016-17 financial year;

(b) the projects for which the said funds have been spent;

(c) whether there is any lethargy on the part of the officers concerned in obtaining and spending the said funds in right time;

(d) if so, the action taken in this regard ?

**38--**

**2132-A-** (a) An amount of Rs. 3.344 Crores had been released by the Government of India under A.I.B.P. for Peddavagu @ Neelvagu and Mathadivagu Projects.

(b) An amount of Rs. 0.587 Crores had been spent up to November, 2016. The dead line for spending balance funds is upto November, 2017.

(c) No. Sir,

(d) Does not arise.

## B.C. POPULATION AS PER COMPREHENSIVE SURVEY

**39--**

**1809-Q.-** Sri Ryaga Krishnaiah:- Will the Minister for Forest & Backward Classes Welfare be pleased to state:

(a) whether it is a fact that comprehensive household survey has been taken up including the community-wise B.C. population in the State; and

(b) if so, the details thereof ?

**39--**

**1809-A-** (a) No Sir.

(b) Does not arise.

## FEE REIMBURSEMENT TO THE B.C. STUDENTS

**40--**

**2102-Q.-** Sri N.V.S.S. Prabhakar:- Will the Minister for Forest & Backward Classes Welfare be pleased to state:

(a) the number of B.C. Students studying in primary schools to degree colleges to whom fee reimbursement has been extended during the financial year; the amount of said reimbursement;

(b) whether the Government is contemplating to provide financial assistance to B.C. students for foreign studies;

(c) if so, the time from which said scheme will be implemented ?

**40--**

**2102-A-** (a) For the Year 2015-2016 an amount of Rs. 1164.51 Crores has been sanctioned to 7,77,909 BC Students Registrations for year 2016-2017 are under process.

(b & c) Yes Sir, Government is implementing the scheme “Mahatma Jyothiba Phule BC Overseas Vidya Nidhi” Financial assistance for the benefits of the students belonging to backward Classes for pursuing higher studies abroad from the year 2016-2017.

## INCLUSION OF CASTES IN B.Cs. LIST

**41--**

**2131-Q.-** Sri N.V.S.S. Prabhakar:- Will the Minister for Forest & Backward Classes Welfare be pleased to state:

(a) whether there is any proposal to include the castes like Thurpu Kapu, Telaga, Vantari, Koppula Velama again in the same backward classes list; and

(b) whether the Government is contemplating to include some new castes in backward classes list ?

**41--**

**2131-A-** (a) No Sir.

(b) Telangana Commission for Backward Classes is constituted vide G.O.Ms.No. 25, BC Welfare (OP) Department, dated 22.10.2016. Some representations from various castes for their inclusion in the B.C. list have been received by the Commission and they are under examination.

## POST MATRIC SCHOLARSHIPS TO S.C., S.T., B.C. AND MINORITY STUDENTS

**42--**

**1834-Q.-** Sri Ryaga Krishnaiah:- Will the Minister for Energy and Scheduled Castes Development be pleased to state:

(a) whether there is any proposal to enhance post metric scholarships to S.C., S.T., B.C. and Minority Students;

(b) if so, the time by which the said scholarships will be enhanced?

**42--**

**1834-A.-** (a) & (b) The Government have already initiated the steps to increase the rates of scholarship amount in phased manner as shown below:

(i) The scholarship grant for abroad studies has been increased from Rs. 10.00 lakhs to Rs. 20.00 lakhs per student during the year 2016-17;

(ii) In accordance with the increase of rates by Government of India, the State Government has already revised and increased the scholarship rates

towards mess charges in case of other post-matric courses in the year 2012-13.

(iii) Further, the Government have increased the scholarship amount towards fee component in case of professional courses based on recommendations of the Admission and Fee Regulatory Committee (AFRC) for the block period of three years from 2013-14 to 2015-16.

(iv) The revision of fee would be examined by the Government based on recommendations made by the Admission and Fee Regulatory Committee (AFRC) for the block period of 2016-17 to 2018-19.

## SHORTAGE OF NURSING STAFF IN GOVERNMENT HOSPITALS

**43--**

**2028-Q.-** Sri Srinivas Goud, V.:- Will the Minister for Medical and Health be pleased to state:

(a) whether it is a fact that there is a shortage of nursing staff in the Government Hospitals;

(b) whether there is any proposal to establish new nursing colleges in the State;

(c) whether there is any proposal to absorb the nursing students to meet the shortage of nursing staff;

(d) the measures being taken to improve the infrastructure in the existing nursing colleges?

**43--**

**2028-A.-** (a) Yes, Sir.

(b) Yes, Sir.

(c) No, Sir.

(d) Proposals are under examination to improve the infrastructure at Government College of Nursing, Warangal, Secunderabad and Jagtial.

## FEES REIMBURSEMENT TO S.T. STUDENTS

**44--**

**2141-Q.-** Sri N.V.S.S. Prabhakar:- Will the Minister for Scheduled Tribes Development be pleased to state:

(a) the number of S.T. students studying in primary schools to degree colleges to whom fee reimbursement has been extended during this financial year;

(b) the number of S.T. students to whom financial assistance has been provided for their foreign studies till now; the amount spent therefor;

(c) the share of the Central Government in it?

**44--**

**2141-A.-** (a) 1,27,412 students registered for renewal and fresh for all groups during 2016-17 and expenditure incurred so far is Rs. 121.96 crores.

(b) 24 students - Rs.70.00 lakhs under Ambedkar Overseas Vidya Nidhi under State Plan so far. Remaining will be released in due course.

(c) Ministry of Tribal Affairs, Government of India has so far released Rs. 42.65 lakhs under Post Matric Scholarships Scheme only.

## LAND ACQUISITION UNDER LAND POOLING

**45--**

**2107-Q.-** Sri N.V.S.S. Prabhakar:- Will the Minister for Information Technology and Municipal Administration and Urban Development be pleased to state;

(a) the extent of land acquired under land pooling till now;

(b) the extent of land proposed to be given in the land developed through Public Private Partnership method to the ryots who given their land to Government;

(c) the specific procedure to be adopted in this regard;

(d) the time by which developed land will be handed over to ryots of Uppal Bhagavath (V)?

**45--**

**2107-A.-** (a) Till now an extent of about Ac. 788.21 Gts. of land in Uppal Bhagavat Village has been acquired by HMDA under Land pooling.

(b) The land losers are being awarded 1000 Sq. Yds of developed plot for every one acre of land acquired.

(c) Copy of the guidelines is annexed.

(d) So far an extent of 16791 Sq. Yds. developed land has been allotted to 36 persons and the process of exercising options by the awardees regarding sizes of plots to be allotted as per his/her eligibility is under process. After completion of this process, the allotment of plots will be taken up.

GOVERNMENT OF ANDHRA PRADESH
MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT (I1) DEPARTMENT

Letter No. 18829/I1/2012, Dated 01-08-2015

From:
The Principal Secretary to Government,
M.A., & U.D. (I1) Department,
Telangana Secretariat, Hyderabad.

To

The Metropolitan Commissioner,

Hyderabad Metropolitan Development Authority, Hyderabad.

Madam,

Sub: MA & UD DEPT. HMDA - R.R. Dist.- Acquisition of land in Uppal Bhagath (V) notified for Musi River Conservation & River Front Development - G.O.Ms.No.36, MA, Dt:22-1-2011 - Consent Awards passed - Modalities for allotment of plots to the awardees - Approved - Reg.

Ref: 1. G.O.Ms.No. 36, MA & UD (I) Dept., Dt: 22-1-2011.

2. From the MC, HMDA, Hyderabad Lr.No. LA/ 363/05, Dated 05-02-2014.

I am to invite your attention to the references cited and to inform that "Modalities for allotment of plots to the awardees of Uppal Bhagavat Village land acquisition" as furnished by you in the reference 2nd cited have been approved by Government. Further you are informed that the request of road facing land owners to re-accommodate/allot road facing plots only has also been approved by the Government. You are requested to take further action accordingly.

Yours faithfully,
-Sd/-
for PRINCIPAL SECRETARY TO GOVERNMENT.

**MODALITIES OF ALLOTMENT OF PLOTS AMONG THE AWARDEES OF UPPAL BHAGAVATH LAND ACQUSITION**

A total of Ac 733.08 gts of land in Uppal Bhagavath Village was notified in 8 different notifications for acquisition of land for the purpose of Musi River Conservation & River Front Development. After following the due procedure general awards were passed on 19-07-2008. The awardees did not turn-up to receive the compensation awarded & insisted upon for allotment of 1000 sq. yds. Developed land *in lieu of* monetary compensation as was promised by the Vice-Chairman, HUDA vide Proc. No. LA/363/05, dated 20-04-2007. After several deliberations with them, proposals were submitted to the Government and the Government has accepted the proposals and issued G.O.Ms.No. 36, dated 22-01-2001 and permitted the HMDA to allot 1000sq. yds. Developed land per every one acre acquired to the land owners / awardees. Consent awards were passed U/s. 31 (4) of the L.A. Act as per the provisions of G.O.Ms.No. 36, dated 22-01-2011.

About 624 awardees have so far accepted plotted land as compensation for their lands acquired in Uppal Bhagavath, for about (ext. Ac 568.33.09 gts) for the Musi River Conservation and River front development as per the terms of G.O.Ms.No. 36, MA & UD Dept., dated 22-01-2011. the remaining extent of land is either covered under Court stays / cases or general awards have been passed awarding monetary compensation. For the 624 awardees who have been awarded developed land @ 1000 Sq. Yd /acre of land acquired, plots are to be allotted totalling to an extent of 5,40,065 sq. yds in the HMDA layout developed for the purpose, in Uppal Bhagavath (V) & (M). (As per Statement in Annexure - I)

Varying extents corresponding to their lands acquired have been awarded, whereas the plots as available in the HMDA layout are sized 150, 200, 300, 500 & 1000 sq. yds only. Therefore, it necessitates that specific guidelines common to all be adopted, so as to ensure that all the awardees are adjusted in the plots sizes available in the layout in a systematic manner.

Thus the following guidelines are issued for the purpose:

1. DETERMINATION OF THE FINAL EXTENTS TO BE ALLOTED:

Where the value of the awarded extent corresponds exactly to the plot sizes available in the layout, the same may be allotted. However in cases where the value of extents awarded, fall in between / above the sizes of plots present in the layout, all the awarded extents have been rounded off to the nearest lower and higher multiple of 50.

2. The awarded, has to, at the preliminary stage, submit his notarized affidavit wherein:-

He/She/They choose to select the extent rounded off to the higher multiple of 50. Thus the awardee thereby declares that he/she/they shall buy the extra land added as per the above procedure, by remitting the amount calculated, for the extra land at the rate fixed by the HMDA for this purpose.

(or)

He/She/They choose to select the extent rounded off to the lower multiple of 50. Thus the awardee thereby declare that he/she/they are ready to accept the amount for the extent of the land so subtracted as per the above procedure, calculated for the extra land at the rate fixed by HMDA for this purpose.

3. It is clarified that addition / subtraction shall be to a maximum value of 50 only. Thus any transaction between the awardee and HMDA for buying / selling the land for this specific purpose shall be for a maximum of 50 sq. yds only (the exception being the case discussed as in point no.4 & 5).

4. It has been noticed that there are cases of very less extents awarded. Therefore, the awardees with lesser than 100 sq. yds, as well as those between 100 and 150 sq. yds who are not willing to pay additional amount so as to receive a 150 sq. yds plot, will be given a chance to get together so as to allot a plot of a corresponding size as requested for by a notarised affidavit. If they are unable / unwilling to get together, HMDA has no objection in compensating them monetarily at a sum calculated as per the rate fixed for the allotment procedure. It is clarified that all the allotments shall be made subject to availability at the time of the awardees turn at the lottery.

5. in cases where even after rounding off to next higher 50, there is no scope of allotment of plots (eg. 237 sq. yds awarded, but on rounding off to 250 - allotment of plot is impossible due to non-availability of plot of such size) the procedure adopted is that those awarded between 200 & 250 must take 200 sq. yds plot and receive monetary compensation for the adjusted extent. Where cases of those awarded individually between 200 and 250 are present, they are eligible to round of their individual extents to 250 and then request for allotment of a plot of the combined extent, the denomination of the plot being maximum of 500 sq. yds. Those awarded between 250 & 300 sq. yds are normally eligible for 300 sq. yds plot on rounding off to the higher 50, but if they decline to buy additional land & ask for monetary compensation for rounding off to 200 sq. yards, HMDA shall compensate them monetarily for the difference in extent over and above the 200 sq. yds. It is clarified that all the allotments shall be made subject to availability at the time of the awardees turn at the lottery.

6. CLUBBING OF MEMBERS BELONGING TO A FAMILY: Two methods proposed:

Regarding allotment of plots for family members: It was requested as far as possible, to allot plots to members of a family at one place. After deliberating on it is decided, that:-

(i) Initially individual awardees are to exercise their options for their respective extents as in point no. 2. So as to arrive at the number and size of the plots to be allotted to each of them separately as per the above procedure followed. Further, upon declaration from awardees belonging to a family, all of them shall be considered as a single unit for the purpose of lottery so that plots of same size belonging to different members of the family may at least be allotted at one place. It is clarified that all the allotments shall be made subject to availability at the time of the awardees turn at the lottery.

(ii) In cases where members belonging to family request on declaration and affidavit that all their awarded extents be added up and then rounded off to nearest 50 for further allotment, the HMDA

has no objection in doing so, provided that all the plots of varying sizes so allotted, considering all of them as a single unit for lottery, shall be allotted in the combined name of all the members and HMDA shall not be involved in the apportionment of these plots among the group. It is clarified that all the allotments shall be made subject to availability at the time of the awardees turn at the lottery.

**PROCESS OF LOTTERY:**

(7) All the individual awardees and units formed due to clubbing of family members as requested, shall be assigned serial numbers via a preliminary randomisation process. The awardees / units are then called upon for the selection procedure as per the serial numbers allotted. This ensure that an equal opportunity to all the awardees / units irrespective of their awarded extents is given, for the allotment of plots.

8. At their respective turn at lottery, called upon as per the serial numbers allotted the awardee / unit shall then take out the lottery dip for different sizes of plots as per the combination followed.

DETERMINATION OF PLOT SIZES TO BE ALLOTTED FOR THE FINAL EXTENT:

9. The awardee / unit on his / her / its turn at the lottery, shall be allotted plots totalling to the extent finalised, as per the combination with the highest extent of plot size availability at the time of the turn at the Lottery as specifed and agreed upon in the declaration submitted.

ALLOTMENT OF PLOTS OF SAME SIZE AT A PLACE:

10. In cases where two or more plots of the same sizes are to be allotted, the awardee / representatives of a unit has a choice to select the contiguous plots (right, left, front / back) if available, beside the number of plot taken out on lottery. This option is to be exercised only for plots of the same value. For rest of the plots to be allloted to him as per his combination, lucky dip has to be exercised respectively. It is clarified that all the allotments shall be made subject to availability at the time of the awardees turn at the lottery.

PRICE DETERMINED FOR THE TRANSACTIONS IN THE ALLOTMENT PROCESS:

11. A single market value for both buying as well as selling away the land from / to HMDA as part of this allotment process, shall be determined and fixed by the Price Fixation Committee, HMDA for this purpose.

ALLOTMENT OF PLOTS TO ROAD FACING LAND OWNERS:

12. Road facing land owners should be re-accommodated / allotted on road facing plots only.

**MR. SPEAKER : –** Question Hour is over. Now statement by the Hon'ble Chief Minister.

## ముఖ్యమంత్రి గారి వివరణ

## "ఒంటరి స్త్రీలకు జీవనభృతి" గురించి

శ్రీ కె. చంద్ర శేఖర రావు:– తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం అభించాలనీ, సామాజిక వర్గాలన్నీ ఆర్థిక స్థోమతతో, ఆత్మగౌరవంతో జీవించాలనీ, దీని కోసం తెలంగాణ ప్రజల జీవికను పరిపుష్ఠం చేయాలని తెలంగాణ ప్రభుత్వం పని చేస్తున్నది. అందుకు అనుగుణంగా పరిపాలనలో అడుగడుగునా మానవీయ కోణాన్ని ఆవిష్కరిస్తున్నది. నేను రాష్ట్ర బడ్జెట్ లో సింహభాగం సంక్షేమ రంగానికే కేటాయించింది. మా ప్రభుత్వం పేదల పక్షం వహించేదని తెలంగాణ ప్రజలు ఇప్పటికే గ్రహించారు. అందుకే అడుగడుగున ప్రభుత్వానికి అండదండగా నిలస్తున్నారు.

రాజకీయ పార్టీలు చాలా వరకు మ్యానిఫేస్టోలో ఉన్న నిర్ణయాల అమలుకే పరిమితమవుతాయి. కాని మా ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ప్రస్తావించకపోయినా పేదలు ఎదుర్కొంటున్న సమస్యలు ఏవైనా దృష్టికి వచ్చిందే తడవుగా వెంటనే వాటి పరిష్కారం కోసం నిర్ణయాలు తీసుకుంటున్నది. మ్యానిఫెస్టోలో ప్రకటించినట్లుగా వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు ఆసరా పేరుతో పెద్దెత్తున పెన్షన్లు అందజేస్తున్నాం. అయితే రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో స్త్రీలు బీడిలు చుట్టి తమ కుటుంబాలని పోషించుకుంటున్నారు. ఎంత శ్రమించినా వారు తమ జీవనవసరాలకు తగినంత ఆదాయం పొందలేక పోతున్నారు. వారి కష్టాలను గమనించిన ప్రభుత్వం బీడి కార్మికులకు నెలనెలా వెయ్యి రూపాయల జీవన భృతిని ప్రకటించింది. " గతంలో

ఉద్యమాలు చేసినా మాకు న్యాయం దక్కలేదు. కాని నేడు తెలంగాణ ప్రభుత్వం మేము అడగకముందే మాకు న్యాయం చేసిందని" బీడి కార్మికులంతా ఎంతో సంతోషపడుతున్నారు.

పేద కుటుంబాల ఆడపిల్లల పెండ్లి ఖర్చు కోసం తల్లిదండ్రులు పడుతున్న బాధలను సానుభూతితో అర్థం చేసుకున్న ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టింది. ఈ పథకాల ద్వారా రాష్ట్రంలో వేలాది కుటుంబాలకు ఆడ పిల్లల పెండ్లి కోసం 51 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిందని సభకు తెలియజేస్తున్నాను. పై రెండు పథకాల మాదిరిగానే మ్యానిఫెస్టోలో ప్రస్తావించకున్నా నేడు మరో మానవీయ నిర్ణయాన్ని సభలో ప్రకటిస్తున్నాను. రాష్ట్రంలో ఒంటరిగా జీవితం గడుపుతున్న మహిళలు పడుతున్న కష్టాలు తీర్చేందుకు, వారికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అవసరమనే విషయం గత కొంత కాలంగా మా దృష్టికి వస్తున్నది. ముందుగా రాష్ట్ర ఆర్థికపరిస్థితిని అంచనా వేసుకొని సాధ్యాసాధ్యాలను గుర్తించిన తర్వాత నిర్ణయం తీసుకోవాలని అనుకున్నాం. రాష్ట్రంలో దాదాపు రెండు నుంచి మూడు లక్షల మంది ఒంటరి స్త్రీలు ఉండవచ్చని ప్రాథమికంగా అంచనాకు వచ్చాం. పేదరికం పురుషులకన్నా మహిళలను మరింత వేధిస్తుంది కనుక నిస్సహాయులైన ఒంటరి స్త్రీలకు నెలనెల వెయ్యి రూపాయలు అందించి వారిని ఆదుకోవాలని వారికి జీవన భద్రత కల్పించాలని నిర్ణయం తీసుకున్నాం. వెంటనే ఉత్తర్వులు విడుదల చేస్తున్నాం. వచ్చే మార్చ్ మాసంలో ప్రవేశ పెట్టే బడ్జెట్ లో ఇందుకోసం నిధులు కేటాయిస్తాం. **"**ఒంటరి స్త్రీలకు ప్రతి నెల వెయ్యి రూపాయలు జీవన భృతి పథకం**"** వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అమలులోకి వస్తుంది. కనుక జిల్లా కలెక్టర్లందరూ వెంటనే పూనుకుని ఒంటరి స్త్రీల వివరాలను నమోదు చేసుకునే కార్యక్రమం చేపట్టాలని ఆదేశిస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఒంటరి స్త్రీలంతా తమ పేర్లను ప్రభుత్వం వద్ద నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. శాసన సభ్యులందరూ కూడా ప్రత్యేక శ్రద్ధ వహించి అసలైన ఒంటరి స్త్రీలకు మాత్రమే సహాయం అందే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని, వారిపేర్ల నమోదు కార్యక్రమం బాధ్యతను శాసన సభ్యులు కూడా స్వీకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

రాష్ట్ర ఖజానా మీద పడే భారాన్ని లెక్క చేయకుండా ప్రభుత్వం తీసుకున్న ఈ మానవీయ నిర్ణయాన్ని ఈసభ ముక్తకంఠంతో స్వాగతిస్తుందని ఆశిస్తున్నాను.

**11.40 ఉ.**

## సభాకార్యక్రమము

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

**మిస్టర్ స్పీకర్:–** "మతపరమైన రిజర్వేషన్ల మూలంగా బి.సి కులాలకు ఎదురయ్యే సమస్యల" గురించి శ్రీ జి.కిషన్ రెడ్డి గారు ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

"క్యాబ్‌ల సమ్మె వల్ల హైదరాబాద్ నగరంలో ప్రజలు మరియు డ్రైవర్ల సమస్యల" గురించి శ్రీ సండ్రవెంకట వీరయ్యగారు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

"గ్రామ పంచాయతీ మరియు మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాల" గురించి శ్రీ సున్నం రాజయ్య గారు ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

## జీరో అవర్

**శ్రీ వై. అంజయ్య (షాద్‌నగర్): –** అధ్యక్షా, ఆర్అండ్‌బి మంత్రిగారికి సంబంధించిన ప్రశ్న ఇది. షాద్‌నగర్ సమీపంలో పాత నేషనల్ హైవేపై రైల్వే బ్రిడ్జి ఉన్నది. అదే విధంగా ఈ బ్రిడ్జితోపాటు చాలా బ్రిడ్జిలు కూడా ఉన్నాయి. మంత్రి గారు ఒకసారి ఈ ప్రదేశాన్ని సందర్శించినప్పుడు బ్రిడ్జిని బాగు చేయిస్తామని తెలిపారు. పాత నేషనల్ హైవే రోడ్డును ఫోర్‌లైన్ రోడ్డుగా మార్చి తొందరగా మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నాను. బ్రిడ్జి నిర్మాణం ఇరుకుగా ఉన్నందున చాలా మంది ప్రమాదాలకు గురై చనిపోతున్నారు. కనుక ఈ విషయం గురించి ఆలోచించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వరరావు (ఆర్ అండ్ బి శాఖ మంత్రి):–** అధ్యక్షా, గౌరవ సభ్యులు అంజయ్య గారు తెలిపిన విషయం పరిశీలనలో ఉంది. సత్వరమే చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**డా.జి.చిన్నారెడ్డి:–** అధ్యక్షా, నీటిపారుదల శాఖ మంత్రిగారికి సంబంధించిన ప్రశ్న ఇది. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం నుంచి గుడిపల్లి గట్టు ద్వారా కుడి, ఎడమ కాలువల ద్వారా నీళ్లు వదలడం జరుగుతోంది. ఎడమ కాలువ నుంచి ఇవ్వాల్సిన కాలువ నీళ్లను, కల్వకుర్తి ఎడమ కాలువకు ఇవ్వకుండా పూర్తిగా మూసివేసి కుడి కాలువకు నీళ్లు అందించి అచ్చంపేట ద్వారా డిండికి నీళ్లు ఇస్తున్నారు. కల్వకుర్తి పథకంలో డిండి భాగం కాదు. పాలమూరు, రంగారెడ్డి మాత్రమే డిండికి నీళ్లు ఇవ్వాలనే ప్రతిపాదన ఉంది. రాష్ట్రం మొత్తంలో తొమ్మిది జిల్లాల్లో వర్షాలు బాగాపడ్డాయి. కాని మహబూబ్‌నగర్ జిల్లా వాసులు మూడు సంవత్సరాల నుంచి వరుసగా కరువుతో

బాధపడుతున్నాము. భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోయాయి. కనీసం చెరువుల్ని నింపితే మనుషులు, పశువులకు త్రాగడానికి నీరు దొరికే అవకాశం ఉంటుంది. భూగర్భ జలాలు వృద్ధి చెందే అవకాశం ఉంటుంది. కనుక డిండిని నింపేదానికన్నా, గుడి పల్లి గట్టు నుంచి ఎడమ కాలువ ద్వారా కల్వకుర్తి వరకు గల చెరువులను నింపాల్సిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని, గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వర రావుః–** అధ్యక్షా, గౌరవసభ్యులు చిన్నారెడ్డి గారు తెలిపిన అంశాన్ని సంబంధిత మంత్రి గారికి పాస్ ఆన్ చేయడం జరుగుతుంది.

**శ్రీ గువ్వల బాలరాజు (అచ్చంపేట)ః –** అధ్యక్షా, ఇరిగేషన్ శాఖకు సంబంధించిన ప్రశ్న ఇది. మా జిల్లాలో 15 సంవత్సరాల క్రితం మొదలైన కె.ఎల్.ఐ ఉపయోగం లేని కారణంగా మా జిల్లా చాలా ఇబ్బందులు పడ్డది. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దాదాపు లక్షలాది ఎకరాలకు కె.ఎల్.ఐ ద్వారా నీళ్లు అందిస్తున్నందుకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను. గతంలో డిజైన్ చేసిన సందర్భంలో ఈ.పి.సి విధానాన్ని అవలంభించిన కారణంగా నా నియోజకవర్గంలో అదనంగా 50 నుంచి 60వేల ఎకరాలకు నీరు అందడానికి అవకాశం ఉన్నప్పటికీ, గత ప్రభుత్వాలు వెనకడుగువేసిన కారణంగా, పాలకుల దూరదృష్టికారణంగా నా నియోజకవర్గం నుంచి వెళుతున్న కె.ఎల్.ఐ కాలువ ద్వారా మూడు, నాలుగు మండలాలకు పూర్తి స్థాయిలో నీరు అందడానికి అవకాశం ఉన్నప్పటికీ, ఆ ప్రయత్నం వారు చేయని కారణంగా, ఇప్పుడు ఇబ్బందులు ఎదురౌవుతున్నాయి. కనుక కె.ఎల్.ఐ ద్వారా అదనంగా ఎక్స్‌టెన్షన్ చేసి, అక్విడేట్లు నిర్మిస్తే 50 నుంచి 60వేల ఎకరాలకు నీరు అందే అవకాశం ఉన్నందున ఈ విషయంపై దృష్టి కేంద్రీకరించాలని మంత్రి గారిని కోరుతున్నాను. నల్లమలలో సముద్రం వంటి 680మీటర్ల ఎత్తైన ప్రాంతం అమ్రాబాద్ మండలంలో ఉంది. దీనికి సంబంధించి మూడు నుంచి ఐదు టి.ఎమ్.సి.ల రిజర్వాయర్ నిర్మాణం అవసరం ఉంది. రిజర్వాయర్ నిర్మాణం చేపడితే తప్ప ఆ ప్రాంతానికి త్రాగునీరు అందేటటువంటి అవకాశం లేదు. కనుక ఈ విషయాలపై ప్రభుత్వం దృష్టిసారించాలని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

**శ్రీ పి. మహేందర్ రెడ్డి (రవాణా శాఖ మంత్రి)ః–** అధ్యక్షా, గౌరవ సభ్యులు గువ్వల బాలరాజు గారు తెలిపిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. సంబంధిత మంత్రి గారికి తెలియజేస్తాము.

جناب سید احمد پاشاہ قادری(Janab Syed Ahmed Pasha Quadri): جناب اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت کو توجہ دلانا چاہتا ہوں کہ ہماری ریاست میں اردو کو دوسری سرکاری زبان کا درجہ دیا گیا ہے، لیکن اس پر جس طریقہ سے عمل آوری ہونی چاہئے، آج تک نہیں ہو رہی ہے۔ اردو کے فروغ کے لئے اور اردو کی ترقی کے لئے آج ضروری ہے کہ تمام محکمہ جات میں اردو کے جو Translators ہیں، ان کا تقرر ہونا چاہئے۔ تمام سرکاری دفاتر میں اردو کی درخواستوں کو نہیں لیا جا رہا ہے کیونکہ اردو کا جاننے والا ہی وہاں پر موجود نہیں ہے، جبکہ دوسری سرکاری زبان ہونے کی حیثیت سے ہر مقام پر اردو کے Translators کو رکھنے کے احکامات ہیں، لیکن اس پر عمل آوری نہیں ہو رہی ہے۔ سہ لسانی فارمولہ کے تحت تمام خانگی اور سرکاری اسکولوں میں اردو زبان کی تعلیم دینے کے لئے اس کی سہولت دی گئی، اس پر بھی عمل آوری نہیں ہو رہی ہے۔ آج ہمیں چاہئے کہ ہم اس پر توجہ دیں۔ ہمارے سی ایم صاحب خود اردو پر عبور رکھتے ہیں اور اردو سے واقف ہیں، اور انہوں نے وعدہ کیا تھا اور تیقن دیا تھا کہ اردو کی عمل آوری کے لئے ہم ٹھوس اقدامات کریں گے اور تمام اردو داں حضرات سے مشاورت کر کے اس کے implementation کے لئے کوشش کریں گے۔ میں آپ کو یہ بتانا چاہتا ہوں کہ آج سرکاری دفاتر پر جتنے بھی name plates ہیں، ان میں اردو ندارد ہے۔ ماضی میں RTC buses پر اردو میں لکھا جاتا تھا، لیکن وہ بھی ختم ہو گیا۔ اب تو اضلاع کے electronic names آ رہے ہیں، لیکن ان میں بھی اردو کو نظر انداز کیا جا رہا ہے۔ میری گزارش ہے کہ اردو کی عمل آوری کے لئے ایک خصوصی میٹنگ طلب کر کے اس پر عمل کرنا چاہئے۔ لے دے کر خصوصاً ہمارے پرانے شہر میں اسد الدین اویسی صاحب جب ایم ایل اے تھے، ایک اردو مسکن تعمیر کروائے تھے، لے جا کر اس کو بھی حکومت کی طرف سے بند کر دیا گیا ہے۔ کیوں بند کیا گیا، کس وجہ سے بند کیا گیا، اس کا کوئی پتہ نہیں ہے۔ اردو مسکن کو فوری کھولنا چاہئے۔ ادبی سرگرمیوں کے لئے اور اردو زبان پر عمل آوری کے لئے یہ ایک مرکز تھا لیکن اس کو بھی بند کر دیا گیا۔ اس کی انکوائری ہونی چاہئے اور جو بھی اس کا ذمہ دار ہے، اس کے خلاف کاروائی ہونی چاہئے۔ اسپیکر صاحب! میں آپ سے کہوں گا کہ اسمبلی میں اردو ٹرانسلیٹر کا ایک post ہے، لیکن اس کو ابھی تک پُر نہیں کیا گیا۔ اردو پر عملی آوری کے لئے حکومت فوری اقدامات کرے۔ حیدرآباد اور تلنگانہ میں اردو زبان بھی چاہتی ہے کہ اس کے ساتھ انصاف ہو۔ ناانصافیوں کے خلاف نئی ریاست تشکیل پا گئی۔ حکومت کی طرف سے تیقنات دئے گئے تھے کہ سرکاری ملازمتوں کے جتنے امتحانات ہو رہے ہیں، ان میں بھی اردو میں امتحانات لینے کے لئے سی ایم صاحب نے وعدہ کیا تھا، اس پر بھی عمل آوری بے حد ضروری ہے۔ اردو کو روزگار سے مربوط کرنا چاہئے، اردو اگر روزگار سے وابستہ ہو جائے تو اردو کی حفاظت بھی ہوگی اور اس کی ترقی بھی ہوگی اور حکومت کا ایک اچھا کام بھی ہوگا۔ میں امید کرتا ہوں کہ اردو زبان کے ساتھ حکومت انصاف کرے گی۔ شکریہ۔

جناب پوچارام سری نیواس ریڈی(Janab Pocharam Srinivas Reddy): جناب پاشاہ قادری صاحب نے اردو کے تعلق سے جو بیان کیا، اس پر ہم برابر توجہ دیں گے۔ اس پر عمل آوری کے سلسلہ میں ہم برابر کوشش کریں گے۔

11.50 ఉ. **శ్రీ మాగంటి గోపీనాథ్ (జూబ్లీ హిల్స్):–** జూబ్లీ హిల్స్ నియోజవర్గానికి సంబంధించి ఎర్రగడ్డ మున్సిపాలిటి డివిజన్‌లోని 14లొకాలటీస్ ఎర్రగడ్డ, ఓల్డ్ సుల్తాన్ నగర్, ప్రేమ్ నగర్, ఆనంద్ నగర్, ఛత్రపతి శివాజీ నగర్, బంజారా నగర్, న్యూ ప్రేమ్ నగర్, శాస్త్రీ నగర్, హైమావతి నగర్, న్యూ శాస్త్రీ నగర్, లక్ష్మీ కాంప్లెక్స్, జనప్రియ అపార్ట్‌మెంట్స్, శంకర్‌లాల్‌నగర్ బాలనగర్ మండల పరిధిలోకి వెళ్లాయి. పెన్షన్లు, స్కాలర్‌షిప్‌లు, ఇన్‌కమ్ సర్టిఫికేట్లు, క్యాస్ట్ సర్టిఫికేట్లు, రెసిడెన్షియల్ సర్టిఫికేట్లు, లోన్లు, ఈవన్నీ వీళ్లందరూ బాల్‌నగర్ పరిధి నుంచే తీసుకోవలసి వస్తున్నది. హౌస్ టాక్స్‌ను వాళ్లు పే చేస్తున్నారు. బాల్‌నగర్ పరిధి మండలంలో అన్ని సర్టిఫికేట్లు ఉండడం వలన వాళ్లు ఏ ఉద్యోగంలోకి వెళ్లలేక, అన్ని అవకాశాలను కోల్పోతున్నారు. దాదాపు 30 వేల మంది జనాభా అక్కడ ఉన్నది. ముఖ్యంగా ఎస్‌సి, ఎస్‌టి పేద వర్గాల ప్రజలు ఎక్కువగా నష్టపోతున్నారు. ఈ విషయంలో రెవెన్యూ మంత్రిగారు స్పందించి 14 లొకాలటీస్‌లను బాల నగర్ నుంచి జిహెచ్‌ఎంసి పరిధిలోకి తీసుకొని రావలసినదిగా కోరుతున్నాను.

**శ్రీ పి.మహేందర్ రెడ్డి:–** గౌరవ సభ్యులు మాగంటి గోపీనాథ్ చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాము.

**శ్రీ చింతల రామచంద్రారెడ్డి (ఖైరతాబాద్): –** అధ్యక్షా, ఓలా, వూబర్ క్యాబ్స్ ద్వారా అనేక మంది డ్రైవర్లు హైదరాబాద్‌లో 80వేల పైచిలుకు కార్లతో ప్రజానీకాన్ని దూరప్రాంతాలకు చేరవేస్తున్నారు. ఆటోరేటు కంటే తక్కువరేటుతో ఈనాడు కారులో ప్రయాణికులను దూర ప్రాంతాలకు చేరవేస్తున్నారు. వీళ్లకు ఓలా,వూబర్ అనే రెండు యాజమాన్యాలు వాళ్లను నరకయాతన పెడుతున్నారు. దీనిపైన ఆధారపడి లక్షా నలభైవేల పై చిలుకు మంది డ్రైవర్లుగా పని చేయిస్తున్నారు ఈ రెండు యాజమాన్యాలు వీళ్లతో 25శాతం కమీషన్ తీసుకుంటూ 18 నుంచి 20 గంటలు పనిచేస్తున్నారు. వీళ్లు ప్రతి నెలా 5వేల వాహనాలను పెంచుతున్నారు. వీళ్లకు కావలసిన సౌకర్యాలను కల్పించకుండా యాజమాన్యులు ప్రతి నిత్యం వేధిస్తున్నారు. ఈ డ్రైవర్లు గత నెల 30వ తారీఖు నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నారు. వాళ్లు వాళ్లకు కావలసినటువంటి న్యాయపరమైన కోరికలను అడుగుతున్నారు. ప్రభుత్వం మా వెంట ఉందని చెప్పి పోలీసుల ద్వారా డ్రైవర్ల మీద కేసులు పెట్టించి వాళ్లను నానాయాతన పెడుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించాలి. హోంశాఖా మాత్యులు, ఆర్.టి.సి. శాఖా మాత్యులు ఆ యాజమాన్యాలను పిలిపించి ఆ డ్రైవర్ల న్యాయమైన కోరికలను నెరవేర్చవలసినదిగా కోరుతున్నాను. అందులో ముఖ్యంగా ఎస్‌సి, బిసి, మైనారిటీ బడుగు బలహీన వర్గాల వాళ్లు ఉంటున్నారు. వాళ్లకు ఉద్యోగాలు లేక రెండున్నర లక్షల రూపాయల డౌన్ పే మెంట్ చేసి కార్లను కొని జీవనోపాధిని గడుపుతున్నారు. వాళ్లు 30తారీఖు నుంచి స్ట్రైక్ చేస్తుంటే వాళ్లను ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదు. వాళ్లను వెంటనే పిలిపించి వాళ్ల న్యాయమైన కోరికలను నెరవేర్చాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ పి.మహేందర్ రెడ్డి:–** గౌరవ సభ్యులు చింతల రామచంద్రారెడ్డిగారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. ఈ రోజు ఉదయమే వాళ్లందరిని కలవడం జరిగింది. మూడుగంటలకు మాట్లాడుతామని వాళ్లకు టైమ్ ఇచ్చాము. తప్పకుండా వాళ్ల సమస్యలను పరిష్కారం చేస్తాము.

**శ్రీ గాదరి కిషోర్ (తుంగతుర్తి):–** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి సెకండ్ ఏఎన్ఎమ్స్ మరియు ఆశావర్కర్లను ఎన్ఆర్‌హెచ్ఎం స్కీమ్ క్రింద గత ప్రభుత్వం తీసుకున్నటువంటి ఉద్యోగస్తులను ఇప్పటి కేంద్రప్రభుత్వం ఎన్‌హెచ్ఎంగా మార్పు చేసి వాళ్లను కొనసాగిస్తున్నారు. అయితే మొదటి ఏఎన్ఎమ్స్‌కు ఉన్నటువంటి బేసిక్ పేకి మించి ఎక్కువ జీతాలు వాళ్లకు ఇవ్వటానికి వీలు లేదంటున్నారు. గతంలో ఉన్నటువంటి నిబంధన మేరకు వారికి రూ.10,000 నుంచి 12,000 వరకు జీతాలు ఇస్తున్నారు. అయితే పిఆర్‌సి ద్వారా మొదటి ఏఎన్ఎమ్స్‌కు ఉన్న జీతం దాదాపు బేసిక్ పే రూ.20,000పైగా ఉన్నది కాబట్టి ఇప్పుడు ఆ నియమాన్ని అనుసరించి అయినా సరే, రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి చీఫ్ సెక్రటరీ ద్వారా ఒక నివేదికను పంపిస్తే వారికి సమారు రూ.20,000 నుంచి రూ.22,000వేల వరకు జీతాన్ని కల్పించే వెసులుబాటు ఉంటుంది. అదే విధంగా ఎన్ఆర్‌హెచ్ఎం క్రింద వచ్చినటువంటి ఆశావర్కర్లు కూడా గౌరవ వేతనం ఇవ్వవలసినదిగా కోరుతున్నాను. గతంలో చాలా సందర్భాలల్లో ఎన్ఆర్‌హెచ్ఎం క్రింద ఉన్న డబ్బులు సరిగా ఉపయోగించుకోకపోవడం వలన వెనక్కి వెళ్లిన సందర్భాలు ఉండేవి. కాబట్టి వాటిని వీళ్ల కోసం వినియోగించి సమస్యను పరిష్కరించడంతోపాటు సెకండ్ ఏఎన్ఎమ్స్‌కు మెటర్నటి లీవ్‌కు సంబంధించిన శాంక్షన్ మరియు యూనిఫామ్ అలవెన్సులు ఇవ్వడం లేదు. ఈ విషయాలన్నింటిపై ప్రత్యేకమైన దృష్టి పెట్టి రాష్ట్రప్రభుత్వం స్పందించి కేంద్ర ప్రభుత్వానికి నివేదికను పంపించి చర్యలు తీసుకోవలసినదిగా మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత అధికారికి తెలియజేస్తాను.

**మిస్టర్ స్పీకర్:–** ఈ రోజు గౌరవ ఉపసభాపతి శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి గారి జన్మదినం. వారికి నా తరఫున శాసనసభ తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

12.00 ప.

**శ్రీ ఎ.రేవంత్ రెడ్డి:–** తెలుగు దేశం పార్టీ సభ్యులందరి తరఫున ఉప సభాపతి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి జన్మదినం సందర్భంగా వికలాంగులకు సంబంధించి ఒక మంచి నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని కోరుకుంటున్నాము. ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీలతో సమానంగా వికలాంగులను కూడా గుర్తించి వారి ఆర్థిక రాజకీయ అభివృద్ధి కోసం, మానసికంగా వారు ఉల్లాసంగా ఉండడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. 1983లో వికలాంగుల సమస్యలను పరిష్కరించడానికి కీ.శే. ఎన్.టి. రామారావు గారు వారి కోసం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసి దానికొక కార్పొరేషన్, ఛైర్మన్‌ను నియమించారు. ఈరోజు ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటు ప్రక్రియలో భాగంగా ఈ వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖలో విలీనం చేస్తూ జి.ఓ. ఇచ్చింది. దయచేసి దాన్ని ప్రత్యేక శాఖగా గుర్తించండి. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సివిల్ అప్పీల్ నెం.9096/ 2013 ప్రకారం ఉద్యోగావకాశాల్లో వికలాంగులకు 3 శాతం కోటాను కేటాయించారు. జి.హెచ్.ఎమ్.సి., సింగరేణి, ఆర్.టి.సి., మెడికల్ అండ్ హెల్త్, పోలీసు శాఖ, ఫైర్ శాఖ అన్నింటిలో కూడా వారి కోసం ఉద్యోగాలను ప్రత్యేకంగా గుర్తించి నియామకాలను చేపట్టాల్సిన అవసరం ఉంది. ఇప్పటి వరకు ప్రభుత్వం వారి గురించి ఎలాంటి చర్యలు తీసుకోనందున వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఉద్యోగావకాశాల్లో దివ్యాంగులకిచ్చే 3 శాతం కోటాను 4 శాతానికి పెంచాల్సిందిగా ఈమధ్యనే పార్లమెంటులో బిల్లును పాస్ చేశారు. దీనికి సంబంధించి చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం కూడా చట్టం పాస్ చేసింది కాబట్టి రాష్ట్రప్రభుత్వం కూడా ఆ కోటాను 4 శాతానికి పెంచాలి. వికలాంగులకు సంబంధించిన కార్పొరేషన్‌కు ఛైర్మన్‌ను వికలాంగులనే నియమించి దాన్ని ప్రత్యేక శాఖగా గుర్తించాలి. ఎస్.సి., ఎస్.టి.,లకు కమీషన్ ఉన్నట్లుగానే వికలాంగులకు కూడా ఒక కమీషన్ ఏర్పాటు చేసి జుడిషియల్ పవర్స్ ఇస్తే వారిని ఎవరన్నా ఇబ్బంది పెట్టినా అవమానించినా వారి మీద కేసులు పెట్టి చట్టపరంగా చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది కాబట్టి దయచేసి ఈ చర్యలను తీసుకోవాల్సిందిగా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి:–** గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము, తప్పకుండా పరిశీలిస్తాము.

**శ్రీ టి. ప్రకాష్ గౌడ్ (రాజేంద్రనగర్): –** అధ్యక్ష, ఓల్డ్ కర్నూలు రోడ్డు నుంచి మైలారం పల్లి ఉంటుంది. ఆ రోడ్డు శ్రీశైలం వెళ్లే రోడ్డు. ఆర్.అండ్ బి. రోడ్డు, హెచ్.ఎమ్.డి. కి వస్తుంది. ఆ రోడ్డు పూర్తి అయి 6 సంవత్సరాలు అయినా ఇంకా 300 మీటర్లు తక్కువ ఉంది, ఆ 300 మీటర్లను ఎందుకు తక్కువ ఉందో సంబంధిత అధికారులను పిలిచి ఎంక్వైరీ చేయించాలి. ఇరిగేషన్‌కు సంబంధించిన విషయం ఇది. నేనుండే టౌన్‌లో ఒక పల్లె చెరువు ఉంటుంది. ఆ కుంట కట్ట ముందు నుంచి మొత్తం ఇళ్లు కడుతున్నారు, గతంలో కూడా మీ దృష్టికి తీసుకు వచ్చాము. దాన్ని ఎత్తైన బ్రిడ్జ్ వేసి సమస్యను పరిష్కరించాలని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వర్ రావు:–** సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము, చర్యలు తీసుకుంటాము.

**శ్రీ సున్నం రాజయ్య:–** ఉప సభాపతి గారికి నా తరఫున సి.పి.ఎమ్. పార్టీ తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఇది హోం మంత్రి గారికి సంబంధించిన విషయం. వెంకటాపురం మండలం వీరభద్రారం గ్రామంలో ఒక గిరిజనుణ్ణి అకారణంగా సారా ఉందని పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లి చిత్రహింసలు పెట్టి కొట్టి సబ్ జైలుకు పంపిస్తే అక్కడ నుంచి చావుబ్రతుకుల్లో ఉన్న అతన్ని భద్రాచలం ఏరియా హాస్పటల్లో జాయిన్ చేశారు. నిన్న భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన చనిపోయాడు. చట్ట ప్రకారం కేసు పెట్టాలే గాని, కొట్టి హింసించి అతణ్ణి పోలీస్ వాళ్లు చంపేశారు. అతని కుటుంబం గిరిజన ఆదివాసీ కులానికి చెందిన చాలా పేద కుటుంబము. అతనికి ఇద్దరు ఆడ పిల్లలున్నారు. ఆ పిల్లల చదువుల కోసం గాని, భూములకోసం గాని రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వర్ రావు:–** అధ్యక్షా, హోం మినిస్టర్ గారి దృష్టికి ఈ విషయాన్ని తప్పకుండా తీసుకు వెళతాము. డీటైల్స్ ఉంటే ఆ పేపర్ కూడా పంపించండి.

**శ్రీ ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి (దేవరకద్ర): –** ముందుగా డిప్యూటి స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి గారికి జన్మ దిన శుభాకాంక్షలు. ఒంటరిగా ఉండే మహిళలకు వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి పెన్షన్లు ఇవ్వాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అందరి తరఫున గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గ్రామాల్లో

2, 3 వందల మందికి పెన్షన్లు ఇచ్చినా ఎవరో ఒంటరిగా ఉండే పది వందికి పెన్షన్లు ఇవ్వకపోవడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దేవరకద్ర నియోజకవర్గానికి సంబంధించి 104 గ్రామ పంచాయితీలున్నప్పటికీ స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు గడుస్తున్నా ఈ ప్రభుత్వం ఏర్పడే నాటికి దాదాపుగా 30 నుంచి 35 గ్రామ పంచాయితీలకు బి.టి. రోడ్లు లేకుండా ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆశీస్సులతో మంత్రి కె.టి.ఆర్. గారి చొరవతో 18 గ్రామ పంచాయితీలకు బి.టి. రోడ్లు వేసుకున్నాము. పంచాయితీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గారిని, ముఖ్యమంత్రి గారిని కోరేదేమిటంటే ఇంకా 17 గ్రామ పంచాయితీలకు బి.టి.రోడ్లు ఇవ్వాల్సిన అవసరం ఉంది. తప్పనిసరిగా ఈ బడ్జెట్‌లో శాంక్షన్ చేయాలని కోరుతూ, 64 హాబిటేషన్స్‌కు సంబంధించి బి.టి. రోడ్లు లేవు. మొత్తం రాష్ట్రంలో 468 గ్రామ పంచాయితీలకు బి.టి. రోడ్లు లేకపోతే ఒక మహబూబ్‌నగర్ జిల్లాలోనే 178 గ్రామ పంచాయితీలలో బి.టి. రోడ్లు లేవు, రాబోయే సంవత్సరంలో గ్రామ పంచాయితీలకు బి.టి.రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

**శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి:-** గౌరవ సభ్యులు వెంకటేశ్వర్ రెడ్డి గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము. సంబంధిత మంత్రి గారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకు వెళతాము.

**శ్రీమతి ఎన్. పద్మావతి (కోదాడ):** – అందరికీ నమస్కారం, కాంగ్రెస్ పార్టీ సభ్యులందరి తరుపున పద్మా దేవేందర్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు, గాడ్ బ్లెస్ యు. కొత్త సంవత్సరం బహుమతిగా కె.టి.ఆర్. గారు మా అందరికీ చేనేత బట్టలను ఇచ్చినందుకు సభ్యులందరి తరుపున వారికి ధన్యవాదాలు. ఇందులో ఒక స్కీమ్ పెట్టారు. ఆ స్కీమ్‌లో భాగంగా ఒక కార్డ్ మీద సైన్ చేస్తే సంవత్సరంలో ఎప్పుడైనా ధరలో 50 శాతం డిస్కౌంట్‌తో బట్టలు కొనుక్కోవచ్చు. అది చాలా మంచి కార్యక్రమం. అవసరమైతే సభ్యులంతా ఆ స్కీమ్‌ను తీసుకుంటాము. ధన్యవాదాలు.

**శ్రీ జి. సాయన్న (సికింద్రాబాద్, కంటోన్మెంట్):-** డిప్యూటి స్పీకర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు. గౌరవ ముఖ్యమంత్రి గారికీ, రక్షణ శాఖకు సంబంధించిన విషయము. మా సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఏరియాలో చాలా పాత బస్తీలున్నాయి. అక్కడ ఇళ్లన్నీ పాత బడి పోవడంతో, కూలిపోయే స్థితిలో ఉన్నా వాటిని కట్టుకుందామంటే మిలట్రీ వాళ్లు కట్టనివ్వడం లేదు. దాదాపుగా 70 సంవత్సరాల నుంచి ఉన్న ఆ ఇళ్లను సెంట్రల్ ఫ్యాక్టరీ, చిన్న కమేళా, 108 బజార్, మడ్‌ఫోర్డ్ ఏరియా వీటన్నింటిని మిలట్రీ వాళ్లు మావే అని చెప్పుకొని వీళ్లంతా ఎన్‌క్రోచ్‌మెంట్ చేశారని వాళ్లు అంటున్నారు. అలాంటి బస్తీల కోసం అప్పుడున్న రాష్ట్రప్రభుత్వం 1994లో 30 ఎకరాల స్థలాన్ని ఆదర్శ్ నగర్, శాస్త్రి నగర్, మడ్‌ఫోర్డ్, బాలంరాయి, ఖార్ఖానా ఏరియాలను తీసుకొని 80 ఎకరాల స్థలాన్ని ల్యాండ్ ఎక్స్ఛేంజ్‌లో ఇచ్చింది. మున్సిపల్ శాఖా మంత్రి గారు, ప్యారడైజ్ నుంచి బోయిన్‌పల్లి వరకు, జూబ్లీ బస్టాండ్ నుంచి హకీం పేట వరకు ఫ్లైఓవర్లు వేస్తామని రోడ్లు వేస్తామని వంద ఎకరాల స్థలం అడిగారు రక్షణ శాఖ వారు. ఆ రోడ్ల గురించి తీసుకునేటప్పుడే దాదాపు 6,7 కాలనీలున్న చిన్న కమేలా, సెంట్రల్ ఫ్యాక్టరీ, 108 బజార్, మడ్‌ఫోర్డ్, శ్రీరాం నగర్, నందమూరి నగర్ ఇలాంటి బస్తీలలో కూడా ల్యాండ్ ఎక్స్ఛేంజ్ చేస్తే దాదాపు 20 ఎకరాల స్థలం వస్తుంది. ఈ బస్తీల్లో చాలా మంది ఎస్.సి, ఎస్.టి., మైనారిటీలు బీద ప్రజలు నివసిస్తున్నారు. గతంలో 1994లో ఏవిధంగా ల్యాండ్ ఎక్స్ఛేంజ్ చేసి పట్టాలిచ్చారో ఆ విధంగా ఇప్పుడు కూడా చేయాలని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి:-** గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకు వెళతాము.

**12.10 మ.** **శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ :** – అధ్యక్షా, మన రాష్ట్ర సాధనలో పత్రికా విలేఖరులు చాలా కీలక పాత్ర పోషించారు. రోజువారి, వార, పక్ష మాస పత్రికల విలేఖరులు కూడా చాలా కీలకమైన భూమికను పోషించి వారి పత్రికలలో రోజూ తెలంగాణకు అనుకూలంగా వార్తలు రాయడమే కాకుండా, తెలంగాణ ఉద్యమంలో ప్రత్యక్షంగా ముందుండి పోరాటం చేశారు. పక్ష పత్రికలు, వార పత్రికలు, రోజువారి పత్రికలకు సంబంధించి అక్రిడేషన్ ఇచ్చే సమయం వచ్చింది. ఈ సందర్భంలో కొన్ని ప్రత్యేక నియమ నిబంధనలు పెట్టి పత్రికలను గ్రేడింగ్ చేసి, తక్కువగా వారి గురించి ప్రభుత్వం ఆలోచన చేస్తూ యాడ్స్ ఇవ్వడంలో చిన్న చూపు చూపుతుంది. అట్లాగే రిపోర్టర్స్‌కి అక్రిడేషన్ కార్డ్స్ ఇవ్వడంలో కూడా చిన్న చూపు చూపుతుంది. దానితోబాటు పత్రికల వాళ్లు వారి డిమాండ్స్ పరిష్కారం చెయ్యాలని కోరినందుకు, వారిపై కక్షసాధింపు చర్యను ప్రారంభం చేసి యాడ్స్ బంధ్ చెయ్యడం జరిగింది. చిన్న పత్రికలు కరపత్రాలుగా ప్రతి పౌరుడి దగ్గరకు వస్తాయి. అందువల్ల ఆయా పత్రికావిలేఖరులను కాపాడవలసిన బాధ్యత ఉంది. వారికి ఈ అక్రిడేషన్‌ని ఇచ్చేటట్లు చూడాలని, ఇతర విలేఖరులకు ఏ రకంగా గృహ, విద్య, వైద్య సదుపాయాలు కల్పిస్తున్నారో అదే విధంగా వీళ్లకు

కూడా అన్ని రకాలుగా సదుపాయాలు కల్పించి ఆదుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి (ఉప ముఖ్యమంత్రి):–** అధ్యక్షా, గౌరవసభ్యులు లేవనెత్తిన అంశాన్ని తప్పకుండా పరిశీలిస్తాము.

**శ్రీ ఎస్. రాజేందర్ రెడ్డి (నారాయణపేట):–** అధ్యక్షా, ఇది టూరిజం మినిస్టర్ గారికి సంబంధించినది. నారాయణ్‌పేట నియోజకవర్గంలో కోయిలకొండ మండల హెడ్‌క్వార్టర్‌లో టూరిజం బిల్డింగ్‌ని నిర్మించారు. రామకొండ గుట్ట క్రింద టూరిజం బిల్డింగ్ నిర్మించారు. పధ్నాలుగు నెలల నుండీ ఆ బిల్డింగ్ ఇనాగరేషన్‌కి నోచుకోలేదు. బిల్లులు చెల్లించలేదని కాంట్రాక్టర్ బిల్డింగ్‌ను అప్పజెప్పడం లేదు. ఆ బిల్డింగ్‌కి సంబంధించి ఫర్నీచర్ కూడా కావాలి. ఇనాగరేషన్ కాక ముందే బిల్డింగ్ పాతగా అవుతోంది కాబట్టి త్వరగా టూరిజం మినిస్టర్ గారు చొరవ తీసుకొని దానికి ఇనాగరేషన్ చేసి, ఫర్నీచర్ ఇస్తే బాగుంటుందని మీ ద్వారా వారిని కోరుతున్నాను.

**శ్రీ ఏ. చందూలాల్ (టూరిజం శాఖ మంత్రి):–** గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. తగిన చర్య తీసుకోవడం జరుగుతుంది.

**డా.జె.గీత: –** అధ్యక్షా, థాంక్యూ. విచిత్రం ఏమిటంటే, నేను అడగబోయే అంశం కూడా టూరిజం మినిస్టర్ గారికి సంబంధించినది. మంత్రి గారు ఇక్కడ ఉండడం సంతోషం. రాజేందర్‌రెడ్డి గారు అడిగిన ప్రశ్న లాంటిదే కాకపోతే నియోజకవర్గాలు వేరు అధ్యక్షా. నాది జహీరాబాద్ నియోజకవర్గం సార్. నేను గత ప్రభుత్వంలో టూరిజం మినిస్టర్‌గా పనిచేశాను. రాష్ట్రానికి కేటాయించిన హోటల్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్‌ని నేను జహీరాబాద్‌లో ఏర్పాటు చేశాను. దానికి సంబంధించి అనుకూలమైన భూమిని కూడా ఇప్పించడం జరిగింది. రూ. 12 కోట్ల వ్యయంతో ఆ బిల్డింగ్‌ను నిర్మించడం జరిగింది. మేము అద్దె బిల్డింగ్‌లో స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ నడిపించాము. సంవత్సరానికి 100-120 మంది పిల్లలకు అన్ని విధాలుగా ట్రైనింగ్ ఇప్పించడం జరిగేది. హోటల్ మేనేజ్‌మెంట్ చేసిన వారికి మంచి జాబ్స్ వస్తాయి. బేక్రీలలో పనిచేసే వాళ్లను తీసుకొచ్చి చెఫ్‌లుగా, కుక్స్‌గా తయారుచేసి వారికి జాబ్స్ ఇప్పించడం జరిగింది. వారు ఇప్పుడు రూ. 5-10 వేలు తీసుకుంటున్నారు. అలాంటి మంచి ఇన్‌స్టిట్యూట్ నిర్వీర్యమవుతుంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి వచ్చిన రూ. 12 కోట్ల నిధులు వెచ్చించి అద్భుతమైన బిల్డింగ్‌ను కట్టించారు. జహీరాబాద్‌కి వస్తుంటే కుడివైపు కనబడుతుంది. బిల్డింగ్ తయారై రెండు సంవత్సరాలయ్యింది. ఇనాగరేషన్ చేద్దామంటే, అక్కడ పగుళ్లు వచ్చాయి, ఇప్పుడు ఇనాగరేట్ చేయ్యలేము అన్నారు. ఇన్ని సంవత్సరాలు గడిచినా ఇనాగరేషన్‌కి నోచుకోలేదు. మంత్రి గారు సత్వరమే దృష్టి సారించి బిల్డింగ్‌ను తొందరగా ఇనాగరేట్ చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

**శ్రీ ఏ. చందూలాల్ : –** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. తగిన చర్య తీసుకోవడం జరుగుతుంది.

**శ్రీ ఎం. సుధీర్ రెడ్డి (మేడ్చల్): –** అధ్యక్షా, మా మేడ్చల్ నియోజకవర్గంలోని ఘట్‌కేసర్ మండలంలో గురుకుల పాఠశాలను, పేదల కోసం, సుమారు వంద సంవత్సరాల క్రితం, వ్యాస్ గారు ఏర్పాటు చేశారు. మాదాపూర్‌లోని తన సొంత 600 ఎకరాల భూములను ఆ పాఠశాల మెయింటనెన్స్‌కు ఇచ్చారు. ఆ పాఠశాల శిధిలావస్థకు వచ్చింది. 600 ఎకరాల భూమి అన్యాక్రాంతమయ్యింది. కొంత భూమికి సంబంధించిన డబ్బు మాత్రమే ప్రభుత్వానికి వచ్చింది. ఆ భూమి అన్యాక్రాంతమవుతున్న దృష్ట్యా కొన్ని సంవత్సరాల క్రితం ఆ భూమిని ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్‌కి అప్పగించడం జరిగింది. ఇప్పుడు ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్ మేనేజ్ చేస్తున్నారు. ఎయిడెడ్ స్కూల్ నడపడానికి, టీచర్స్‌కి, ఎయిడెడ్ ఫండ్స్ వస్తున్నాయి. ఈ స్కూల్ బిల్డింగ్‌కి సంబంధించి రిపోర్ట్స్, కొత్తగా మాడిఫికేషన్ వంటివి చేద్దామన్నా ఫండ్స్ లేవు. గౌరవ ముఖ్యమంత్రి గారు తక్షణమే చర్య తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి : –** అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది.

جناب احمد بن عبداللہ بلعلہ (Janab Ahmed Bin Abdullah Balala): اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت کے سامنے ایک اہم مسئلہ لے کر آنا چاہ رہا ہوں۔ ملک پیٹ حلقہ اسمبلی کے اندر دو قبرستانوں کی ضرورت ہے۔ ہم نے جگہ بتلائی ہے اس کے باوجود بھی کچھ نہ کچھ وجوہات سے اس میں تاخیر ہوتی جا رہی ہے۔ مسلم قبرستان بہت زیادہ اہم ہیں۔ لہٰذا میں آپ کے ذریعہ حکومت سے کہنا چاہوں گا کہ اس کے جو pending issues ہیں، court cases ہیں ان کی یکسوئی کر کے دو قبرستان دے جائیں اور ساتھ ہی ساتھ Christian graveyard کے لئے بھی ہم نے جگہ کی نشاندہی کی ہے۔ یہ بھی ایک بہت اہم ضرورت ہے۔ اس کے لئے بھی وہاں پر جگہ ہے اس کو فوری الاٹ کیا جائے۔ ہر ایک کو اپنے مذہب کے لحاظ سے آخری رسومات انجام دینے کی بہت زیادہ ضرورت ہے۔ Christian graveyard نہ ہونے کی وجہ سے ملک پیٹ کے رہنے والے لوگوں کو اپنی میتیں لے جا کر شمشان میں جلانا پڑ رہا ہے۔ لہٰذا میں آپ سے کہوں گا کہ یہ Muslim and Christian graveyards کا بہت اہم مسئلہ ہے۔ اور ساتھ ہی ساتھ میں آپ کے علم میں یہ بھی لانا چاہوں گا اسپیکر صاحب، کہ جتنے بھی اضلاع ہیں، تمام اضلاع میں Constituency Development Fund دے دیا گیا سوائے حیدرآباد کے۔ لہٰذا میں آپ سے کہوں گا کہ حیدرآباد کے سلسلہ میں Constituency Development Fund کے صرف دو instalments دئے گئے ہیں، ایک 37,50,000 جاری ہوئے ہیں اور ایک 37,50,000 کا صرف جی او جاری ہوا ہے ضلع حیدرآباد میں۔ تمام کام pending ہیں۔ میں آپ سے کہوں گا کہ یہ سال ختم ہونے کے لئے صرف دو ڈھائی مہینے باقی ہیں۔ ضلع حیدرآباد کا Constituency Development Fund کا جو ہے اس کو فوری جاری کیا جائے۔ شکریہ۔

**శ్రీ పి. మహేందర్ రెడ్డి :** – అధ్యక్షా, బలాల గారు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

12.20 ు. **శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ (దేవరకద్ర):** – అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం టూరిజం మరియు ఎండోమెంట్స్ శాఖకు సంబంధించింది. నాగార్జునసాగర్ నిర్మాణం చేసే సందర్భంలో దాదాపు, 60, 70 గ్రామాలు ముంపునకు గురవ్వగా అందులో ఏలేశ్వరం అనే గ్రామం కూడా ముంపునకు గురైంది. ఈ గ్రామం మునిగిపోయినా ఆ గ్రామం పక్కన ఉండే మల్లన్నగట్టు మల్లికార్జునస్వామి వారి దేవాలయం మాత్రం గట్టుమీద ఉండటం వలన మల్లికార్జునస్వామి వారు బ్రతికి బయటపడ్డారు. ఈ ఆలయానికి వేలాది మంది భక్తులు నాటు పడవల ద్వారా చేరుకుంటారు. అదే విధంగా మహాశివరాత్రికి లక్షలాది మంది భక్తులు అక్కడికెళ్లి వారి మొక్కుబడులను తీర్చుకుంటారు. నాగార్జునసాగర్ బ్యాక్వాటర్లో పాపికొండలకంటే మించిన మంచి కొండలు, గుట్టలు ఉన్నాయి. నాగార్జునకొండ పక్క నుండి పడవలో ప్రయాణం చేసి మల్లికార్జునస్వామి ఆలయానికి చేరుకోవడానికి అవకాశమున్నది. అటువంటి ఆలయానికి మూడు, నాలుగు కిలోమీటర్ల రోడ్డు వేసి అక్కడి నుంచి ఒక లాంఛ్ స్టేషన్ను ఏర్పాటుచేస్తే మల్లన్న గట్టుకు చేరుకునే అవకాశముంటుంది. అదే విధంగా అక్కడ నుంచి నాగార్జునకొండ, శ్రీశైలం, మద్దిమడుగు ఆంజనేయస్వామి వారి ఆలయం ఆ పక్కనే ఉన్నందున ఒక లాంఛ్ స్టేషన్ను ఏర్పాటుచేసి టూరిజం ప్లేస్గా దానిని రూపొందించడంతోబాటు ఆ మల్లికార్జునస్వామి వారి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ అజ్మీరా చందూలాల్:**– అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

**శ్రీ ఆర్. కృష్ణయ్య:**– అధ్యక్షా, నేను మాట్లాడే అంశం బి.సి సంక్షేమ శాఖ మంత్రిగారికి సంబంధించినది. రిజర్వేషన్లకు సంబంధించి ఇటీవల ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ తమిళనాడు తరహాలో జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లను పెంచుతామని ప్రకటించినందుకు నేను హర్షం వ్యక్తం చేస్తున్నాను. తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలలో యాభై శాతం రిజర్వేషన్ బి.సిలకే ఉన్నది. మొత్తం రిజర్వేషన్లు డెబ్బై శాతం ఉన్నాయి. కానీ మన ముఖ్యమంత్రిగారు బి.సిల ప్రస్తావన తేలేదు. మైనారిటీ సోదరులకు, గిరిజన సోదరులకు రిజర్వేషన్లను పెంచడానికి ప్రయత్నం చేస్తున్నారు, దానిని మేం వెలకమ్ చేస్తున్నాము. కానీ బి.సిల అంశాన్ని ప్రస్తావించకపోవడంతో ఈ రాష్ట్రంలో ఉండే 52 శాతం బి.సిలు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారు. ఎందుకంటే రిజర్వేషన్లను పెంచడానికి చట్టపరంగా, న్యాయపరంగా, రాజ్యాంగపరంగా ఎలాంటి అవరోధాలు, పరిమితులు లేవు.

ఇటీవల ఉత్తర్ప్రదేశ్ రాష్ట్రం కేసుకు సంబంధించి జనాభా లెక్కల ప్రకారం సామాజిక రిజర్వేషన్లను పెంచొచ్చని ఒక స్పష్టమైన తీర్పును సుప్రీం కోర్టు ఇచ్చింది. రాజ్యాంగంలో కూడా జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లను పెంచొచ్చని స్పష్టంగా ఉన్నది. అదే విధంగా పార్లమెంటరీ కమిటీ నియమించిన అనేక కమిటీలలో కూడా జనాభా నిష్పత్తి ప్రకారంగా పెంచొచ్చని చెప్పారు. మన రాష్ట్రంలో బి.సి జనాభా 52 శాతం ఉన్నది. ఇటీవల బి.సి కమిషన్ను ఏర్పాటు చేసిన సందర్భంగా కూడా ముఖ్యమంత్రి గారు బి.సిల రిజర్వేషన్లను జనాభా నిష్పత్తి ప్రకారం పెంచుతామని ప్రకటించారు. మైనారిటీలకు, గిరిజనులకు రిజర్వేషన్లను పెంచడానికి చట్టం తీసుకొస్తున్నారు కాబట్టి అదే సందర్భంగా మరొకసారి కాకుండా బి.సిల రిజర్వేషన్లను కూడా అందులో పొందుపర్చి ఎవరి జనాభా ఎంత ఉంటే ఆ ప్రకారంగా రిజర్వేషన్లను పెంచితే బాగుంటుంది.

నేను ఈ మధ్యనే గ్రూప్-I లిస్టు తెప్పించుకొని చూస్తే అందులో వడ్డెరలు, రజకులు, నాయీ బ్రాహ్మణులు, కుమ్మరులు, మేదరులు, ఉప్పరులు, విశ్వ బ్రాహ్మణ కులాలకు చెందినవారు ఒక్క డెప్యూటీ కలెక్టర్ కూడా లేడు. కేవలం చిన్న చిన్న పోస్టులలో ఉన్నారు. అందులో పెద్ద జనాభా కలిగిన కులాలకు చెందిన కురుమ గొల్లలు, ముదిరాజులు, మున్నూరు కాపులు, పద్మశాలీలకు చెందిన వారు కూడా లేరు. అసలు ప్రాతినిధ్యం లేని కులాలు కూడా చాలా ఉన్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన ముప్పై సంవత్సరాల వరకు రిజర్వేషన్లు లేవు. ఆ తరువాత రిజర్వేషన్లు వచ్చిన 39 సంవత్సరాలలో బి.సిలు 52 శాతం జనాభా ఉంటే కనీస ప్రాతినిధ్యం కూడా లేదు. కాబట్టి 69 సంవత్సరాల తరువాతనైనా ఎవరి జనాభా ప్రకారం వారికి రిజర్వేషన్లను పెంచాల్సిన అవసరమున్నది. ఏ పార్టీ గానీ ఏ శాసనసభ్యుడు గానీ దీనిని వ్యతిరేకిస్తారని నేను భావించడం లేదు. రిజర్వేషన్లను పెట్టింది వాటా కోసమే కాబట్టి బి.సిల జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లను పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

**శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి:**– అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

**శ్రీ కోనేరు కోనప్ప (సిర్పూర్):** – అధ్యక్షా, నేను చెప్పేది అటవీ శాఖామంత్రి గారికి సంబంధించిన అంశం. నా నియోజకవర్గంలో అధికారుల లెక్కల ప్రకారం ఆరేడు పులులున్నాయని చెబుతున్నారు. వన్యప్రాణుల వేటగాళ్ల బారినపడి ఈ మధ్యనే ఒక పులి చనిపోయింది.

ఆ పులి చనిపోయిన తరువాత కూడా విద్యుత్ వైర్లు అమర్చే వారిమీద కఠిన చర్యలు తీసుకోవడం లేదు. ఎందుకంటే పులి చనిపోయిన తరువాత విద్యుత్ వైర్లు తగిలి చెన్నూరు గ్రామంలో పాపయ్య అనే వ్యక్తి, సిర్పూరు గ్రామంలో శంకర్ అనే వ్యక్తి చనిపోయారు. నేను అటవీ శాఖ మంత్రిగారిని దయచేసి ఈ పులులను కాపాడాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ, ఒక ప్రత్యేక అధికారిని నియమించి పులులకు సంరక్షణా చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతున్నాను. మా నియోజకవర్గంలో ఉన్న పులులను ఇతర ప్రాంతాలకు ఇస్తున్నారు. కాబట్టి వీటి సంరక్షణ నిమిత్తం నిధులు కేటాయించి పులులను కాపాడాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ పి. మహేందర్ రెడ్డి:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

**శ్రీమతి డి.కె. అరుణ (గద్వాల్): –** అధ్యక్షా, మొదటగా ఉప సభాపతి శ్రీమతి పద్మా దేవేందర్‌రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ కేబినెట్‌లో మహిళా మంత్రులు లేరు కాబట్టి మొట్టమొదటి మహిళా మంత్రిగా ఆమెకు అవకాశం రావాలని కోరుకుంటున్నాను.

నేను అడిగేది పరిశ్రమల శాఖామంత్రి గారికి సంబంధించినది. ఈ మధ్యనే మన ఐ.టి శాఖామాత్యులు చేనేతను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో చేనేత చీరలతోబాటు చేనేత షర్ట్ కూడా పెట్టి ఈ సభలోని సభ్యులందరికీ ఇచ్చారు. మరీ ముఖ్యంగా మా గద్వాలకు సంబంధించిన చేనేత చీరనివ్వడం చాలా సంతోషదాయకం. గద్వాల చేనేత చీరలు చాలా ప్రసిద్ధి గాంచిన విషయం అందరికీ తెలిసిందే. సంస్థానాధీల కాలం నుంచి కూడా తిరుపతి బ్రహ్మోత్సవాల సందర్భంగా మొదటగా గద్వాలలో నేసిన వస్త్రాలనే అక్కడ సమర్పించే ఆచారం ఉన్నది. గత ప్రభుత్వ హయాంలో గద్వాలలో హ్యాండ్‌లూం పార్కును ఏర్పాటు చేయాలని యాభై ఎకరాల స్థలాన్ని కూడా కేటాయించడం జరిగింది. ఈ హ్యాండ్‌లూం పార్కులో పెద్దఎత్తున చేనేతను ప్రోత్సహించడానికి సంబంధిత కలెక్టరు మరియు ఇతర అధికారులు కొంతవరకు వర్కువుట్ చేశారు. నేను ఐ.టి శాఖ మంత్రిగారిని కోరేదేమిటంటే ఈ హ్యాండ్లూమ్ పార్కుకు సంబంధించి తొందరలో ఒక సమాశాన్ని ఏర్పాటుచేసి నాతోబాటు సంబంధిత జిల్లా కలెక్టర్‌ను, కొంతమంది చేనేత కార్మికులను మరియు హ్యాండ్లూమ్ కమీషనర్ గారిని పిలిచి చర్చిస్తే సదరు హ్యాండ్లూమ్ పార్కుకు సంబంధించి గ్రాంటు రూపకంగా కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకొచ్చిన మెగా హ్యాండ్లూం పార్కు కోసం ప్రపోజల్స్ కూడా సిద్ధంచేసి కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్ లోపల పంపిస్తే ఈ బడ్జెట్‌లోనే మంజూరయ్యే అవకాశముంటుంది. కాబట్టి మంత్రిగారు త్వరలో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని మీద్వారా కోరుతున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వర్‌రావు:–** అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

**శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ (డోర్నకల్): –** అధ్యక్షా, ఈ సమస్య మెడికల్ అండ్ హెల్త్ మినిస్టర్ గారికి సంబంధించినది. మహబూబాబాద్ జిల్లా, డోర్నకల్ నియోజకవర్గం అధ్యక్షుల వారికి బాగా తెలిసిన నియోజకవర్గం. నాది గిరిజన నియోజకవర్గం. నా నియోజకవర్గంలో సుమారు 54 శాతం జనాభా ఎస్సీ, ఎస్టీలు ఉన్నప్పటికీ ఏరియా హాస్పటల్ గానీ ఇతర వైద్య సౌకర్యాలు గానీ లేవు. పిహెచ్‌సిలు మాత్రమే అక్కడి ప్రజలకు శరణ్యం. అయితే కురవీ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరై భవనం నిర్మాణం చేసుకొని సుమారు మూడు సంవత్సరాలు కావస్తున్నది. అదే విధంగా కొత్తగా ఏర్పాటైన చిన్న గూడూరు మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి భవనం మంజూరై మూడు సంవత్సరాలైనప్పటికీ ఇప్పటివరకు అక్కడ డాక్టరు గానీ ఇతర సంబంధిత ఉద్యోగుల నియామకం గానీ జరగలేదు.

అదే విధంగా నర్సన్నపేట మండల కేంద్రంలో కూడా పి.హెచ్.సి లేదు. కాబట్టి ఎస్సీ, ఎస్టీ మరియు బలహీన వర్గాల వారి కోసం వెంటనే పి.హెచ్.సీ.లను ఏర్పాటు చేయడంతోబాటు వెంటనే డాక్టర్లు మరియు ఇతర సిబ్బంది నియామకం జరగాలి. ఇవే కాకుండా ఇంకొక నాలుగు పి.హెచ్.సి.లున్నప్పటికీ డాక్టర్లు మరియు ఇతర సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నందున వాటిని వెంటనే భర్తీచేసి మా గిరిజన ప్రాంతంలో వైద్య సౌకర్యం కల్పించాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

12.30 మ. **శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి: –** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. ఈ విషయాన్ని

جناب محمد معظم خاں (Janab Mohd.Moazam Khan): اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت کو بتانا چاہوں گا ہوں کہ حلقہ اسمبلی بہادر پورہ میں ایک پولیس لینڈ ہے جو کہ فلک نما فاروق نگر میں ہے۔ میں نے already ہوم منسٹر صاحب سے اس کا مطالبہ کر چکا ہوں کہ کافی زیادہ پولیس لینڈ وہاں پر موجود ہے۔ ہمارے تلنگانہ کے سی ایم صاحب کی جانب سے دو بیڈروم کے مکانات کا اعلان کیا گیا ہے۔ میں آپ کے ذریعہ حکومت سے کہنا چاہتا ہوں کہ حلقہ اسمبلی بہادر پورہ کے فاروق نگر میں پولیس لینڈ موجود ہے۔ وہاں پر آپ Two Bedroom Houses بنا سکتے ہیں۔ اس سے وہاں کے غریبوں کو کافی فائدہ ہوگا۔ میرے حلقہ میں 80% سے زیادہ غریب لوگ مسلم طبقوں میں رہتے ہیں۔ اگر آپ فاروق نگر میں دو بیڈروم کے مکانات بنائیں گے تو وہاں کی عوام کو کافی فائدہ ہوگا۔ شکریہ۔

جناب پوچارام سرینواس ریڈی (Janab Pocharam Srinivas Reddy): جناب معظم خاں صاحب کا جو بیان ہے۔ میں نے نوٹ کر لیا ہے۔ اس کو متعلقہ منسٹر صاحب کی نوٹس میں لائیں گے۔

**శ్రీ కె. ప్రభాకర్ రెడ్డి (మునుగోడు):-** అధ్యక్షా, సోదరీమణి ఉపసభాపతి శ్రీమతి పద్మాదేవేందర్ రెడ్డి గారికి మా ప్రజల తరఫున జన్మదిన శుభాకాంక్షలు. ఒంటరి మహిళల గురించి మంచి నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి గారికి మా నియోజకవర్గ ఒంటరి మహిళల నుంచి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. చౌటుప్పల్ మండలాన్ని ఈమధ్యనే రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదములు. చౌటుప్పల్ రెవెన్యూ డివిజన్‌లో డిగ్రీ కళాశాల లేకపోవడం వల్ల ఆ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులకు గురౌతున్నారు. డిగ్రీ కళాశాల ఫీజిబిలిటి రిపోర్ట్‌ని కూడా ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. కళాశాల నిర్మాణానికి కావాల్సిన భూమిని ఇవ్వడానికి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నాము. డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి మా ప్రాంత ప్రజల ఆశలను నెరవేర్చాలని విద్యాశాఖ మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి: –** గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము, పరిశీలిస్తాము.

**శ్రీ టి. రామ్ మోహన్ రెడ్డి:-** అధ్యక్షా, మా పరిగి నియోజకవర్గంలో అంతారం దగ్గర 15 టిఎమ్‌సిల ఇరిగేషన్ ప్రాజెక్టును పెట్టడానికి, షాద్ నగర్ మరియు పరిగికి మధ్యన కొందుర్గు–పరిగి లక్ష్మీదేవిపల్లి దగ్గర **2.8** టిఎమ్‌సిల ప్రాజెక్టుకి సంబంధించిన, ఎస్టిమేట్స్‌ని, అన్ని విషయాలను గతంలోనే పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతలలో భాగంగా సమర్పించడం జరిగింది. మా ప్రాజెక్టుకు రావాల్సిన కాలువల నుంచి నాల్లాపూర్ దగ్గర 2 టిఎమ్‌సిల ప్రాజెక్టును ఏర్పాటు చేసి డిండి ప్రాంతానికి నీళ్లివ్వడం మూలానా మా ప్రాంతానికి రావాల్సిన నీళ్లు రావని చాలా మంది ఇంజనీర్లు చెబుతున్నారు. పరిగి నియోజకవర్గమే కాకుండా వికారాబాద్, తాండూర్, చేవెళ్ల, కొడంగల్ అన్ని నియోజకవర్గాలకు ఈ ప్రాజెక్టు నుంచే నీళ్లు పోవాలి. కావున, ఈ 2 టిఎమ్‌సిని 2.5 టిఎమ్‌సిలు వచ్చే విధంగా రూపకల్పన చేయాలని లేదా మునుగోడు, నల్లగొండ జిల్లా ప్రాంతానికి వేరే సోర్స్ నుంచి ప్రత్యేకమైన కాలువను తీసుకెళ్తే బాగుంటుందని మనవి. ఈ ప్రాజెక్టుకు తొందరగా టెండర్లను పిలవాలని కోరుకుంటున్నాను.

**శ్రీ టి. హరీశ్ రావు:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్‌చేసుకున్నాము.

**శ్రీ చింతా ప్రభాకర్ (సంగారెడ్డి):-** అధ్యక్షా, మా నియోజకవర్గం సంగారెడ్డి, సదాశివపేటపట్నంలో గత 2007-08 సంవత్సరానికి సంబంధించి ఉర్దూ జూనియర్ కళాశాలకు అనుమతులు ఇవ్వడం జరిగింది. బిల్డింగ్ కట్టుకోవడానికి రూ.45 లక్షలు మంజూరు చేశారు. కానీ, ఈ రోజు వరకు అక్కడ పోస్టులు స్యాంక్షన్ లేకపోవడం వల్ల అక్కడ ఉన్న పేరంట్స్ కమిటి సాలరీలు ఇచ్చి కాలేజీని నడిపించుకుంటున్నారు. అక్కడ పేరంట్స్ ఈ విషయమై ఇబ్బందులు పడుతున్నారు. దాదాపుగా 250 మంది విద్యార్థులు ఉన్నారు. ఔట్‌సోర్సింగ్‌లో అయినా లెక్చరర్ పోస్టులను నింపినట్లైతే యాజమాన్యానికి, పేరెంట్స్‌కు ఇబ్బంది లేకుండా ఉంటుందని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి: –** గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము, పరిశీలిస్తాము.

**శ్రీ ఎస్. వెంకట వీరయ్య: –** అధ్యక్షా, కోఆపరేటివ్ సహకార సంఘాల, ఐకెపిల ద్వారా రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో జాప్యం జరుగుతోంది. మా ఖమ్మం జిల్లాలోనే కో ఆపరేటివ్ బ్యాంకుల ద్వారా రైతులకు 100 కోట్ల రూపాయలకు పైగా చెల్లించిన పరిస్థితి ఉన్నది. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో కూడా ఇదే పరిస్థితి ఉన్నది. కోఆపరేటివ్ సహకార సంఘాల, ఐకెపి సంఘాల ద్వారా రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన బకాయిలను వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా సివిల్ సప్లైస్ మినిస్టర్ గారిని కోరుతున్నాను.

**శ్రీ టి. హరీశ్ రావు:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్‌చేసుకున్నాము.

**శ్రీ ఎమ్. కిషన్ రెడ్డి (ఇబ్రహీంపట్నం):-** అధ్యక్షా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, చుట్టుపక్కల ప్రాంతాలైన, మహేశ్వరం, కందుకూరు, రంగారెడ్డి జిల్లాలో కొత్తగా ఏర్పడిన మాడ్గుల, కడ్తల్, దేవరకొండ, యాచారం, మంచాల దగ్గర గత నాలుగైదు సంవత్సరాల నుంచి సరైన వర్షాలు లేకపోవడం వల్ల త్రాగునీటికి కూడా ఇబ్బంది పడుతున్న పరిస్థితి. ఈ ప్రాంతానికి ఎక్కడ నుంచి నీళ్లు తీసుకురావాలన్న ఇబ్బందిగా ఉన్నది. బ్రహ్మాండంగా ముందుకు పోతున్న శివన్నగూడ నుంచి నీళ్లిస్తామని గౌరవ మంత్రి గారు ఒక మాట ఇవ్వడం జరిగింది. 685 మీటర్ల ఎత్తులో ఉన్న మా ప్రదేశాన్ని మొత్తం కరవు మండలంగా డిక్లేర్ చేసిన సందర్భం ఉంది. మా ప్రాంతంలో ప్రజలు ఇప్పటి నుంచే నీటి కరవుతో ఇబ్బంది పడుతున్నారు. యాచారం మండలంలో పర్యటనకు వెళ్లినప్పుడు అక్కడ నీళ్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న పరిస్థితిని గమనించడం జరిగింది. మెట్రో వాటర్, ఆర్‌డబ్ల్యూఎస్ నుంచి నీళ్లు వస్తున్నాయి, ఎక్కడ మాకు సరైన నీళ్లు లేవు. ఇమ్మీడియేట్‌గా మాకు త్రాగు నీళ్లివ్వాలంటే శివన్నగూడమే శరణ్యం, శివన్నగూడాన్ని ఒప్పించి

కచ్చితంగా మాకు నీళ్లందించాలని గౌరవ మంత్రి హరీశ్ రావు గారిని కోరుకుంటున్నాను.

**శ్రీ టి. హరీశ్ రావు:–** అధ్యక్షా, గౌరవ సీనియర్ శాసన సభ్యులు మంచి రెడ్డి కిషన్ రెడ్డి గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. ఈ అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. వారి ఆవేదనను, ఆందోళనను ప్రభుత్వం సహృదయంతో అర్థం చేసుకుంది.

**శ్రీ పాయం వెంకటేశ్వర్లు (పినపాక):–** అధ్యక్షా, కొత్తగా ఏర్పాటైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏజెన్సీ ప్రాంతమైన పినపాకలో పూర్తిగా గిరిజనులు నివసిస్తుంటారు. ఈ నియోజకవర్గంలో పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్నప్పటికి అనేక మండలాల్లో సింగరేణి గనులు, హెవి వాటర్ ప్లాంట్, పేపర్ బోర్డు, భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ కూడా రాబోతున్నది. ఆ ప్రాంతంలో చదువు కుంటున్న విద్యార్థులకు వృత్తిపరమైన కోర్సులు లేకపోవడం వల్ల అనేక మంది నిరుద్యోగులుగా మారుతున్నందున మణుగూరులో వొకేషనల్ కాలేజీని మంజూరు చేయాలని తమరి ద్వారా విద్యాశాఖ మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి: –** గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

12.40 మ. **శ్రీ ఎస్.ఎ. సంపత్ కుమార్ ః–** అధ్యక్షా, గౌరవ భారీ నీటి పారుదల శాఖ మంత్రి గారికి సంబంధించిన ప్రశ్న. ఇంత సేపు సభ్యులు అడిగిన ప్రశ్నలన్నింటికీ ఇరిగేషన్ శాఖా మంత్రి గారే సమాధానం చెప్పారు. దురదృష్టమేమిటో ఇప్పుడే వారు వెళ్లిపోయారు. శ్రీశైలం ముంపు గ్రామాల నిర్వాసితులకు సంబంధించిన జి.ఓ 98 విషయం గురించి మాట్లాడుతున్నాను. వారు కూడా దురదృష్టవంతులే మొర పెట్టి మొర పెట్టి అలసిపోయారు. జిఓ నెం.–98 1986 సంవత్సరంలో వచ్చింది. మరల 2014లో జీఓనెం.–68ని విడుదల చేశారు. కొల్లాపూర్ నియోజక వర్గానికి సంబంధించి 25 గ్రామాలు, అలంపూర్ నియోజక వర్గానికి సంబంధించి 29 గ్రామాలు, వనపర్తి నియోజకవర్గానికి సంబంధించి 10 గ్రామాలు ఈ విధంగా 67 గ్రామాలకు చెందిన వేలాది మంది ప్రజలు భూనిర్వాసితులుగా ఉన్నారు. వీరు అనేక సంవత్సరాలుగా ప్రభుత్వం ముందు గోడు వినిపించుకున్నప్పటికీ ఎటువంటి పరిష్కారం కాలేదు. విడతల వారీగా పరిష్కారమైనప్పటికీ ఇంకా కొన్ని పెండింగ్‌లో ఉన్నాయి. దాదాపు 1836 మంది తాలూకు లిస్టును స్క్రూటినీ చేసి అనేక రకాల పరిశీలన తరువాత సర్టిఫికేట్ల వెరిఫికేషన్ తరువాత సాధ్యాసాధ్యాలను పరిశీలన చేశారు. వీరికి సంబంధించిన ఫైల్ డిసెంబర్ 2013 సంవత్సరంలో సెక్రెటేరియట్‌కి రావడం జరిగింది. ఆ ఫైల్ ఇప్పుడు సెక్రెటేరియట్‌లో పెండింగ్‌లో ఉంది. ఆ గ్రామాల ప్రజలు పాద యాత్ర ద్వారా హైదరాబాదుకు వచ్చి మంత్రి హరీష్ రావు గారిని కూడా కలవడం జరిగింది. వీలైనంత వరకు ఏదో ఒక శాఖలో అర్హులైన వారికి ఇద్దామని ఇరిగేషన్ మంత్రిగారు కూడా హామీ ఇవ్వడం జరిగింది. వారి కొడుకులు మనువల తరం కూడా దాటిపోతుంది కాని ఇంకా దీనిమీదనే డిపెండ్ అయి ఉన్నారు. వారికి న్యాయం చేయాల్సిందిగా కోరుతున్నాను.

**శ్రీ జి. జగదీష్ రెడ్డి ః–** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

**శ్రీ ఎన్. భాస్కర్ రావు (మిర్యాలగూడ)ః –** అధ్యక్షా, కొత్త జిల్లాలు ఏర్పాటు చేసిన విషయంలో మిర్యాలగుడకు జిల్లాగా అన్ని అర్హతలు ఉన్నప్పటికీ కొన్ని కారణాల వలన జిల్లాగా చేయలేదు. ప్రతిపక్షనాయకులు జానారెడ్డిగారు. రెండవ ప్రక్క హుజూర్ నగర్‌లో ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, వాస్తవంగా కాంగ్రెస్ వాళ్లు అక్కడ ఉన్నారని జిల్లాగా చేయలేదు. నిజాం సర్కార్‌ల నుండి మిర్యాలగుడ రెవెన్యూ డివిజన్‌గా ఉంది. మిర్యాలగుడ ఆసియా ఖండంలోనే 250 మిలియన్ల రైస్ మిల్ హబ్ ఉంది. రైల్వే స్టేషన్ ఉంది. అన్ని రకాలుగా అర్హత ఉన్నప్పటికీ ఎందుకో జిల్లాగా చేయలేకపోయారు. కాని ఎమ్ఎల్‌పి అడిగినా చేయలేకపోయారనే అపవాదు బయట ఉన్నది. ఆ రోజు రెండు నియోజకవర్గాలు కలిసి రాకనే జిల్లాగా ఏర్పడలేదు. ఇప్పుడు కలిసి వస్తున్నారు. కాబట్టి, ప్రతిపక్ష లీడర్ మరియు కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గారి కోరిక మేరకైనా జిల్లా ఇచ్చి వారిద్దరినీ సంతృప్తి పరచాల్సిందిగా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ జి. జగదీష్ రెడ్డి:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

جناب ٹی راجا سنگھ (Janab T.Raja Singh): اسپیکر صاحب! کچھ ہی دن پہلے ہمارے ملک کے لئے پی وی سندھو نے ایک میڈل لایا تھا اور ہماری حکومت تلنگانہ نے بھی بہت ہی اچھے طریقے سے ان کا استقبال کیا اور ان کی عزت افزائی کی۔ میں آپ کو یہ یاد دلانا چاہوں گا کہ ہمارے ایل بی اسٹیڈیم نظام کالج، وکٹری پلے گراونڈ، ایسے کئی اسٹیڈیم اور پلے گراونڈس ہیں جو نوجوان لڑکے اور لڑکیاں مختلف کھیلوں میں وہاں پر ٹریننگ حاصل کرتے ہیں۔ لیکن ایل بی اسٹیڈیم ایک ایسا hub بن چکا ہے کہ وہاں پر پورے four wheelers بننے کے لئے آرہے ہیں۔ یعنی ایل بی اسٹیڈیم کھیلوں کا ایک سنٹر نہیں رہا، ایک commercial complex بن گیا ہے۔ ساتھ ہی ساتھ میں آپ سے گزارش کرنا چاہتا ہوں کہ ایل بی اسٹیڈیم کھیلوں کا ایک خوبصورت مقام ہے، اس کو صرف کھیلوں کی حد تک رکھنا چاہئے اور وہاں پر جتنے بھی commercial activities چل رہے ہیں، ان کو فوری باہر کرنا چاہئے۔ اسپیکر صاحب اس کے ساتھ ہی آج وکٹری پلے گراونڈ اور ایسے کئی گراونڈس ہیں جہاں پر National and International sportsmen کو تیار کیا جاتا ہے۔ International میں بھی ہمارے تلنگانہ کے لئے وہ میڈلس لا رہے ہیں۔ کچھ ہی دن پہلے ملیشیا میں فائٹنگ گیم ہوا جہاں پر ہمارے لئے گولڈ میڈلس آئے، وہ ویٹ لفٹنگ کرنے والے صرف رحیم پورہ پلے گراونڈ کے بچے ہیں، اور ملیشیا جاکر انہوں نے گولڈ میڈل لایا۔ صاحب، میں آپ سے یہ گزارش کرنا چاہتا ہوں کہ جتنے بھی اسٹیڈیمس اور چھوٹے چھوٹے گراونڈس ہیں جیسے وکٹری پلے گراونڈ یا ایل بی اسٹیڈیم، ان میں جتنے بھی outsourcing پر کوچس ٹریننگ دے رہے ہیں، ان کو صرف چھ ہزار روپے ہی دئے جارہے ہیں۔ میں آپ کے ذریعہ یہ گزارش کرنا چاہتا ہوں کہ ان سب ہی کوچس کو یا تو permanent کریں یا پھر ان کو جو چھ ہزار روپے دئے جا رہے ہیں، ان کو بڑھا کر دس ہزار روپے دئے جائیں۔ یہی میں آپ سے گزارش کرنا چاہتا ہوں۔ شکریہ۔

**శ్రీ కడియం శ్రీహరి :–** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము. ఒక రిలవెంట్ ఇష్యూ రైజ్ చేశారు. తప్పకుండా ప్రభుత్వం ఎగ్జామిన్ చేస్తుంది.

**శ్రీ సి. వంశీ చంద్ రెడ్డి :–** అధ్యక్షా, నేను కాలింగ్ అటెన్షన్‌లో మిమ్మల్ని అడిగాను, జీరో అవర్‌లో అయితే నాకు సమాధానం రాదు. మంత్రి గారు ఉన్న సందర్భంలో స్పెషల్ మెన్షన్‌లో మాట్లాడే అవకాశం ఇస్తామన్నారు. గౌరవ మంత్రి గారు ఇప్పుడు సభలో లేరు.

కల్వకుర్తి నియోజక వర్గానికి సంబంధించి ఆమనగల్, మాడుగుల, వల్దెండ, కల్వకుర్తికి సంబంధించి 62,282 ఎకరాలు కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ఆయకట్టులో ఉన్నాయి. పేరు మాది ఉన్నప్పటికీ చుక్క నీరు కూడా మాకు రావడం లేదు. సాగునీటికే కాకుండా త్రాగు నీటికి కూడా తీవ్రమైన ఇబ్బంది ఉన్న ప్రాంతం మాది. కల్వకుర్తి పట్టణంలో 1000 ఫీట్ల క్రిందికి బోర్లు వేసినా నీళ్లు వచ్చే పరిస్థితి లేదు. కెఎల్ఐ 29వ ప్యాకేజీ ద్వారా నేరెళ్లపల్లి చెరువు బుద్ధ సముద్రం చెరువులోకి నీళ్లు వస్తున్నాయి. ఆ చెరువులో నుండి శిరసవాడ వద్ద నీళ్లు వదిలితే మా నియోజక వర్గంలో ఉన్న ఎల్లికట్ట, తోటపల్లి, మేపూరు, సుద్దకల్లు, గుండూరు, లింగాడిపల్లి, రౌపత్‌పేట్‌తో బాటు అచ్చంపేట నియోజకవర్గంలోని ఒంగూరు ఇతర మండలాలకు కూడా త్రాగు నీరు వచ్చే పరిస్థితి ఉంటుంది. మేము ఆయకట్టులో ఉన్నాము, మాకు హక్కు ఉన్నప్పటికీ దిండి ప్రాంతానికి నీళ్లు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. తీసుకెళుతున్నారు. దిండికిగాని ఎక్కడికి నీళ్లు తీసుకెళ్లినా మాకు అభ్యంతరం లేదు. ఉండకూడదు కూడా. ఎవరైనా నీళ్లు త్రాగాలి. కాని, హక్కు ఉన్నటువంటి మాకు నీళ్లు ఇవ్వకుండా దిండికి నీళ్లు ఎందుకు ఇస్తున్నారని, మీకేమైనా వ్రాతపూర్వకమైన ఆదేశాలు ఉన్నాయా, ఈ విషయమై జీఓ గాని, ప్రొసీడింగ్‌కాని ఏమైనా ఉందా అని అధికారులను అడిగితే, మాకు వ్రాత పూర్వకంగా ఏమీ ఇవ్వలేదు గాని అధికారంలో ఉన్న నేతలు మా మీద ఒత్తిడి చేసి నీళ్లు వదలమని చెప్తున్నారని చాలా స్పష్టంగా అధికారులు చెప్పడం జరిగింది. మాకు నీళ్లు ఇవ్వకుండా హక్కు లేని ప్రాంతానికి ఏ విధమైన ప్రభుత్వ ఉత్తర్వులు లేకుండా నీళ్లు ఇవ్వడాన్ని జల దోపిడిగా మా ప్రాంత ప్రజలు భావిస్తున్నారు. దిండి ప్రాంతానికి నీళ్లు ఇవ్వద్దని అనడంలేదు. మొదట మా కల్వకుర్తి నియోజక వర్గానికి నీళ్లు వదిలిన తరువాత దిండి, సిద్ధి పేట, మెదక్ ఎక్కడికి తీసుకువెళతారో తీసుకెళ్లండి. కాని, తక్షణమే ఈ విషయమై ప్రభుత్వం నుండి మాకు హామీ రావాలి. కల్వకుర్తి నియోజక వర్గానికి నీళ్లు వదిలిన తరువాతనే ఎక్కడికైనా నీళ్లు తీసుకెళతామని ప్రభుత్వం నుండి మాకు హామీ రావాలి.

12.50 మ. **శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు వంశీ చంద్ రెడ్డి గారు, చిన్నారెడ్డి గారు ఈ అంశంపై ప్రస్థావించారు. కల్వకుర్తికి సంబంధించిన ఈ రెండు అంశాలను మంత్రి గారి దృష్టికి తీసుకువెళతాము.

(సభ్యులు శ్రీ సి. వంశీచంద్ రెడ్డి వెల్‌లోకి వచ్చారు.)

(అంతరాయం)

**శ్రీ సి. వంశీచంద్ రెడ్డి:–** (మైకు లేకుండా) మా ప్రజలకు త్రాగడానికి కూడా నీళ్లు లేవు, అన్యాయం జరుగుతోంది. నీటిని అందచేస్తామని మంత్రి గారు హామి ఇవ్వాలని కోరుతున్నాను.

**శ్రీ జి. జగదీష్ రెడ్డి:–** అధ్యక్షా, పెద్దలు చిన్నారెడ్డిగారు సభలో ఉన్నారు. సభను ఏ విధంగా నడపాలన్న విషయాలను సభ్యులకు తెలియజేయండి. ఏ విధంగా సభ్యుడు వెల్‌లోకి వస్తాడు? దయచేసి మీరు సలహా ఇవ్వాలని కోరుతున్నాను.

(అంతరాయం)

**శ్రీ సి. వంశీచంద్ రెడ్డి:–** (మైకు లేకుండా) సభాపతి గారు మీ అనుమతి తీసుకున్నాను. మంత్రి గారు సమాధానం ఇస్తారన్నందుకే నేను ప్రశ్నను అడిగాను. కనుక మంత్రి గారు హామి ఇవ్వాలని కోరుతున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి:–** అధ్యక్షా, జీరో అవర్‌లో లేవనెత్తిన అంశానికి జీరో అవర్‌లో సమాధానం వస్తుందని ఎక్స్‌పెక్ట్ చేయడం మంచిది కాదు. గౌరవ సభ్యులు తెలిపిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. సంబంధిత మంత్రి గారికి పంపడం జరుగుతుంది. సభను ఈ విధంగా డిస్ట్రర్బ్ చేయడం మంచిది కాదని తెలియజేస్తున్నాను.

**శ్రీ టి.హరీష్ రావు:–** అధ్యక్షా, గతంలో భట్టి విక్రమార్క గారు డిప్యూటీ స్పీకర్‌గా, చిన్నారెడ్డి గారు మంత్రిగా పనిచేశారు. వంశీచంద్ రెడ్డి కొత్తగా ఎన్నికైన శాసన సభ్యుడు, సభలోని రూల్స్ తెలియకపోవచ్చు, కాని చదువుకున్న వాడు, విజ్ఞానవంతుడు అనుకున్నాను, రూల్స్ తెలవకుండా ఉంటారను కోలేదు. కనుక కాంగ్రెస్ పార్టీ వారు సభ్యునికి సభా సాంప్రదాయాలను, రూల్స్‌ని తెలియజెప్పి కూర్చోబెట్టాలని కోరుతున్నాను. పదే పదే చెబుతున్నా కూడా కాంగ్రెస్ పార్టీ సభ్యుడు సభా సాంప్రదాయాలను తుంగలో తొక్కుతున్నారు. జీరో అవర్‌కి సంబంధించిన ప్రశ్నకు సమాధానం చెప్పాలని పట్టుబట్టిన చరిత్ర, ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని తెలియజేస్తున్నాను. స్పీకర్ గారు ప్రతి సభ్యుడికి మాట్లాడేందుకు సమయం ఇచ్చిన తరువాత

కూడా ఈ రకంగా సభ్యుడు పోడియంలోకి వచ్చి సభను అడ్డుకోవడం బాధాకరమైన విషయం.

**మిస్టర్ స్పీకర్:–** మంత్రి గారు గౌరవ సభ్యుడుని పిలిచి మాట్లాడండి.

**తాటి వెంకటేశ్వర్లు:–** అధ్యక్షా, శ్రీమతి పద్మాదేవేందర్ రెడ్డి ఉపసభాపతి గారికి మా గిరిజన శాససభ్యులు, ప్రజల ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, భద్రాచలం శ్రీరాముని ఆశీస్సులు ఆ కుటుంబానికి ఉండాలని కోరుకుంటున్నాను. గిరిజన శాసన సభ్యునికి మాట్లాడేందుకు అవకాశం వచ్చినప్పుడు, సభను గందరగోళం చేయడం పద్ధతి కాదని మనవి చేస్తున్నాను. భద్రాద్రి జిల్లా ఐదు నియోజక వర్గాల్లో పూర్తిగా నాలిగింటిలో గిరిజన శాసన సభ్యులమే ఉన్నాము. గతంలో ప్రతి గిరిజన మండలంలో ప్రభుత్వ పరంగా గిరిజన క్రీడల్ని నిర్వహించేవారని తెలియజేస్తున్నాను. కనుక నేడు ఆ మండలాల్లో గిరిజన క్రీడల్ని నిర్వహించడంలో ప్రభుత్వం చొరవ తీసుకోవాలని తెలియజేస్తున్నాను. భద్రాద్రి జిల్లా అంటే, రాముని వారి చేతిలో రాము బాణం అన్నట్టు. మా ప్రాంత గిరిజన క్రీడాకారులు నేషనల్ గేమ్స్ మరియు ఆల్ ఇండియా గేమ్స్‌లో మార్పు, మిలియమ్ బొజ్జి వంటి నైపుణ్యం గల ఎంతో మంది మన దేశానికి, మన రాష్ట్రానికి పథకాలు తీసుకువచ్చారు. గిరిజనులకు సంబంధించిన విల్లు విద్యను నేర్పించే విధంగా మరియు ఈ క్రీడను నిర్వహించడానికి ప్రభుత్వం ప్రత్యేకమైన ఒక శిక్షణా కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ టి. హరీష్ రావు:–** అధ్యక్షా, గౌరవసభ్యులు తాటి వెంకటేశ్వర్లు గారు తెలిపిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

## సంతాప తీర్మానము

**మిస్టర్ స్పీకర్: –** పాత మహబూబ్‌నగర్, ప్రస్తుత రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు శ్రీ ఎమ్. దామోదర్ రెడ్డి గారి మృతిపట్ల ఈ శాసనసభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ ఎమ్. దామోదర్ రెడ్డి గారు 1958వ సంవత్సరంలో రాయకల్ గ్రామ సర్పంచిగా రాజకీయ రంగ ప్రవేశం చేశారు. 1962–67 వరకు షాద్‌నగర్ శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. రాయకల్ గ్రామ సర్పంచిగా, షాద్‌నగర్ సమితి అధ్యక్షుడిగా, షాద్‌నగర్ మార్కెట్ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల, వ్యవసాయం, పాడి పరిశ్రమల అభివృద్ధికి కృషి చేశారు. తన నియోజకవర్గాభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడ్డారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ 2016వ సంవత్సరం డిసెంబర్ 25వ తేదినాడు పరమపదించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొంతసేపు మౌనం పాటిద్దాము.

( సభ కొంత సేపు మౌనం పాటించడం జరిగింది)

## లఘుచర్చ

### "ఎస్.సి – ఎస్.టి. ఉప ప్రణాళిక మరియు వారి సంక్షేమం కొరకు అమలుపరచిన ఆర్థిక మద్దతు పథకాల'' గురించి

**MR.SPEAKER: –** Now Short Dicussion on S.C, S.T. Sub plan. Minister for S.C. Development.

**శ్రీ జి. జగదీష్ రెడ్డి:–** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత, రాష్ట్రంలో ఉన్న ఎస్.సి, ఎస్.టి వర్గాల అభివృద్ధి కోసం ఎటువంటి చర్యలు తీసుకున్న విషయాలను తెలపవలసిన అవసరం ఉంది. ఈ రాష్ట్రంలో 85శాతానికి పైగా బడుగు, బలహీన వర్గాల వారున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డానికి మునుపే గౌరవ ముఖ్య మంత్రి గారు, రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎటువంటి ఉపయోగాలు జరుగుతాయో అన్న విషయాలను స్పష్టంగా తెలిపి ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా, వివిధ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఏర్పడ్డ తరువాత రెండున్నర సంవత్సరాల తరువాత ఎస్.సి, ఎస్.టిల వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలపై స్టేట్‌మెంట్ ఇవ్వడానికి అవకాశం ఇచ్చినందుకు తమరికి, సభకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

1.00 మ. సామాజికంగా, ఆర్థికంగా అణచివేతకు గురైన ఎస్సీ, ఎస్టీ వర్గాల నిజమైన అభ్యున్నతి కోసం వాస్తవిక దృక్పథంతో ఆలోచించి, కార్యచరణకు పూనుకోవాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తున్నది. అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించడమే కాకుండా, ఆ అభివృద్ధి ఫలాలను పొందే చైతన్యాన్ని కూడా ఆ వర్గాల్లో పెంపిందించాలి, తద్వారా ఎస్సీ, ఎస్టీల జీవితాల్లో గుణాత్మకమైన మార్పును తీసుకురావాలి, ఇంతకాలంగా ఎన్నో ప్రభుత్వాలు ఎన్నో ప్రణాళికలు రచించినా, ఎంతో ధనం వెచ్చించినా, దళితవాడలు, ఆదివాసీ గూడేలు, గిరిజన తండాలు ఇంకా పేదరికానికి, వెనుకబాటు

తనానికి గుర్తిలుగానే మిగిలున్నాయి. తరతరాల వెనుకబటుతనం కేవలం పైపై పూతలతో సమసిపోయేది కాదు. దేశమూ, రాష్ట్రముని కాదు... అన్ని వ్యవస్థలూ, అన్ని సమూహాలూ పూనుకుని దళితవాడల నుండి దారిద్ర్యాన్ని తరిమికొట్టాలి అని దృఢసంకల్పంతో కదిలినప్పుడే ఎస్సీ, ఎస్టీల జీవితాల్లో సమగ్ర వికాసం సాధ్యమవుతుంది.

తెలంగాణ బడుగు, బలహీన వర్గాల రాష్ట్రం రాష్ట్ర జనాభాలో 85 శాతానికి పైగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వార్గాల ప్రజలే ఉన్నారు. వీరిలో ఎక్కువ శాతం మంది నిరుపేదలే. సామాజిక అంతరాలలో ఎస్సీ, ఎస్టీ వర్గాలు చిట్ట చివరన ఉన్నారు. సమైక్యరాష్ట్రంలో కొనసాగిన దారుణమైన వివక్ష అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో విధ్వంసం సృష్టించింది. సమాజం చివరి అంచున ఉండే ఎస్సీ, ఎస్టీ బతుకులను ఈ వివక్ష మరింత అల్లకల్లోలం చేసింది. వారు పొట్ట చేత పట్టుకుని చెట్టుకొకరు, పుట్టకొకరు అయి బతకాల్సిన దుస్థితి ఏర్పడ్డది. తెలంగాణ అవిర్భావంతోనే ఈ వర్గాల ప్రజల్లో తిరిగి ఆత్మవిశ్వాసం నెలకొల్పవచ్చని మేము ఉద్యమ సమయం నుంచి చెబుతూ వస్తున్నాం. విచ్ఛిన్నమయిన తెలంగాణ సమాజంలో అణగారిన వర్గాల జీవిక పూర్తిగా చెదిపోయింది. కాబట్టే సంక్షేమ రంగానికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం గట్టి నిర్ణయం తీసుకున్నది. అందుకే రాష్ట్ర బడ్జెట్లో సింహభాగం సంక్షేమ రంగానిక కటాయించింది.

తెలంగాణ రావడానికి ముందు ఎస్సీ, ఎస్టీల విషయంలో అమలులో ఉన్న యాంత్రికవైఖరికి భిన్నంగా మేము సృజనాత్మకమైన, ఆచరణయోగ్యమైన సంథాను అనుసరిస్తున్నాం. ఇదే ఉద్దేశ్యంతో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖలను ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి శాఖలుగా మార్చాం. సంక్షేమం పేరుతో అరకొర చర్యలు చేపట్టి, ఏదో చేశామనే పేరు పొందాలనే సంకుచిత వైఖరిని మేము అవలంభించదలుచుకోలేదు. రూపొందించిన ప్రతీ పథకం, ఇచ్చిన ప్రతి పైసా వారి అవసరాలను నిజంగా తీర్చాలి. వారి కడుపు నింపాలి. వారి బతుకు నిలబెట్టాలి. వ్యవసాయాధారిత దళిత కుటుంబాలకు మూడెకరాల పథకం ఈ స్ఫూర్తికొక మచ్చుతునక.

1983 నుండి దళితులకు భూ పంపిణీ కార్యక్రమం జరుగుతున్నది. ఈ 32 ఏండ్లలో 16 ఏండ్లు కాంగ్రెస్ పార్టీ, 16 ఏండ్లు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నయి. అప్పటి నుండి 2014 దాకా తెలంగాలో 32,800 మందికి 39, 798 ఎకరాల భూమిని పంచినట్లు రికార్డుల్లో ఉంది. ఒక్కొక్కరికి అర ఎకరం. ఎకరం పావు చొప్పున భూమిని పంచారు. ఎక్కువ శాతం వ్యవసాయ యోగ్యం కాని భూమినే పంచిపెట్టారు. గుట్టలో, బోళ్లో, చెట్లున్నయో, పొదలున్నయో, చవుడో, బీడో ఏదో ఒకటి అన్నట్టుగా ఈ భూముల పంపిణీ తంతు జరగింది. వీరు పంచినట్టు, వారు పొందినట్టు అయింది కానీ, ఎక్కడేసిన గొంగళి అక్కడే ఉంది. ఇలా పంచిపెట్టిన భూమి చాలా వరకు అయితే అక్కరకు రాకుండా పడి ఉండడమో, లేదా అన్యాక్రాంతం అయిపోవడమో జరగింది. మొత్తంమీద చూస్తే ఈ భూమి పంపిణీ ద్వారా దళితుల, రైతులయింది లేదు. వ్యవసాయం చేసింది లేదు. వారి జీవితాలు బాగుపడింది అంతకంటే లేదు.

సామాజిక వేత్తల అంచనా ప్రకారం ఒక కుటుంబానికి మూడెకరాల భూ వసతి కల్పిస్తే, అది వారు ఆ కుటుంబాన్ని పోషించుకోవడానికి అనువైన వనరుగా ఉపయోగుడుతుంది. అందుకే మా ఎన్నికల మానిఫెస్టోలో వ్యవసాయాధారిత పేద దళిత కుటుంబానికి మూడెకరాల చొప్పున భూమి పంపిణీ చేస్తామని మాటిచ్చాం. దాని ప్రకారమే తెలంగాణలో ఈ రెండున్నరేళ్లలో 3,671 మంది దళితులకు వ్యవసాయోగ్యమైన భూమి ఒక్కొక్కరికి మూడెకరాల చొప్పున 9,663 ఎకరాలను పంపిణీ చేశాము. 32 సంవత్సరాల కాంగ్రెస్, టిడిపి ఏలుబడిలో దళితులకు ఏడాదికి సగటున 1,243 ఎకరాలు పంచితే, టి.ఆర్.ఎస్. ప్రభుత్వం రెండున్న రేళ్ల కాలంలో ఏడాదికి సగటున 3,865 ఎకరాలు పంపిణీ చేసింది. దళితుల భూపంపిణీ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం 16 ఏండ్లలో పెట్టిన ఖర్చు 2.65 కోట్లు. టిడిపి ప్రభుత్వం 16 ఏండ్లలో పెట్టిన ఖర్చు 71.01కోట్లు, టి.ఆర్.ఎస్. ప్రభుత్వం రెండున్న రేళ్లో పెట్టి ఖర్చు 405.66 కోట్లు, వ్యవసాయయోగ్యమైన భూమి ఇవ్వడంతో సరిపుచ్చుకోకుండా ఆ భూమిలో వారు వెంటనే వ్యవసాయం ప్రారంభించడానికి వీలుగా బోరు వేయించి, కరెంటు కనెక్షన్ ఇప్పించి, మోటారును కూడా బిగించి ఇస్తున్నాం. ఈ సదుపాయాలన్నిటితో పాటు మొదటి పంటకు అవసరమైన పెట్టుబడిని కూడా సమకూరుస్తున్నాం. దీన్ని బట్టి మేము అనుసరిస్తున్న దళితులకు భూమి పంపిణీ పథకం ఎంత సమగ్ర దృష్టితో కూడుకున్నదో ప్రజలు ఈరోజు తమ అనుభవం ద్వారానే తెలుసుకుంటున్నారు. భూపంపిణీ దళిత కూలీలను నిజంగానే వ్యవసాయం చేసే రైతులను చేసింది. ఇది మాకెంతో సంతృప్తిని, సంతోషాన్ని కలిగిస్తున్నది. శ్రమజీవులైన దళిత మహిళలకు సాధికారికతను కల్పించడంకోసం భూమి పట్టాను మహిళ పేరుతోనే అందిస్తున్నాం దళితులకు భూ పంపిణీ నిర్ణీత కాల వ్యవధిలో ముగిసే కార్యక్రమం కాదు. ఇది ఒక నిరంతర కార్యక్రమం. రానున్న

సంవత్సరాలలో కూడా భూమి లభ్యతకు అనుగుణంగా భూ పంపిణీ కొనాగుతూనే ఉంటుంది.

**1.10 ను.** ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన రైతుల ఆర్థిక, సమాజిక ప్రగతికి ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టింది. ఎస్సీ, ఎస్టీలకు వందశాతం సబ్సిడితో మైక్రో ఇరిగేషన్ పథకం అమలు చేస్తున్నాది. ఎస్సీ, ఎస్టీ రైతులకు రాజకీయావకాశాలు పెంచేందుకు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మార్కెట్ కమిటిల్లో రిజర్వేషన్ విధానం ప్రవేశ పెట్టాం. దీనవల్ల తెలంగాణలో 25 మంది ఎస్సీ రైతులు, 10 మంది ఎస్టీ రైతులు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్లు కాగలీగారు. షెడ్యూల్డ్ ఏరియాలోని 13 వ్యవసాయ మార్కెట్లో కూడా ఎస్టీలే మార్కెట్ చైర్ పర్సన్లయ్యారు. ఎస్సీ, ఎస్టీ రైతులు నాయకులుగా ఎదగడానికి, మార్కెట్ వ్యవహారాల్లో ఎస్సీ, ఎస్టీల భాగస్వామ్యం పెరిగేందుకు ఈ రిజర్వేషన్లు ఎంతగానో దోహదపడతాయి.

దళితులు విద్యావంతులైనప్పుడే సామాజిక పరివర్తన సాధ్యమని అంబేడ్కర్ మహాశయుడు నిరంతరం బోధించాడు. ఈ రోజు తెలంగాణలో ఉన్న ఎస్సీ, ఎస్టీ వర్గాలలో ఒక తరాన్ని కనుక పట్టుపట్టి విద్యావంతులుగా మార్చగలిగితే తెలంగాణ సామాజిక స్వరూపమే మారిపోతుందని మేం విశ్వసిస్తున్నాం. అనేక కారణాల వల్ల ఎస్సీ, ఎస్టీలు చదువుకు దూరమవుతున్నారు. ఎస్సీ, ఎస్టీలలో నేటికి అక్షరాస్యత శాతం అతితక్కువగా ఉంది. కొంత మంది చదువు ప్రారంభించినా పరిస్థితులు అనుకూలించక డ్రాపవుట్స్‌గా మిగిపోతున్నారు. నిజానికి వీరు డ్రాపవుట్స్ కాదు. సమాజం అండదొరకక పోవడం వల్ల విద్యకు దూరమైపోతున్నా పుషవుట్స్. తెలంగాణ వచ్చిన తర్వత ఈ పరిస్థితిని మార్చితారాని మేము ఉద్యమ కాలంలోనే అనుకున్నాం. అందుకే తెలంగాణ రాష్ట్రంలో కెజి టు పిజి విద్యావిధానం అమలు చేస్తామని ప్రకటించాం. ప్రభుత్వ రంగంలేని విద్యాసంస్థలను బలోపేతం చేసినప్పుడే ఎస్సీ, ఎస్టీలకు చదువుకునే అవకాశం కలుగుతుంది. తమ పిల్లలను చదివించేందుకు శక్తిచాలకచాలామంది పిల్లన్ని బడిలో చేర్చడం లేదు. విద్యార్థుల సమగ్ర పోషణతో పాటు గ్లోబల్ ప్రమాణాలకు దీటుగా ఇంగ్లీషు మీడియంలో విద్యను అందించాలంటే రెసిడెన్షియల్ విద్యావిధానాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని నిర్ణయం తీసుకున్నాం. అందులో బాగంగానే రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ గురుకులాలతోనే కెజి టు పిజి విద్యావిధానానికి తొలిఅడుగులు పడ్డాయి. రాష్ట్రంలో కొత్తా ఎస్సీల కోసం 103, ఎస్టీల కోసం 51 రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేశాం.

ఉన్నత చదువులు చదవడానికి ఎస్సీ విద్యార్థినులు పడే అగచాట్లు అన్నీ ఇన్నీ కాదు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ఎస్సీ విద్యార్థునుల కోసం గతంలో ఎన్నడూ లేని విధంగా 30 రెసిడెన్షియల్ డిగ్రి కాలేజీలు మంజూరు చేశాం. ఈ ఏడాది 23 ప్రారంభించాం. వచ్చే ఏడాది మిగతా ఏడు డిగ్రి రెసిడెన్షియల్ కాలేజీలు ప్రారంభిస్తున్నాం. పిజితో పాటు ఇతర కోర్సులు చదివే దళిత అమ్మయిల కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక హాస్టళ్లు నెలకొల్పే ప్రయత్నాలు చేస్తున్నాం. వచ్చే విద్యా సంవత్సరం నాటికి పాతవి, కొత్తవీ కలిపి మొత్తం 413 ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ స్కూళ్లలో 2 లక్షల 58 వేల మంది విద్యార్థులు చదవుకోగలుగుతారు.

ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే ఎస్సీ, ఎస్టీ పిల్లలకు ఓవర్సీస్ స్కాలర్ షిప్ ద్వారా ఇచ్చే ఆర్థిక సహాయాన్ని మా ప్రభుత్వం గణనీయంగా పెంచింది. గతంలో ఒక్కో విద్యార్థికి 10 లక్షలు రూపాయలు మాత్రామే ఇచ్చేవారు. ప్రస్తుతం టి. ఆర్. ఎస్. ప్రభుత్వం ఒక్కొక్కరికి 20 లక్షల రూపాయలు ఇస్తున్నది. ఈ రెండున్నరేళ్లలో 283 మంది ఎస్సీ, 85 మంది ఎస్టీ విద్యార్థులు ఓవర్సీస్ స్కాలర్ షిప్ పొంది విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. ఓవర్సీస్ స్కాలర్ షిప్ పథకం ద్వారా తెలంగాణ వచ్చే నాటికి కేవలం 42 మంది ఎస్సీలు, నలుగురు ఎస్టీకు మాత్రే ఆర్థిక సహాయం అందింది. కానీ ఈ రెండేల్లలో 283 మంది ఎస్సీలు, 63 మంది ఎస్టీలు ఈ పథకం ద్వారా లబ్ది పొందారు. తెలంగాణ వచ్చే నాటికి ఓవర్సీస్ స్కాలర్ షిప్ పథకం మీదపెట్టిన ఖర్చు 4.60 కోట్ల రూపాయలు. తెలంగాణ వచ్చిన తర్వాత పెట్టిన ఖర్చు 42.76 కోట్ల రూపాయలు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావానికి ముందు రాష్ట్రంలో కేవలం ఒకే ఒక్క ఎస్సీ స్టడి సర్కిల్ ఉండేది. టి.ఆర్.ఎస్ ప్రభుత్వం కొత్తా 9 స్టడి సర్కిల్స్ మంజూరు చేసి, పాత పది జిల్లాల్లో జిల్లాకొకటి చొప్పున ఏర్పాటు చేశాం. ప్రస్తుతం రాష్ట్రంలో నాలుగు ఎస్టీ స్టడి సర్కిళ్లున్నాయి. ఎస్టీ జనాభా ఎక్కువున్న జిల్లాల్లో కొత్తగా ఎస్టీ స్టడీ సర్కిళ్లు ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు జారీచేశాం. వచ్చే విద్యా సంవత్సరం నుంచి కొత్తగా మరికొన్ని ఎస్టీ స్టడీ సర్కిళ్లు ప్రారంభమవుతాయని ఈ సభ ద్వారా ప్రకటిస్తున్నాను. ఎస్సీ, ఎస్టీ పిల్లలు చదువుకుని బాగా ఎదగాలని, భవిష్యత్ తెలంగాణ ప్రగతి రథ సారథులు వారే కావాలనే ఈ ప్రభుత్వం కోరుకుంటున్నది.

సమాజంలో ఆడపిల్ల అంటేనే గుండెలమీద కుంపటి అనే భావన ఉంది. పేద కుటుంబాలకు ఆడపిల్ల పెళ్లి ఒక ఆర్థిక భారంగా మారింది. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు ఆడపిల్ల పెళ్లితో మోయలేనంత అప్పుల బరువుతో కుంగిపోతున్నాయి. ఆడపిల్లలను పురిట్లోనే చంపేయడం,

పుట్టిన పిల్లలను అమ్మేసుకోవడం వంటి అమానవీయ సంఘటనలు సమాజంలో చోటు చేసుకుంటున్నాయి. అందుకే పేదింటి ఆడపిల్ల పెళ్లి భారాన్ని పంచుకోవాలని ప్రభుత్వం భావించింది. కళ్యాణలక్ష్మి పథకం తెచ్చింది. గతంలో ఎప్పుడూ ఏ ప్రభుత్వం చేయని ఆలోచన. ఇప్పటి దాకా 51,287 మంది ఎస్సీలకు, 28,839 మంది ఎస్టీలకు కళ్యాణలక్ష్మి పథకం ద్వారా ఒక్కొక్కరికి 51,000 రూపాయల చొప్పున మొత్తం 408.64 కోట్ల రూపాయలు అందించాం. 18 ఏండ్లు నిండిన అమ్మాయిలే ఈ పథకానికి అర్హులనే ప్రభుత్వ నిబంధన వల్ల, బాల్య వివాహాలు గణనీయంగా తగ్గిపోయాయి. కళ్యాణలక్ష్మి పథకం ద్వారా ఆడపిల్లల పెండ్లి భారం తగ్గడమే కాకుండా బాల్య వివహాలు తగ్గిపోవడమనే సామాజిక ప్రయోజనం కూడా నెరవేరుతున్నది.

ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం తెలంగా స్టేట్ ప్రోగ్రామ్ ఫర్ రాపిడ్ ఇంకుబేషన్ ఆఫ్ దళిత్ ఎంటర్ ప్రీనర్స్ (TS PRIDE) అనే కొత్త కార్యక్రమం అమలు చేస్తున్నాది. దీని ద్వారా తెలంగాణలో ఎస్సీ, ఎస్టీలు స్థాపించే పరిశ్రమలకు ఒక్కో యూనిట్ కు ఇచ్చే పవర్ సబ్సిడీని రూపాయి నుంచి రూపాయిన్నరకు పెంచాము. చిన్నతరహా పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పే ఎస్సీ, ఎస్టీలు రుణాలపై కేవలం పావలా వడ్డీ మాత్రమే చెల్లించే వెసులుబాటును కొనసాగిస్తున్నాం. ఇన్వెస్ట్‌మెంట్ సబ్సిడి కార్యక్రమం ద్వారా పరిశ్రమల స్థాపనకు అయ్యే వ్యయంలో ఎస్సీ, ఎస్టీలకు 35 శాతం సబ్సిడీని ప్రభుత్వం అందిస్తున్నది. ఎస్సీ, ఎస్టీ మహిళా పారిశ్రామిక వేత్తలికిచ్చే సబ్సిడిన ఐదు శాతం పెంచి 45 శాతం ఇస్తున్నది. సెల్స్ టాక్స్ మినహాయింపును 50 శాతం నుంచి వందశాతానికి పెంచాం. టిఎస్ ప్రైడ్ ద్వారా 2,875 మంది ఎస్సీలు, 1,280 మంది ఎస్టీలు ప్రభుత్వం అందించే ప్రయోజనం పొందారు. ఎస్సీ, ఎస్టీలు పారిశ్రామిక రంగంలో ఎదుగుతుండడం మనందరికీ గర్వకారణం. ఈ పథకం ద్వారా ప్రభుత్వం ఇచ్చిన రాయితీల వల్ల ఎస్సీలు125.46 ఎస్టీకోట్లు 66.41 కోట్ల రూపాయల ప్రయోజనం పొందారు. ఇంజనీరింగ్ పూర్తి చేసిన ఎస్సీ, ఎస్టీలకు తగు శిక్షన ఇచ్చి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల కాంట్రాక్టు పనులు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎస్సీ, ఎస్టీలకు కాంట్రాక్టు పనులల్లో రిజర్వేషన్ కల్పించబోతున్నాం. దీనికి సంబంధించిన విధి విధానాలు తయారవుతున్నాయి.

ఎస్సీ, ఎస్టీ వర్గాల్లోని యువకులు స్వయం ఉపాధి పొందేందుకు అమలు చేస్తున్న ఎకనామికల్ సపోర్టు స్కీమ్‌లో కూడా సబ్సిడీలు గణనీయంగా పెంచాం. గతంలో గరిష్టంగా లక్ష రూపాయలు, 60 శాతానికి మించకుండా ఉండేది. ఇప్పుడు గరిష్ట పరిమితిని 5 లక్షలకు పెంచాం. ఈ రెండున్నరేళ్లలో 32,041 మంది ఎస్సీలకు, 14,732 మంది ఎస్టీలకు స్వయం ఉపాధి కోసం రూ. 380 కోట్ల రుపాయలు సబ్సిడిగా అందించాం.

సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ఎస్టీలకు 6 శాతం రిజర్వేషన్ మాత్రమే లభించింది. తెలంగాణ ఏర్పడడం వల్ల ఎస్టీల జనాభా 9 శాతానికి పెరిగింది. రాజ్యాంగం ప్రకారం ఎస్టీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు కావాలి. తెలంగాణ వచ్చిన తర్వాత ఎస్టీలకు జనభా ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తామిని మేము ఎన్నికల సమయంలో హామి ఇచ్చాం. దాని ప్రకారం ఎస్టీల రిజర్వేషన్ పెంచే విషయాన్ని పరిశీలించేందుకు, వారి సామాజిక, ఆర్థిక స్థితిగతులను ఆధ్యయయంన చేసేందుకు ప్రభుత్వం చెల్లప్ప కమిసన్‌ను నియమించింది. ఆ కమిషన్ రాష్ట్రమంతా పర్యటించింది. వివిధ వర్గాలను కలిసింది. అందరి అభిప్రాయాలు తీసుకుంది. ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఈ నివేదిక ప్రకారం ఎస్టీల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ పెంచాలని ప్రభుత్వం నిర్ణయం తుసుకుంది. తర్వలోనే ఎస్టీ రిజర్వేషన్ పెంపు బిల్లు సభలో ప్రవేశ పెడతామని నేను సంతోషంగా ప్రకటిస్తున్నాను.

ప్రత్యేక గ్రామ పంచాయితీలుగా లేకపోవడం వల్ల గిరిజన తండాలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయనే అభిప్రాయం ఎస్టీ వర్గాల్లో ఉంది. ఇది వాస్తవం కూడా, తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చాలనే డిమాండ్ ఎన్నటి నుంచో వస్తున్నది. అనేక ఉద్యమాలు కూడా జరిగియి. గతంలో పరిపాలించిన పార్టీలు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి, తర్వాత ఆ విషయాన్ని మరిచిపోయేవి. కానీ టి. ఆర్. ఎస్. ప్రభుత్వం గిరిజన తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చే విసయంలో చిత్తశుద్ధతో ఉంది. వచ్చే గ్రామ పంచాయితీ ఎన్నికలు నాటికి తండాలను గ్రామ పంచయితీలుగా మారుస్తాం మని ఈ సభ ద్వారా ఎస్టీ సోదరులకు తెలియచేస్తున్నా.

తెలంగాణ రాష్ట్రసాధన ఉద్యమంలో కళాకారులది గొప్ప పాత్ర. వారిలో ఎస్సీలు, ఎస్టీలు, ఇతర బలహీనవర్గాల వారే ఎక్కువున్నారు. తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్రను గురించి, గౌరవించేందుకు ప్రభుత్వం తెలంగాణ సాంస్కృతిక సారథిని ఏర్పాటు చేసింది. అందులో మొత్తం 550 మంది కళాకారులకు ఉద్యోయగాలు వస్తే, వారిలో 319 మంది ఎస్సీలు, 38 మంది ఎస్టీలున్నారు.

నేను ముందే చెప్పినట్లు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నది. దాదాపు 30 వేల కోట్ల రూపాయలతో 33 పథకాలను సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నాది. పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్నా ఈ కార్యక్రమాల ద్వారా ఎస్సీ, ఎస్టీలే ఎక్కువగా లబ్ది పొందుతున్నారు. అంటే, పేదల కోసం పెట్టే ఖర్చులో ఎక్కువ మొత్తం ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు నేరుగా అందుతున్నది.

- ఆసరా పెన్షన్లు అందుకుంటున్న వారిలో 4,66,167 మంది ఎస్సీలు, 2,34,817 మంది ఎస్టీలున్నారు.
- పెన్షన్ పొందుతున్న బీడీ కార్మికుల్లో ఎస్సీలు 27,034 మంది, ఎస్టీలు 3,909 మంది ఉన్నారు.
- రుణమాఫీ పొందిన రైతుల్లో 6,01,024 మంది ఎస్సీలు, 4,57,474 మంది ఎస్టీలున్నారు.
- ఫీజు రీ ఎంబర్స్ మెంట్ పొందుతున్న విద్యార్థుల్లో 2,34,708 మంది ఎస్సీలు, 1,27, 007 మంది ఎస్టీలున్నారు.
- ఆరుకిలోల బియ్యం అందుకుంటున్న వారిలో 63,39,709 మంది ఎస్సీలు, 19,56,805 మంది ఎస్టీలున్నారు.
- హాస్టళ్లు, స్కూళ్లలో సన్న బియ్యంతో అన్నం పెడుతున్న కారణంగా 6,56,509 మంది ఎస్సీ విద్యార్థులు, 2,03,205 మంది ఎస్టీ విద్యార్థులు ప్రయోజనం పొందుతున్నారు.
- ఆరోగ్యలక్ష్మి పతకం ద్వారా ప్రయోజనం పొందుతున్న వారిలో 5,51,747 మంది ఎస్సీలు, 3,87,190 మంది ఎస్టీలున్నారు.
- మిషన్ భగీరథ ద్వారా నల్లా ద్వారా మంచినీరందుకునే వారిలో ఎస్సీ కుటుంబాలు 1,68,281, ఎస్టీ కుటుంబాలు 71,604.
- పేద వృద్ధ కళాకారులకందించే పెన్షన్ పథకంలో 25 శాతం ఎస్సీ, ఎస్టీ ప్రయోజనం పొందుతున్నారు.

వివిధ సందర్భాల్లో ప్రత్యేకత చాటుకుంటున్న ఎస్సీ, ఎస్టీలకు అవసరమైన ప్రోత్సాహాన్ని అందిస్తున్నది. ఎవరెస్టు శిఖరన్నా అధిరోహించి తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచినపూర్ణ, ఆనంద్ అనే విద్యార్థులను స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఘనంగా సన్మానిండంతో పాటు చెరో 25 లక్షల రూపాయల చొప్పున ప్రోత్సాహం అందించాం. వారిద్దరి కుటుంబాలకు చెరో ఐదెకరాల స్థలం కూడా కేటాయిస్తున్నాం ఆదిలాబాద్ జిల్లాకు చెందిన అజ్మీరా బాబి పైలట్ శిక్షణ కోసం 25 లక్షల రూపాయల సహాయం అందించాం.

సమాజంలో అత్యంత వెనుకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీలకు జనాభా పరంగా నిధులు కేటాయించి, ఖర్చు చేయడానికి ఉద్దేంచిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని మా ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తున్నది. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద కేటాయించిన నిధులనే కాకుండా, అంతకన్నా ఎక్కువ మొత్తాన్నే ఆయా వర్గాల అభివృద్ధి కోసం వినియోగిస్తున్నదని సగర్వంగా ప్రకటిస్తున్నాము. గతంతో పోలిస్తే ఈ రెండున్నరేళ్లలోనే ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ఎక్కువ సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేశామనే వాస్తవాన్ని సభ దృష్టికి తెస్తున్నాము.

2011-12లో ఎస్సీలకు 2,152 కోట్లు, ఎస్టీలకు 929 కోట్లు ఖర్చు పెట్టారు.

2012-13లో ఎస్సీలకు 2,127 కోట్లు, ఎస్టీలకు 1023 కోట్లు ఖర్చు పెట్టారు.

2013-14లో ఎస్సీలకు 2,042 కోట్లు, ఎస్టీలకు 833 కోట్లు ఖర్చు పెట్టారు.

తెలంగాణ వచ్చిన తర్వాత లెక్కలు గమనిస్తే ఎస్సీలు, ఎస్టీలకు మా ప్రభుత్వం ఎంత ప్రాధాన్యత ఇస్తుందో అర్థం అవుతుంది.

2014-15లో ఎస్సీలకు 2,913 కోట్లు, ఎస్టీలకు 1,728 కోట్లు ఖర్చు చేసాం.

2015-16లో ఎస్సీలకు 4,601 కోట్లు, ఎస్టీలకు 3,187 కోట్లు ఖర్చు చేసాం.

2016-17లో ఇప్పటి దాకా 4,515 కోట్లు, ఎస్టీలకు2,907 కోట్లు ఖర్చు చేసాం.

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో 2013-14 లోనే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం చేసింది. దాని ప్రకారమే నిధులు కేటాయించి, ఖర్చు చేసింది. 2013-14 ఆర్థికి సంవత్సరం ప్లాన్ బడ్జెట్‌లో ఖర్చు చేసింది 17,583 కోట్ల రూపాయలు. అందులో ఎస్సీల కోసం చేసిన ఖర్చు 2,042 కోట్లు, ఎస్టీల కోసం చేసిన ఖర్చు 833 కోట్లు. అంటే ప్రణాళికా వ్యయంలో ఎస్సీల కోసం 11.61 శాతం, ఎస్టీల కోసం 4.74 శాతం మాత్రమే ఖర్చు చేశారు. తెలంగాణ వచ్చిన తర్వాత, 2014-15 సంవత్సరంలో ప్రణాళిక వ్యయంలో ఎస్సీలకు 12.32 శాతం, ఎస్టీలకు 7.30 శాతం నిధులు ఖర్చు చేశాము.

2015-16 సంవతసరంలో 11.52 ఎస్సీలకు, 7.98 ఎస్టీలకు ఖర్చు పెట్టారు.

2016-17లో ఇప్పటికి ఎస్సీలకు 13.20 శాతం ఎస్టీలకు 9.18 శాతం ఖర్చు చేసాం.

మొత్తం బడ్జెట్ లెక్కలు పరిగణలోకి తీసికుంటే ఎస్సీ, ఎస్టీల కోసం ఈ ప్రభుత్వం పెట్టిన ఖర్చు సబ్ ప్లాన్ కన్నా చాలా ఎక్కువ

ఉంది. 2016-17 సంవత్సరంలో సబ్‌ప్లాన్ ద్వారా ఎస్సీల కోసం చేసిన ఖర్చు 4,515 కోట్లు, ఎస్టీల కోసం చేసిన ఖర్చు 2,907 కోట్లు. అదే సమయంలో మొత్తం బడ్జెట్లో ఎస్సీల కోసం చేసిన ఖర్చు 6,347 కోట్లు. ఎస్టీల కోసం చేసే ఖర్చు 3.942 కోట్లు. ఇదంతా 9 నెలల సమయంలోనే చేసిన ఖర్చు. మిగిలిన మూడు నెలల్లో మరిన్ని నిధులు ఎస్సీ, ఎస్టీల కోసం ఖర్చుయ్యే అవకాశం ఉంది.

ఎస్సీ, ఎస్టీల స్థితిగతులు మార్చేందుకు, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు మిగతా వారితో సమానంగా అవకాశాలు అందిపుచ్చుకునేందుకు అవసరమైన అన్ని చర్యలను ప్రభుత్వం చేపడుతుంది. ఇప్పటి వరకు చెప్పిన లెక్కలు, వివరాలు మా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం ఎంత చిత్తశుద్ధతో పనిచేస్తున్నదో చెప్పడానికి కొన్ని ఉదాహరణలు మాత్రమే, ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలు గతంలో కన్నా మెరుగ్గా ఉన్నప్పటికీ, ఇంకా చేయాల్సింది చాలానే ఉన్నదని ఈ మా ప్రభుత్వం భావిస్తున్నది. ఈ రెండు వర్గాల పురోభివృద్ధికి మరిన్ని ప్రణాళికలు రచించి, వాటిని చిత్తశుద్ధితో అమలు చేస్తామని ఈ సభ ద్వారా తెలంగాణ ప్రజలకు తెలియచేస్తున్నాము. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు సమాన అభివృద్ధి పొందినప్పుడే బంగారు తెలంగాణ రూపుదిద్దుకుంటుంది.

**MR. SPEAKER: –** Now lunch break for half an hour.

(The House then adjourned at 1.19 p.m)

2.10 మ.

(భోజన విరామానంతరం సభ మ. 210 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ ఉపసభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

**MADAM DEPUTY SPEAKER: –** Please resume your seats.

Now, let us continue with the Short Discussion on "SC, ST. Sub-Plan and Economic Support Schemes being implemented fo their Welfare."

**శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర): –** అధ్యక్షా, ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్‌పై మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ సబ్‌ప్లాన్ చట్టాన్ని తీసుకురావడానికి గల కారణాలు, ఈ చట్టం ఆవశ్యకతను గురించి తప్పనిసరిగా మీ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ఈ దేశంలో దళితులకు, గిరిజనులకు తరతరాలుగా, ఉండడానికి ఇళ్లు, చదువుకోడానికి విద్య, బతకడానికి ఉద్యోగాల కోసం ప్రయత్నం చేసుకుందామనుకుంటే, ఆర్థిక బలం లేకపోవడం వల్ల నిరాశనిస్పృహలకు లోనయ్యేవారు. అంతిమంగా ఆత్మన్యూనత భావానికి గురై, రకరకాల సమస్యలతో బాధపడుతున్నటువంటి, దళిత, గిరిజనుల గురించి పెద్దఎత్తున దేశంలో ఉన్న సంఘసంస్కర్తలు ఆలోచించారు. ఆ ఆలోచనలనుండి వచ్చినటువంటివే అనేక రకాల పథకాలు అని మనవిచేస్తున్నాను. అందులో ప్రధానమైనటువంటి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అధ్యక్షా. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లకుండా ఈ వర్గాలు ఆత్మగౌరవంతో, ఆర్థిక స్వాతంత్ర్యంతో ఎదగాలని ఈ చట్టాన్ని తీసుకొచ్చారు. వారికి గౌరవంతో కూడిన జీవన విధానం దొరకడం లేదనే ఆలోచనతో దీనికి పునాదులు పడ్డాయి. దీని ముందు ఒక విషయం మీ దృష్టికి తప్పనిసరిగా ఈ సందర్భంగా తీసుకురావాలని నేను భావిస్తున్నాను. ఆత్మగౌరవం, వివక్ష అనేవి చాలా ప్రమాదకరమైన అంశాలు. ఆత్మగౌరవం ఇవ్వలేని సమాజంలో, ఆత్మగౌరవం దక్కని వ్యక్తి వ్యక్తి ఏ రకమైన ఉద్యమాలు, పోరాటాలు చేస్తారనే విషయం గురించి ఒకసారి రాష్ట్రంతోపాటు, దేశ చరిత్రను చూస్తే మనకు చాలా స్పష్టంగా అర్థం అవుతుంది. చాలా సందర్భాలలో సబ్‌ప్లాన్ కోసం ఇన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాము, ఆ డబ్బు దారి మళ్లించబడడంలేదు, పూర్తిగా వారి అభివృద్ధి కోసం ఖర్చుపెడుతున్నామని ఇయర్‌వైజ్ ప్రణాళికతో లెక్కలు చెబుతుంటే చాలా సందర్భాలలో ఆశ్చర్యపోవడం మా వంతు అయ్యింది. క్షేత్ర స్థాయిలో మాత్రం పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది. వివక్షకి గురవుతున్న వ్యక్తులు, ఆత్మగౌరవం కోసం తపనపడే వ్యక్తులు, నిజమైన పోరాటం చెయ్యగలరు. వారు ఈ సబ్‌ప్లాన్ లక్ష్యాన్ని సాధించడానికి అవకాశం ఉంటుందని అనడానికి నాకు ఎటువంటి సందేహం లేదు. దీనికి ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. జగదీశ్‌రెడ్డి గారు స్టేట్‌మెంట్‌ను చదువుతున్నప్పుడు, నిత్యల మాదిరిగా ఉన్నటువంటి వర్గీకరణలో బాగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీలు ఇబ్బంది పడ్డారు, సమైక్య రాష్ట్రంలో కొనసాగిన దారుణాలు, వివక్ష అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో విధ్వంసం సృష్టించింది, సమాజం చివరి అంచున ఉండే ఎస్సీ, ఎస్టీ బతుకులను ఈ వివక్ష మరింత అల్లకల్లోలం చేసిందని అన్నారు. నిజమే అధ్యక్షా. ఈ వివక్ష అంతర్లీనంగా ఉన్నటువంటి వివక్ష. మహాత్మా గాంధీ గారు బారిస్టర్ చదివారు. 1893లో ఒకసారి సౌత్ ఆఫ్రికా వెళ్లినప్పుడు,

రైల్లో ఫస్ట్‌క్లాస్ కంపార్ట్‌మెంట్‌లో ప్రయాణిస్తున్నప్పుడు డర్బన్ నుండి ప్రిటేరియా వెళ్లే మార్గంలో ఆ కంపార్ట్‌మెంట్‌లో ప్రయాణించడానికి ఎలిజిబిలిటీ ఉన్నప్పటికీ కూడా, పీటర్‌మారిజ్‌బర్గ్ అనే రైల్వేస్టేషన్‌లో టికెట్ కలెక్టర్ వచ్చి, ఈ కంపార్ట్‌మెంట్‌లో కూర్చోడానికి నీకు అర్హత లేదని వాదిస్తే, నేను టికెట్ కొనుక్కొని కూర్చున్నాను, నాకు అర్హత ఉందని చెప్పారు. అయినప్పటికీ రేషియల్ డిస్క్రిమినేషన్‌తో ఆయన్ని అక్కడ నుండి దించేశారు. ప్లాట్‌ఫార్మ్ మీద పడుకున్నటువంటి మహాత్మా గాంధీ గారు ఒక్కసారిగా ఆలోచనలో పడ్డారు. వివక్ష ఎంత ఆలోచనకు దారి తీసిందంటే, ఆ ఆలోచన నుండి రవి అస్తమించని బ్రిటీష్‌సామ్రాజ్యాన్ని ఈ దేశం నుండి పారద్రోలడానికి, అద్భుతమైన భారత స్వాతంత్ర్య సంగ్రామాన్ని నడిపించడానికి పెద్దగా పునాదులు వేసింది అధ్యక్షా. స్వాతంత్ర్యం సాధించుకున్న తరువాత, అంబేద్కర్ గారు ఈ దేశానికి అందించిన రాజ్యాంగం ద్వారా వచ్చిన హక్కులతో అభివృద్ధి సాధిస్తామని ఆశ పడ్డాము. ఈ స్వతంత్ర్య భారతదేశంలో రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కుల ద్వారా కూడా అనుకున్నటువంటి సాధికారత సాధించలేదన్న ఆలోచనతో ఆనాడు ప్రధానమంత్రిగా ఉన్న ఇందిరాగాంధీ గారు 1980లో అందరికీ ఒక లేఖ రాసారు. సబ్‌ప్లాన్ గురించి ఉటంకిస్తూ ఈ దేశంలో బిలో పావర్టీ లైన్‌లో ఉన్నటువంటి జనాభాలో, అత్యధిక శాతం జనాభా దామాషా కంటే ఎక్కువ శాతంలో దళిత, గిరిజనులు బాధపడుతున్నారు. వాళ్ల అభివృద్ధి కోసం స్పష్టమైన ప్రణాళికలు తయారుచేసుకొని ముందుకు వెళ్లాలని మార్చి, 12,1980లో ప్రధాన మంత్రిగా ఈ దేశంలో ఉన్నటువంటి అందరి ముఖ్యమంత్రులకు, గవర్నర్స్‌కి లేఖ రాశారు. వారు లేఖలో స్పష్టంగా చెప్పారు. “The Special Component Plan prepared by the State Government has not only to be improved quantitatively and qualitatively, but should also be implemented satisfactorily. Satisfactory implementation that requires is not only attention to programs but also to clear-cut personnel policy consisting inter alia of presentation of Officers/Departments concerned with the development towards needs of the SC and their careful selection, training and continuity of tenure.”

**2.20 మ.** వి గైడ్‌లైన్స్ మాత్రమే. అంటే ఇంత స్పష్టంగా భారత రాజ్యాంగంలో పొందుపర్చిన హక్కులు, విధానాల ద్వారా కూడా సాధించుకోలేని పరిస్థితులలో గైడ్‌లైన్స్‌ను ప్రకటిస్తే కూడా చాలా దశాబ్దాలు దాటుతున్నప్పటికీ అవి అమలుకు పెద్దగా నోచుకోలేదు. అటువంటి పరిస్థితులలో మరొక్కసారి పరిశీలన చేసి యూపీఏ ఛైర్ పర్సన్ సోనియాగాంధీ గారి ఆలోచన మేరకు 2013లో కేవలం గైడ్‌లైన్స్ మాత్రమే ఉంటే ఈ దేశంలో అమలు చేయడానికి సరిపోదు, చట్టబద్ధత లేకుండా గైడ్‌లైన్స్ ఉన్నంత మాత్రాన ఈ దేశంలో అమలుచేసే వ్యవస్థ లేదు, ఆ వ్యవస్థను ప్రశ్నిద్దామంటే జ్యుడీషియరీలో రైట్ కూడా లేదు, ఆ రైట్ రావాలంటే చట్టం చేస్తే తప్ప ఇది అమలు కాదనే ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మరొక్కసారి ఆలోచనచేసి 2013లో ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని మన ఉమ్మడి రాష్ట్రంలో తీసుకరావడం జరిగింది.

ఈ దేశంలో పొందుపర్చిన అనేక గైడ్‌లైన్స్ ఉన్నప్పటికి కూడా దళితులకు ఏమీ అవకాశం రావట్లేదు. కాబట్టే తప్పనిసరిగా దళితులకు చట్టాన్ని చేసి ఆ చట్టాన్ని తూ.చ తప్పకుండా అమలుచేస్తే తప్ప వాటిని సాధించలేమనే ఆలోచనతోనే అంతిమంగా మా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం. 2013లో కాంగ్రెస్ ప్రభుత్వమే ఈ చట్టాన్ని తీసుకొచ్చారని, ఆ చట్టం ప్రకారం అమలు చేయలేకపోయారని మంత్రిగారు అనవచ్చు. తప్పనిసరిగా ఈ సందర్భంలో నేను మరొక విషయం గుర్తుచేయదల్చుకున్నాను. 2013లో ఈ చట్టాన్ని చాలా ట్రూ స్పిరిట్‌తో తీసుకొచ్చిన తరువాత దీనికి రూల్స్ ఫ్రేమ్‌చేసి తూ.చ తప్పకుండా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్న సందర్భంలో రాష్ట్రంలో ఉత్పన్నమైన అనేక ఉద్యమాలు అంటే ప్రత్యేక రాష్ట్రతెలంగాణ ఉద్యమం, లేదంటే ఉమ్మడి రాష్ట్రంగా ఉండాలని ఆంధ్రవాళ్లు చేసినటువంటి ఉద్యమాలు కావచ్చు రకరకాల పోరాటలవల్ల ఆ ఆరు మాసాలలో ఈ చట్టానికి పరిపాలనాపరంగా తీసుకోవాల్సిన రూల్స్‌ని ఫ్రేమ్ చేసుకోలేకపోయాము. ఆ తరువాత రాష్ట్ర విభజన జరిగిన తరువాత వివక్ష, ఆత్మ గౌరవం, ఆర్థిక సాధికారత, నిధులు, నీళ్లు పేరు మీద సామాజిక తెలంగాణతో పెద్దఎత్తున పోరాటం చేసిన తెలంగాణ రాష్ట్రంలో ఈ చట్టాన్ని అడాప్ట్ చేసుకొని వెంటనే రూల్స్ ఫ్రేమ్ చేసుకొని, ఆ రూల్స్ ప్రకారం తప్పనిసరిగా దీనిని అమలు చేస్తారని ఆశించాం. కానీ రెండున్నర సంవత్సరాలు దాటింది. బడ్జెట్‌లో లెక్కలు మాత్రం ప్లాన్ లేఅవుట్‌లో ఇంత బడ్జెట్ కేటాయించాం, SCP ప్లాన్ లేఅవుట్‌లో ఇంత బడ్జెట్ కేటాయించాం, ట్రైబల్ సబ్‌ప్లాన్‌లో ఇంత కేటాయించామని చెబుతున్నారు తప్ప ఈ చట్టాన్ని అడాప్ట్

చేసుకున్నాం, ఈ చట్టం ప్రకారం మనం చేయాల్సినవన్నీ చేశామా లేదా అనే సమాధానం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన స్టేట్‌మెంట్లో వస్తుందేమోనని చూశాను. కానీ గౌరవ మంత్రిగారు ఎస్సీ సబ్‌ప్లాన్ చట్టానికి సంబంధించి ఏ ఒక్క మాట కూడా చెప్పలేదు. నేను ఎందుకు ఉదహరించానంటే ఈ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. రాబోయే అయిదు సంవత్సరాలలో జనాభా దామాష ప్రకారం రూ.50వేల కోట్లు ఖర్చు పెడతామని చెప్పారు. అంటే సంవత్సరానికి రూ.10వేల కోట్లు. చట్టం ప్రకారం నిధులు కేటాయిస్తే రూ.10వేల కోట్లు వస్తాయి. వాటిని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందని ఆశించాను. కానీ ఆ దిశలో ఎక్కడ కూడా ఈ ప్రభుత్వం అడుగులు ముందుకు వెయ్యలేదు.

2014-15 బడ్జెట్‌లో సబ్‌ప్లాన్‌కి రూ.7,579 కోట్లు కేటాయించగా దాంట్లో రూ.3,621 కోట్లు దారి మళ్లించారు. 2015-16లో రూ.89 కోట్లు కేటాయించి దాంట్లో దాదాపు రూ.1000 కోట్లు దారి మళ్లించారు. మరొక రూ.970 కోట్లు దారి మళ్లించారు. 35 శాఖలకు కేటాయించిన రూ.7,118 కోట్లలో రూ.4,194 కోట్లు విడుదల చేసి రూ.3,920 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని లెక్కలు చెబుతున్నాయి. వారు ఖర్చు చేసిందే ఈ స్టేట్‌మెంట్లో చూపించారు. కానీ బడ్జెట్ ప్లాన్ అలాట్‌మెంట్లో వాళ్లు అసలు అలాట్ చేసింది ఎంత? విడుదల చేసింది ఎంత? ఆక్చువల్‌గా ఖర్చు చేసింది ఎంత? అన్‌స్పెంట్ ఎంత అనేది మంత్రిగారు లెక్కలు చెప్పి ఉంటే నిజంగా మేం స్వాగతించేవాళ్లం, హర్షించేవాళ్లం కూడా.

2014-15కి సంబంధించి నాదగ్గర కొన్ని లెక్కలున్నాయి. ఎస్సీ, ఎస్టీ అవుట్‌లే అండ్ స్టేట్ అవుట్‌లే రూ.7,579.45 కోట్లు కేటాయిస్తే ఖర్చు పెట్టింది మాత్రం అండర్ ఎస్సీఎస్పీ కింద రూ.2,722 కోట్లు మాత్రమే. అన్‌స్పెంట్ అమౌంట్ వచ్చేసి రూ.4,857 కోట్లు. అట్లాగే 2015-16లో ఎస్సీఎస్పీ అవుట్‌లేలో రూ. 8,089 కోట్లు కేటాయిస్తే ఎక్స్‌పెండీచర్ వచ్చి రూ. 3,373 కోట్లు ఖర్చు చూపించారు. అన్‌స్పెంట్‌గా ఉన్నది రూ. 4,315 కోట్లు. 2016-17లో రూ.10,483 కోట్లు ఎస్సీఎస్పీ అవుట్‌లేలో మాత్రం రూ.2,578.85 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. అన్‌స్పెంట్ అమౌంట్ రూ.7,905 కోట్లు. అంటే మొత్తం ఈ రెండున్నర సంవత్సరాలలో దాదాపు ఎస్సీఎస్పీ అవుట్‌లే ప్రకారం రూ.26,152 కోట్లు అవుట్‌లేలో చూపిస్తూ ఎక్స్‌పెండీచర్ మాత్రం రూ.9,074 కోట్లుగా చూపిస్తూ అన్‌స్పెంట్ అమౌంట్ రు.17,078గా లెక్కలు చెబుతున్నాయి. అంటే అన్‌స్పెంట్ అమౌంట్ క్యారీఫార్వర్డ్ అయిందా, నాన్‌ల్యాప్సబుల్‌గా ఉందా, చట్టం ప్రకారం ఆ డబ్బులు స్పెంట్ చెయ్యకపోతే నాన్‌ల్యాప్సబుల్‌గా ఉంచి క్యారీఫార్వర్డ్ చేసి వచ్చే బడ్జెట్‌లో దానిని ఆ సబ్‌ప్లాన్‌లో యాడ్‌చేసి దానిని ఖర్చు పెట్టేవిధంగా మనం చట్టం రూపొందించుకున్నాం. ఈ చట్టానికి మనం రూల్స్ ఫ్రేమ్ చేసుకొని ఈ చట్టాన్ని అమలు చేసుకొని ఉంటే ఒక్క రూపాయి కూడా డీవియేట్ అయ్యేది కాదు. అందుకే మీద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని నేరుగా అడిగేదేమిటంటే నిజంగా మీకు ఈ రాష్ట్రంలో ఉన్న దళిత, గిరిజనుల మీద ఏ మాత్రం ప్రేమాభిమానాలున్నా, ఈ ప్రభుత్వం చెప్పేది వాస్తవమే అని నమ్మాలన్నా ఇప్పటివరకు వెంటనే చట్టాన్ని అడాప్ట్ చేసుకొని రూల్స్ ఫ్రేమ్ చేసేవారు. ఆ రూల్స్ ప్రకారం కావలసినవన్నీ ఏర్పాటు చేసుకుని ఉండేవారు. అది చేయలేదని మాత్రం చాలా స్పష్టంగా మీద్వారా ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను. అనేక రకాలైన అంశాలను ఇందులో పొందుపర్చారు. చట్టం చేసిన తరువాత తీసుకోవాల్సిన అంశాల గురించి Chapter – V Institutional Arrangements – Point No. 16 – State Council for Development of SC/ST - ముఖ్యమంత్రిగారి స్థాయిలో వారు ఛైర్మన్‌గా ఉంటూ ఈ రాష్ట్రంలో వెల్ఫేర్ యాక్టివిటీలకు సంబంధించిన మంత్రులను సభ్యులుగా చేస్తూ State Council, Scheduled Caste Sub-Plan కోసం ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉండింది. కానీ ఎందుకో ఇంతవరకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆ పని చేయలేదు. స్టేట్ కౌన్సిల్ ఏర్పాటు చేసుకోవడం వలన కనీసం సంవత్సరానికి రెండు సార్లు కూర్చొని ఈ స్టేట్‌కౌన్సిల్ డిపార్ట్‌మెంట్లద్వారా ఆయా మంత్రుల ద్వారా తీసుకున్నటువంటి అనేక అలాట్‌మెంట్లు నోడల్ ఏజెన్సీ ద్వారా తయారు చేసిన యాక్షన్ ప్లాన్‌ని ఒకసారి పరిశీలనచేసి శాంక్షన్ చేయాల్సిన అవసరముండేది. కానీ అటువంటిదేమీ జరగలేదు. నోడల్ ఏజెన్సీ, నోడల్ డిపార్ట్‌మెంటు లేవు, స్టేట్ కౌన్సిల్ లేదు, దీనిమీద రెవ్యూ లేదు. ఏమీ జరగకుండా పూర్తిగా వదిలేస్తున్నారు. ఈ చట్టానికి మనం రూల్స్ ఫ్రేమ్ చేసుకొని అమలు చేసుకోకపోవడం వలన ఇంప్లిమెంటేషన్ చాలా బలహీనంగా ఉంది. ఈ చట్టం ప్రకారం ఆర్థిక శాఖలోనే ఒక స్పెషల్ సెక్రటరీని అపాయింట్ చేసుకోవాల్సిన అవసరమున్నది. In Chapter-IV, as per Point No.14, there shall be an exclusive Secretary in Finance Department for performing functions relating to Budget Implementation and allocation according to the provisions of this Act within the overall discipline of the ways and means position as determined by the Finance Department.

**2.30 మ.** ఇది కోల్పోయాము. బడ్జెట్ ప్రిపరేషన్‌కు కనీసం ఆరు నెలల ముందు ఈ నోడల్ ఏజెన్సీ ఈ చట్టాన్ని చేసి ఉంటే, ఆరు నెలల ముందే అన్ని డిపార్ట్‌మెంట్స్ హెడ్స్ ద్వారా ఆయా శాఖల్లో కావాల్సిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ప్రకారం ఎస్టిమేట్స్‌ను తయారు చేసే యాక్టివిటి కూడా జరిగి ఉండాల్సినప్పటికీ అది జరగలేదు. అలాట్‌మెంట్ చేయటమే కాకుండా ఇంప్లిమెంట్ అవుతున్నదా లేదా అని, ఈ లెక్కలు సరిగా ఉన్నాయా, రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా ఖర్చు చేస్తున్నదా, లేదా? అనే విషయాలను చూడటం కోసం ఒక సోషల్ ఆడిట్‌ను ఏర్పాటు చేసే విధానాన్ని కూడా ఈ చట్టంలో చాలా స్పష్టంగా పొందుపరిచారు. Chapter V – Point No. 8. Facilitate at least annual social audit of the expenditure of SC Sub Plan and Tribal Sub Plan funds and facilitate analysis of the department in human development index against the projections for the State and the District ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి వివిధ శాఖల్లో, వివిధ రకాల రంగాల్లో జరుగుతున్న అభివృద్ధిని పోల్చుతూ, ఆ డెవలప్‌మెంట్ గ్యాప్‌ని నింపేందుకు సోషల్ ఆడిట్ చేస్తూ, కావాల్సిన చర్యలను తీసుకునే విషయాన్ని ఈ చట్టంలో చాలా స్పష్టంగా పొందుపరిచారు.

బలహీనవర్గాల కోసం పెద్ద ఎత్తున చర్యలు తీసుకున్నామని, దాదాపుగా పెద్ద ఎత్తున ఎస్సీ, ఎస్టీలే లబ్ధి పొందుతున్నారని మంత్రి గారు చెబుతున్నారు. ఇవన్నీ సాధారణ స్కీములు. టార్గెట్ గ్రూపు కోసం ప్రత్యేకంగా మీరు చేయాల్సిన అంశాలను ఈ చట్టం చాలా స్పష్టంగా చెబుతోంది. మీరలా చేయకుండా జనరల్ స్కీములు చేస్తూ, ఈ వాటా ప్రకారం ఖర్చు పెడుతున్నామని చెబుతున్నారు. Chapter II. Schemes to be included in S.C Sub Plan, S.T Sub Plan and Tribal Sub Plan heads. హెడ్‌లో, Schemes that secured direct and quantifiable benefits to the S.C and S.T individuals or S.C and S.T households or S.C and S.T habitations or Tribal areas and that have potential to bridge gaps in development following the norms laid down in this Act and the Rules made there under. ఇందు కోసం ఇటువంటి ప్రత్యేక స్కీములు కూడా చేసిన దాఖలాలు లేవు. ఈ రాష్ట్రప్రభుత్వం చట్టానికి సంబంధించిన దానిని ఇన్‌టోటోగా అమలు చేస్తూ రూల్స్ ఫ్రేమ్ చేస్తూ వాటినెందుకు ఫాలో కావడం లేదని సూటిగా అడుగుతున్నాను. ప్రభుత్వాలు వస్తుండొచ్చు, పోతుండొచ్చు. అనేక దశాబ్దాలుగా దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వంలో పార్టీలు వీళ్లకి చేయాలనిపిస్తే ఒక్కొక్క ముఖ్యమంత్రి పెద్ద మొత్తంలో ఖర్చు పెడుతారు, ఒక్కో ప్రభుత్వానికి ఇష్టం లేకపోతే అసలు ఖర్చు పెట్టరు. కానీ, ఎవరూ వచ్చినా, ఎవరు పోయినా, ఈ చట్ట ప్రకారం ఈ నిధులను తప్పనిసరిగా ఖర్చు పెట్టాలనే అద్భుతమైన పథకాన్ని ఆ నాడు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువస్తే మీరెందుకు ఆ చట్టాన్ని నీరుగారుస్తున్నారని, ఆ చట్టానెందుకు అమలు చేయడం లేదని మీ ద్వారా రాష్ట్రప్రభుత్వాన్ని సూటిగా అడగదల్చుకున్నాను.

ఎస్సీ, ఎస్టీల కోసం పెద్ద ఎత్తున మేము హాస్టల్స్‌ను పెట్టామని, స్కాలర్‌షిప్స్ ఇచ్చామని, మూడెకరాల భూమిని కొనుగోలు చేసి ఇస్తున్నామని, దశాబ్దాలుగా పరిపాలన చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దగా భూములు పంచలేదని, మేమైతే రెండున్నర సంవత్సరాల్లోనే పెద్ద ఎత్తున భూములు పంచామని వీరు చెబుతున్నారు. ఈ దేశంలో భూ సంస్కరణ తీసుకువచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని లక్షల ఎకరాల భూములను పంపిణీ చేసింది. నేను ఆ లెక్కల్లోకి పోవాలనుకోవడం లేదు. చట్టం తరువాత, చట్టం కన్నా ముందు అనే అంశాలను బేరీజు వేసుకొని మనం ముందుకు పోవాల్సిన అవసరం ఉంది. చట్టం తరువాత, ఈ రాష్ట్రంలోని భూమి లేని నిరుపేద దళిత, గిరిజనులందరికి మూడెకరాల భూమిని ఇస్తామని మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు చెప్పారు. మీరు హామి ఇచ్చి రెండున్నర సంవత్సరాలు అయింది. జిల్లాల వారిగా ఈ భూ లబ్ధిదారుల వివరాలను చెబుతాను. 2014-15 వ సంవత్సరంలో ఆదిలాబాద్‌లో - 156, కరీంనగర్‌లో-111, ఖమ్మంలో -22, మహబూబ్‌నగర్-29, మెదక్-234, నల్లగొండ-92, నిజామాబాద్-59, వరంగల్-78, రంగారెడ్డి-16 మంది లబ్ధిదారులుగా మొత్తం 798 లబ్ధిదారులకు మాత్రమే భూమిని అందించడం జరిగింది. 2015-16 సంవత్సరంలో ఆదిలాబాద్-283, కరీంనగర్-300, ఖమ్మంలో-33, మహబూబ్‌నగర్-387, మెదక్-314, నల్లగొండ-125, నిజామాబాద్-273, వరంగల్-241, రంగారెడ్డి-41 మంది లబ్ధిదారులుగా మొత్తంగా 1997 మందికి భూమిని అందించడం జరిగింది. ఆ రకంగా 2016-17వ సంవత్సరానికిగాను 877 మందికి భూమిని అందించడం జరిగింది. మొత్తంగా 3,671 మంది లబ్ధిదారులకు భూములను పంచారు.

ఈ రాష్ట్రంలోని 55 లక్షల మంది దళిత జనాభలో మరియు ఆరు శాతం జనాభ ఉన్న గిరిజనుల్లో, ఏడు లక్షల మంది దళితులు మూడెకరాల భూమి కోసం ఎదురు చూస్తున్నారని ఐకెపి లెక్కలు చెబుతున్నాయి. మీరు ఈరకంగా రెండున్నర సంవత్సరాలకు 3671 మందికి భూములు పంచినట్లైతే, సంవత్సరానికి వెయ్యి ఎకరాల

చొప్పున పంచుకుంటే పోతే దాదాపు మీకు 300 సంవత్సరాలు పడుతుంది. అలా కాకుండా ఇంకోరకంగా లెక్కేసినప్పటికి కూడా 150 సంవత్సరాలు పడుతుంది. మీరు 150 సంవత్సరాల పాటు భూములు పంచాలనే ఆలోచనలో ఉన్నారా? నిజంగా, భూమి లేని నిరుపేద ప్రజానికానికి భూమిని కొనివ్వాలనే ఆలోచనలో ఉన్నారా? భూమి కొనుగోలుతో పాటు భూమి అభివృద్ధికి కావాల్సిన సౌకర్యాలన్నింటిని ఇంటర్‌లింక్ చేసిస్తామని మిత్రులు చెప్పడం సంతోషకరం, ఆ విధంగా ఇవ్వాలనే నేను మనస్ఫూర్తిగా కోరుకుంటాము. కానీ, ఎప్పటివరకు ఇస్తారు, ఎప్పటివరకు ఇవ్వగలరనే అంశాన్ని చెప్పాల్సిన అవసరం ఉన్నది. 2014 నుంచి 2017 వరకు ఈ రాష్ట్రంలోని 2.5 లక్షల దళిత, గిరిజన నిరుద్యోగులు ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి లోన్లు వస్తాయని, ఉపాధి దొరుకుతుందని, మేము బ్రతుకుతామనే ఆశతో పెద్ద ఎత్తున ధరఖాస్తులు పెట్టుకున్నారని లెక్కలు చెబుతున్నాయి.

**2.40 మ.** కాని ఇంత వరకు 2015-16 సంవత్సరానికి సంబంధించి దాదాపు లక్షన్నర మంది అప్లికేషన్లు పెట్టుకుంటే ఈ నాటికీ సబ్సిడి అమౌంట్ రిలీజ్ చేయకపోవడం వలన ఆఫీసుల చుట్టూ చెప్పులు అరిగిపోయేట్టు తిరిగి తిరిగి ఇబ్బంది పడుతున్న మాట వాస్తవము. మీరిచ్చే స్కాలర్‌షిప్పులు ఎలాగు ఇవ్వడంలేదు. కనీసం కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే స్కాలర్‌షిప్‌లు అయినా ఇస్తారంటే వాటిని కూడా సంవత్సరం నుండి పెండింగ్ పెట్టుకుని వాళ్లను ఇబ్బంది పెడుతున్నారు. ఏ చట్టం ప్రకారం ఎస్.సి. ఎస్.టి సబ్‌ప్లాన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిందో ఆ చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. ఆ నిధులను ఖర్చు పెట్టకుండా దారి మళ్లిస్తున్నారు. దారి మళ్లించడమే కాకుండా మిషన్ కాకతీయ, భగీరథ వంటి కార్యక్రమాలకు పెద్ద ఎత్తున వెచ్చిస్తూ దళిత గిరిజనుల నోట్లో మన్ను కొడుతున్నారని చెప్పడానికి నాకు ఎటువంటి సందేహం లేదు. గిరిజనుల విషయానికి వస్తే ఆదిలాబాదు ఉట్నూరు, వరంగల్ ములుగు నుండి మొదలు పెడితే, భద్రాచలం వాగేడు వరకు పెద్ద ఎత్తున గిరిజన సోదరులు జీవనం సాగిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 80 శాతం ప్రజానీకం గిరిజనులు, దళితులు, బలహీన వర్గాలు సామాజిక తెలంగాణను నిర్మించాలని పోరాటం చేశారు. ఆ రకంగానే సాధించుకున్నామని పెద్దలు చంద్రశేఖర రావు గారు చెబుతూ ఉంటారు. కాని, వారి చేతల్లో ఎక్కడా సామాజిక న్యాయం జరగడం లేదని చెప్పడానికి నాకు ఎటువంటి సందేహం లేదు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ ఇచ్చి ఆదిలాబాదు నుండి భద్రాచలం వరకు ఉన్న అమాయకులైన గిరిజనులకు అగ్రికల్చరల్ యాక్ట్‌తో రెండున్నర లక్షల ఎకరాలను ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు పంచిపెడితే, ఇంకా మిగిలిన భూమిని పంచి పెట్టడానికి ప్రయత్నం చేసే సమయంలో రాష్ట్ర విభజన జరిగి ఆ రిక్వెస్ట్‌లన్నీ పెండింగ్‌లో ఉన్న సందర్భంలో రాష్ట్రం వస్తే వాళ్లందరికీ న్యాయం జరుగుతుందనే ఆశించారు. కాని ఈ పోడు భూములన్నీ హరితహారంలో ఆవిరైపోయాయి. అనాదిగా సాగు చేసుకుంటున్న అనేక మంది గిరిజనుల భూముల్ని రాష్ట్ర ప్రభుత్వం గుంజేసుకుని వారిని దిక్కు లేని పరిస్థితుల్లోకి నెట్టివేస్తోంది. ఇది అత్యంత ప్రమాదకరమైన అంశంగా భావిస్తున్నాను. కారణమేమంటే నేను కూడా ఖమ్మం జిల్లా వాసిగా ఇల్లందు మండలంలో పర్యటన చేశాను. ఒక గ్రామంలో ఒక దళిత గిరిజనుడు భూమిని అనేక దశాబ్దాలుగా సాగు చేసుకుంటూ ప్రత్తి పంట వేసుకుని పండించుకుంటే రాత్రికి రాత్రి ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌వాళ్లు వచ్చి ట్రాక్టర్లతో తొక్కించి వెళ్లిపోతే గిరిజనులు పెట్టిన పెట్టుబడి ఎక్కడి నుండి తీసుకురావాలో తెలియక ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్య చేసుకున్న గిరిజనుడి ఇంటికి నేను వెళ్లాను. ఆ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి కూడా తీసుకువచ్చాను. కాని ఈనాటి వరకు రాష్ట్రప్రభుత్వం స్పందించలేదు. స్పందించని ప్రభుత్వం గిరిజనులు బ్రతకడానికి వారి చేతుల్లో ఉన్న ఫారెస్ట్ రైట్ యాక్ట్‌ని దుర్వినియోగం చేస్తూ దళితులకు, గిరిజనులకు అన్యాయం చేస్తోంది.

నేను ఆర్‌టిఐ యాక్ట్‌ద్వారా ఒక కాగితం తెప్పించాను. అందులో ఏముందంటే Minutes of the State Level Visuals and Monitoring Committee meetings including the list of members కావాలని దీనిలో ఓ మిత్రుడు అడిగాడు. అదే విధంగా రాష్ట్రంలో యాక్ట్ ద్వారా వచ్చిన హక్కులతో జిల్లాల్లో నిత్యం చేయవలసిన State Level Vigilance and Monitoring Committee to implement the provisions of SC & ST POL Act, 1989 and Rules, 1995 ని అమలు చేస్తున్నారా, లేదా అని ఆర్‌టిఐ యాక్ట్ ద్వారా అడిగితే వారు ఇచ్చిన సమాధానంలో ఇంత వరకు అలాంటి మానిటరింగ్ కమిటీ ఫాం చేయలేదు. The State of Telangana is formed on 2nd June, 2014. The new Government is established. The State Level Vigilance & Monitoring Committee has to be re-constituted under the Chairmanship of the Hon'ble Chief Minister and the newly elected Ministers and the sitting Members of Parliament. It is yet to be constituted అని సమాధానం ఇచ్చారు. అంటే ఈ రాష్ట్రంలో చట్టాన్ని అమలు చేయాలనే ప్రేమ లేదు. ఈ రాష్ట్రంలో జరుగుతున్న హత్యాచారాలపైన మానిటరింగ్ చేయవలసిన, ఈ కమిటీ తీసుకోవాల్సిన చర్యల కోసం కమిటీని ఫాం చేసే పరిస్థితి లేదు. ఏమీ

చేయకుండానే, మేము ఈ తెలంగాణలో ఉన్న దళిత గిరిజనులకు అద్భుతమైన అభివృద్ధిని సాధిస్తున్నాము, పిల్లలకు సన్న బియ్యం పెడుతున్నాం, హాస్టళ్లలో బట్టలు కుట్టిస్తున్నాం, పుస్తకాలు పంచుతున్నాం, పాఠశాలలు పెట్టాం, అభివృద్ధి అక్కడ జరుగుతుంది, ఇక్కడ జరుగుతుందని ఉపన్యాసాలకే పరిమితమై ఉన్నారు తప్ప వాస్తవాలు ఏమీ జరగడంలేదు. Right to education ద్వారా ప్రభుత్వం పాఠశాలల్లో చదువుతున్న దళిత,గిరిజన విద్యార్థులకు విద్యా సంవత్సరం మొదలై 6మాసాలు దాటినప్పటికీ యూనిఫామ్స్ ఇంకా అందలేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి దళితుల మీద, పేద విద్యార్థుల మీద ఏ మాత్రం ప్రేమ లేదని చెప్పడానికి ఇంత కన్నా ఉదాహరణ అవసరం లేదు. మనం మాట్లాడుకునే చట్టం, ఈ చట్టానికి సంబంధించిన మహానుభావుడు డా. బాబా సాహెబ్ అంబేద్కర్, ఇందిరా గాంధి ఈ చట్టాన్ని ఈ దేశంలో తీసుకురాడానికి ప్రధానంగా ప్రణాళికలు తయారు చేశారు. వీరిద్దరే రాష్ట్రంలోని గిరిజనులకు, దళితులకు ఆయన దేవుడు, ఆమె దేవత అని చెబుతున్నాను. అటువంటి దేవుడు, దేవత పేరు మీద ఈ రాష్ట్రంలో ఉన్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్‌కు ఉన్న పేరును కూడా రాష్ట్రంలో ఉచ్చరించడానికి కూడా వీలు లేదని ఆ పేరును మార్చి ఆ ప్రాజెక్టును చంపేసిన ప్రభుత్వం ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. ఇందిరా గాంధిని వాళ్ల గుండెల్లో పెట్టుకుని మా కోసం అనేక పథకాలు పెట్టి మేము ఆత్మ గౌరవంతో బ్రతకడం కోసం పునాదులు వేసి ముందుకు నడిపించిందని అమ్మగా ప్రేమించి ఆరాధించే ఆమె పేరు మీద ఇందిరా సాగర్ అనే పేరును వినపడనివ్వకుండా ఆ ప్రాజెక్టును కూడా చంపేసిన ప్రభుత్వం. ఈ రాష్ట్రంలో రోహిత్ వేముల గురించి మాట్లాడినప్పుడు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఈ సభకు వచ్చి చాలా స్పష్టంగా సావధానంగా సమాధానం చెప్పారు. ఈ అంశాలు ఈ సమాజానికి, రాష్ట్రానికి, దేశానికి చాలా అవసరం. రోహిత్ వేముల గురించి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తాను. తద్వారా కావాల్సిన చర్యలన్నింటినీ తీసుకుంటాను. నేను మాట్లాడిన వాటన్నింటితో ఏకీభవిస్తాను అని చెప్పిన ముఖ్యమంత్రి గారు ఈ నాటి వరకు ఆ లేఖ ఏమైందో, ఆ చట్టమేమైందో ఆ విషయం మాట్లాడలేదు. నేనొక్కడినే కాదు. ఈ సభలో ఉన్న వారందరూ కూడా మాట్లాడాల్సిన అంశం ఎస్.సి., ఎస్.టి., సబ్ ప్లాన్ చట్టం. ఎందుకంటే ఇది చాలా ముఖ్యమైన అంశం. తరతరాలుగా ఈ సమాజంలో ఆత్మగౌరవం కోసం, ఆర్థిక స్వాతంత్ర్యం కోసం పోరాటం చేస్తూ, తపన పడుతున్న సమాజం గురించి ఈ సభలో మాట్లాడుతున్నాము.

**2.50 మ.** వారికి చెందాల్సిన హక్కులు చట్టం గురించి ఈ రోజు సభలో మాట్లాడుతున్నాము. కాని ఈ చట్టాన్ని ఇప్పటికీ కూడా వాటిని సరిచేయని పక్షంలో భవిష్యత్తులో ఈ సమాజానికి రాష్ట్రానికి నష్టం వాటిల్లుతుందని మీద్వారా ఈ సభ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. క్యాష్‌లెస్ సొసైటీ గురించి మాట్లాడారు.

**డిప్యూటీ స్పీకర్:–** సబ్ ప్లాన్ గురించి మాట్లాడండి.

**శ్రీ మల్లు భట్టి విక్రమార్క:–** సబ్ ప్లాన్ గురించే మాట్లాడుతున్నాను. మాట్లాడిన తరువాత సబ్ గురించో కాదో, చెబితే బాగుంటుది. రాష్ట్రంలో గిరిజనులు పెద్ద ఎత్తున ఉన్నారు.

**డిప్యూటీ స్పీకర్:–** కంక్లూడ్ చేయండి.

**శ్రీ మల్లు భట్టి విక్రమార్క:–** నేను మాట్లాడాలి, కంక్లూడ్ చేయను. నాతోపాటు గౌరవ సభ్యులు సంపత్ కుమార్ గారు మాట్లాడాలి. ఇంకా ఎవరైనా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌కి సంబంధించి మేలు గురించి మాట్లాడాలన్సిన అవసరం ఉంది. ఇది నా ఒకడి సమస్యా కాదు అధ్యక్షా, ఈ రాష్ట్రంలో గల లక్షలాది మంది గిరిజన, దళితులకు సంబంధించిన అంశం ఇది.

**డిప్యూటీ స్పీకర్:–** మీరు కంక్లూడ్ చేయండి. మీరు ఈ విధంగా గంటసేపు మాట్లాడితే మిగిలిన సభ్యులు కూడా సమయం అడుగుతారు.

**శ్రీ మల్లు భట్టి విక్రమార్క:–** ఒక గంట మాట్లాడినంత మాత్రాన జరిగే ఇబ్బందేమి లేదు.

**డిప్యూటీ స్పీకర్:–** మీ ఆవేదన అర్థమవుతోంది. కాని మాట్లాడిన అంశాలు రిపీటవుతున్నాయి. కనుక మీరు తొందరగా మాట్లాడడం ముగిస్తే మిగిలిన సభ్యులు మాట్లాడతారు.

**శ్రీ మల్లు భట్టి విక్రమార్క:–** ఆదిలాబాద్, భద్రాచాలం, వాగేడు, వెంకటాచలపురంలో ఉన్న గిరిజనులు ఇంకా వస్తు మార్పిడి పాత పద్ధతిలోనే జీవనం సాగిస్తున్నారు. ఉప్పు, బియ్యం, చింతపండు, పప్పు, మిరపకాయలు వంటి అడవిలో పండేటటువంటి వస్తువులను ఆయా ప్రాంతాల్లోని సంతలకు తీసుకువచ్చి, వస్తు మార్పిడి చేసుకుని వారికి కావల్సిన ఇతర వస్తువులను మార్పిడి చేస్తున్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తే చాలా ప్రమాదమని తెలియజేస్తున్నాను. కనుక అటువంటి ప్రజానీకాన్ని కూడా మనసులో పెట్టుకుని వారి గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇంకా ఇప్పటికి పాత పద్ధతుల్లో ఉన్న గిరిజనుల్ని క్యాష్ లోకి రాక ముందే క్యాష్‌లెస్ సొసైటీలోకి తీసుకువెళదామని భావిస్తే, వారి గురించి ఆలోచించడం లేదనే భావం

నాకు కలుగుతున్నది. కనుక మీ ద్వారా రాష్ట్రప్రభుత్వానికి ఒక విషయం చెప్పదలచుకున్నాను. ఈ విషయమై ఆలోచన చేయండి. దళితులు, గిరిజనుల కోసం తీసుకువచ్చే చట్టాలు, స్కీమ్స్ వారికి ఉపయోగపడతాయా, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడానికి ఉపయోగపడతాయా, ఆర్థికంగా నిలదొక్కుకోడానికి ఉపయోగ పడతాయా, అనేటటువంటి అంశాలను లోతుగా ఆలోచించాలని కోరుతున్నాను. భారతదేశానికి racial discrimination ద్వారానే స్వాతంత్ర్యం వచ్చింది. బ్రిటీష్ వారు చూపించిన racial discrimination ద్వారా, వారితో వ్యతిరేకంగా పోరాడి దేశాన్ని సాధించుకున్నాము. అదే విధంగా ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలోని తెలంగాణ ప్రజానీకం, వివక్షకు, ఆర్థిక దోపిడికి గురవుతున్నారని, పోరాటం చేసి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో, ఈ వర్గాలు ఇంకా దోపిడీకి గురౌతుంటే, చూస్తూ ఊరుకోడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా లేదు. అదే విధంగా ఆ వర్గాల కోసం ఆనాడు మహాత్మగాంధీ, ఇందిరాగాంధీ, సోనియాగాంధీ వంటివారు ఆనాటి ఉమ్మడి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాన్ని తూ.చ తప్పకుండా మీరు అమలు చేయాలి, కాని ఎందుకు అమలు చేయలేయదనే కారణాన్ని ఈ సభకు, రాష్ట్ర ప్రజానీకానికి తెలియవలసిన అవసరం ఉందని మీ ద్వారా రాష్ట్రప్రభుత్వానికి తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ సండ్ర వెంకట వీరయ్య:–** అధ్యక్షా, ఆనాదిగా ఎస్.సి, ఎస్.టి వర్గాలకు సంబంధించి బడ్జెట్ ప్లాన్‌లో కాని, నాన్ ప్లాన్ క్రింద కేటాయించిన నిధులు కానీ సక్రమంగా ఖర్చు చేయక, దారి మళ్లిస్తున్న క్రమంలో అనేక మంది దళిత మేధావులు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి, మేధోమదనం చేయడం ద్వారా సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత వస్తే తప్ప అణగారిన వర్గాలకు న్యాయం జరగదన్న ఉద్దేశంతో జనవరి 24, 2013నాడు సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత కల్పించి చట్టాన్ని తీసుకురావడం జరిగింది. కాని ఈ శాఖలో దళితులు 16శాతం, 9శాతానికి పైగా ఉన్న గిరిజనులు, మొత్తం కలిపి 25శాతానికి పైగా ఉన్న వీరికి సంబంధించిన సమస్యలను పర్యవేక్షించే శాఖకు ప్రత్యేక్మైన మంత్రిగారు లేకపోవడం దురదృష్టకరమైన విషయం. జగదీష్‌రెడ్డి గారికి ఇతర శాఖలతోపాటు, ఈ శాఖను కేటాయించడం వల్ల అనుకున్న లక్ష్యాలు సాధించలేకపోతున్నారని తెలియజేస్తున్నాను.

తెలంగాణ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ చంద్ర గారు వారి ఉద్యోగ విరమణ సందర్భంలో నా ప్రమేయం లేకుండానే నేను రన్నౌటయ్యానని, దళిత అధికారులెవరూ నిరుత్సాహపడవద్దని, ప్రభుత్వం స్పష్టమైన విధానంతో పోవాలని వారు ఏ కామెంట్ చేయడం జరిగిందో, ఆ అంశాన్ని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో కానీ, తెలంగాణలో కానీ, ఇద్దరు సి.ఎస్.లకి మూడు నెలలకొసారి ఉద్యోగ పరిమితిని ఎక్స్‌టెండ్ చేశారు. దళిత అధికారి సి.ఎస్‌గా నియమితులై, నెల రోజుల సమయంలో అధికారాలు చేపట్టకుండానే ఏక పక్షంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన పంపిదంటున్నారు. ఎందుకు కేంద్ర ప్రభుత్వం వీరికి సంబంధించిన ఎక్స్‌టెన్షన్‌పై నిర్ణయం తీసుకోలేదని కిషన్‌రెడ్డిగారిని అడిగితే, వారు విషయాలను తెలుసుకుంటానన్నారు. ఇటువంటి సంఘటనలను చూసిన తరువాత దళితులకు సంబంధించిన అంశాలను పరిశీలించడం కోసం ప్రత్యేకంగా మంత్రి ఉండాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్యాబినెట్‌లో నాలుగు నుంచి ఐదు మంది మాల, మాదిగలకు సంబంధించిన మంత్రులు ఉండేవారు. కాని ఈ రోజు కడియం శ్రీహరి గారు మాత్రమే మాదిగలకు సంబంధించిన ఉప కులంలో ఉన్నారు. కాని మాల, మాదిగకు సంబంధించిన ఒక మంత్రి లేకపోవడం మరియు సి.ఎస్. ప్రస్థావించిన అన్ని అంశాలను దళిత సమాజం గమనిస్తుంది. కనుక ఆ విషయాలను ప్రభుత్వం గమనంలోకి తీసుకుని పని చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి సూచించడం జరుగుతున్నది. ఉదాహరణకి పరిశ్రమలను పెట్టుకునేందుకు కొన్ని రోజులలోపు అనుమతిని ఇవ్వాలి, ఒకవేళ ఆ అనుమతిని ఇవ్వకపోతే అధికారికి ఫైన్ వేసే విధానం ఉన్నట్టుగా, సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లుతున్న క్రమంలో, ఈ సబ్‌ప్లాన్ అమలు చేసే విషయంలో శాఖాధిపతులు పట్టించుకోకుండా, శాఖలు వాటిని నిర్వీర్యం చేస్తూ, చేసిన చట్టాలను అమలు చేయకపోతే ఏ రకమైన శిక్షప్రభుత్వం వారికి విధిస్తుందో స్పష్టం చేయవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. చేసిన చట్టాలను అమలు చేయకుండా కొంతమంది శాఖాధిపతులు సబ్‌ప్లాన్‌కు సంబంధించిన అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా నిధులను దారిమళ్లిస్తున్న క్రమంలో ఇంత పెద్ద రక్షణ కవచం వంటి చట్టం వచ్చిన తరువాత కూడా గిరిజనులు, దళితుల యొక్క సామాజిక అంశాలను పరిశీలించవలసిన క్రమంలో ఈ రెండు సంవత్సరాల కాలంలో సుమారు రూ.14,955కోట్లు దారి మళ్లించడం జరిగింది. మంత్రి గారు స్టేట్‌మెంట్‌లో ఏ ఏ కార్యక్రమాలను అమలు చేశారో తెలిపారు. కాని సబ్‌ప్లాన్ ద్వారా రెగ్యులర్‌గా జరిగే కార్యక్రమాలని సబ్ ప్లాన్‌లో చూపకూడదు. దళిత, గిరిజనులకు ఆర్థిక, సామాజిక అంశాలపై వందశాతం సబ్‌ప్లాన్ యొక్క నిధులు ఖర్చు పెట్టాలని ఉన్నప్పుడు, రొటీన్‌గా చేపట్టే పెన్షన్స్‌లోను, రొటీన్‌గా చేపట్టే ప్రాజెక్టుల్లోను, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల్లో సబ్ ప్లాన్ నిధులు చూపించడం ధర్మం

కాదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. డా.బి.ఆర్.అంబేద్కర్ గారి 125 సంవత్సరాల జయంతి సందర్భంగా ఛీఫ్ విప్ ఆధ్వర్యంలో దళిత ఎమ్.ఎల్.ఏలకు సమావేశం జరిగినప్పుడు

**3.00 మ.** దళితులకు సంబంధించిన సబ్‌ప్లాన్ నిధుల గురించి, వారికి జరగవలసిన కార్యక్రమాల గురించి, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం కోసం, అమ్మాయిలకు సంబంధించిన రెసిడెన్షియల్‌స్కూళ్ల గురించి, భూమి కొనుగోలు పథకానికి సంబంధించి వీటన్నింటి గురించి మేము చర్చించడం జరిగింది. కానీ, ఆ రోజు నుంచి ఈ రోజు వరకు మళ్లీ ఎస్.సి ఎమ్ఎల్ఏల మీటింగ్ జరగలేదు. అందుకే ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన ఒక నోడల్ కమిటీని ఏర్పాటు చేసి రాజకీయాలకు అతీతంగా ఈ సభలో ఎవరైతే దళిత ఎమ్మెల్యేలు ఉన్నారో వాళ్లందరితో ఒక కమిటీని ఏర్పాటు చేసే విధంగా చట్టంలో ఒక క్లాజును పొందుపరచమని కోరుతున్నాను. గిరిజనులకు ఏ విధంగా అయితే రాష్ట్రస్థాయి కమిటీ ఉన్నదో దళితులకు సంబంధించి కూడా అదే విధంగా అడ్వైజరీ కమిటీని వేసి ప్రతి మూడు నెలలకు ఒకసారి మీటింగ్ పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా నేను మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక సంవత్సరంలో మనం సబ్‌ప్లాన్ నిధులు ఖర్చుపెట్టనట్లయితే వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఆ నిధులు ఖర్చు పెట్టాలని చట్టంలో ఉన్నది. 2014-2015, 2015-2016, 2016-2017 ఆర్థికసంవత్సరాలల్లో వచ్చిన సబ్‌ప్లాన్ నిధులను దళితుల ఆర్థిక సామాజిక స్థితిగతులను మార్చడం కోసం ప్రభుత్వం ఆ నిధులు ఏ రకంగా ఖర్చు పెట్టిందో చెప్పవలసినదిగా ఈ సందర్భంగా నేను మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా ఎస్సి కార్పోరేషన్‌కు సంబంధించిన అంశాలు కూడా మనం పరిశీలించవలసిన అవసరం ఉన్నది. రాష్ట్రంలో చాలా మంది ఎస్సి ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా అప్లికేషన్స్ పెట్టారు. లక్షల ధరఖాస్తులు వచ్చాయి. 20శాతం లబ్దిదారులు భరించాలి. కానీ, దళితులకు ఏ బ్యాంకు కాన్సెంట్ ఇవ్వలేదు. వాళ్లు అప్పు తెచ్చి బ్యాంకుల్లోవేశారు. రెండున్నర లక్షల మంది దళిత యువకులు ఈ రోజు ఎస్సి ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా అప్లికేషన్ పెట్టుకుంటే వేల మంది వాళ్ల డబ్బులను బ్యాంకుల్లో డిపాజిట్ చేసి సంవత్సరం అయింది. ఇప్పటివరకు ఎస్సి కార్పోరేషన్ ఇవ్వవలసిన సబ్సిడీ కానీ, మార్జిన్ మనీ కానీ వాళ్లకు అందలేదు. దీని మీద కూడా మంత్రిగారు సమాధానం చెప్పవలసినదిగా నేను కోరుతున్నాను. 2016-2017 సంవత్సరంలోనే ఎస్సి ఫైనాన్స్ కార్పోరేషన్ నిరుద్యోగ యువతరానికి ఏ మాత్రం లోన్స్ ఇవ్వలేదు. 2016-2017కు సంబంధించి ఎస్సి ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా మీరు విధించిన టార్గెట్ ఏమిటో చెప్పవలసిన అవసరం ఉన్నది. ఈ మార్చితో 2016-2017 ఆర్థిక సంవత్సరం కూడా ముగియనుంది. 2015-2016 సంవత్సరం నిధులే ఖర్చుకానప్పుడు, నిరుద్యోగులకు మీరు సహాయం చేయనప్పుడు 2016-2017 సంవత్సరంలో మీరు ఏ రకంగా దళిత యువకులను ఆదుకోవడానికి ముందుకు వస్తున్నారో స్పష్టం చేయవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను.

అంబేద్కర్‌గారి జయంతి సందర్భంగా జరుపుకున్న మీటింగ్ మినిట్స్‌ను మీరు ఏ రకంగా పాటిస్తున్నారు. ఎస్సిలకు సంబంధించిన కమ్యూనిటీ హాళ్ల విషయంలో, అక్కడ భూమి కొనుగోలు విషయం, వారి ఆర్థిక స్థితిగతులను మార్చడం కోసం మనం అనేక అంశాలను చర్చించడం జరిగింది. వాటన్నింటిని ఆ మీటింగ్‌లోనే వదిలేశాము. తరువాత ఫాలోఅప్ జరిగిందో లేదో మనకు తెలియదు. మమ్మల్ని పిలిచి మీటింగ్ పెట్టిన వాళ్లు లేరు. ఇంత వివక్షతను చూపించడం మంచి పద్ధతి కాదు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు మేము ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చాము. అప్పటి నుంచి వాళ్లు కనీసం రెండు నెలలకు ఒకసారైన మంత్రిగారి ఛాంబర్‌కు మమ్మల్ని పిలిచి మీటింగ్ పెట్టి ఈ కార్యక్రమాలు ఈ రకంగా జరుగుతున్నాయి, క్షేత్రస్థాయిలో ఉన్న లోపాలు ఏమిటో మమ్మల్ని అడిగి తెలుసుకునే వారు. ఆ విధంగా ఈ ప్రభుత్వం చేయవలసినదిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు రెసిడెన్షియల్‌స్కూల్స్ పెట్టారు. చాలా సంతోషం. చాలా మంచిగా చేస్తున్నారు. ఎందుకంటే దళితులు ఆర్థిక పరంగా విద్యాపరంగా ముందుకొస్తేనే వాళ్లు సమాజంలో అన్నింటిలో ముందుకు వస్తారు. అందుకోసం మహానుభావుడు ఎన్.టి. రామారావు గారు దళితుల గురించి ఆలోచించి మొత్తం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశారు. తెలంగాణ ప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసింది. మేము ఒక్క రెసిడెన్షియల్‌స్కూళ్లను మాత్రమే అడగడం లేదు. సామాజిక ఆర్థిక స్థితిగతులను మార్చే కార్యక్రమాలను మీరు చేపట్టకుండా దళితులకు కావలసిన భూముల మీద హక్కులు కల్పించకుండా ఉన్న భూములకు నీళ్లు ఇవ్వకుండా ఉంటే ఎలా? వారికి న్యాయం చేయవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు ఇటీవలే ఒక మాట అన్నారు. చేపలు పట్టడమే కాదు, పట్టించడం నేర్పాలి అని చెప్పారు. నేను కూడా అదే కోరుతున్నాను. మా ఆర్థికస్థితిగతులను మార్చే విధంగా మీరు కార్యక్రమాలు రూపొందించండి. దళితులను పారిశ్రామిక

వేత్తలుగా తయారు చేయండి. దళితులకు సంబంధించిన కాంట్రాక్టుల్లో రిజర్వేషన్‌ను ప్రకటించండి. అన్ని డిపార్ట్‌మెంట్లలో ఈ రోజు పెద్దపెద్ద కాంట్రాక్టుల ద్వారా పనులు జరుగుతున్నాయి. ఎంత శాతం దళితులకు ఆ పనుల్లో రిజర్వేషన్ కల్పిస్తున్నారు. ఎంత మంది దళిత కాంట్రాక్టర్లకు పనులు చేసే అవకాశం కల్పిస్తున్నారో స్పష్టం చేయవలసిందిగా కోరుతున్నాను.

దళితులకు సంబంధించి ప్రభుత్వం మూడుఎకరాల భూమి కొనుగోలు పథకం పెట్టింది. ఎందుకంటే మీరు ఐకెపి ద్వారా అనేక కుటుంబాలను సర్వే చేయడం జరిగింది. అసలు భూమి లేని వారికి మూడు ఎకరాల భూమి ఇస్తామని చెప్పారు. రెండు ఎకరాలు ఉన్న వారికి ఎకరం ఇస్తామని చెప్పారు. ఎకరం భూమి ఉన్న వారికి రెండు ఎకరాల భూమి ఇస్తామని చెప్పారు. కానీ, ఇప్పటి వరకు మీరు మూడున్నర నుంచి నాలుగు వేల ఎకరాలకు మించి ఎక్కువ భూమిని కొనుగోలు చేయలేదు. ప్రభుత్వం భూములు కొంత మంది దళారులు కూడా కొంటున్నారు. కాబట్టి ప్రభుత్వాన్ని కోరేదేమనగా, ప్రభుత్వం దళితులకు ఇస్తున్న భూముల విషయంలో దళారి వ్యవస్థ రాబోతున్నది. దాన్ని కూడా నియంత్రించండి. ఇప్పటికే నామ మాత్రంగా దళితులకు మూడు ఎకరాలకు సంబంధించిన అంశం ఉన్నది. ఆ భూమి కొనుగోలు మీద మీరు పూర్తిగా దృష్టి పెట్టమని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఉదాహరణకు నా నియోజకవర్గంలో కందుకూరు ఎస్‌సి కార్పోరేషన్ ద్వారా 300ఎకరాలు దళితులకు ఇవ్వడం జరిగింది. రెండు సంవత్సరాలయింది బోర్లు వేసారు మోటర్లు ఇవ్వలేదు. గతంలో ఇందిరా క్రాంతి పథకం ద్వారా నా నియోజకవర్గంలోనే ఎస్‌టిలకు యాతాలకుంట దగ్గర వాళ్లు బోర్లు వేయడం జరిగింది. కరెంటు లైన్లు ఇవ్వలేదు. మోటర్లు ఇవ్వలేదు. ఈ విధంగా నిరుపయోగంగా ఉన్న భూములకు నీళ్లు ఇచ్చే విధంగా మీరు ప్రయత్నం చేయవలసినదిగా కోరుతున్నాను. చాలా చోట్ల మూడు నుంచి 500ఎకరాలు దళితులకు కేటాయించిన భూములకు నీటి సౌకర్యం ఉండడం లేదు. వాటి మీద దృష్టి పెట్టవలసినదిగా కోరుతున్నాను. ఎందుకంటే దళితులు ఎవరి మీద ఆధారపడకుండా వారి భూమి మీద వారు ఆధారపడి స్వశక్తితో పెరిగే వ్యవస్థ ఉన్నప్పుడు ఆ భూములకు నీటి సౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలి. అలాంటి జిల్లాలు చాలా ఉన్నాయి. ఈ విషయాలన్ని క్షేత్రస్థాయిలో మేము మీకు చెప్పాలంటే ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన మూడు నెలలకు ఒకసారైన ఎస్‌సి ఎంఎల్ఏలతో మీటింగ్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాను. ఎందుకంటే ఇది రాజకీయాంశాలు కావు. దళితులకు, గిరిజనులకు భూముల మీద హక్కులు కల్పించాలి. ఎక్కడైతే దళితుల భూములు అన్యాక్రాంతం అయ్యాయో వాటిని గుర్తించి వారికి రక్షణ కల్పించే విధంగా ప్రయత్నం చేయాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి, గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

లిడ్‌క్యాప్ ఈ రోజు సక్రమంగా పనిచేయడం లేదు. అవి వేరే వాళ్ల చేతుల్లోకి పోయాయి. సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ద్వారా రెండున్నర లక్షల మంది దళిత నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు జతల బూట్లు ప్రభుత్వం ఇస్తున్నది. ఇలాంటి లిడ్‌క్యాప్‌ను మనం ప్రోత్సహించి వాళ్ల ద్వారానే షూ తయారు చేసే విధంగా మనం ప్రయత్నం చేస్తే పదివేల మందికి పైగా దళితులు ఉపాధి పొందే అవకాశం ఉంటుంది. ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచన చేయాలి. లిడ్‌క్యాప్‌ను బలోపేతం చేయాలని కోరుతున్నాను. ఐటిడిఎల్‌కు సంబంధించి ఈ రోజు ఐటిడిఎల్ జిల్లాల విభజనలో మైదానం ప్రాంతంలోకి కొన్ని షెడ్యూల్డ్ ఏరియా గ్రామాలు వచ్చాయి. ఆదివాసుల ఏరియాలో ఐటిడిఎల్ వ్యవస్థ ఉన్నది. దాన్ని ఈ రోజు జిల్లాల విభజనలో మైదానం ప్రాంతంలోకి ఆదివాసులు వచ్చి ఉన్నారు. ఆ ఆదివాసుల యొక్క జీవన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడటానికి వాళ్ల ఆర్థిక స్థితిగతులను మార్చడం కోసం ఐటిడిఎల్‌ను మనం బలోపేతం చేయవలసిన అవసరం ఉన్నది.

**3.10 మ.** ఆదివాసీల జీవన సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడ్డం కోసం, వారి ఆర్థిక స్థితిగతులను మార్చడం కోసం ఐ.టి.డి.ఎ.లను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. మారిన జిల్లాలకు అనుగుణంగా ఐ.టి.డి.ఎ.లను ఏర్పాటు చేస్తామా, పాత జిల్లాల్లో ఉన్న ఐ.టి.డి.ఎ.లను కంటిన్యూ చేస్తామా దానికి సంబంధించి కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఐ.టి.డి.ఎ. లో చేర్చిన కార్యక్రమాలతో పాటు గిరిజనులకు సంబంధించి ఎక్కడైతే షెడ్యూల్డ్ ఏరియాలు ఉన్నాయో అక్కడ అటవీ హక్కుల చట్టం ద్వారా వచ్చిన భూములను ఈ మధ్య ఫారెస్ట్ అధికారులు ట్రాక్టర్లు పెట్టి దున్నడం జరిగింది. ఈ విషయంలో శాంతి భద్రతలకు సంబంధించి ప్రతి సంవత్సరం ఒక సమస్యగా ఉంది. ఎక్కడైతే పట్టాలివ్వడం జరిగిందో ఆ పట్టాలన్నింటిని గుర్తించి ఒక శాశ్వత ప్రాతిపదికను వచ్చే వ్యవసాయ సీజన్ నాటికి ఫారెస్ట్ అధికారులకు, గిరిజనులకు మధ్య యుద్ధ వాతావరణం ఉండకుండా చూడాల్సిన అవసరం ఉంది. అందుకని అటవీ హక్కుల చట్టం మీద కూడా ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోబోతోందో స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది.

"హరిత హారం " క్రింద కూడా మనం మంచి కార్యక్రమాన్ని చేపట్టాము. చాలా మంది చెట్లు కొడితే పట్టాలు వచ్చాయి కదా మేము కూడా కొడతామనే ఒక దురభిప్రాయంతో ఉన్నారు. ప్రభుత్వం ఈ భూముల మీద కూడా ఒక స్పష్టమైన వైఖరిని కలిగి ఆ ఇచ్చిన పట్టాలను రాబోయే కాలంలో ఇంతవరకే ఇస్తామని ఒక సంకేతం పంపి వ్యవసాయానికి సంబంధించి ఇరిగేషన్ సౌకర్యాలు కల్పించే విధంగా చూడాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఎప్పుడో 30 సంవత్సరాల క్రితం ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగింది. దళిత వాడల్లో చాలా మంది పెళ్లిళ్లై ఇబ్బందికర పరిస్థితి వచ్చింది. అప్పటి ప్రభుత్వాలు ఆ సమస్యను పట్టించుకోలేదు. గతంలో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఇళ్ల స్థలాలు ఇచ్చే అవకాశం ఉండేది. దళిత వాడల్లో స్మశాన వాటికలకు సంబంధించి తీవ్రమైన సమస్య ఉంది. ఇళ్లస్థలాలకు సంబంధించి స్మశాన వాటికకు సంబంధించి తగు శ్రద్ధను సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ చేపట్టే విధంగా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ కె. చంద్ర శేఖర్ రావు:–** ఆర్.ఒ.ఎఫ్.ఆర్. పట్టాల గురించి మరొకసారి చెప్పండి.

**శ్రీ సండ్ర వెంకట వీరయ్య: –** చెట్లను నరికితే వారికి పట్టాలొస్తాయని చాలా మంది ఒక దురభిప్రాయంతో ఉన్నారు. గత ప్రభుత్వం అడవులు నరికిన వారికి పట్టాలు ఇచ్చింది. ఇప్పుడు కూడా నరికితే పట్టాలు ఇస్తారనే ఒక దురభిప్రాయంతో ఉన్నారు. ఈ పద్ధతి ట్రైబల్స్‌కే ఉన్నా చాలా మంది ఎస్.సి.లు ఇతర కులాలు కూడా ఈ అడవులను నరుకుతున్నారు. దాని మీద కూడా ఒక స్పష్టత ఇవ్వాలి. ఒక కటాఫ్ డేట్ పెట్టి ఆ తారీకు లోపల ఎవరికైతే పట్టాలిచ్చామో వారికి మనం రక్షణ కల్పిస్తూ ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన అభిప్రాయాన్ని చెప్పాల్సిన అవసరం ఉంది.

**శ్రీ కె. చంద్ర శేఖర్ రావు:–** వారు కరెక్ట్‌గా చెప్పారు, మొన్న సభలో కూడా చెప్పాను లేని ఒక కన్ఫ్యూజన్‌తో ఒక రకమైన ఇబ్బంది కలుగుతోంది. ఆర్.ఒ.ఎఫ్.ఆర్. పట్టాలేవైతే ఉన్నాయో వాస్తవానికి అవి భూమి పట్టాలు కావు. సుప్రీం కోర్టు ట్రైబ్యునల్ తీర్పు ప్రకారం, రాజ్యాంగం ప్రకారం, ఉన్న యాక్ట్ ప్రకారం అడవిగా ఒకసారి క్లాసిఫై అయిన భూమికి **కంపెన్సేటరీ** ల్యాండ్ ఇచ్చి మళ్లీ కంపల్సరీ అబాలిషేషన్ క్రింద హెక్టారుకు రూ.6 లక్షలు డబ్బు జమ చేస్తే తప్ప దాని క్లాసిఫికేషన్ మారదు. అంత తతంగము దాని వెనుక ఉంది. అప్పుడు కొన్ని పార్టీలు గుడ్డిగా అడవులను నరకండి ఏదో రకంగా పట్టాలు వస్తాయి, మేము మీ పక్షాన ఉన్నామని ప్రేరేపించే వారు. గౌరవ శాసన సభ్యులకు నా ప్రార్థన ఏమంటే వచ్చే బడ్జెట్ వరకు దీని మీద పూర్తి స్థాయిలో ఒక అవగాహన తీసుకు వద్దాము. ఉన్న వాస్తవ పరిస్థితి ఏమంటే మన రాష్ట్రంలో దాదాపు 25 శాతం అటవీ భూములు రిజర్వ్‌డ్ ఫారెస్ట్‌ల క్రింద ఉన్నట్టుగా మనకు కాగితాల్లో లెక్క ఉంది. దామరచర్ల దగ్గర వాటర్ ఉండడంతోపాటు, అది ఫారెస్ట్ ల్యాండ్ అయినందున ఒక అల్ట్రా మెగా ప్లాంట్ పెట్టాలని నిర్ణయం తీసుకున్నాము. ఫారెస్ట్‌కు డబ్బు కట్టి దాని ప్రత్యామ్నాయ స్థలాన్ని కూడా ఫారెస్ట్‌కు ఇచ్చాము. అంతా అయి పోయిన తరువాత భూమి మీదకు వెళ్లబోతే మళ్లీ ధర్నాలు ఇదేమంటే వందల వేల మంది జనం అక్కడ భూమి దున్నుతున్నారు. కరెంట్ శాంక్షన్ అయింది, బోర్లు వేశారు, మోటార్లు పెట్టారు తోటలు వేశారు అవి పెరుగుతున్నాయి. దాంట్లో దళితులు, బి.సి.లు అందరూ ఉన్నారు. రెవెన్యూ రికార్డులో మాత్రం ఆ అటవీ భూమిని ఖాళీగా చూపిస్తున్నారు. అక్కడ కృష్ణా నదిలో వాటర్ నిరంతరం లభ్యతలో ఉంటుంది. నాగార్జున సాగర్ ఆయకట్టులో రీ జనరేట్ వాటర్ కూడా ఉంటుందని నీటి లభ్యతకు ఢోకా లేదనే ఉద్దేశంతో పెట్టుకున్నాము. అయితే అక్కడ జనాలు మేము వెళ్లి పోతాము పవర్ ప్లాంట్ పెట్టండి, రెగ్యులర్‌గా ఇచ్చే కంపెన్సేషన్ మాకు ఇవ్వాలని వారంటే మళ్లీ వారికి డబ్బులు కట్టిచ్చాము. మనం ప్రైవేట్ ల్యాండ్ కొనుక్కున్నా బాగుండేది, ఇటు, అటు డబ్బులు పోయాయి, సమయం వృధా అయిందని నేను మంత్రి గారితో అన్నాను. దీని మీద వాస్తవ పరిస్థితి ఏమంటే పరిశీలన చేస్తే రిజర్వ్ ఫారెస్ట్ ఎంత అని చూపించారు, ఎంత భూమి ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ కబ్జాలో ఉంది? ఎంత అన్యాక్రాంతమైందనే విషయాన్ని బడ్జెట్ సెషన్‌లో తప్పకుండా సభ ముందుకు తీసుకు వస్తాను. వాస్తవంగా 10, 11 శాతం కంటే ఎక్కువ రిజర్వ్ ఫారెస్ట్ భూమి లేదు. పేరుకు మాత్రం 24, 25 శాతం రిజర్వ్ ఫారెస్ట్ ఉన్నట్లు చూపిస్తున్నారు. గ్రీన్ కవర్ లేకపోతే ఎకలాజికల్ ఇన్‌బ్యాలెన్స్ దెబ్బ తింటుంది. చాలా ముఖ్యమైన సబ్జెక్టు. భావి తరాలకు ఎంత సంపద ఇచ్చినా బ్రతక గలిగే పరిస్థితుల్లో ఇస్తేనే అది గొప్ప. సభ దీని గురించి ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. తెలంగాణ కొత్త రాష్ట్రం కాబట్టి ఆంధ్ర ప్రదేశ్ నుంచి వచ్చే వరకు మన ముందున్న పరిస్థితి ఇది. ఆర్.ఒ.ఎఫ్.ఆర్. మీద మనమంతా కలిసి చర్చించి ఒక స్పష్టత తీసుకు వద్దాము. దాని ప్రకారం ముందుకు వెళదాము. అడవి నుంచి ఉత్పత్తి ఉపాధి తీసుకోవాలి తప్ప భూమి పట్టా రాదనే విషయము ఆర్.ఒ.ఎఫ్.ఆర్. లో ఇచ్చిన పట్టాలలో వ్రాసి ఉంటుంది. దాని మీద స్పష్టత అది. మొత్తం అడవీ భూమి ఎంత, దాంట్లో మిగిలింది ఎంత, ఆర్.ఒ.ఎఫ్.ఆర్. ఎంత అనే వాస్తవాలు చూసి దాని మీద ఒక నిర్ణయానికి వద్దాము.

**శ్రీ సండ్ర వెంకట వీరయ్య: –** షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న గిరిజనుల కోసం ఒక సలహా మండలి ఉన్నట్టుగా దళిత శాసన సభ్యులకు కూడా ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన ఒక సలహా మండలి ఉండే విధంగా చూడాలి. 2009లో కూడా నేను ఈ సభలో ఉన్నాను. అప్పుడు మూడు నాలుగు నెలలకొకసారి ఎస్.సి. ఎమ్.ఎల్.ఏ.లతో సంబంధిత మంత్రి గారు మీటింగ్ పెట్టేవారు. ఇప్పటి వరకు అలాంటి అవకాశం రాలేదు అలాంటి అవకాశం కల్పించాలని కోరుతున్నాను. చాలా చోట్ల 300 నుంచి 400 ఎకరాల భూములున్నాయి. అక్కడ ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా బోర్లు వేశాము. కొన్ని చోట్ల కరెంట్ లైన్ ఇవ్వలేదు, కొన్ని చోట్ల మోటర్లు పెట్టలేదు. షెడ్యూల్ ఏరియాలో ఇందిరా జల ప్రభ క్రింద బోర్లు వేశారు. మా సత్తుపల్లి వేపాయ గూడెం దగ్గర 400 ఎకరాలు ఒకే చోట ట్రైబల్స్‌కు ఉంది. కందుకూరులో ఒకే చోట 300 ఎకరాలు ఎస్.సి.లకు ఉంది. అక్కడ బోర్లు వేశాము కానీ మోటర్లు ఇవ్వలేదు. రెండు సంవత్సరాల నుంచి ఆ బోర్లు నిరుపయోగంగా ఉన్నాయి. ఇందిరా క్రాంతి పథకాన్ని గత ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. అలాంటివి గుర్తించి మనం కొంచెం పెట్టుబడి పెడితే భూముల్లోకి నీళ్లు వచ్చి ఆర్థిక వనరులు పెరగడానికి అవకాశం ఉంటుంది.

ఎస్.సి. ఫైనాన్స్ కార్పొరేషన్‌కు సంబంధించి ఒక స్పష్టత ఇవ్వండి. 2015-16 సంవత్సరంలో 80 శాతం ప్రభుత్వం ఇచ్చింది. 20 శాతం బ్యాంకర్లు ఇవ్వాలి, కాని వారు ఇవ్వలేదు. ఆ లబ్ధి దారులే డబ్బులు కట్టారు. బ్యాంకుల్లో డిపాజిట్ చేసి 9 నెలలు అయింది. అమౌంట్ మాత్రం లబ్ధిదారులకు అందలేదు. దాని మీద కూడా ఒక స్పష్టత ఇవ్వండి. 2015-16 ఇంకా అమలు కాలేదు. 2016-17 మార్చి కూడా ముగుస్తుంది. విద్యా సంస్థల్లో అమ్మాయిల డ్రాపౌట్స్ పెరుగుతున్నందున ప్రత్యేకించి అమ్మాయిల కోసం జిల్లాకు ఒక రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేశాము. ఎస్.సి. జనాభా ఉన్న నియోజక వర్గాలు వెనుకబడి ఉన్నాయి కాబట్టి సెకండ్ ఫేజ్‌లో కూడా అమ్మాయిల కోసం రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేసే విధంగా పరిశీలన చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. ఎస్.సి. ఎస్.టి. సబ్‌ప్లాన్ కోసం చేసిన చట్టంలో పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేయడానికి తగు సూచనలు సలహాలు తీసుకోవడానికి ఒక ప్రయత్నం చేయాలి. ఈ చట్టాన్ని యధాతథంగా మనం అమలు చేస్తున్నాము. మారిన పరిస్థితులకు అనుగుణంగా గతంలో చేసిన చట్టాన్ని మార్చడానికి ఏమన్నా అవకాశం ఉందా చూడుమని మీ ద్వారా కోరుతూ, ఈ సబ్‌ప్లాన్ అమలు కోసం ఆర్థిక శాఖలో ఒక ప్రత్యేకమైన అధికారిని వేసి పరిశ్రమలకు అనుమతి ఇవ్వకపోతే ఏ రకంగా చర్య తీసుకుంటున్నామో అలాగే ఎస్.సి., ఎస్.టి. సబ్ ప్లాన్ అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించిన శాఖాధిపతుల మీద చర్య తీసుకోవాలని మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**3.20 మ.** ఈ సబ్‌ప్లాన్ అమలు కోసం ఆర్థిక శాఖలో ఒక ప్రత్యేకమైన అధికారిని నియమించాలి. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలుచేయడంలో నిర్లక్ష్యం వహించిన శాఖాధిపతుల మీద చర్యలు తీసుకునే విధంగా చూడాలని మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

**శ్రీ రసమయి బాలకిషన్ (మానకొండూరు):-** అధ్యక్షా, నా చరిత్ర రాయడానికి, నీ చేతిలోని కలం కదలకపోతే, నా చరిత్ర చెప్పడానికి నీ పెదాలు కదలకపోతే నా చరిత్ర నేనే రాసుకుంటాను అన్నటువంటి గుర్రం జాషువా లాగ, ఎవరి జాతి చరిత్రకు వారే కథానాయకులు కావాలన్నటువంటి ఒక మహా సంకల్పానికి, తెలంగాణ దళిత ఎజాండాను తెలంగాణ ఎజెండాగా పెట్టుకొని, దళిత అభివృద్ధినే తెలంగాణ అభివృద్ధిగా భావించుకొని, దళిత సంక్షేమానికి ఆధునికమైనటువంటి సంస్కరణలు చేపట్టినటువంటి గౌరవ ముఖ్యమంత్రి గారికి దళిత బిడ్డగా వందనాలు తెలుపుతున్నాను. ఎందుకంటే, దళితుడు అన్నం లేకుండా కూడా బతకగలడు కాని ఆత్మగౌరవం లేకుండా బతకలేడనే సత్యాన్ని ఈ నిండు సభలో నేను చప్పదలుచుకున్నాను. ఈ దేశానికి వ్యవసాయాన్ని పరిచయం చేసింది ఒక దళితుడు. ఈ దేశానికి తొండం, బొక్కెన కనిపెట్టి వ్యవసాయాన్ని పరిచయం చేసిన శాస్త్రవేత్త ఒక దళితుడు. నీటి నిలువ తెలియజేసినటువంటి నీరడి ఒక దళితుడు. ప్రపంచానికి, సంగీతాన్ని, తన డప్పుతో పరిచయం చేసినటువంటి సంగీత విధ్వాంసుడు దళితుడు. ఆది జాంబవంతుని కాలం నుండి నేటి ఆధునికమైన సమాజం వరకూ, అనేక సంవత్సరాలుగా, నా చిన్న తనం నుండీ అసెంబ్లీలో అనేక సందర్భాలలో జరిగిన చర్చలను విన్నాను. అసెంబ్లీలో చర్చలు పెట్టుకోవడం, అయిదు సంవత్సరాలకొకసారి ఎన్నికలు రావడం, ఓట్లు వేయడం, మళ్లీ ఎన్నికలు వచ్చే సమయానికి దళితుల పేర్లు చెప్పుకొని ఓట్లు అడుక్కున్న వారున్నారు. దళితులను ఓట్లు వేసే కూలీలుగా భావించుకున్నటువంటి పార్టీలను కూడా నేను చూశాను. ఒక మహామేధావి ఇక్కడ గతంలో ఉపసభాపతిగా పనిచేసిన మా అన్న ఒక మాట చెప్పారు. నాకు ఒక సందర్భం గుర్తు వచ్చింది. నాకు ఆశ్చర్యం వేసింది. నాకు కూడా బాధ కలిగింది. భారతదేశానికి

స్వాతంత్ర్యం తీసుకొచ్చిపెట్టినటువంటి మహాత్మా గాంధీకి సంబంధించి డర్బన్ జరిగినటువంటి అవమానకరమైన సంఘటనను గుర్తు చేసుకోవడం భావ్యమే. ఇందాక నేను చెప్పినట్లుగా మనకు ఆత్మాభిమానం ఎక్కువ ఉంటుందని వారు గుర్తుచేశారు. భారత రాజ్యాంగాన్ని రాసినటువంటి అంబేద్కర్‌ను కూడా తొలి ఎన్నికల్లో ఓడించిన పార్టీ కూడా ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవలసిన అవసరం ఉందని మీ ద్వారా నేను గుర్తుచేస్తున్నాను. వారైనా, నేనైనా, దళితులు ఎవరైనా పర్వాలేదు, దళితులు అభివృద్ధిలోకి రావాలని కోరుకుంటున్నాము. దళితులందరూ అన్ని రంగాలలో ముందుండాలని అందరం కోరుకుంటున్నాము. ఇది పార్టీలతో నిమిత్తం లేనటువంటి అంశం. ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఎన్నో సంవత్సరాలయ్యింది. ఇన్ని సంవత్సరాలుగా దళిత వాడలు ఎక్కడున్నాయి అంటే, కళ్లు మూసుకొని చక్కగా పోతే, ఎక్కడైతే నీ కాళ్ల కింద బురద మట్టి అంటుతుందో, ఎక్కడైతే ఎంగిలి మెతుకుల కోసం కుక్కలు కొట్లాడుతుంటాయో, ఎక్కడైతే పిల్లలు అనారోగ్యంగా కనబడతారో, ఎక్కడైతే దుర్వాసన వస్తుందో అవే దళిత వాడలు అని చెప్పినటువంటి సందర్భాన్ని ఇన్ని సంవత్సరాలుగా చూస్తున్నాము. ఇక జరగాల్సింది ఏమిటంటే, ఎక్కడైతే అయిదు వేళ్లు పెట్టి చూపించి, అదిగో అక్కడ దళిత వాడలు అభివృద్ధి చెందాయని చూపించే దశకు తీసుకెళ్లాలనే ఒక మహాసంకల్పానికి శ్రీకారం చుట్టింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. దళితుడు, రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, సాంస్కృతికంగా ఎదిగినప్పుడు ఆత్మగౌరవం సాధ్యం అవుతుందని భావించినటువంటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కొన్ని నూతన భావాలకు శ్రీకారం చుట్టిన సందర్భాన్ని గుర్తుచేస్తున్నాను. ఆత్మగౌరవం ఎక్కడ ఉంటుంది అధ్యక్షా? ఏ పొలాలలో కూలీలుగా పనిచేశారో, ఏ తల్లి అయితే బురద మట్టిలో దిగి, బురద పిసికి, నాట్లు వేసి కలుపులు తీసి, కోతలు కోసి, మోపులు కట్టిందో, ఆ పొలానికి యజమానురాలిగా నిలబడినప్పుడు మాత్రమే దళితులకు ఆత్మగౌరవం జరుగుతుందన్నటువంటి వాస్తవాన్ని మనం గుర్తుచేసుకుంటున్నాము. నాకు నా తండ్రి గుర్తొస్తున్నాడు. పావలా పైసా కోసం డప్పు చంకన వేసుకొని, కాలికి గజ్జెలు కట్టుకొని, పావలా కింద పడేసినప్పుడు, డప్పు కొడుతున్నప్పుడు నొసలకు బొబ్బలు కడితే, పావలాను నొసటతోని అద్దుకొని భూమిని ముద్దాడిన నా తండ్రి భూమి యజమాని అయ్యాడు అధ్యక్షా. ఆత్మగౌరవం ఎక్కడ ఉంటుంది అధ్యక్షా? ఏ పొలంలో నాగలి దున్నాడో, ఏ పొలంలలో కోతలు కోసాడో, ఏ పొలంలో అయితే కుప్పనూడ్చాడో, ఏ పొలంలో, పంటను పండించాడో, ఏ పొలంలో పండించిన పంటను బండికి ఎత్తాడో, అ బండికి యజమాని చెయ్యాలని, పంట పండిన భూమికి యజమానిని చెయ్యాలని భూపంపిణీకి శ్రీకారం చుట్టడం జరిగింది. భూమి ఉంటే చాలు, కన్నతల్లి ఎదురుగా ఉన్నట్లు అధ్యక్షా. నాకు ఒక సందర్భం గుర్తొస్తోంది. కొంత మంది చాలా చెప్పారు, లెక్కలు చెప్పుకున్నారు. నేను లెక్కల వైపు వెళ్లను అధ్యక్షా. నా కళ్ల ముందు లెక్కలు కనపడడం లేదు. నేను చేసిన భూపంపిణీ కార్యక్రమం ద్వారా మూడెకరాల భూమి మాత్రమే నా కళ్ల ముందు మెదులుతోంది, ఆ భూమి ద్వారా సంతోషంగా బతుకుతున్నటువంటి నా తల్లి మొకం మాత్రమే నాకు కనబడుతోంది. ముఖ్యమంత్రి గారు ఒక్కటే చెప్పారు. భూములకు వెలకట్టకండి, ఎంత డబ్బైనా ఫరవాలేదు, దళితులకు కొని ఇవ్వండి అని చెప్పినటువంటి ముఖ్యమంత్రి మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అధ్యక్షా. ఇక్కడ నా వాళ్లు ఉన్నారు. మా సర్పంచ్‌లు వచ్చి కూర్చున్నారు. మా ఎంపీపీలున్నారు. వాళ్లందరి సాక్షిగా నిజాలు చెప్పదలచుకున్నాను. మా ఇల్లంతకుంట మండలంలోనే 520 ఎకరాల భూ పంపిణీ చేసిన విషయాన్ని ఒక ఎంఎల్‌ఏగా సగర్వంగా మీ ముందు పెడుతున్నాను. భూములంటే ఎట్లాంటి భూములు అధ్యక్షా? చాలా మంది చెప్పారు, లెక్కలు తీశారు, మేము భూపంపిణీ చేశామని అన్నారు. యస్, చాలా మంది చెప్పుకున్నారు. భూసంస్కరణలు అంటే ఎట్లా ఉండాలి అధ్యక్షా? మా ఊరైన రావురుకులలో కూడా భూపంపిణీ కార్యక్రమం జరిగింది. ఇప్పటికీ మాకు పావు ఎకరం భూమి అక్కడ ఉంది. చిన్నప్పటి నుండి అంటే ఇందిరమ్మ ఉన్నప్పుడు మాకు పావెకరం భూమి ఇచ్చారు. అక్కడ ముళ్లు, కంపలు, బల్లి పాతరలు, బల్లిగుడ్లు ఉన్నాయి. మా అయ్య ఆ భూమిలో రాళ్లు ఏరీ ఏరీ, దానికి సగం అప్పుచేసుకొని, చప్పుడు చెయ్యక బొంబాయి పొయ్యాడు. మేమిచ్చిన భూమిలో ఇప్పటివరకూ మేము రాయిని తీసిన సందర్భం చూడలేదు. ఇది నా ఒక్కడి ఆవేదన కాదు. ఏ పల్లెను, ఊరును కదిలించినా, ముందున్న భూపంపిణీ కార్యక్రమం ఎట్లా ఉంది, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత భూపంపిణీ కార్యక్రమం ఎట్లా ఉందని అడిగితే వారు చెబుతారు. ఊరికే ఇవ్వలేదు అధ్యక్షా, భూపంపిణీ చేసి బాజాప్తా దాంట్లో బోరు వేసి, విత్తనాలు వేసిం ఏ విత్తనాల ద్వారా అయితే రాబడి వచ్చే అవకాశం ఉందో, ఆ విత్తనాలను ప్రభుత్వం ఇచ్చి దానికి పెట్టుబడి కూడా నా ప్రభుత్వమే పెట్టి , ఒక సంవత్సరం వరకూ బాధ్యతను ప్రభుత్వం భరించి భూపంపిణీ కార్యక్రమం చేశారు. దానితోనే వదలలేదు అధ్యక్షా. పండినటువంటి పంట తీసకొని, మార్కెట్‌కు వచ్చినటువంటి దళితులను మార్కెట్ కమిటీ ఛైర్మన్‌లను చేసిన చరిత్ర ప్రపంచంలో ఎక్కడైనా ఉందా? బస్తాలు మోసినటువంటి అవ్వ, బస్తాలు మోసినటువంటి అయ్య,

మార్కెట్ కమిటీకి ఛైర్మన్లు అయిన చరిత్రను ఎందుకు గుర్తు చేయడంలేదో నాకు అర్థం అవ్వడం లేదు. మనం దళిత బిడ్డలం. మనకు దక్కినటువంటి గౌరవం గురించి మనం చెప్పుకోవాలి.

3.30 మ. కాబట్టి ఇవ్వాళ దళితులను ఒకవైపు పాలితులుగా, రైతులను భూయజమానులుగా తీర్చిదిద్దుకొని అభివృద్ధి దశలోకి తీసుకపోతున్న సందర్భాన్ని మనం గుర్తు చేసుకోవాలి. ఈ భూపంపిణీతోనే మా తెలంగాణ రాష్ట్రమంతా దళితులకు మేం చేస్తున్నామని చెప్పలేదే? భూయజమాని అయిన మా మల్లయ్య కొడుకును పెద్ద చదువులు చదివించాలనే ఆలోచనతో మంచి సంస్కరణలకు శ్రీకారం చుట్టుకున్నాం కదా! వాటి గురించి కూడా ఒక మాట మాట్లాడుకోవాలి అధ్యక్షా. వాటి గురించి కూడా లెక్కలు తీయండి.

నా అనుభవం గురించి చెబుతాను. మా నాయన ఒక పటేల్ దగ్గర జీతానికి ఉన్నారు. ఒకరోజు రాత్రి రెండు గంటలకు మా నాయన ఇంటికి వస్తే మా అవ్వ ఎక్కడికి వెళ్లావురా అని అడిగితే మా పటేల్ కొడుకు అమెరికా వెళ్తుంటే గాలి మోటారు ఎక్కించడానికి వెళ్లాను అని చెప్పాడు. పటేల్ కొడుకును గాలి మోటారు ఎక్కించి, చదువుకోని మా అన్నను బొంబాయి బస్సు ఎక్కించిన రోజులు అనుభవించాను, చూశాను. పటేల్ కొడుకు ఏ యూనివర్సిటీలో చదువుతున్నాడో మా మల్లయ్య కొడుకు కూడా ఇప్పుడు అదే యూనివర్సిటీలో చదువుతున్నాడు. అటువంటి చరిత్ర గురించి మనం మాట్లాడుకోవాల్సిన అవసరముంది. అమెరికా, లండన్, జర్మనీ, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలకే కాక ప్రపంచంలో ఎక్కడ ఆధునిక విద్య ఉన్నదో అక్కడ దళిత బిడ్డలు చదువుకోవడానికి వెళ్లేందుకు వీలు కల్పించే సంకల్పానికి శ్రీకారం చుట్టుకున్నాం. అనేక మంది విద్యార్థులు విదేశాలకు వెళ్లి చదువుకుంటున్న సందర్భాన్ని కూడా మనం గుర్తు చేసుకోవాలి కదా! దళితులు విదేశాలలో చదువుకొని స్ఫూర్తిగా నిలబడగలుగుతున్నారు. మధ్యలోనే చదువు ఆగిపోయి, ఊరికి వెళ్లి నేనేం చేయాలి, నా బతుకు ఇంతేనా అని అనుకుంటున్న దళిత బిడ్డలకు మీ స్థానం ఇక్కడ కాదు, బాబాసాహెబ్ అంబేద్కర్ విదేశాలలో ఎలా ఉన్నత విద్యను అభ్యసించారో మీరు కూడా అక్కడికి వెళ్లి చదివేలా మేమున్నామంటూ ప్రభుత్వం చేయూతనిస్తుంది. దళితులు అభివద్ధి చెందాలంటే వారిలో విద్యాభివృద్ధి జరగాలని బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పారు. వారి ఆలోచనను గుర్తిస్తూ హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఆకాశమంత ఎత్తులో వారి ఆలోచనలను నిలబెట్టుకొని వారి ఆలోచన భావవ్యాప్తిని ప్రజలకు అందిస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్రానిది కాదా అధ్యక్షా! ఇలా చెప్పుకుంటూ పోతే మనం చాలా విషయాలు చెప్పుకోవాల్సినవి ఉన్నాయి. విదేశాలకు వెళ్లే విద్యార్థులతోనే కాదు.

ఒక్కరోజైనా అవతలివైపు నుంచి ఒక్క నిజమైన మాటను కొత్తగా ఎమ్మెల్యేగా సభకు వచ్చిన నేను వినలేనా అని అనిపిస్తుంది. వారు చెప్పే అబద్ధాలు ఎన్ని రోజులు వినాలని అనుకున్నాను. ఒక్క నిజాన్ని అందరూ ఒప్పుకోవాలి. నేను కూడా గతంలో హాస్టల్‌లో చదువుకున్నవాడినే. ఈటెల రాజేందర్, జోగు రామన్నతోబాటు ఇక్కడున్న దళితులలో చాలా మంది హాస్టల్‌లో చదువుకున్నారు. ఎస్సీ హాస్టళ్లు అంటే అంటరానివారు ఉంటారనే నిజాన్ని మేం జీవితంలో అనుభవించాను. హాస్టళ్లలో సాంబారు, కిచిడీ, పచ్చిపులుసు మేం తిన్నాం. దొడ్డు బియ్యం, పచ్చిపులుసు తిని పెదాలు పుచ్చిపోతే, చేతులకు గోకుడైతే ఇంటికివెళ్లి నేను హాస్టల్‌కు వెళ్లను అన్నప్పుడు హాస్టల్‌కు వెళ్లకపోతే నీకు చదువు లేదు అని మా అయ్య నన్ను తీసుకెళ్లి జీతానికి పెడితే మూడు సంవత్సరాలు జీతానికి పనిచేశాను. ఆ విషయాలన్నీ గుర్తు చేసుకున్నాను. అక్కడికి వెళితే బతకలేం. ఇక్కడికి వెళితే చదువుకోలేం. వాటి రెండింటి మధ్య మానసిక సంఘర్షణను అనుభవించిన పసి బాల్యం నా కళ్లముందు కనపడుతుంది.

తెలంగాణ వస్తే ఏమొస్తది అంటే తెలంగాణ వస్తే ఇదొస్తది. ఆధునికమైన సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యావిధానాన్ని ఒకసారి తీయండి. ఆర్.ఎస్.ప్రవీణ్‌గారు ఇక్కడే ఉన్నారు. సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలల పర్యవేక్షణ కేసీఆర్‌గారు తన సొంత పిల్లలమీద ఎంత శ్రద్ధ పెట్టారో దళిత పిల్లలమీద అంతే శ్రద్ధపెట్టిన విషయాన్ని మనం ఎలా మరచిపోగలం అధ్యక్షా! అవకాశమే వస్తే ప్రపంచంలోని మేలైన విశ్వవిద్యాలయాలలో మన రాష్ట్రానికి చెందిన దళిత, గిరిజన విద్యార్థులు చదువుతుంటే చాలా ఆనందమేస్తుంది. మా ఎరుకల పిల్లలు, గోండు పిల్లలు, లంబాడోల్ల పిల్లగాళ్లు, హరిజనుల, గిరిజనుల పిల్లలు ప్రపంచంలోని విశ్వవిద్యాలయాలకు వెళ్లేందుకు బ్యాగులు, పుస్తకాలు పట్టుకొని వెళ్లి చదువుకుంటుంటే నాకెంతో ఆనందమేస్తుంది. మనం ఆ విధంగా సాధించుకున్నాం. ఎంత అద్భుతాన్ని ఆవిష్కరించామో గమనించాలి. అవకాశమే వస్తే ఎవరెస్ట్‌లాంటి ఎత్తైన శిఖరాన్ని ఎక్కిన దళిత పిల్లల సంగతి మనకు కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది. అటువంటి పిల్లలను ఆదుకోవాలి, ప్రోత్సహించాలి. మరింత దళిత పిల్లలకు స్ఫూర్తిగా నిలవాలనే ఆలోచనతో ఉండాలి. దళితపిల్లలు వస్తే చాక్లెట్లు ఇచ్చి ఫోటోలు తీయించి పేపర్‌లో వేసుకొనే సంగతి చూశాను. నేను బాగా పాటలు

పాడినపుడు కూడా నన్ను అలుముకున్నారు, అభినందించారు. ఆ నాయకుల పేర్లు చెప్పను.

ఎవరెస్ట్ శిఖరాన్ని అధిష్ఠించిన దళిత, గిరిజన పిల్లలను, వారి కుటుంబాలను గుర్తుపెట్టుకొని దళితులు, గిరిజనులు విదేశాలలో విద్యఅభ్యసించేందుకు ప్రభుత్వం అందిస్తున్న 20 లక్షల రూపాయలను చూసి కళ్లలో నీళ్లు నింపుకొన్న సందర్భాన్ని మనం మరచిపోగలమా? పూర్ణ, ఆనంద్ తల్లిదండ్రులకు ప్రభుత్వం అందించిన 20 లక్షల రూపాయలను, ఆ రెండు కుటుంబాలకు చెరో ఐదెకరాల భూమి కేటాయింపును చూసినపుడు మా కళ్లలో బాబాసాహెబ్ అంబేద్కర్ కనబడుతున్నారని ఆ పిల్లల తల్లిదండ్రులు ఆనందంతో కన్నీళ్లతో చెప్పిన మాటలు నాకు మళ్లీ మళ్లీ వినబడుతున్నాయి. నిండు సభ సాక్షిగా ఆ విషయాలను గుర్తుచేసుకోవాల్సిన అవసరముంది. ఒక్క చదువుతోనే మనం సంతృప్తి చెందుతున్నావమా? ఒకవైపు దళితులను భూయజమానులను చేసుకున్నాం. మరొకవైపు ఉన్నతవిద్యను అందిస్తున్నాం. ఆధునిక విద్యను అభ్యసించినవారిని పారిశ్రామికంగా కూడా ప్రోత్సహించాలనే ఆలోచనతో నూతన పారిశ్రామిక విధానానికి శ్రీకారం చుట్టుకున్నాం.

మనం ఉద్యమ సమయంలో బట్టలు మాసిపోయిన మల్లయ్యను పిలిచి ఏం చేస్తున్నావు అంటే ఫలానా కంపెనీలో మెకానిక్‌గా, మరో విధంగా పనిచేస్తున్నానని చెప్పేటోడు. దళితుల, కూలీల బిడ్డలు ఏ కంపెనీలలో పనిచేస్తున్నారో అలాంటి కంపెనీలను దళితులు, గిరిజనులు ప్రారంభించుకొనేందుకు ఆధునిక నూతన పారిశ్రామిక విధానాన్ని మనం ప్రకటించుకున్నాం. వారు ఎదగాలంటే, నూతన పారిశ్రామిక విధానంలో వారికి ప్రోత్సాహకం ఇవ్వాలి. వారు పరిశ్రములు పెట్టాలంటే వారిని ఎవరు నమ్ముతారు, వారికి ఎవరు పెట్టుబడి పెడతారు? పది రూపాయలు కూడా అప్పు పొందలేనివారికి ప్రభుత్వమే బాధ్యత తీసుకొని వారిని అన్ని విధాలా ప్రోత్సహించేందుకు, వారు పరిశ్రమలను నెలకొల్పేందుకు భూములు కూడా కేటాయించి అభివృద్ధి చేసుకుంటున్నాం. ఒకవైపు భూ పంపిణీ, మరోవైపు విద్యాపరంగా, ఇంకోవైపు దళితులను పారిశ్రామికంగా అభివృద్ధి చేసుకుంటున్నాం. ఒక్కొక్కటి లెక్కపెట్టుకుంటూ పోతే ఇపుడు చుక్కలు లెక్కపెట్టుకున్నట్లే.

చాలా మంది నాయకులు ఆచరించమని చెబుతుంటారు. కానీ తాను ఆచరించిన తరువాత మమ్మల్ని ఆచరించమని చెప్పే నాయకుడు కేసీఆర్ గారు. ఇక్కడ మా హరీశ్ అన్న ఉన్నాడు. ఈ విషయాలను నేనెందుకు గుర్తు చేస్తున్నానంటే, 25 సంవత్సరాల క్రితం దళిత చైతన్య జ్యోతి ద్వారా తన భూమిని పంపిణీ చేసి తెలంగాణ వచ్చిన తర్వాత ఏకంగా అమలుచేస్తున్న మన నేత ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు. తెలంగాణ ఊరికే వచ్చింది కాదు. ఎన్నో త్యాగాల సాక్షిగా, పోరాటాల సాక్షిగా ఒక్కొక్కటి యాది పెట్టుకొని తెలంగాణ వస్తే ఏమి చేయాలి, ఏమి చేసుకోవాలని యాది చేసుకుంటూ అమలుచేసుకుంటున్నాం. మిషన్ భగీరథ కింద అందించే నీరు కూడా ముందుగా దళితవాడల గొంతు తడిపిన తర్వాతనే ఎక్కువ కులాలకు ఇవ్వాలని ఆలోచన ఎవరికి వస్తుంది? నేను చెబుతుంటే రసమయి పాటగాడు, మాటగాడు కాబట్టి మస్తు చెప్తుండు అంటుండ్రు. నాకు నిజాలు చెప్పడం తప్ప అబద్ధాలు చెప్పడం చేతకానివాడిని. నా ఉద్యమ కాలం అంతా కూడా తెలంగాణ ఏవిధంగా వివక్షకు గురైందో చెప్పాను. మీరు గుర్తు చేసుకోండి. సిద్దిపేట మార్కెట్‌లో ఎన్నో సంవత్సరాల క్రితమే దానయ్య అనే ఒక ఎస్సీని జనరల్‌లో ఛైర్మన్‌గా ఎంపిక చేసి అన్ని మార్కెట్లలో అదే పద్ధతిని ఇప్పుడు అమలు చేస్తున్న నేత కాదా? ఇవన్నీ మనం గుర్తు చేసుకోవాలి. కొన్ని నిజాలను మనం అంగీకరించాలి. ఏమైనా అంటే ఇవి అందులోకి ఎట్లా పోయాయి, ఇవి ఇందులోకి ఎట్లా పోయాయని అంటున్నారు.

**3.40 మ.** వచ్చినా కూడా మా దళితులకు ఏమి జరిగిందనే విషయాన్ని గుర్తుకు పెట్టుకోవాలి. ముఖ్యమంత్రి గారిక్కడ లేరు కానీ నేను వారికి శిరస్సు వంచి పాదాభివందనాలు తెలియజేస్తున్నాను. పుట్టగానే తనకన్నా ముందు చనిపోయాడనో, తన ఇల్లు బాగలేదనో, తన ఇంట్లో ఏమో జరిగిందని, పుట్టినటువంటి బిడ్డకు పార్వతి, దేవక్క, దుర్గమ్మ, మైసమ్మ అని దేవుని పేరు పెట్టుకొని, పుట్టుకతోనే దేవతగా విడిచిపెట్టి నీ బ్రతుకంత దేవతగానే ఉండాలని విడిచిన దళితులు ఈ రోజు యాదిగి వస్తున్నారు. ముసలి వాళ్లు దగ్గరికి వచ్చి బిడ్డా నేను జోగినిని అయ్యాను, నన్ను దేవుడికి విడిచిపెట్టారని చెప్పారు. అలాంటి తల్లులను గుర్తుపెట్టుకొని వారికి సేవ చేయడమంటే తెలంగాణ దేవతలను సేవ చేసుకోవడమే, వారికి పింఛన్ ప్రకటించిన ముఖ్యమంత్రిగారికి శిరస్సు వంచి దండం పెడుతున్నాను. చాలా మంది రకరకాలుగా, ఒంటరి స్త్రీలని అన్నారు. కావాలని ఎవరూ భర్తను విడిచిపెట్టుకోరు. జీవితంలో వైవాహిక జీవితాన్ని ఎవరు కాదనుకోలేరు. కానీ, మొగుడు పెట్టే చిత్రహింసలు భరించిలేక కలోగంజో తల్లిగారింట్లోనే తాగుదామని తల్లి గారి పంచన చేరిన ఆడబిడ్డలను గుర్తుకు పెట్టుకొని, వారి జీవితాలకు భద్రత ఇచ్చిన ముఖ్యమంత్రిగారికి ధన్యవాదములు. ఎక్కడికి వెళ్లినా కూడా అనేక మంది వచ్చేవారు. ఊర్నాకసబ్బండ సకల కులాల వారు ఉంటారు. పేదరికం పేదరికమే, ఆకలికి కులం ఉండదు, ఆకలితో అలమటిస్తున్న దళితులను ప్రధాన అంశంగా తీసుకొని మేలైన సంస్కరణ ఆసరకు శ్రీకారం చుట్టుకున్నాము.

ఆసరా పింఛన్లలో 70 నుంచి 80 శాతం పింఛన్లు దళితులకే పోతుందన్న భావనతో మా అన్న మాట్లాడటం సంతోషాన్ని కలిగించింది. నా దళితుల అమ్మలకు, అక్కలకు, అన్నార్తులకు, అనాథలకు జీవితాన్ని ఇస్తున్న ముఖ్యమంత్రి గారికి దళిత బిడ్డగా నేను ధన్యవాదములు తెలియజేస్తున్నానంటే నేను అన్నకు కృతజ్ఞతలు చెప్పేవాడిని. ఎప్పుడైనా కూడా ఏది దొరుకుతుందో దానిని పట్టుకొని చెప్పాలనే ప్రయత్నమే. అవును, మంచి జరిగినప్పుడు దళిత బిడ్డలుగా మనందరం గర్వించాలి. రెసిడెన్షియల్ పాఠశాలల్లో డ్రెస్సులు, గ్లాసులే లేవు, కంచాలు లేవంటున్నారు. సుమారు ఆరు నెలల క్రితమే నా నియోజకవర్గంలోని ఇల్లంతకుంట మండలంలో బెజ్జంకి మండలంలో రెండు గర్ల్స్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఇచ్చిన విషయాన్ని గుర్తు చేసుకుంటున్నాను. మీరు బట్టలు పట్టించుకోవడానికి దర్జికి ఇస్తే పండుగ సమయాల్లో బట్టలు కుట్టి ఎన్ని రోజులికిస్తారు, మామూలు సమయంలో ఎన్ని రోజులికిస్తారు, నలుగురు కుట్టడానికే 15 రోజులు పడుతుంది. 4,000 ల నుంచి 5,000 మందికి కుట్టడానికి ఎన్ని రోజులు పడుతుందనే విషయం మనకు తెలియదా, మనం బట్టలు కుట్టించుకోలేదా, ఇంత గొప్పగా సన్న బువ్వ, కోడి గుడ్లు పెట్టి, ఆధుని విద్యనందిస్తున్నవారికి, బట్టలివ్వలేదని అడిగే పరిస్థితి ఉంటుందా? అనే విషయాన్ని మన అన్నలకు ఒకసారి గుర్తు చేస్తున్నాను.

ప్రచారం కోసం, ప్రగల్భాల కోసం, మీ మెప్పు కోసం మేము చేయడం లేదు. ఇక్కడ మాకు గుండెలో నొప్పి ఉన్నది. దళితులు అభివృద్ధి జరగాలనే, దళితులు విద్యాపరంగా ముందుకు రావాలనే, ఆ ఆలోచనను ముఖ్యమంత్రిగారు తన డైరీలోని మొదటి పేజీలో రాసుకున్నారు. మా జగదీశన్నగారు సంస్కృతిక సారథి అని నన్ను ఇంతకు ముందు గుర్తు చేశారు. బుడుతొక్కటి సత్తై రెండు రాజనా, ఓ రాజనా, ఎత్తుకో తెలంగాణ జెండా, రాజనా, ఓ రాజనా. కాలికి గజ్జె కట్టుకొని, గోసి కట్టుకొని, గొంగడేసుకొని, ఊరనక, వాడనకా తిరిగిన 550 మంది కళాకారులను గుర్తు పెట్టుకొని 350 మంది దళిత కళాకారులకు, 39 గిరిజన కళాకారులకు ఉద్యోగాలిచ్చిన చరిత్రను ఒకసారి గూగుల్‌లో వెతకండి, కళాకారుడంటే ఎంటర్‌టెయినర్‌గా చూశారు, టైమ్‌పాస్‌గా చూశారు, బోరుకొడుతోంది పాటపడన్నా అనే విధంగా చూశారు, కానీ ఉద్యమకళాకారులను గుర్తించి ప్రభుత్వ ఉద్యోగవకాశాలు కల్పించిన చరిత్ర కేవలం మన ముఖ్యమంత్రిగారిదే, తెలంగాణ రాష్ట్రానిదే. తెలంగాణ రాష్ట్రం వస్తే ఏమేమి చేయాలనే ప్రతిదానిని కూడా గుర్తుపెట్టుకొని, డైరీలో రాసుకొని దేశ చరిత్రలో 29వ రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణను ఆదర్శరాష్ట్రంగా తీర్చిదిద్దాలని ఒక మహాసంకల్పాన్ని కెసిఆర్‌గారికి గుర్తు చేయాల్సిన అవసరం లేదు.

ఈ తెలంగాణ తొలి రాష్ట్రంలో గిరిజనుడు సాంస్కృతిక శాఖ మంత్రైతే, మరో హరిజనుడు సాంస్కృతిక శాఖ కార్యదర్శి అయిన చరిత్ర ఎక్కడైన ఉన్నదా? అవును. ఏ సంస్కృతి ఎవరి గడపల నుండైతే పుట్టిందో వారినే కార్యదర్శులుగా చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదే. చాలా ఉన్నాయి, చెప్పుకుంటే ఒడవదు, మీరు చేసిన గాయాలను ఇప్పుడిప్పుడే మాన్పుకునే ప్రయత్నం చేస్తున్నాము, సమయం పడుతుంది.

ఒకాయన మాట్లాడి బయటకు వెళ్లిపోయాడు, చాలా విచిత్రంగా ఉన్నది. మా వెంకట వీరన్నకు, ఏనాడు లేని ప్రేమ పుట్టుకొచ్చింది. ఈరోజు ఆ పేరును గుర్తుకు చేసుకోవాలో లేదో తెలియదు కానీ, అభండాలు సృష్టించి ప్రజలను అగాథం, ఆందోళనవైపు తీసుకుపోవడం సరైనది కాదు. ప్రదీప్ చంద్ర గారిని చూసి మేము గర్వపడుతాము. మా ప్రవీణ్ కుమార్ పై ఎంత గౌరవం ఉంటుందో ప్రదీప్ చంద్ర గారిపై కూడా మా దళిత బిడ్డలకు అంత గౌరవమే ఉంటుంది. అవును. మా స్పిరిట్, స్ఫూర్తి, మా కొడుకును ప్రదీప్ చంద్ర లాగ ఒక ఐఏఎస్ చేయాలనే, ఒక ఐపిఎస్ అధికారి ప్రవీణ్ కుమార్ లాగా చేయాలని మీకు కూడా ఉంటుంది, మీ పిల్లలను కూడా చదివించే ప్రయత్నం చేస్తుంటారు. ఒకనెల రోజుల సర్వీసు మాత్రమే ఉన్న ఐఏఎస్ అధికారిని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ సెక్రటరిగా నియమించడంలోనే, ఆయనకు గౌరవం ఇయ్యాలనే ఆలోచన చేసి, భారతదేశంలో ఎక్కడా ఇప్పటివరకు లేకపోయిన, జరగకపోయినా నెలరోజుల చీఫ్ సెక్రటరిగా సర్వీసుని ఇచ్చి గొప్పగా పదవి విరమణ చేసిన ఘనత తెలంగాణ రాష్ట్రానిది కాదా? మీకేదో ప్రేమ ఉన్నట్లు, కొండూరులో మంట పెట్టారు, చండూరో లో నిప్పు పెట్టారు, కారంచెడు పొలాల్లో రక్తపుటేరులు పారించి, నాటేసే పొలాల్లో దళితులను తొక్కేసి రక్త చరిత్ర రాసిన తెలుగుదేశం ప్రతినిధిగా వెంకట వీరయ్య మాట్లాడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా భావిస్తున్నాను.

మా ముఖ్యమంత్రి గారు ఆరోజే చెప్పారు. అవును, నా ఎజెండా, నాలక్ష్యం, నా అభివృద్ధి అంత దళితవాడల నుంచే మొదలౌతుందని మేనిఫెస్టోలో మొదలే చెప్పిన సందర్భాన్ని గుర్తు చేస్తున్నాను. కళ్యాణ లక్ష్మి గురించి మా అన్న గుర్తు చేశారు. ఆ విషయాన్ని నేనేవిధంగా మరిచిపోతాను, మొన్ననే మా చెల్లి పెళ్లి జరిగితే మా పెద్దమ్మ ఇంటికి పోతిని, 51,000 రూపాయలు కూడా వచ్చాయి.

కళ్యాణ లక్ష్మి విషయంలో మంత్రి గారికి కృతజ్ఞతలు చెబుతున్నాను, ఆ విషయంలో నాకు మాటలు రావడం లేదు. దళితులు ఆడబిడ్డ పుట్టగానే గుండెల మీద కుంపటి అని అంటారు, ఆడపిల్ల ఎదుగుతుంటే తల్లిదండ్రులు సంతోషపడుతుంటారు కానీ తెలంగాణ మాదిగపల్లెల్లో, గిరిజన గూడేల్లో ఆడపిల్ల ఎదుగుతుంటె తలిదండ్రుల కళ్లల్లో కన్నీళ్లు వచ్చిన రోజులున్నాయి. హైదరాబాద్ ఫ్లైఓవర్ల కింద పండ్లొకవైపు, బిడ్డలను ఒకవైపు అమ్ముకున్న లంబాడి తల్లులను చూసి ఉద్యమాల్లో ఎన్ని సార్లు పాటలు పాడుకోలేదు, ఈరోజు ఆ బిడ్డలకు రెసిడెన్షియల్స్ స్కూళ్లద్వారా చదువునందించాలని, వాళ్లని గొప్పవాళ్లుగా చేయాలని, వాళ్ల పెళ్లిళ్లు చేసుకొనే సమయానికి మేమే పెళ్లి పెద్దలము కావాలని, 51,000 రూపాయలను కట్నంగా ఇస్తున్నాము.

మన చిన్నప్పుడు పెళ్లిళ్ల సందర్భంలో కట్నాల కోసం పుస్తకం పట్టుకొని నిలబడుతారు, ఫలానా వారి కట్నం రెండు రూపాయలు, ఫలాన వారిది పది రూపాయలు, ఊరి పెద్దది 16 గానీ 51 రూపాయలు ఉండేది. ఈరోజు రూ.51,000 రూపాయలతో ఆడపిల్లల్లో భరోసా నింపిన ముఖ్యమంత్రి గారికి ధన్యవాదములు చెబుతున్నాను. గర్భంలో ఉన్న శిశువులను యంత్రాల ద్వారా గుర్తించి గర్భంలోనే ముక్కలుముక్కలుగా చేసిన సందర్భాలు గతంలో ఎన్ని, ఇప్పుడెన్ని జరిగాయని లెక్క తీయండి, ఈరోజు భ్రూణ హత్యలు, మరో రకమైన హత్యలు లేవు, ఆడపిల్లలు పుడితె మహాలక్ష్మి పుట్టిందనే రోజులు తెలంగాణలో రావాడం ఈ రోజు మనకు కనబడుతోంది. ఒకటి కాదు, రెండు కాదు ఏ పథకం పెట్టినా, ఏది చేసినా కూడా, భూమి సూర్యుడి చుట్టూ తిరిగినట్లు తెలంగాణ ప్రభుత్వం దళితుల చుట్టు తిరుగుతున్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను. వారి కళ్లల్లో వెలుగులు రావాలి, ఈప్రపంచానికి, వాళ్లొక ఆదర్శవంతమైన నాయకులుగా ఎదగాలని, ఈ మహాసంకల్పానికి శ్రీ కారం చుట్టుకున్నాము.

తెలంగాణ ఉద్యమంలో ఏ దళితుల ఎజెండా కోసం కైగట్టి గొంతెత్తి వినిపించిన దానికి దక్కిన గౌరవంగానే ఈ శాసనసభలో మాట్లాడటాన్ని గుర్తుకు పెట్టుకుంటున్నాను. విద్య ద్వారానే వినయం వస్తుందని మహాత్మ జ్యోతిరావుబాపూలే గారు చెప్పడం జరిగింది. విద్యద్వారానే అభివృద్ధి జరుగుతుందని బాబాసాహెబ్ అంబేద్కర్ గారు చెప్పారు, అలాగే వంద పుష్పాలు వికసించని, వెయ్యి ఆలోచనలే సంఘర్షించాలని, మావో సాక్షిగా సమాజం మార్పు జరగాలనే మహామహుల ఆలోచనకు సంస్కారం లభింపచేసిన ముఖ్యమంత్రి కేసిఆర్ గారికి దళిత బిడ్డగా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

3.50 ప.

**SRI MOHD. MOAZAM KHAN:** – Madam Deputy Speaker, on SC/ST Welfare Programmes and Sub Plans, the Hon'ble Minister has given a detailed account of the measures taken by the Telangana Government for development of SCs and STs in the State in the last two and a half years. However, there are certain issues that need to be highlighted in this august House.

Before I take up the budgetary outlays and expenditures incurred on SC and ST welfare as well as on SC and ST sub-plans, I would like to focus on a few issues. The Minister's Statement points out that the Government has taken a decision to increase reservations for STs according to their proportion to the State's population. I would like to point out here that it is mandatory for the Government to revise the quantum of SC and ST reservations after every decennial Census. In the Undivided AP, the quotas for SCs and STs were 15 per cent and 6 per cent respectively. After the formation of Telangana State, the proportion of SCs has gone up to 15.45 per cent of the State's total population. The proportion of STs is 9.08 per cent of the State's population. I would therefore request the Government to revise the quantum of reservations for SCs and STs to 15.45 and 9.1 per cent respectively as per the 2011 census. The Government may raise the reservations to 9.1 per cent or even 12 per cent for STs, as promised. Chellappa Commission of Inquiry, constituted to look into the enhancement of reservations for STs, has submitted its report in August this year, recommending the hike in the ST reservations.

Another issue hanging fire for almost two decades is the issue of the categorization of SCs into A,B,C,D categories. In the undivided AP, the then TDP Government under Sri N. Chandrababu Naidu had constituted Ramachandra Raju Commission. Based on the Commission's Report, the TDP Government had taken measures for categorization of SCs. Subsequently, the A.P. Scheduled Castes (Rationalization of Reservation) Act was enacted in the A.P. This was challenged in the A.P. High Court and the Court upheld the Act. Later on, it was challenged in the Supreme Court. In its Judgment in November, 2004, the Supreme Court set aside the A.P. S.C. (Rationalization of Reservation) Act on two grounds. One of the grounds was that the apportionment of reservation to SCs to sub-groups within the castes cannot be done by the State Legislature and only the Parliament is competent to do so.

Subsequently, on the request of the then Chief Minister Dr. Y.S. Rajasekhar Reddy, the Central Government appointed a Commission headed by Justice Usha Mehra. The Usha Mehra Commission submitted is report but it is said that the National Commission for SCs at its Meeting in December, 2010, held that the recommendation of Usha Mehra Commission regarding sub-categorization of SCs into ABCD categories was not acceptable. The National Commission relied on the Supreme Court's observation that even Parliament does not have the power to enact a legislation on SC categorization since the Constitution has intended that SCs and STs are individual homogenous entities.

I may recall that Telangana Government has promised to implement the SC categorization by urging the Central Government to enact the legislation. The Chief Minister Sahab had even promised to take an all-party Delegation to Delhi to convince the Central Government in this regard.

It is almost two and a half years since the TRS came to power with the formation of Telangana State. I would like to remind the State Government that this issue is still hanging fire. I want the Minister Sahab to categorically tell the House whether the TRS Government to enact the legislation on categorization or it would allow the status quo to continue indefinitely.

After the formation of Telangana State, the Government decided to constitute separate permanent Commissions for SCs and STs, in stead of a single Commission for SCs and STs together. The TRS Government appointed Chairman of the Telangana State SC Commission but the Telangana State ST Commission is yet to be constituted. I would like to know when the SC and ST Commissions would be fully constituted and become functional. In the absence of these full-fledged Commissions, there are no Authorities at the apex level to monitor the schemes and programmes for welfare of SCs and STs as well as the enforcement of the Protection of Civil Rights Act and the Prevention of Atrocities on SCs and STs Act. I would urge the Government to constitute both these Commissions at the earliest.

I may also recall that in the undivided A.P., an Act was enacted for effective implementation of SC Sub Plan and Tribal Sub Plan in the year 2013. After formation of Telangana, this Act has been adopted and the Telangana Government is earmarking the funds under SCSP and TSP in the State Budget.

I understand that the Rules under this Act have not been framed so far. If these have been notified,, the Rules should have been tabled in the Legislature. The Rules need to be framed immediately.

The SC/ST Sub Plan Act also provides for the institutional arrangements for the implementation of the SCSP and TSP, including the State Council for Development of SCSP and TSP, including the State Council for Development of SCs and STs, headed by the Chief Minister Sahab, the Nodal Agencies for SC and ST Sub Plans headed by the Ministers of Social Welfare and Tribal Welfare and a Working Group headed by the Chief Secretary to Government. I would like to know whether all these Committees have been formed.

I may also recall that my Party – All India Majlis-e-Ittehadul Muslimeen – has been demanding Sub Plans for the Minorities as well as Backward Classes, on the lines of the SC and ST Sub Plans so that the Minorities and the BCs get their due under all the schemes and programmes of the Government across all sectors and Departments.

The share of the Minorities and BCs can be pegged at 10 per cent and 15 per cent respectively in the Plan allocations so that the four groups together – SCs, STs, BCs and Minorities – get 50 per cent of the overall Plan outlay of the State. Even this will work out to be far less than their share of 88 per cent in the State's population.

I feel that the Minorities Sub Plan can be introduced by earmarking funds under various Central schemes as per the provisions of the Prime Minister's New 15 Point Programme for Minorities and by making specific allocations under various State schemes for the Minorities. This way, no clearance of the Central Government would be required.

From day one, TRS Government has been making its commitment to the welfare of the weaker sections of the Society, viz., SCs, STs, BCs, Minorities. In 2014, the Chief Minister Sahab had assured that Rs.1.00 lakh crore would be spent on the welfare of the SCs, STs, BCs and Minorities over a five year period. Apart from Rs.50,000/- crore for SCs and Rs.25,000/- crore for BCs, the Government promised to earmark Rs.20,000/- Crore for STs and Rs.5,000/- crore for the Minorities.

I sincerely hope that the TRS Government would keep its promise to achieve this target by the year 2019.

Thanking You.

**4.00 సా.** **శ్రీ పాయం వెంకటేశ్వర్లు:–** ఎస్.సి, ఎస్.టి, సబ్ ప్లాన్ గురించి మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు తమరికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక మునుపు ఆరు దశాబ్దాలపాటు కాంగ్రెస్, టి.డి.పి పార్టీల అహంకారపూరిత పాలనతో సామాజికంగా, ఆర్థికంగా దగా పడ్డ జాతులు దళిత, గిరిజన జాతులని తెలియజేస్తున్నాను. ఆనాటి వారి పాలనలో దళిత, గిరిజన జాతులను కనీసం సాటి మనుషులుగా చూడలేని పరిస్థితి. ఈ సభలో వాటి గురించి చెప్పడానికి ఎంతో ఆవేదన చెందుతున్నాను. సమైక్య రాష్ట్రంలో దళితుల్ని, గిరిజనుల్ని ఓటువేసే యంత్రాలుగా మాత్రమే చుశారు, తప్ప వీరి సంక్షేమాన్ని, అభివృద్ధిని పట్టించుకోలేదు. మమ్మల్ని గెలిపిస్తే అది చేస్తాము, ఇది చేస్తామని ఉపన్యాసాలు ఊదరగొట్టి ఓట్లు దండుకుని, గద్దెనెక్కిన తరువాత దళితుల్ని, గిరిజనుల్ని మరచి పోవడం ఆ ప్రభుత్వాలకు పరిపాటైపోయింది. తరతరాల అణచివేతకు గురైన దళిత, గిరిజన జాతులు తమ హక్కుల కోసం ఇంకా పోరాడుతూనే ఉండడం శోచనీయ అంశమని తెలియజేస్తున్నాను.

నూతన తెలంగాణ రాష్ట్రంలో ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ వర్గాలకు సంబంధించిన ప్రజలు 85శాతానికి పైగా ఉన్న సందర్భాన్ని గుర్తు చేస్తున్నాను. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితేనైనా తమ బాధలు మారుతాయన్న చిరు ఆశతో, ఆనాడు దళితులు, గిరిజనులు స్వరాష్ట్ర ఉద్యమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న సందర్భంలో కేసీఆర్ గారి పోరాట ఫలితంగా రాష్ట్రం ఏర్పడి, టిఆర్ఎస్ ప్రభుత్వం పాలనా పగ్గాలు చేపట్టిన మరుక్షణం నుంచే దళిత, గిరిజన పక్షపాతైన ముఖ్యమంత్రి గారు వీరి అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధతో దృష్టి సారించి, అభివృద్ధి సంక్షేమం పట్ల అనేక కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నారని తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం దళిత, గిరిజనులకు కే.జీ. టు పీ.జీ. వరకు ఉచితంగా విద్యను అందించే విధంగా కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారు. అదే విధంగా దళిత, గిరిజనులకు రెసిడెన్షియల్‌స్కూల్స్‌లో ఇంగ్లీషు మీడియమ్‌లో చదువుకునే చక్కటి అవకాశాన్ని కలిగించినందుకు కేసీఆర్ గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాను. సమైక్య రాష్ట్రంలో ఏ హాస్టల్‌లోనైనా పేద విద్యార్థులకు ముక్కిన బియ్యం, పురుగులుపట్టిన బియ్యం, మొద్దు బియ్యం, రాళ్లు ఉన్న బియ్యాన్ని అన్నంగా పెడితే, తినలేక విద్యార్థులు అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలైన పరిస్థితులు ఉన్నాయి. సమైక్య రాష్ట్రంలో ఇటువంటి సమస్యలు ఇబ్బడిముబ్బడిగా, కోకొల్లలుగా ఉన్నాయని తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్య మంత్రి గారు హాస్టళ్లలో చదువుతున్న పేద విద్యార్థుల కోసం, ధనవంతులు తినే సన్న బియ్యాన్ని హాస్టల్లో చదివే పేద విద్యార్థులకు ఈ వర్గాలకు అందించాలన్న సంకల్పంతో సన్న బియ్యం కార్యక్రమాన్ని తీసుకువచ్చారు. హైస్కూల్స్‌లో ఈ కార్యక్రమం బాగా అమలవుతున్నది. హాస్టళ్లలో ఉన్న పేద పిల్లలు మంచి ఆహారాన్ని తిని, బాగా చదువుకుంటున్న సందర్భాన్ని గుర్తు చేస్తున్నాను.

తెలంగాణ ప్రభుత్వం 2016 బడ్జెట్‌లో పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కోసం రూ.755కోట్లు కేటాయించి, ఈ మొత్తం ద్వారా 2014-15, 2015-16 సంవత్సరాల ఎరియర్స్‌ను కూడా చెల్లించిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలియజేస్తున్నాను. ఎస్.సి విద్యార్థులకు కళాశాలలో చెల్లించే ట్యూషన్ ఫీజుతోపాటు నెలకు రూ.500 నుంచి రూ.1000 స్కాలర్‌షిప్‌ను పెంచిన ప్రభుత్వమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. పేద మరియు మెరిటోరియస్ ఎస్.సి విద్యార్థులకు కార్పొరేట్ జూనియర్ కళాశాలల్లో విద్యా బోధన కోసం ఒక్కో విద్యార్థికి రూ.35,000 చొప్పున చెల్లించే కార్యక్రమాన్ని మన ప్రభుత్వం చేపడుతున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాను.

కళ్యాణలక్ష్మి పథకం గురించి, తెలంగాణ రాష్ట్రం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టకపోయినా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత దళితులు, గిరిజనులు, మైనారిటీ వర్గాల ప్రజల కష్టాలను, అదే విధంగా పేద కుటుంబాల్లోని ఆడపిల్లల పెళ్లి చేయలేని పరిస్థితులను గమనించిన కేసీఆర్ గారు ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం ద్వారా ఎస్.సి, ఎస్.టి వర్గాలకు దాదాపు 80,126మందికి, రూ.408.64కోట్లు ఖర్చు పెట్టిన చరిత్ర తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి గారిదని తెలియజేస్తున్నాను. బి.సి, ఒ.సి పేద వారి కోసం కళ్యాణలక్ష్మి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టే విషయమై కార్యాచరణ రూపొందిస్తున్నందుకు ముందుగా ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నాను.

సమైక్య పాలనలో అంబేద్కర్ ఓవర్‌సీస్ స్కీమ్‌లో చదువుతున్న పేద వర్గాలను నిర్లక్ష్యం చేసిన అంశాలు, గుండెలు అదిరిపోయి, చెదిరిపోయే విధంగా ఉన్నాయి. దళితులకు విదేశీ విద్య ఎప్పటికీ అందని మానిపండుల ఉన్న దానిని మన తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత పేద వర్గాల పక్షపాతైన కేసీఆర్ గారు బీద వర్గాల ప్రజల మధ్య ఉన్న తరతరాలుగా ఉన్న అంతరాలను తొలగించేందుకు చిత్తశుద్ధితో కృషి చేసి, ఇందులో భాగంగానే విదేశాల్లో పేరున్న విశ్వవిద్యాలయాల్లో ఎస్.సి, ఎస్.టి బీద వర్గాల విద్యార్థులు కూడా ఉన్నత విద్యఅభ్యసించాలన్న సంకల్పంతో అంబేద్కర్ ఓవర్‌సీస్ స్కీమ్‌ను ప్రారంభించిన రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వమని గుర్తు చేస్తున్నాను. ఈ

స్కీమ్ ద్వారా ప్రభుత్వం విద్యార్థులకు ఇస్తున్న స్కాలర్‌షిప్ గతంలో రూ.10లక్షలు ఉంటే, రూ.20లక్షలకు పెంచడం జరిగింది. ఈ స్కీమ్ ద్వారా 160మంది విద్యార్థులు లబ్ధి పొంది విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఎస్.సి విద్యార్థులు వివిధ ఉద్యోగాలకు ప్రిపేర్ కావడానికి గత ఏడాది కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేశారు. వచ్చే సంవత్సరం అదిలాబాద్, ఖమ్మం, మెదక్ జిల్లాల్లో స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నందుకు ముందుగా ధన్యవాదములు తెలియజేస్తున్నాను. ఈ విషయమై ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.16కోట్లు కేటాయించింది.

గతంలో సమైక్య రాష్ట్రంలో హాస్టళ్ల నిర్వహణ చాలా గందరగోళంగా మరియు త్రాగడానికి మంచినీళ్లు, మరుగుదొడ్లు, తలుపులు, కిటికీలు, సరిగా లేక రక్షణ లేకుండా విద్యార్థులు విద్యను అభ్యసించారు. విద్యార్థులు హాస్టళ్లనుంచి పారిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. కాని మన రాష్ట్ర ప్రభుత్వం హాస్టళ్ల నిర్వహణ కోసం రూ.361కోట్లు ఖర్చుతో 180 హాస్టళ్ల నిర్మాణానికి అనుమతి ఇచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

**4.10 సా.** ఎస్‌సి, ఎస్‌టి కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి రూ.37కోట్లతో నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ క్రింద 2014-2015, 2015-2016,2016-2017లో బడ్జెట్ నిధులు చూసినట్లయితే ఎస్‌సి, ఎస్‌టి అభివృద్ధి కోసం, సంక్షేమ కోసం గత సమైక్య రాష్ట్రంలో సమైక్య పాలనలో పెట్టని విధంగా ఈ రోజు అద్భుతంగా ఎస్‌సి, ఎస్‌టి కోసం రాష్ట్రప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టి వారి యొక్క అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తున్నది. అదే విధంగా ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామిక వేత్తలకు రాయితీ ఇచ్చే కార్యక్రమం మన రాష్ట్రప్రభుత్వం తీసుకుంది. దళితులు, గిరిజనులలో ఎంతో మంది ప్రతిభావంతులు ఉన్నా ఇప్పటివరకు సరైన ప్రోత్సాహం లేక మరుగున పడ్డారన్నది గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్ గారి అభిప్రాయం. దళితులను పారిశ్రామిక వేత్తలుగా ప్రోత్సహిస్తే వారు కూడా అద్భుతాలు సృష్టిస్తారన్న భావంతో మన ప్రభుత్వం దళిత, గిరిజన పారిశ్రామిక వేత్తలకు అన్ని రకాల సహాయసహకారాలను అందిస్తున్నది. ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం అనేక రాయితీలు ఇస్తున్నది. రాష్ట్రంలోని అన్ని ఇండస్ట్రీయల్ పార్క్‌ల్లో 22శాతం మేరకు స్థలాలను ఎస్‌సి, ఎస్‌టిలకు రిజర్వు చేయడం మంచి నిర్ణయం. స్థలాల కొనుగోలుకు రాయితీలు ఇస్తున్నారు. హైదరాబాద్‌లో ఎస్‌సి, ఎస్‌టి ఎంటర్‌ప్రైజర్స్ కోసం ప్రత్యేక ఇంక్యుబేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరం. దానికి నగరం శివార్లలోనే ఎకరం స్థలం, సెంటర్ నిర్మాణానికి రూ.5కోట్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

దళితులకు సంబంధించి మూడు ఎకరాలు భూమిని ఇస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఎన్నికల ముందు ఏ అంశాలైతే మేనిఫెస్టోలో పెట్టారో, అనేక బహిరంగసభల్లో చెప్పారో అన్న మాట ప్రకారం ఈ రోజు వాటిని అమలు చేసే విధంగా దళితులకు మూడు ఎకరాలు భూమిని ఇస్తున్నారు. రెండున్నర సంవత్సరాల కాలంలో దళితులకు సంబంధించి 3,671 మంది కుటుంబాలకు, 9663 ఎకరాల భూమిని ప్రభుత్వం పంపిణీ చేసింది. దళితుల అభివృద్ధి కోసం రూ.405.66కోట్లు ప్రభుత్వం ఖర్చు పెట్టింది. గత 32సంవత్సరాల కాలంలో ఉన్న టిడిపి, కాంగ్రెస్ పాలనలో దళితులకు వారు ఖర్చుపెట్టింది కేవలం రూ.73.66కోట్లు.

125అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున స్థాపించడం అనేది ఒక గొప్ప నిర్ణయం. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి జీవితం, ఆయన సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకం కావాలన్న సంకల్పంతో మన ప్రభుత్వం 125 అడుగుల ఎత్తైన విగ్రహాన్నీ ప్రతిష్టించాలని నిర్ణయం తీసుకోవడం హర్షణీయం. ఈ మధ్య కాంస్య విగ్రహానికి మన ముఖ్యమంత్రిగారు భూమి పూజ కూడా చేశారు. ఎస్‌సి, ఎస్‌టిలకు నేరుగా నిధులు ఇచ్చే కార్యక్రమాలను మన ప్రభుత్వం తీసుకున్నది. దళితులు, గిరిజనుల సంక్షేమానికి నిధులు కేటాయించే విషయంలో సమూల మార్పులు చేసింది. ఎస్‌సి, ఎస్‌టిలకు బడ్జెట్‌లో ఎంత కేటాయిస్తారో ఆ డబ్బంతా నేరుగా ఎస్‌సి, ఎస్‌టి డెవలప్‌మెంట్ శాఖకే వెళుతుంది. దాని ద్వారా నిధులు ఖర్చు చేస్తారు. ఆ ప్రకారం చేయడం ద్వారా నిధులు దారి మళ్లింపుకు ఏ మాత్రం అవకాశం ఉండదు. గతంలో ఎస్‌సి, ఎస్‌టిల కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించినప్పటికి ఆ నిధులన్నీ ప్రక్కదారిన పోయాయి. ఈ రోజు ఆ రకంగా కాకుండా కఠిన చర్యలు తీసుకొని ఈ ఎస్‌సి, ఎస్‌టి డెవలప్‌మెంట్ ద్వారా సబ్‌ప్లాన్ నిధులు ఏ రకంగా ఖర్చుపెడుతున్నారో ప్రతి రూపాయి దళిత, గిరిజన గ్రామాలల్లో వారి అభివృద్ధికోసం ఖర్చౌవుతున్నాయి.

రిజర్వేషన్లకు సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్‌లో స్పష్టంగా చెప్పారు. ఎస్‌టి రిజర్వేషన్‌కు సంబంధించి ఈ రోజు చల్లప్ప కమిటీని వేయడం జరిగింది. ఆ నివేదికను కూడా

తీసుకొని రావడం జరిగింది. ఆ విషయంలో కూడా ప్రభుత్వం సానుకూలమైన నిర్ణయం తీసుకోవాలి. 12శాతం రిజర్వేషన్ గిరిజనులకు కల్పించడానికి ఆలోచన చేయాల్సిన బాధ్యత మన ప్రభుత్వంపై ఉంది. గిరిజనగూడేలు, లంబాడి తండాలను గ్రామ పంచాయితీలో చేర్చాలని ఆలోచన ఉన్నది. గతంలో గ్రామ పంచాయితీలు ఆ వర్గాల వారికి లేకపోవడం వలన ఆ ప్రాంతాలు అభివృద్ధి జరగలేదు. ఈ గిరిజనగూడేలు, లంబాడి తండాలలో కొత్తగా గ్రామపంచాయితీలు ఏర్పాటు చేయడం ద్వారా ఆ ప్రాంతాలలోని వారికే అధికారం ఇస్తే వారే వారి తండాలను అభివృద్ధి చేసుకోగలరు. అందుకే ప్రభుత్వం త్వరగా వీరికి గ్రామ పంచాయితీలను ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాను.

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఏజెన్సీ ప్రాంతాలల్లో 24గంటలు కరెంట్‌ను ఇస్తున్నది. రైతాంగానికి 9గంటల కరెంట్ ఇస్తున్నది. వ్యవసాయానికి ఇస్తున్న ఉష్ణ కరెంట్ ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నటువంటి గిరిజనులు, దళితులకు సంబంధించిన భూములకు ఉష్ణకరెంట్ అందడం లేదు. సింగిల్ ఫేస్ కరెంట్ ఉంటున్నది. కాబట్టి ఆ దళిత, గిరిజన భూములకు 3ఫేస్ కరెంట్‌ను అందించవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముప్పైవేల కోట్ల రూపాయలతో 33 సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలుచేస్తున్నది. ఎస్‌సి, ఎస్‌టిల కోసం దాదాపు ఏడులక్షల తొమ్మిది వందల నలభైనాలుగు మందికి నెలనెలా ఆసరా పెన్షన్‌లను ప్రభుత్వం ఇస్తున్నది. పెన్షన్ పొందుతున్న బీడీ కార్మికుల్లో ఎస్‌సీలు 27,034 మంది, ఎస్‌టీలు 3,909మంది ఉన్నారు. రుణమాఫీ పొందినరైతుల్లో ఎస్‌సీలు 6,01,023 మంది, ఎస్‌టిలు 4,57,474 మంది ఉన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ఎస్‌టి,ఎస్‌సి విద్యార్థులకు సంబంధించి 3,61,715మందికి లబ్ధి చేకూరింది.

గతంలో భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్‌సి, ఎస్‌టిల కోసం ఈ రోజు మార్కెట్ యార్డుల్లో రిజర్వేషన్లు కల్పించిన మార్కెట్ యార్డ్‌లకు ఛైర్మన్లుగా చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగారికే దక్కింది. ఈ రకంగా అనేక కార్యక్రమాలను చేస్తూ ప్రభుత్వం ముందుకు పోతున్నది. రాబోయే రోజుల్లో ఈ ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్‌కు మరిన్ని ఎక్కువ నిధులు కేటాయించి దళిత గిరిజన సంక్షేమానికి పెద్దపీట వేయడం కోసం ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఈ రోజు ఈ అంశంపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**శ్రీ ఎస్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ః–** ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ గురించి నాకు మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు. ఈ రోజు మీ జన్మదినం సందర్భంగా మీకు జన్మదిన శుభాకాంక్షలు. ఇది చాలా ముఖ్యమైన చర్చ . ఇది కేవలం ఎస్సీ వెల్ఫేర్‌కు కేటాయింపులకు సంబంధించిన విషయంలో ఏ మేరకు ప్రగతి సాధించామన్న విషయంపైన జరుగుతున్నటువంటి చర్చ ఎంత మాత్రం కాదు. భారత రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకున్న తరువాత భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అన్ని రాష్ట్రాల్లో ఇటు కేంద్రప్రభుత్వంలో కూడా బడ్జెటరీ అలకేషన్స్ అనేవి ఎస్‌సిలకు, ఎస్‌టిలకు ఖచ్చితంగా ఈ రకమైనటువంటి శాఖల్లో చేయాలని కొన్ని మార్గదర్శక సూత్రాలు నిర్ణయించుకొని ఆ ప్రకారం మనం పరిపాలన కొనసాగిస్తున్నటువంటి నేపథ్యంలో ఏ మేరకు మనం ముందుకు వెళ్లామనే అంశం విషయంలో జరుగుతున్నటువంటి చర్చ. ఆ రకంగా రాజ్యాంగ పరమైనటువంటి కేటాయింపుల్లో మనం సరిగ్గా వ్యవహరించకపోతే రాజ్యాంగ ఉల్లంఘన క్రిందకు వస్తుంది. అలా 75 సంవత్సరాల చరిత్ర పుర్తయిన తర్వాత నిర్దేశించిన ప్రకారం నిధులు ఖర్చుకావడం లేదు అనే అంశంపైన విస్తృత స్థాయిలో చర్చ జరిగిన తర్వాత సబ్‌ప్లాన్‌ను తీసుకొని వచ్చారు. సబ్‌ప్లాన్ ద్వారా కేటాయింపులు జరిపిన తర్వాత ఒక పేళ ఖర్చు జరగలేదంటే నిజంగా దళితుల పట్ల మనకు చిత్తశుద్ధి ఉందా లేదా అని ప్రజలకు అర్థం అవుతున్నది. మూడు ఎకరాల భూమిని దళితులకు ప్రభుత్వం ఇస్తున్నదని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. కొత్త రాష్ట్రంలో మొదటిసారిగా బడ్జెట్ కేటాయింపులు జరుపుతున్న సందర్భంలో ఆగస్టు15నాడు దళితుల భూమి గురించి ముఖ్యమంత్రిగారు గోల్కోండకోటలో ప్రకటించారు.

**4.20 సా.** మొదటి ఆర్థిక సంవత్సరంలోనే దళితుల భూమిని సేకరించడం కోసం రూ.900 కోట్లను కేటాయించడం జరిగిందని చెప్పారు. సబ్ ప్లాన్ క్రింద కేటాయించిన రూ.900 కోట్లను మనం ఖర్చు చేయలేక కేవలం రూ.70 కోట్ల 60 లక్షలను మాత్రమే ఖర్చు చేసుకొని 638 కుటుంబాలకు మాత్రమే భూమిని అందించిన లెక్కలు వాస్తవంగా ఇక్కడ మన దగ్గర ఉన్నాయి. అందుకే ఈనాడు మనం చర్చ జరుపుతున్నాము. ఈ రకంగా సబ్ ప్లాన్ క్రింద కేటాయించిన నిధులను కూడా ఎందుకు ఖర్చు పెట్టలేదనే విషయం మీద ప్రభుత్వం కచ్చితమైన సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. రెండో సంవత్సరానికి వస్తే రూ.500 కోట్లను కేటాయించుకుంటే అందులో 1,704 కుటుంబాలకు లబ్ధి చేకూర్చేందుకు గాను కేవలం రూ.188 కోట్ల 53 లక్షల రూపాయలు మాత్రమే ఖర్చు చేశాము.

సబ్ ప్లాన్ కేటాయింపులను కూడా మనం సక్రమంగా ఖర్చు పెట్టలేకపోయామంటే సబ్ ప్లాన్ చట్టం ఉల్లంఘన ప్లస్ రాజ్యాంగ చట్టం ఉల్లంఘన క్రింద మన పరిపాలన జరుగుతోందని భావించాల్సి వస్తోందని అభిప్రాయ పడుతున్నాను.

ఎస్.సి. ఫైనాన్స్ కార్పొరేషన్‌లో నేరుగా ఎస్.సి. కార్పొరేషన్‌కు రుణాలు ఇవ్వడం ఒక కేటగిరీ, కార్పొరేషన్ రుణం తోపాటు లబ్ధిదారు కంట్రిబ్యూషన్‌తో ఉన్నది రెండో కేటగిరీ, మూడోది బ్యాంకు వాటాతో పాటు లబ్ధిదారు కొంచెం పెద్ద మొత్తంలో అందించే సహకారం ఉంది. హైదరాబాద్ మహా నగరంతో పాటు ఆనాడు ఉన్న 10 జిల్లాలను తీసుకున్నా ఈ రకంగా రుణాల కోసం రెండు లక్షల ధరఖాస్తులు వస్తే, అందులో కేటాయించిన నిధులు గాని, ఖర్చు పెట్టిన లెక్కలు గాని, లబ్ధి పొందిన వారిని చూస్తే పొంతన లేకుండా ఉంటుంది. 2 లక్షల ధరఖాస్తుల్లో 66 వేల మందిని గుర్తిస్తే లబ్ధి పొందిన వారు మాత్రం 14 వేల మంది కూడా లేరు. ఎస్.సి. సబ్ ప్లాన్ క్రింద కేటాయించిన నిధులను ఖర్చు పెట్టకపోతే ఎలాగని మీ ద్వారా ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నాను. సబ్ ప్లాన్ చట్టం ఏమి చెబుతోందంటే ఎస్.సి. వెల్ఫేర్‌లో కేటాయించిన కార్యక్రమాలే కాకుండా పురపాలక శాఖ ద్వారా ఎస్.సి.లు నివాసం ఉంటున్న దగ్గర ఏమి చేస్తున్నాము. వ్యవసాయం ద్వారా ఎస్.సి.లకు ఏమి చేస్తున్నాము, విద్య, వైద్య ఆరోగ్యం ద్వారా మిగతా ఉన్న 33 ప్రభుత్వ శాఖల ద్వారా ఎస్.సి.ల కోసం, ఎస్.టి.ల కోసం ఏమి చేస్తున్నాము అనే విషయంలో ఖర్చును ఏ రకంగా పెడుతున్నామని ఎప్పటికప్పుడు సమీక్షించుకునే అవకాశం ఉంది. ఈ విషయాన్ని కేవలం సంబధిత మంత్రి సంబంధిత శాఖల మీద వదిలి పెట్టే పరిస్థితి లేదు. ఎస్.సి., ఎస్.టి. సబ్ ప్లాన్‌లో భాగంగా ఎస్.సి. డెవలప్‌మెంట్ కౌన్సిల్‌ను ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో ఏర్పాటు చేసి దాంట్లో అందర్నీ సభ్యులుగా చేర్చాలి. అది లేక పోయేసరికి ఏ శాఖలో ఏమి జరుగుతుందనే విషయం మనకు తెలియడం లేదు. ప్రభుత్వం వెంటనే ఆ రకమైన కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

కొత్త రాష్ట్రం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటి మూడో సంవత్సరంలో వార్షిక బడ్జెట్ రాబోయే తరుణమిది. శాఖలన్నింటిని సమన్వయం చేయడం కోసం ఏయే శాఖల్లో ఎస్.సి. ఎస్.టి.ల కోసం ముఖ్యంగా ఏయే కార్యక్రమాలు తీసుకుటున్నారనే విషయం మీద సమగ్రమైన ప్రణాళికను రూపొందించి అమలు చేయడం ఆ రకంగా ఖర్చు పెట్టడానికి కావాల్సిన నోడల్ ఏజన్సీ కూడా లేకపోవడం వల్ల ఎస్.సి, ఎస్.టి., సబ్ ప్లాన్‌ని చేసినా కూడా మన రాష్ట్రంలో అది నిరుపయోగంగా ప్రక్కన పడేసిన చట్టం గానే మిగిలిపోయిందని భావించాల్సి వస్తోందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకువచ్చి ఎస్.సి., ఎస్.టి., మహిళా కమీషన్లను ఏర్పాటు చేయమంది. శారీరక వికలాంగుల కోసం కమీషన్‌ను ఏర్పాటు చేయమంది. గతంలో మహిళా కమీషన్‌ను ఎస్.సి. కమీషన్‌ను ఏర్పాటు చేయాలని కోర్టు చెప్పినా, కొత్త రాష్ట్రం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటి పోయినా మన రాష్ట్రం ఇంకా ఎస్.సి., ఎస్.టి., కమీషన్లను ఏర్పాటు చేసుకోకపోవడము శోచనీయము. ఈ రెండు కమీషన్లు ఏర్పడినట్లైతే ఎవరికి ఎక్కడ అన్యాయం జరిగినా, అరాచకాలు అక్రమాలు జరిగినా, నిధులు దారి మళ్లింపు జరిగినా కమీషన్ దగ్గరకు వెళ్లడానికి అవకాశం ఉంటుంది. ఈ రాష్ట్రంలో దళితులు, గిరిజనులు రాజ్యాంగ పరమైన హక్కును కోల్పోయారు అనే దానికి నిదర్శనమే ఈ కమీషన్‌ను వేయకుండా ఉండడానికి అర్థమని నేను భావిస్తున్నాను.

గృహ నిర్మాణం విషయానికి వస్తే, దళిత వాడలను నిర్మూలించడానికి అనేక పథకాల ద్వారా గృహ నిర్మాణాన్ని చేపట్టి పూర్తి స్థాయిలో వారికి అందించాల్సిన అవసరం ఉంది. ఆ గృహ నిర్మాణ శాఖలో కూడా ఈ సబ్ ప్లాన్ అనేది పూర్తిగా నీరు కారిపోయింది. ఈ రెండు సంవత్సరాల్లో అటు డబుల్ బెడ్ రూమ్ గాని వేరే ఏమన్నా తీసుకున్నా నిర్మాణ పనులు జరగకపోవడం, కేటాయించక పోవడం, ప్రారంభించకపోవడం ఒక రకంగా దళితులకు శాపంగా మిగిలింది. గతంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గాని, ఇప్పుడున్న తెలంగాణ రాష్ట్రంలో గాని ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ పోస్టులకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ ఇంతవరకు ప్లాన్ చేయకపోవడం వల్ల కూడా ఆ యువకుల్లో నిరాశ, నిస్పృహలే కనిపిస్తున్నాయి.

పురపాలక సంఘాల్లో ఉదాహరణకు జి.హెచ్.ఎమ్.సి. లో కొన్ని వేల స్లమ్‌లను నోటిఫై చేశారు. దళిత వాడల్లో అర్థాంతరంగా నిర్మాణం ఆపేసిన కమ్యూనిటీ హాళ్లు ఇంకా అలాగే ఉన్నాయి. నా నియోజక వర్గంలో కూడా ఎర్రగుంట బస్తీలో 5 సంవత్సరాల నుంచి కమ్యూనిటీ హాల్ అలాగే పడి ఉంది. గాంధీ నగర్ బస్తీలో, చెర్లపల్లిలో కూడా కమిటీ హాళ్లు నిర్మాణం కాకుండా అలాగే ఉన్నాయి. మహానగరంలోని ఈ దళిత వాడల్లో సబ్ ప్లాన్ క్రింద కట్టాల్సిన కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం జరగకుండా ఉన్నాయన్నది వాస్తవం. ఎస్.టి. ఉప కులాల్లో హిందీ స్పీకింగ్ వారికి సంబంధించి వాల్మీకి బోయ, మదర్, చమర్, అనే కులాలు నిజాం కాలం నుంచి తెలంగాణ గడ్డ మీద ఉండి ఎన్నో ఉద్యమాల్లో పాల్గొని వీరోచితమైన పోరాటాలు చేశారు. అలాంటి వారికి

ఈ ప్రభుత్వం సర్టిఫికేట్లు ఇవ్వకుండా దాటేస్తోందని తెలియజేస్తున్నాను. ఎస్.టి. కమీషన్ ఉన్నట్లైతే వీరు దానికి అప్లై చేసుకుంటే వారి కష్టాన్ని గుర్తించే అవకాశం ఉండేది. కానీ ఇప్పుడు అలాంటి అవకాశం లేదు.

ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించి అటరాసీల్లో దళిత మహిళలపై ఎక్కువగా హత్యలు అత్యాచారాలు ప్రతి జిల్లాలో చాలా జరుగుతున్నాయనేది వాస్తవం. దీన్ని పర్యవేక్షించడానికి మార్గదర్శక సూత్రాలకు అనుగుణంగా ప్రతి మూడు నెలలకొకసారి కలెక్టర్ల స్థాయిలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి దీన్ని ఎప్పటికప్పుడు సమీక్షించాలని చెబుతున్నా అది కూడా నామమాత్రంగానే జరుగుతోందనే విషయాన్ని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

ప్రతి మండలంలో ఎస్.సి., ఎస్.టి. కెరీర్ గైడెన్స్‌ను ప్రారంభించుకొని వాటి ద్వారా వీరందరికీ అవగాహన కల్పించాలి. ఎస్.సి.లకు ఉన్న సంక్షేమ పథకాలు, చట్టాలు, ఎస్.సి. సాధికారత కొరకు కావాల్సిన అంశాలు గాని, ఉపాధి, ఉద్యోగ విషయంలో ప్రభుత్వాలు అన్ని రకాలుగా అవకాశాలు కల్పిస్తున్న విషయాలన్నింటిలో అవగాహన కల్పించడంలో మాత్రం మనం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండడం వల్ల కూడా అటు ఎస్.సి.లు గాని, గిరిజనులు గాని ఇన్ని సంవత్సరాల తరువాత కూడా సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా రాణించ లేక పోతున్నారనే విషయం నగ్న సత్యం. మన ముఖ్యమంత్రి గారు హైదరాబాద్‌లో "బంజారా భవన్‌కు" శంకుస్థాపన చేశారు. ఎస్.సి. ఎస్.టి. సబ్‌ప్లాన్ మీద చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఆ బంజారా భవన్‌ను ఎప్పటి వరకు ప్రారంభించి పూర్తి చేస్తారనే ప్రశ్నకు గౌరవ ముఖ్యమంత్రి గారు సమాధానం చెబితే బాగుంటుంది. శంకుస్థాపన చేసిన తెల్లారే స్టే వచ్చిన విషయం వాస్తవం. "అరుంధతి భవన్"కు సంబంధించి కూడా అదే పరిస్థితి ఉందని మీకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ రోజు మిషన్ కాకతీయను ఒక ఛాలెంజ్‌గా తీసుకొని మొత్తం చెరువుల పూడికను ముందుకు తీసుకు వెళుతున్నాము. చిట్టచివరి రైతుకు నీళ్లు అందాలన్నా, చెరువులో ఉన్న నీళ్లు సరిగ్గా పారాలన్నా నీరుడు వ్యవస్థ కూడా చాలా ముఖ్యమైన విషయమని నేను మనవి చేస్తూ ఆ వ్యవస్థను కొనసాగించే విధంగా చర్యలు తీసుకొని అక్కడ వీళ్లందరికీ అవకాశం కల్పిచాలని మనవి చేస్తున్నాను.

**4.30 సా.** ఆ వ్యవస్థను కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలి. అక్కడ వాళ్లకు అవకాశాలు కల్పించాలని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఎస్సీ వర్గీకరణ విషయంలో ముఖ్యమంత్రి గారు స్వయంగా అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తామని చెప్పారు. వారు వ్యక్తిగతంగా ప్రధాన మంత్రిని కలిసారు, వినతిపత్రాన్ని ఇచ్చారు. ఆ విషయమై బీజేపి సభ్యులం కూడా ప్రధానమంత్రిని కలిసాము, వినతిపత్రం ఇచ్చాము. ఈ విషయంలో అన్ని పార్టీల వారు వెంట ఉన్నారని, కలిసికట్టుగా చెప్పడం కోసం అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తామని చెప్పారు. ఆ విషయం అలాగే మిగిలిపోయింది. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లడానికి ముఖ్యమంత్రి గారు ప్రయత్నించాలి. కేంద్రప్రభుత్వం కూడా సబ్‌ప్లాన్ చట్టాన్ని అమలుచేయాలని చూస్తున్న విషయం మనకు తెలిసిందే. మన రాష్ట్రానికి కేంద్రం నుండి ఏ రకంగా ఈ వర్గాలు సామాజిక అభివృద్ధి కోసం సహాయం అందిస్తుందనే విషయమై దృష్టి సారించాలి. ఈ మధ్యనే అంబేద్కర్ జయంతి నాడు కేంద్రప్రభుత్వం స్టార్టప్ ఇండియా అని ప్రత్యేక కార్యక్రమం తీసుకొని దళితుల్లో ఆత్మవిశ్వాసం నింపడం కోసం ఎంట్రప్రెన్యుర్స్‌కు ఎటువంటి భరోసా లేకుండా పూర్తిస్థాయిలో రుణాన్ని అందిస్తున్నారు. ఆ విధంగా మన రాష్ట్రంలో ఇంప్లిమెంట్ చేస్తున్నారో లేదో చెప్పాలి. దళితులు మైక్రో ప్రాసెసింగ్ యూనిట్స్, స్మాల్ స్కేల్ యూనిట్స్, మీడియం స్కేల్ యూనిట్స్‌ను ఏర్పాటు చేసుకుంటామని కొన్ని వేల దరఖాస్తులు అప్పుడు ఏపి.ఐ.ఐ.సి.లో పెట్టుకున్నారు తరువాత టీఎస్ఐఐసీలో పెట్టుకున్నారు. కొన్ని వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వారికి యూనిట్లు ఎప్పుడు కేటాయిస్తారు? అన్ని రకాలుగా వారిని ఆదుకోవాలి అధ్యక్షా. సంత్ సేవాలాల్, సంత్ రవిదాస్ ఆ యొక్క కులాలలో పుట్టిన యుగపురుషులు, మహాపురుషులు. వీళ్ల యొక్క జ్ఞానార్థం, వీళ్ల యొక్క ప్రత్యేక కృషిని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రభుత్వం వాళ్ల పేరుతో ప్రత్యేకమైన కార్యక్రమాలు చేయవలసిన అవసరం, బాధ్యత ఉందని నేను ఈ సందర్భంగా భావిస్తున్నాను. కళ్యాణలక్ష్మీ స్కీమ్‌కి సంబంధించి చాలా వరకు నిధులు ఫలాలు బెనిఫిషరీస్‌కి అందడం లేదని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఈ వర్గాల అభివృద్ధికి సంబంధించిన నిధులు ఖర్చుచేయలేకపోతే ఇతర వర్గాల విషయంలో ఏ రకంగా వ్యవహరిస్తున్నామో అర్థం అవుతుంది. కచ్చితంగా నోడల్ ఏజెన్సీని తీసుకోవాలి, కౌన్సిల్‌ను ఏర్పాటు చేసుకోవాలి. వర్గీకరణ కోసం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి. స్వయంఉపాధి కోసం ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్‌కి ఎంత మంది దరఖాస్తు చేసుకుంటున్నారో అందరికీ అన్నీ అందించే విధంగా చూడడంతోపాటు, కళ్యాణ లక్ష్మి పథకాన్ని లబ్దిదారులకు అందించడంతోపాటు, ఈ ఉపకులాలకు కచ్చితంగా సర్టిఫికేట్లు ఇచ్చే విధంగా చూడాలని కోరుతున్నాను.

**శ్రీ సున్నం రాజయ్య : –** అధ్యక్షా, 2012-13లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌కి సంబంధించి సీపీఐ (ఎం) పార్టీ ఆనాడు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చింది. దళితులకు, గిరిజనులకు అన్ని రకాలుగా అన్యాయం జరిగింది. రాష్ట్ర జనాభాలో ఎస్సీలు 16.2 శాతం, ఎస్టీలు 9.98 శాతం ఉన్నారు. ఆయా వర్గాలకు కేటాయించిన నిధులు దారి మళ్ళాయి. సబ్‌ప్లాన్ చట్టం వచ్చింది కాని అది కోరలు లేని పులి లాగ ఉంది. ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్‌కి సంబంధించి 2016-17లో రూ. 10,480 కోట్లు కేటాయిస్తే అందులో రూ.3500 కోట్లు ఖర్చు చేశారు. ఎస్సీ సబ్‌ప్లాన్ క్రింద గత రెండు సంవత్సరాల నుండి రూ.9599 కోట్లు కేటాయిస్తే, రూ. 3234 కోట్లు ఖర్చు చేశారు. దాదాపు రూ. 6365 కోట్లు దారి మళ్ళాయి. ఈ సంవత్సరం ఎస్టీ సబ్‌ప్లాన్‌కి సంబంధించి రూ. 6171 కోట్లు కేటాయిస్తే, రూ. 1500 కోట్లు ఖర్చు చేశారు. ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో రూ. 14270 కోట్లు ఎస్సీ, ఎస్టీలకు రావలసిన డబ్బులు డైవర్ట్ అయ్యాయి. ఎట్టి పరిస్థితులలో ఆ నిధులు డైవర్ట్ కావడానికి వీలు లేదు. ఎస్సీ, ఎస్టీలకు చెందిన నిధులు వారి అభివృద్ధి కోసమే ఖర్చుపెట్టాలి. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలకు ఆ నిధులను మళ్లించినట్లుగా తెలిసింది. ఆ విధంగా అన్యాయం జరగడానికి వీలు లేదు. ప్రతి దళిత, గిరిజన కుటుంబానికి మూడెకరాల భూమిని కేటాయిస్తామన్నారు. ఈ రెండున్నర సంవత్సరాలలో ఒక్క గిరిజనుడికి కూడా మూడెకరాల భూమిని ఇవ్వలేదు. మూడెకరాల భూమిని తక్షణమే గిరిజన కుటుంబానికి ఇవ్వాలి. గిరిజనులు 1950-60 నుండి అటవీ భూములను సాగుచేస్తున్నారు. ప్రభుత్వం ఆదేశించిందని ఫారెస్ట్ అధికారులు వారి వద్ద నుండి ఆ భూములు లాక్కుంటున్నారు. భూపాల్‌పల్లి జిల్లాలోని కొప్పుచూరు, మొరుమూరులలో గిరిజనుల భూములను లాక్కునే ప్రయత్నం చేస్తున్నారు.

**4.40 సా.** అటువంటి దానికి కూడా కటాఫ్ డేట్ పెట్టి సాగు చేసుకుంటున్న భూములను వారికే ఇవ్వాలి. కొత్తగా పోడు భూములను ఎట్టి పరిస్థితులలో సాగు చేయొద్దని అన్నారు. అట్లాగే ఎస్.సి, ఎస్.టిలకు కార్పోరేషన్‌కు కేటాయించిన నిధులను, లోన్స్ రూపేణా కేవలం 4వేలు, 5వేల మందికి మాత్రమే ఇస్తున్నారు. 48వేల మందికి ఇవ్వాల్సిన రుణాలను సక్రమంగా ఇవ్వడం లేదు. ఎందుకంటే వెహికిల్స్ కోసం, స్వయం ఉపాధి కోసం సబ్సిడీ రాక డిపాజిట్ కట్టి చెప్పులరిగేలా తిరుగుతున్నారు. కాబట్టి ఆ రుణాలను వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాను. ఎస్సీ, ఎస్టీలు ప్రభుత్వమిచ్చే రాయితీ కోసం ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. వారికి రావలసిన సబ్సిడీని సత్వరమే ప్రభుత్వం చెల్లించాల్సిన అవసరమున్నది. మా కొత్తగూడెం జిల్లాలో నేనే స్వయంగా 300 మంది ఎస్సీ యూత్‌కి ఎస్సీలకు ఇచ్చే వెహికిల్స్ రుణాల కోసం దరఖాస్తు పెట్టాను. ట్రైబల్స్‌కి ట్రైకా రుణాల ఊసే లేదు. ట్రైకా రుణాల కింద రూ.50వేలు, రూ.1 లక్ష ఇవ్వాల్సి ఉంటుంది. కానీ అవి కూడా ఇవ్వడం లేదు కాబట్టి వాటిని ఎస్టీ సబ్‌ప్లాన్ నుంచి గిరిజనులకు ట్రైకా రుణాలు ఇవ్వాల్సిన అవసరమున్నందున ప్రభుత్వం ఆలోచించి గిరిజన యువతీ, యువకులకు కూడా ఉపాధి అవకాశాలు వచ్చే విధంగా చూడాలి.

గిరిజన ఐటిడిఏలకు సంబంధించి మన రాష్ట్రంలో మొత్తం 31 జిల్లాలున్నాయి. అందులో ఆదిలాబాద్, వరంగల్, భద్రాచలం పెద్ద ఐటిడిఏలు. మిగతా జిల్లాలలోని మైదాన ప్రాంతాలలోని గిరిజనులకు కూడా ప్రత్యేక ఐటిడిఏలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. ఉన్న ఐటిడిఏలకు అధికారాలను కల్పించాలి. వాటిల్లో ఉద్యోగ సంఖ్యను భర్తీ చేయాల్సిన అవసరమున్నది. భద్రాచలం ఐటిడిఏ చాలా పెద్దది కాబట్టి దానికి ప్రత్యేకంగా ఒక ఐఏఎస్ అధికారిని నియమిస్తే గిరిజనుల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చూడగల్గుతారు. అంతే కాకుండా సదరు నిధులు డైవర్ట్ కాకుండా చూడాలి. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను నోడల్ ఏజెన్సీ ద్వారా అమలు చేయాలి. సబ్‌ప్లాన్‌కి సంబంధించి ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన అపెక్స్ కమిటీ ఉంటే ఎప్పటికప్పుడు సమావేశం జరిపి దానికి రూల్స్ ఫ్రేమ్ చేసుకోవచ్చు. కానీ ఇప్పటివరకు రూల్స్ ఫ్రేమ్ కాలేదు.

గిరిజన యువతీ యువకులు ఈరోజు చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తున్నారు. భద్రాచలం ఐటిడిఏలో బి.టెక్, ఎం.టెక్, బి.ఇడి వంటి విద్యనభ్యసించినవారు టెక్నికల్ అసిస్టెంట్లుగా ఏడెనిమిది సంవత్సరాల నుంచి చేస్తున్నారు. ప్రావీణ్యం కలిగిన యువతీ యువకులకు ప్రమోషన్ ఇవ్వడమో లేదంటే స్కేలు పెంచడమో చేయాలి. కానీ ఏడెనిమిది సంవత్సరాల నుంచి వారికి కేవలం రూ.25వేలు మాత్రమే ఇస్తున్నారు. అలాగే మిగతా జిల్లాలలోని ఐటిడిఏలలో కూడా యువతీ యువకులు చాలా మంది పనిచేస్తున్నారు. వీరి వేతనాలు పెంచడమో లేదంటే రెగ్యులరైజ్ చేయడమో చేయాలి.

గిరిజన ఆశ్రమ పాఠశాలలకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ పాఠశాలలను మంజూరు చేశారు, చాలా సంతోషం. కానీ వారి ఉపకార వేతనాలను కూడా పెంచాల్సిన అవసరమున్నది. దళిత, గిరిజనులకు సన్న బియ్యం ఇవ్వడంతోబాటు ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాను. గతంలో గిరిజన ఎమ్మెల్యేలకు ఒక కమిటీ ఉండేది. కానీ ఇప్పుడు ఆ కమిటీ లేదు. గిరిజనులకు అభివృద్ధి

సంక్షేమ పథకాలు అందాలంటే సంబంధిత మంత్రిగారు, ముఖ్యమంత్రిగారి సమక్షంలో గిరిజన ఎమ్మెల్యేలతో చర్చించి నిర్ణయాలు తీసుకోవడంతోబాటు రెవ్యూ చేయడానికి అవకాశముంటుంది. అందువల్ల ట్రైబల్ వెల్ఫేర్‌కి, సోషల్ వెల్ఫేర్‌కి శాసనసభా కమిటీ ఉండాల్సిన అవసరముంది. ట్రైబల్‌వెల్ఫేర్ శాఖకు మంత్రిగారున్నారు. సోషల్‌వెల్ఫేర్‌కి మంత్రి లేరు. ఇంధన శాఖామంత్రి గారికి అదనంగా సోషల్ వెల్ఫేర్ బాధ్యతలను అప్పగించారు. దళిత, గిరిజన శాసనసభ్యులలో బాగా చదువుకున్న మేధావులున్నారు. కాబట్టి వారిలో ఒకరిని సోషల్ వెల్ఫేర్ మంత్రిగా నియమిస్తే బాగుంటుంది. నోడల్‌ఏజెన్సీని ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. దారి మళ్లించిన సబ్‌ప్లాన్ నిధులను వెంటనే వెనక్కి తీసుకరావల్సిన అవసరమున్నది.

గతంలో గిరిజనుల ఏజెన్సీలు ఇందిరా జలప్రభ పథకం కింద ఉండేవి. కానీ ఇప్పుడు ఆ జలప్రభ లేదని అంటున్నారు. ప్రభుత్వం మారింది కాబట్టి ఈ ప్రభుత్వమైనా గిరిజన రైతులు వ్యవసాయం చేసుకోవడానికి కరెంట్ మోటర్ గానీ, బోరు గానీ, విద్యుత్ సౌకర్యం గానీ ఇవ్వడానికి ఇందిరా జలప్రభ స్థానంలో గిరిజన రైతుల వ్యవసాయ బావులకు మోటార్లు పెట్టుకోవడానికి ఇందిరా జలప్రభ కానీ, ఐ.టి.డి.ఏ.ల ద్వారానైనా ప్రభుత్వం రైతులకు కావలసిన బోర్లు, మోటార్లు ఇవ్వాల్సిన అవసరమున్నది. ట్రైబల్‌వెల్ఫేర్, సోషల్‌వెల్ఫేర్‌కి సంబంధించి ఎప్పటికప్పుడు సమీక్షలు జరిపి సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించకుండా ఈ వర్గాలకు న్యాయం జరిగే పద్ధతిలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ తరఫున కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ హనుమంత్ షిండే (జుక్కల్): –** అధ్యక్షా, రెసిడెన్షియల్ పాఠశాలలు 1985 లో ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు గారు ప్రారంభించారు. గత 30 సంవత్సరాలలో 104 రెసిడెన్షియల్ పాఠశాలలను చేపడితే మన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో ఈ ఒక్క సంవత్సరమే 103 రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభించడం జరిగిందనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా 51 రెసిడెన్షియల్ పాఠశాలలు ఎస్టీల కోసం ప్రారంభించడమే కాకుండా ఈరోజు దేశంలోనే మొట్టమొదటిసారి మార్కెట్ కమిటీలలో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్‌లు కల్పించిన ప్రభుత్వమేదైనా ఉన్నదా అంటే అది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే. ఎస్సీ, ఎస్టీలకు మార్కెట్ కమిటీలలో రిజర్వేషన్ కల్పించేందుకు బిల్లు తీసుకొచ్చిన సందర్భంలో ఒక ప్రతిపక్ష పార్టీ సభ్యుడు ఈ కమిటీలలో మహిళలకు కూడా అవకాశమిస్తే బాగుంటుందనే సూచనచేస్తే వెంటనే ముఖ్యమంత్రిగారు స్పందించి మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడినారు.

సన్న బియ్యం అనగానే నా చిన్నప్పుడు చదువుకున్న హాస్టల్ గుర్తుకొస్తుంది. నేను కూడా 4వ తరగతి నుంచి 10వ తరగతి వరకు హాస్టల్‌లో ఉండి చదువుకున్నాను. ఉదయం చారులాంటి పప్పుచేసి ప్లేటులో అన్నం పెట్టేవారు. మళ్లీ ఆ తరువాత సాయంత్రం మాత్రమే అన్నం పెట్టేవారు. కాబట్టి ఉదయం పెట్టిన అన్నం, ఆ చారులాంటి పప్పును సగం తిని మిగిలిన సగం పెట్టెలో పెట్టుకొని మధ్యాహ్నం వచ్చి తినేవాళ్లం. అప్పుడు ఇలాంటి దారుణమైన పరిస్థితులుంటే ఈనాటి మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మా పేద పిల్లలు, దళిత పిల్లలు కూడా నేను తినే సన్న బియ్యమే తినాలనే ఆలోచనతో హాస్టళ్లలో సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.

పేదలు, దళితులు ఒక అమ్మాయి పెళ్లి చేయాలంటే ఎంతో ఇబ్బంది పడేవారు. మన ప్రభుత్వం కళ్యాణలక్ష్మి పథకం క్రింద ఇస్తున్న రూ. 51 వేలతో పెళ్లి చేసేటటువంటి కుటుంబాలు 95 శాతం దళిత జాతిలో ఉన్నారు. ఈ పథకం దేశంలోనే ఏదైనా రాష్ట్రం అమలు చేస్తున్నదా అంటే అది కేవలం మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే మాత్రమే. ఒక మనిషికి సగటున ఆరు కేజీల బియ్యం వలన అత్యధికంగా లబ్ధి పొందేది దళిత, గిరిజనులు. ఈ ఆరు కిలోల బియ్యాన్ని కూడా దేశంలో మన తెలంగాణ రాష్ట్రం మాత్రమే అమలు చేస్తున్నది.

ఎకనామిక్ సపోర్ట్ స్కీము కింద అనేక విధాలుగా దళిత, గిరిజన జాతులకు లబ్ధి చేకూర్చామని గత పాలకులు గొప్పలు చెబుతున్నారు. గతంలో ఇచ్చిన సబ్సిడీ 50 శాతంతో అది కూడా రూ.లక్ష వరకే పరిమితం చేశారు. ఈనాడు 80 శాతం సబ్సిడీనిచ్చి రూ.5 లక్షల వరకు ఇస్తున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రప్రభుత్వమని నేను గర్వంగా తెలియజేస్తున్నాను. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏ రాష్ట్రం కూడా తీసుకోని నిర్ణయం తీసుకున్న విధంగా దళిత విద్యార్థులు విదేశాలలో చదువుకోవడం కోసం గతంలో రూ.10 లక్షలు ఇస్తే ఈ ప్రభుత్వం రూ.20 లక్షలనిచ్చి ఫారెన్ చదువులకు అన్ని రకాలుగా ఆ సహకారాన్ని ఈ ప్రభుత్వం అందజేస్తున్నది. తెలంగాణ రాష్ట్రంలోని బాలికలు కూడా ఆత్మ గౌరవంతో చదువు చదుకోవాలనే ఉద్దేశంతో మన రాష్ట్రంలో 30 మహిళా డిగ్రీ కళాశాలలను కూడా ప్రారంభించడం జరిగింది.

**4.50 సా.** సమైక్య రాష్ట్రంలో ఎపి.పి.ఎస్సీ. ఉండగా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మనం టి.ఎస్.పి.ఎస్.సి.ని ఏర్పాటు చేసుకున్నాము. ఎ.పి.పి.ఎస్.సిలో ఎటువంటి వ్యక్తులు ఛైర్మన్‌లుగా

ఉన్నారనే విషయాన్ని మనం చూశాము. గొప్ప వ్యక్తిత్వం కలిగిన కేసీఆర్ గారు ఒక దళిత బిడ్డ ఘంటా చక్రపాణి గారిని టి.ఎస్.పి.ఎస్.సి ఛైర్మన్‌గా నియమించారు. దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి మాట్లాడుతూ, మూడెకరాల భూమిని అందించే విషయంలో కూడా అవహేళనగా మాట్లాడారు. 1983వ సంవత్సరంలో ఎన్టీఆర్ గారు భూ పంపిణిని ప్రారంభించడం జరిగింది. 15 సంవత్సరాల టిడిపి, కాంగ్రెస్ పరిపాలనలో ఒక సంవత్సరానికి సగటున మీరు 1200 ఎకరాలిచ్చారు. ఈ రెండున్నర సంవత్సరాల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం 3862 ఎకరాలను పంచడం జరిగిందని వారికి తెలియజేస్తున్నాను. ఈ విధంగా భూమి కొనుగోలు చేస్తే300 సంవత్సరాలు పడుతుందని వారంటున్నారు. మేము కష్టపడి ఐదారు లక్షల రూపాయలకు ఎకరా చొప్పున భూమిని కొనుగోలు చేసి లబ్ధిదారులకు అందిస్తున్నాము. మీకు చిత్తశుద్ధి ఉంటే మీరూ కూడా కొనండి, ఎంత ధరైన భూమిని కొనుగోలు చేసి దళిత రైతాంగానికి ఇవ్వడానికి ప్రభుత్వం ముందుందనే విషయాన్ని మనవి చేస్తున్నాను.

మన కేసీఆర్ గారు ఇరవై సంవత్సరాల క్రితం సిద్ధిపేట ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వారితో నేను ఇంజనీరుగా పని చేసిన అనుభవం ఉన్నది. కేసీఆర్ గారు ఎమ్మెల్యేగా గ్రామానికి వెళితే మొదటగా ఎస్సీ కాలనీలోకి పోతారు. ప్రజలు గౌరవంతో కుర్చివేసినప్పటికి వారు దానిపై కూర్చోకుండా అందరితో కలిపి చాపపై కూర్చొని వారి బాగోగులు తెలుసుకొని సమస్యలని పరిష్కారం చేసే వారు. ఆనాడు ఒక గొప్ప మానవతావాదిగా దళితగిరిజనుల సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ రోజు కళ్యాణలక్ష్మి, మూడెకరాల భూపంపిణి, ఫారిన్ స్టడీస్ అన్ని విధాలుగా సామాజికంగా, ఆర్థికంగా దళిత, గిరిజన జాతిని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి గారు ముందుకు సాగుతున్న విషయాన్ని గుర్తించాలని మనవి చేస్తున్నాను. ఎస్సీ సబ్‌ప్లాన్ యాక్టును మేమే తెచ్చామని, మేమే చేశామని గొప్పలు చెబుతున్నారు. ఈ సభలో 2009-14 వరకు నేను ఉన్నాను. ఆ రోజు మా దళిత సోదరులందరూ కలిసి ఎస్సీ సబ్ ప్లాన్ పాన్‌గానే ఉంటోందని, దీనికి కేటాయించిన డబ్బులు చేవేళ్ల-ప్రాణహిత, పోతిరెడ్డి ప్రాజెక్టులకు మళ్లిస్తున్నారని, ఈ విధంగా దళిత జాతికి అన్యాయం జరుగుతోందని, ఒక యాక్టు చేయాల్సిన అవసరం ఉందని మేమందరం ఒత్తిడి తెస్తే వచ్చే 2014లో ఎన్నికల్లో ఏ విధంగా లబ్ధి పొందాలని ఆలోచిస్తూ 2013లో తెచ్చిన చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని వారు ఈ రోజు మాట్లాడటం సబబు కాదనే విషయాన్ని మనవి చేస్తున్నాను. ఈ రోజు స్టేట్ కౌన్సిల్ మరియు నోడల్ ఏజెన్సీ లేదని మాట్లాడుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారే స్టేట్ కౌన్సిల్ ఛైర్మన్‌గా ఉంటారు, ఎస్సీ డెవలప్‌మెంట్ మంత్రి గారే స్టేట్ నోడల్ ఏజెన్సీ గా ఉంటారని, డిస్ట్రిక్ కలెక్టర్లు ఛైర్మన్లుగా ఉంటారనే విషయం యాక్టులోనే ఉన్నది. ఈ విధంగా సభను, సభ ద్వారా ప్రజలను తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేయకూడదని ప్రతిపక్షాల వారికి మనవి చేస్తున్నాను.

**శ్రీ ఎస్.ఎ.సంపత్ కుమార్: -** అధ్యక్షా, పుట్టినరోజు జరుపుకుంటున్న గౌరవ ఉప సభాపతి గారికి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు, నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో, వీలైనంత త్వరగా మంత్రిపదవితో వర్ధిల్లాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను.

(అంతరాయం)

బడుగుబలహీన వర్గాలవారు, దళితులు, గిరిజనులకు సంబంధించిన అభివృద్ధి సంక్షేమాల గురించి జరుగుతున్న చర్చలో దళిత వర్గాల నుంచి వచ్చిన వాడిగా, బాధ్యత కలిగిన శాసనసభ్యుడిగా, కొన్ని విషయాలను మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి మా జాతికి న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాను. భారతదేశంలో స్వాతంత్ర్యానంతరం దళితులు, గిరిజనులు, న్యాయ బద్ధంగా,రాజ్యాంగ బద్ధంగా, చట్టసమ్మతంగా ఎన్నో హక్కులు, వెసులుబాట్లు ఉన్నప్పటికి 50 సంవత్సరాల భారతదేశ చరిత్రలో ఇంకా అసమానతలున్నాయి, వారి హక్కులను కాలరాస్తున్నారు, వారికి కేటాయించిన నిధులు దారిమళ్లుతున్నాయేమో, మిగతా వర్గాలతో వీరిని సమానంగా ముందుకు తీసుకువెళ్లాలంటే, ప్రత్యేకమైన హక్కులను, చట్టాలను రూపొందించాలని, దళిత, గిరిజన పక్షపాతి ఐడియాలున్న పార్టీగా 2013వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ సబ్ ప్లాన్‌ను తీసుకువచ్చింది.

టెక్నికల్ టెర్మినాలజీ ప్రకారం ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అన్నప్పటికి వీరికి స్వచ్ఛమైన తెలుగులో ఇందిరమ్మ కలలుగా నామకరణం చేసింది, తెలంగాణ ఇచ్చిన తల్లిగా సోనియమ్మ గారు, కాంగ్రెస్ పార్టీ అనే విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఎన్నికల సందర్భంలో ప్రతిరాజకీయ పార్టీ ఒక మ్యానిఫెస్టో ద్వారా వివిధ వర్గాలను ఆకర్షించడానికో, వారి సమ్మతిని పొందడానికో మేనిఫెస్టోను తయారు చేసుకుంటుంది. ఈ రోజు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ ఆ రోజు ఎన్నికల కంటే ముందు మా దళిత, గిరిజన అభివృద్ధి సంక్షేమం కొరకు ఏ హామీలిచ్చిందనే విషయాన్ని మేనిఫెస్టో ద్వారా సభ దృష్టికి, తెలంగాణ ప్రజానికానికి తెలియజెప్పే ప్రయత్నం చేస్తాను.

**5.00 సా.** మేనిఫెస్టోలోని 15వ పేజీలో చాలా స్పష్టంగా లిఖిత పూర్వకంగా ఉన్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను. సంవత్సరానికి రూ.10వేల కోట్ల నిధులు కేటాయిస్తామని, ప్రతి నిరుపేద దళితునికి 3 ఎకరాల భూమి ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చింది టి.ఆర్.ఎస్. పార్టీ, గౌరవ ముఖ్యమంత్రి మాన్యులు కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు గారు. 107 సమావేశాలు ఏర్పాటు చేసి కావాల్సిన విద్యుత్తు, విత్తనాలు, అంబేద్కర్ పేరుతో వికాస కేంద్రాలు, ఎస్.సిలకు, గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు, భూమి లేని ఎస్.టిలకు సాగుకు యోగ్యమైన 3ఎకరాల భూమి, గోవా, గోండే భాషలకు ప్రాచుర్యం, బంజారా హిల్స్‌లో బంజారా భవనం, ఆదివాసి భవనం, ట్రైబల్ యూనివర్సిటీ ఈ విధంగా దాదాపు 2 పేజీలు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చారు. టిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను నమ్మి ముఖ్యమంత్రి గారి హామీలను నమ్మి పెద్ద ఎత్తున దళితులు గిరిజనులు టిఆర్ఎస్ పార్టీకి అండగా నిలిస్తే, వారి ఆదరాభిమానాలతో ఆశీర్వచనాలతో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ పార్టీ రెండున్నర సంవత్సరాల కాలం తరువాత కూడా ఎస్.సి., ఎస్.టి., ల గురించి, వారి అభ్యున్నతి గురించి, వారి సంక్షేమం గురించి ఇంకా ప్రశ్నించే పరిస్థితి వస్తుందని నేను కూడా అనుకోలేదు. ఎన్నికల సందర్భంలో దళిత పక్షపాతిగా, దళితులను మెప్పించడం కొరకు, ఒప్పించడం కొరకు ఇచ్చిన హామీలను చూసి నేను కూడా ఒక దళితునిగా దళితుల నుండి ఒక వ్యక్తి ముఖ్యమంత్రి అవుతాడని, దళిత జీవితాలు బాగుపడతాయని ఆశించిన వాళ్లలో నేను కూడా ఒకడిని. ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రభుత్వానికి కొన్ని ప్రధాన్యాలు ఉంటాయి. ఏ ప్రభుత్వమైనా ఆ ప్రభుత్వానికి కొన్ని ప్రాధాన్యాలు ఉంటాయి. ఆ ప్రాధాన్యాల్లో అత్యంత ప్రాధాన్యమైన ప్రాధాన్యం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం, వారి సంక్షేమం కోసం ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ప్రజాస్వామ్య భారత దేశంలో ఏ ప్రభుత్వం పైన అయినా ఉంటుంది. Top most priority should be given to the upliftment of the down-trodden sections in the Society అనే వాస్తవాన్ని గ్రహించారు అనే ఒక నమ్మకంతో చూస్తే రెండున్నర సంవత్సరాల తరువాత కూడా ప్రశ్నించే పరిస్థితి ఎదురవుతోంది. గౌరవ మంత్రి గారు ఇచ్చిన నోట్‌లో చాలా విషయాలు చెప్పారు, చాలా మంది సభ్యులు కూడా మాట్లాడారు. ఇంతకు ముందు మాట్లాడిన సభ్యులు స్పృశించని విషయాలను మీ దృష్టికి తీసుకువస్తున్నాను. క్షేత్ర స్థాయిలో దళితుల, గిరిజనుల కొరకు ఈ ప్రభుత్వం ఏ ఏ కార్యక్రమాలు చేపట్టి, విజయవంతంగా ముందుకు పోతున్నా ఆ వర్గానికి సంబంధించిన శాసన సభ్యునిగా శిరస్సు వంచి, చేతులు జోడించి వినమ్రంగా అభినందిస్తాను, సహకరిస్తాను కాని, ఆవైపుగా జరిగిన ప్రయత్నాల్లో మూడడుగులు ముందుకు వేస్తే 30 అడుగులు వెనుకకు వేసింది అనే వాస్తవాన్ని చెప్పడానికి ఏమాత్రం సంకోచించనన్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను. మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 3ఎకరాల పొలం ఇవ్వడానికి దళితులు, గిరిజనులు ఎక్కడో ఉంటారు, వారు ప్రశ్నించరులే అని వారినైతే విస్మరించారు. ఓకే, దళితులకు ఇవ్వడానికి ప్రయత్నం చేశారు. మంచిది. కాని, మంత్రి గారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో 1983 నుండి గణాంకాలు చూపించారు. చాలా సంతోషం. కాని 1983 నుండి ఇప్పటి వరకు దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు భూమి పంపిణీ చేశారే తప్ప ఏరోజూ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి వారిని ఓట్లు రూపంలో వాడుకోవాలని చెప్పలేదు. అయినప్పటికీ ఇచ్చిన ఘనత మాది అయితే ఎన్నికల సమయంలో 3ఎకరాల భూమి ఇస్తామని హామీ ఇచ్చి నమ్మించి ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చి ఎన్ని ఎకరాలు ఇచ్చారు? ఎంత మంది దళితులకు అండగా నిబడ్డారు అనే వాస్తవాన్ని గుండె మీద చెయ్యి వేసుకుని ప్రశ్నించవలసిన, ఆలోచించాల్సిన, ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ప్రతి దళితునికి, బాధ్యత ప్రతి శాసన సభ్యునికి ఉందన్న వాస్తవాన్ని గుర్తు చేస్తున్నాను. చాలా మంది సభ్యులు చెప్పారు. మా సీనియర్ శాసన సభ్యులు భట్టి గారు కూడా చెప్పారు. కాని, మొత్తం 3,671 మందికి రూ.405 కోట్లు ఖర్చు పెట్టామని చెప్తున్నారు. వాస్తవానికి ఇది నా సొంత కవిత్వం కాదు, Official Document ప్రకారం 3వేల చిల్లర ఇస్తే 782 ఎకరాలు మాత్రమే రిజిస్ట్రేషన్ అయింది. ఇంకా రిజిస్ట్రేషన్ కావాల్సిన అవసరం ఉంది. దళితులు ఇంకా ఎన్నో రకాల సాంకేతిక కారణాలతో వేచి చూస్తున్నారు. ఈ రకంగా 3వేలు ఇచ్చుకుంటూ పోతే మొత్తం తెలంగాణ రాష్ట్రంలో భూమి లేని నిరు పేద దళితుల సంఖ్య 30,30,644 ఉన్నప్పుడు రెండున్నర సంవత్సరాలకు 3,500 ఎకారాలు ఇస్తే 100 సంవత్సరాలు పడుతుంది. మీరు చెప్పిన మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం ప్రతి భూమి లేని నిరు పేదకు భూమి ఇస్తామని చెప్పిన హామీని నెరవేర్చాలంటే 100 సంవత్సరాలు పడుతుంది. ఈ వంద సంవత్సరాలు దళితులు, గిరిజనులు ఇలాగే విసిగి వేసారి అనేక రకాల క్షోభకు గురవుతారన్న వాస్తవాన్ని ప్రభుత్వం గుర్తించాలి. యావత్ తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజక వర్గాల్లో అత్యధిక దళితులు ఉన్న నియోజక వర్గం నా నియోజక వర్గం. జిల్లాల్లో చూస్తే Erstwhile Mahabubnagar District is the highest District in SC population. అటువంటి మహాబూబ్‌నగర్ జిల్లాలో 2016-17 సంవత్సరంలో zero Loan, zero Beneficiary, zero Amount. Is there

any meaning? Is this the way of improvement of SCs/STs? అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. అత్యధిక దళితులు ఉన్న మహబూబ్ నగర్ జిల్లాలోనే ఈ పరిస్థితి ఉంటే ఈ తెలంగాణ రాష్ట్రంలో దళితుల అభివృద్ధి కొరకు ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఏ రకంగా నా మనసు చంపుకుని ప్రశంసించగలను అని అడుగుతున్నాను. విదేశాలకు వెళ్లే విషయంలో మంత్రి గారు చాలా విషయాలు తెలియజేశారు. Yes. I appreciate the Government for increasing from Rs.10.00 lakhs to Rs.20.00 lakhs. మీరు ఇచ్చిన గణాంకాల మేరకు ఎంత మంది విదేశాలకు వెళ్లారో చూడండి. టిఎస్ ప్రైడ్, ఎడ్యుకేషన్ స్కీమ్ మొదలైన దగ్గరి నుండి గణాంకాలు చూస్తున్నాము. ఈ గణాంకాల్లో ఎంత వరకు వాస్తవము ఉందనే విషయంపై గౌరవ మంత్రి గారు ఆత్మ పరిశీలన చేసుకుని గణాంకాలను ముందు పెట్టాల్సిందిగా కోరుతున్నాను. దానితోబాటు, చాలా బాధాకరంగా ఎక్కడా లేని విధంగా పుట్టిన పిల్లలను అమ్మేసుకోవడం వంటి అమానవీయ సంఘటనలు సమాజంలో చోటు చేసుకున్నాయి. దీనావస్థలో ఉన్న పరిస్థితుల్లో ముందుకు పోవాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉంటుంది. అటువంటి పరిస్థితులను గుమనించే ఆరోజు మా ప్రభుత్వం బంగారు తల్లి కార్యక్రమాన్ని చేపట్టింది.

5.10 సా. మా ప్రభుత్వం భ్రూణ హత్యలను నివారించి ముందుకు వెళుతున్న సందర్భంలో బంగారు తల్లి కార్యక్రమాన్ని చేపట్టింది. కానీ, దానిని మరుగున వేసి, పక్కన పెట్టి వేరే పేర్లతో మిగిలిన కార్యక్రమాలను ఎందుకు చేపడుతున్నారన్న ప్రశ్న యావత్ తెలంగాణ సమాజంలోని ప్రజల్లో తలెత్తుతోందని గుర్తు చేస్తున్నాను.

దళితులకు సంబంధించి టిఎస్ఐపాస్‌లో ఈ విషయాలను లేవనెత్తడం జరిగింది. ఇంజనీరింగ్ పూర్తి చేసిన ఎస్.సి, ఎస్.టి వర్గాలకు పారిశ్రామిక రాయితీలు కాని, ఇంజనీరింగ్ కోర్సు పూర్తవగానే శిక్షణ అందిస్తామని ప్రభుత్వం తెలిపినందున చాలా సంతోషమని తెలియజేస్తున్నాను. కాని ఏడాది క్రితం దళితుల గురించి చర్చ జరిగినప్పుడు ఏ సెంటెన్స్‌తో నోట్ ఉన్నదో, అదే నోట్ అదే సెంటెన్స్‌లో అదే డాక్యుమెంట్ ఇదే టేబుల్‌పై పెట్టారని, ఒక అడుగు కూడా ముందుకు వేయకుండా ఒక విద్యార్థికి కూడా శిక్షణివ్వలేదన్న విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను.

మిగిలిన అన్ని స్కీమ్‌లను క్యాటగారికల్‌గా year to year budget allocation లో ఎంత ఖర్చైనది చూపించారు. కాని Economic support scheme లో year wise ఎంత ఖర్చైనది చూపించలేకపోయారంటే, Economic support schemeలో ముమ్మాటికి ఈ ప్రభుత్వం దళిత, గిరిజన నిరుద్యోగ జీవితాలతో ఆటలాడుకున్నది, కనుకనే ఆ వాస్తవాలను సభలో పెడితే, శాసన సభలో ప్రభుత్వం దోషిగా నిలబడుతుంది. కనుక నా జాతికి ప్రభుత్వం ఏమి చేసింది, ఏమి చేస్తున్నది, ఏమి చేయలేకపోయిందనే విషయాలను మీ ద్వారా ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను.

గత ప్రభుత్వం స్వయం ఉపాధితో దళిత, గిరిజనులు చిన్న షాప్ పెట్టుకుని వారి కాళ్లపై వాళ్లు నిలబడగలిగే విధంగా వారు చేసే ప్రయత్నాలకు ఎంతో సపోర్టుని ఇస్తూ వచ్చింది. కాని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2014-15లో 1,854 మంది బెనిఫిషరీస్‌కు రూ.229కోట్లు ఒకసారి మాత్రమే ఇవ్వడం జరిగింది. 2015-16లో 42,945 మంది బెనిఫిషరీస్‌కు రూ.46,36లక్షల రూపాయలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమం నిమిత్తం ఇంటర్వ్యూ జరిగి సెలెక్టై లబ్ధి పొందవలసిన వారి అకౌంట్‌లో డబ్బులు క్రెడిట్ అవుతాయని, వారి ఇళ్లకు కాగితం వచ్చిందే తప్ప ఒక రూపాయి కూడా ఇవ్వాలేదంటే, ఈ ప్రభుత్వం ఎటు పోతున్నదో ఆలోచన చేయాలని కోరుతున్నాను. 2016-17లో ఈ కార్యక్రమం ఇంకా ప్రారంభమే కాలేదు. ఈ రకంగా దళిత, గిరిజన యువకులను, నిరుద్యోగులను ఏ రకంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారనే విషయాన్ని ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను.

**MR.SPEAKER: -** Please conclude. Please complete within two minutes.

**SRI S.A. Sampath kumar: -** When I belong to that particular Section, I should be given sufficient time.

ప్రభుత్వ గణాంకాల ప్రకారం ఈ రాష్ట్రంలో 55లక్షల మంది దళితులు, 35లక్షల మంది గిరిజనులు ఉన్నారు. కాని గౌరవ మంత్రి గారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో ఎస్.సిలకు ఏ రకమైన లబ్ధి చేకూరుతున్నది, ఏ రకంగా సబ్‌ప్లాన్‌ను అమలు చేస్తున్నారో తెలపడంలో భాగంగా ఆరు కిలోల బియ్యం 63,39,709 మంది ఎస్.సి.లు తీసుకుంటూ ఉన్నారని తెలిపారు. కాని 63లక్షల మంది ఎస్.సిలు ఈ రాష్ట్రంలో ఉన్నారా? మంత్రిగారు చెప్పిన స్టేట్‌మెంట్ కరెక్టా, లేక మీ అధికారి ఇచ్చిన గణాంకాలు కరెక్టా? ఎందుకు ఇటువంటి తప్పుడు లెక్కలతో, మాయ మాటలతో ఈ వర్గాలను మోసం చేసి వారిని పక్కదోవ పట్టిస్తున్నారని అడుగుతున్నాను.

ప్రైవేట్ రిజర్వేషన్లకు సంబంధించి గౌరవ ముఖ్య మంత్రి గారు చాలా సందర్భాలో ప్రస్తావించిన ఆ విషయాలను గుర్తు చేస్తున్నాను. ఉమ్మడి రాష్ట్రంలో 2013లో చేసిన ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ యాక్ట్

అమలు కావడం లేదు, దీనిని ప్రభుత్వం ఇంకా అడాప్ట్ చేసుకోలేదు, రూల్స్ ఫ్రేమ్ చేయలేదన్న వాస్తవాన్ని ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. దాదాపు మూడు బడ్జెట్ సమావేశాల్లో సంక్షేమ విషయాలపై నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినప్పుడు, సబ్‌ప్లాన్‌ని అడాప్ట్ చేసుకుని రూల్స్ ఫ్రేమ్ చేయమని, ప్రతి శాఖలో జనాభా దామాషా ప్రకారం దళితులకు, గిరిజనులకు రావాల్సిన వాటా న్యాయ బద్ధంగా, చట్ట సమ్మతంగా మా పార్టీ చేసిన చట్టాన్ని ఎందుకు అణగదొక్కుతున్నారని అడిగితే, 24, మార్చి 2015నాడు ఒకసారి చట్టాన్ని అడాప్ట్ చేసుకున్నామని, మరోసారి రూల్స్ ఫ్రేమ్ కాలేదని, అడాప్ట్ చేసుకున్న తరువాత ఇంప్లిమెంట్ చేస్తామని సభను తప్పుదోవ పట్టిస్తూ గౌరవ ఉప ముఖ్య మంత్రి గారు సమాధానమిచ్చారు. ఈ విషయమై 25వ తేదీనాడు దళితుల హక్కుల వెసులుబాటు కోసం వచ్చిన చట్టాన్ని అమలు పరచకుండా శాసనసభను తప్పుదోవ పట్టిస్తున్నారని కడియం శ్రీహరి గారిపై ప్రివిలేజ్ మోషన్‌ను మీకు అందించాను. Telangana Government is implementing the S.C/ S.T. Sub Plan, even though the Act is not adopted as yet అని ఇదే శాసనసభలో ఉప ముఖ్యమంత్రి గారు చెబితే యావత్ దళితులను మోసం చేసినట్లని ఒక దళిత శాసనసభ్యునిగా మీకు మొర పెట్టుకుని ప్రివిలేజ్ మోషన్ ఇచ్చిన ఈ డాక్యుమెంట్‌ని మరోసారి మీకు పంపుతాను. ఈ విధంగా తెలంగాణ జాతిని, రాష్ట్రాన్ని నమ్మించడానికి ప్రయత్నం చేస్తున్నారన్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

ఇప్పటి వరకు సబ్ ప్లాన్‌కు పెట్టిన ఖర్చు కంటే, ఇప్పుడు పెడుతున్న ఖర్చు ఎక్కువని చెబుతున్నారు. కాస్తో కూస్తో చదువుకున్నవాడిగా, రాజకీయ పరిజ్ఞానంతో, మా పార్టీ తరుపున అడుగుతున్నాను. ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్‌ను డిఫైన్ చేసి, అర్థం తెలుసుకుని, వెసులుబాట్లను చూసుకుని సబ్‌ప్లాన్ కంటే ఎక్కువ నిధులను పెట్టినట్లు దళిత పక్షపాతులు ఎవరైనా చెప్పగలిగితే, ఈ శాసన సభలో నేలకు ముక్కును రాసుకుంటాను. చట్టాన్ని అర్థం చేసుకోండి, అడాప్ట్ చేసుకోండి, రూల్స్‌ని ఫ్రేమ్ చేసి, దళితులకు, గిరిజనులకు న్యాయం చేయడానికి ప్రయత్నం చేయమని గోడాడుతూ, గోషిస్తుంటే రెండున్నర సంవత్సరాలుగా ఇంకా ఎందుకు తాత్సారం చేస్తున్నారని అడుగుతున్నాను.

ముఖ్య మంత్రి కె.చంద్రశేఖర్‌రావు గారు ఎవరు ఏమి అడిగినా, కాదనకుండా లేదనకుండా ఇస్తున్నారు. అదే విధంగా మా దళితులకు ఎందుకు ఇవ్వరనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. దళితులకు, గిరిజనులకు 250కోట్ల నుంచి 400కోట్ల రూపాయలు లోన్స్ ఎందుకు ఇవ్వరు. బి.సిల కంటే ఎక్కువగా ఎస్.సిలను ఎందుకు చూస్తున్నారు. అంటే బి.సిల కంటే ఎక్కువగా ఎస్.సిలు వెనుకబడి ఉన్నందున, వారి వర్గాల్లో ఇంకా అభివృద్ధి జరిగి, ఉన్నత స్థానాలకు రావలసిన ఆలోచనతో ఉన్నారు. కనుక ఈ ప్రభుత్వానికి నా విజ్ఞప్తి. కళ్యాణ లక్ష్మి పథకాన్ని బి.సిలకు, ఎస్.సిలకు, ఎస్.టిలకు అందరికీ ఒకే రకంగా 50,000 రూపాయలు ఇస్తున్నారు. కాని ఈ రకంగా కాకుండా ఎస్.సి, ఎస్.టిలకు లక్ష రూపాయలు ఇవ్వాలని, గౌరవ ముఖ్య మంత్రిగారు సభలో లేరు, కాని ఆయన ఛాంబర్‌లో టి.వి చూస్తుంటారు, కనుక వారికి రెండు చేతులు జోడించి దళిత ప్రజల పక్షాన వేడుకుంటున్నాను.

5.20 సా.

2013లో చట్టంతోపాటు గ్రీన్ ఛానల్‌ని ఏర్పాటు చేశారు. ఎస్‌సి, ఎస్‌టిలకు నిధులు గ్రీన్ ఛానల్ ద్వారా ఎటువంటి అడ్డంకి లేకుండా ఆటోమెటిక్‌గా వాళ్లకు పోయేటువంటి వెసులుబాటును కల్పించింది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం. దళిత గిరిజనులకు ఆ గ్రీన్ ఛానల్ కట్‌అయిపోయింది. బ్యాన్ అయిపోయింది. అదే గ్రీన్ ఛానల్ పెద్దపెద్ద కాంట్రాక్టర్ల కోరకు ఓపెన్ అయింది. మా గ్రీన్ ఛానల్‌మాకు ఓపెన్‌చేయమని అడుగుతున్నాను. అదే విధంగా ఎస్‌సి, ఎస్‌టి కమీషన్లను ఏర్పాటు చేయమని అడుగుతున్నాను. మిగతా కమీషన్లను ఏర్పాటుచేశారు. మాకు న్యాయం జరగాలంటే ఏ తలుపు తడితే మాకు న్యాయం జరుగుతుంది. మా హక్కులను కాపాడుతారు, మాకు రక్షణ కల్పిస్తారని చుస్తున్నాము. కాబట్టి ఎస్‌సి, ఎస్‌టి కమీషన్‌ను నియమించమని కోరుతున్నాను. సార్ కమీషన్ ఏర్పాటు చేయమని నా హక్కుగా అడుగుతున్నాను.

(మైక్ కట్ చేయబడింది.)

(అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:–** మీకు ప్రతిది హక్కే ,కానీ, మీకు ఇచ్చిన టైమ్‌ను దృష్టిలో పెట్టుకోవాలి.

(కాంగ్రెస్ సభ్యులు నుంచి అంతరాయం)

భట్టిగారు, వారికి ఇచ్చిన టైమ్ పూర్తి అయిన తర్వాత కూడా మళ్లీ విషయాలు చెబుతామంటే ఎలా? చివరగా ఒక నిముషం మాట్లాడండి.

**శ్రీ ఎస్.ఎ.సంపత్‌కుమార్:–** చర్చ వచ్చింది కాబట్టి మళ్లీ చెబుతున్నాను. నా జాతికి సంబంధించిన విషయాలను మీ ద్వారా శాసనసభకు తెలియజేసి వీలైనంత ఎక్కువగా నా జాతికి న్యాయం చేసుకోవలసిన బాధ్యత నా పై ఉన్నది. ప్రదీప్ చంద్ర అనే అధికారి

గురించి చెబుతాను. దళితులు చీఫ్ సెక్రటరీగా ఉంటే వారి క్రింద మేము పని చేయడానికి మాకు ఏ మాత్రం మోహమాటం లేదు, బేషజాలం లేదు అని మీరు అనుకొని ఉంటే వారు ఏడాది క్రిందనే చీఫ్ సెక్రటరీ అయిఉండేవారు. ఆయన కాకూడదని అంతకు ముందు ఉన్న ఆయనకు ఎక్స్‌టెన్షన్ మీద ఎక్స్‌టెన్షన్లు ఇచ్చారు. ఇది నా ప్రభుత్వం. నా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందంటే............ (మైక్ కట్ చేయబడింది.)

**మిస్టర్ స్పీకర్:–** సంపత్‌గారు, నేను మిమ్మల్ని అబ్జెక్ట్ చేయడం లేదు. టైమ్ చూసుకోండి.

**శ్రీ ఎస్.ఎ.సంపత్ కువమార్:–** విద్యార్థులు ఫీజు రియింబర్స్‌మెంట్, లోన్లు, సబ్సిడీలు లేక యువకులు ఉద్యోగస్తులు పిఆర్‌సి లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ రకంగా అన్ని వర్గాల్లో కూడా దళితుల్లో బాగా ఆందోళన, ఆవేశం, ఆక్రోశం దాగి ఉంది. దాదాపు రెండున్నర సంవత్సరాలు మెరపెట్టుకొని వారి కళ్లల్లో నీళ్ల కూడా ఇంకిపోయాయి. చివరకు అంబేద్కర్ విగ్రహం కళ్లలో నుంచి నీళ్ల వస్తాయేమోమో. ఇటువంటి పరిస్థితి నుంచి బయట పడవలసినదిగా కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు దళితుల గురించి ఎక్కడ మాట్లాడినా మాటల్లో అపారమైన ప్రేమ చూపిస్తున్నారు కానీ ఎందుకు రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాలు అమలు కావడం లేదని దళిత మేధావులతో మేమంతా కూర్చొని చర్చ జరిపాము. ఎక్కడో ఒక దగ్గర దళిత సంక్షేమం అనేది బంద్ అయింది అది విడుదల కావలసినదిగా గౌరవ నీయులు స్పీకర్ ద్వారా శాసనసభకు తెలియజేస్తున్నాను. ఈ దొరల గడీల్లో బందీ అయినటువంటి దళిత సంక్షేమాన్ని విడుదల చేయమని కోరుతున్నాను. విడుదల కాకపోతే ఇందాక రసమయి చెప్పినటువంటి దళిత జాతి చిన్న జాతి కాదు. మన జాతిని మనం తక్కువ చేసుకునే వాళ్లమవుతాము. దళిత జాతి రోషమున్న, పౌరుషమున్న, ధైర్యమున్న, దమ్మున్న జాతి. ఏ రకంగా హక్కులు రావని తొడకొట్టి కాలర్ ఎగరవేసి మీసం మెలేసి పోరాటం చేసి మాకు కావలసినటువంటి హక్కులు తెచ్చుకునే దమ్ము ధైర్యం ఉందనే వాస్తవాన్ని గుర్తుంచుకోవాలి. ఎందుకంటే నాకు ముఖ్యమంత్రిగారి మీద నమ్మకం ఉంది, విశ్వాసం ఉంది. దళితులు రోషం, పౌరుషం, పోరాటం గురించి పూర్తిగా వారు తెలంగాణ ఉద్యమంలో చూశారు. ఆ ఉద్యమాల పోరాట ఫలితంగా అధికారంలోకి వారు వచ్చారు కనుక

(మైక్ కట్ చేయబడింది.)

నేను తప్పు మాట్లాడటం లేదు కదా.

**మిస్టర్ స్పీకర్:–** తప్పు మాట్లాడటం, ఒప్పు మాట్లాడటం కాదు. మీకు ఇచ్చిన సమయం అయిపోయింది.

**శ్రీ ఆరూరి రమేష్:–** ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ మీద ఒక దళిత కుటుంబం నుంచి వచ్చిన శాసనసభ్యునిగా నాకు మాట్లాడే అవకాశం కల్పించిన మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను. అనేకమంది సభ్యులు ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్‌పై మాట్లాడారు. వాస్తవంగా భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దాదాపు 70 సంవత్సరాలు వివిధ రాజకీయ పార్టీలు ఈ దేశాన్ని, ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన తర్వాత ఎన్నికల ముందు ఎస్‌సి, ఎస్‌టిలను ఓటు బ్యాంకుగా వాడుకొని దళితులకు ఇవిచేస్తాము, అవి చేస్తామని చెపుతారు. ఇన్ని సంవత్సరాల పరిపాలనలో దళితుల ఎదుగుదల ఎక్కడపోయిందని ఒక్కసారి మీ ద్వారా సభను నేను అడుగుతున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దళితుల బ్రతుకులు మారాలని తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి తెలంగాణ ఉద్యమంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తర్వాత దళితుల అభివృద్ధే ఈ రాష్ట్రంలో నూటికి ఎనభై అయిదు శాతం బడుగుబలహీన వర్గాల వారు ఉన్నారు. వారు అభ్యున్నతి చెందాలని ముందుకు వచ్చి మట్టివాసన మరువని నాడు వెట్టి చాకిరి వివక్షతను అర్థం చేసుకున్న నాడు కళ్లల్లో మోయలేని చిత్రాలను భారంతో భరించిన వారు మన ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావుగారు ఈ రోజు ఈ స్టేట్‌మెంట్ ద్వారా దళితులకు, గిరిజనులకు సబ్‌ప్లాన్ ద్వారా ఏ పనులు చేస్తున్నారో స్పష్టంగా లెక్కలతో అంకెలతో చూపించారు. ఇన్ని సంవత్సరాలు రాష్ట్రాన్ని ఏలిన పార్టీలు ఇంకా చేస్తున్న అభివృద్ధిలో దెప్పిపొడిచే విధంగా మాట్లాడటం చాలా బాధాకరం.

మన ముఖ్యమంత్రిగారు అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాల్లో చేసిన అభివృద్ధిని కళ్లారా చూపిస్తున్నారు. వాటి గురించి చెప్పాలంటే ముఖ్యంగా కళ్యాణ లక్ష్మీ పథకాన్ని ఎవరూ అడగలేదు. ఒక ఉద్యమ నేతగా తెలంగాణ రాష్ట్రంలో భౌగోళిక, ఆర్థిక పరిస్థితులు తెలుసుకొని దళితుల బిడ్డల కోసం ఈ పథకాన్ని ఏర్పాటు చేశారు. దళిత బిడ్డలు పెళ్లి చేయాలంటే గుండె మీద భారం ఉండవద్దని ఆలోచన చేసి రూ. 51 వేలు కళ్యాణ లక్ష్మీ పథకం క్రింద ఇవ్వడం జరిగింది. అదే విధంగా ఆసరా పెన్షన్ల ద్వారా ఎంతో మంది దళితులు, గిరిజనులు లబ్ధి పొందుతున్న విషయం అందరికి తెలుసు. గతంలో రూ. 200 లు ఇచ్చి 56 ప్రకటనలు చేసుకొని మేము అంత ఇచ్చాము ఇంత ఇచ్చామని మాట్లాడారు. ఆత్మగౌరవంతో వెనుకబడ్డ జాతులు అభివృద్ధి కావాలని, మా ముఖ్యమంత్రిగారు వృద్ధులకు రూ.1000లు పెన్షన్లు ఇవ్వడం జరిగింది. అంగవైకల్యం కల వారికి రూ.1500

ఇచ్చారు. ఆసరా పెన్షన్లలో దళితులకే పెద్ద వాటా ఇచ్చారు. ఈ రోజు ఈ సభలో ఉన్న చాలా మంది ఎంఎల్ఏలు దళిత హాస్టళ్లల్లో ఉండి వచ్చిన వాళ్లమే. బిసి ఎంఎల్ఏలు కూడా హాస్టళ్లలో ఉన్నారు. గతప్రభుత్వ పాలనలో ఎందుకు దళితుల గురించి ఆలోచన చేయలేదు. ఈ దళితులు కడుపునిండా తినాలి, కంటి నిండా నిద్రపోవాలి బ్రహ్మాండమైన చదువులు చదవాలి. ర్యాంకులు రావాలి, ఐఎఎస్‌లు కావాలి, ఐపిఎస్‌లు కావాలని ఎందుకు ఆలోచన చేయలేదు. మనసున్న ముఖ్యమంత్రి పేద పిల్లలు, మంత్రుల పిల్లలు, ఎంఎల్ఏల పిల్లలు, అధికారుల పిల్లలు, ఆఫీసర్ల పిల్లలు ఏ భోజనం చేస్తున్నారో ఆ భోజనం దళితులు చేయాలని సన్నబియ్యంతో భోజనం పెడుతున్నారు. ఈ రోజు ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించి కేజి టు పీజీ విద్యకు శ్రీకారం చుట్టింది ఈ తెలంగాణ ప్రభుత్వమే.

**5.30 సా.** సన్న బియ్యమే కాదు, గతంలో ఒక్కొక్కరికీ 4 కిలోల బియ్యం ఇస్తే, చాలీ చాలని బియ్యంతో దళితులు, గిరిజనులు ఇబ్బంది పడుతున్న పరిస్థితులను గమనించి ముఖ్యమంత్రి గారు 4 కిలోల నుంచి 6 కిలోలు చేసి ఆ కుటుంబంలో పది మంది ఉంటే ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున అరవై కిలోలు ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని నేను తెలియ చేస్తున్నాను. విద్యా పరంగా చూసుకుంటే విద్యకు ఈ ప్రభుత్వం పెద్ద పీట వేసింది. గత ప్రభుత్వాలు ఏ మేరకు పెద్ద పీట వేసాయనే విషయాన్ని గమనించాలి. విదేశీ చదువుల కోసం రూ.10 లక్షల నుంచి 20 లక్షలకు పెంచి విదేశాలకు పంపిన విద్యార్థుల సంఖ్యను కూడా మంత్రి గారు మీకు ఇచ్చిన నోట్‌లో సూచించారు. అది ఎస్.సి..ఎస్.టి.ల కోసం చేస్తున్న పని కాదా అని నేను అడుగుతున్నాను. కులు కూలి వాటిని సాకారం చేసుకోవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి గారు భూమి ఉంటే ఆ ధైర్యం వేరే ఉంటుందని ఈ రోజు దళితుల కోసం మూడెకరాల భూమిని ఇస్తున్నారు. గుంట, పది గుంటలు, 20 గుంటలు, రాళ్లు రప్పలతో గత ప్రభుత్వాలు పంచిన భూములు ఇప్పటికి సాగు లోకి రాలేదు.

ఈ రోజు నా నియోజకవర్గంలో పర్వత గిరి మండలం పచ్చకొండ గ్రామంలో 60 ఎకరాల భూమిని సాగులోకి తెస్తే ఈ రోజు బ్రహ్మాండమైన పత్తి కూడా వచ్చింది. ఇవి కళ్లకు కనపడడం లేదా? 2005లో మెదక్ జిల్లాలో అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ గారు పట్టాల పంపిణీ చేస్తే అర గుంట కూడా సాగు లోకి రాలేదు. అప్పటి పట్టాలు ఎక్కడకు పోయాయి, ప్యాడి, దిగుమతి ఎక్కడకు పోయింది ఏ మార్కెట్లో అమ్ముతున్నారు. ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన మూడు ఎకరాల్లో సాగు చేసి పంట పండించి మార్కెట్‌కు పంపిస్తున్నారు. ఇది కనిపించడం లేదా అధ్యక్షా. ఈ దేశంలో ఎక్కడా ఏ రాష్ట్రంలో లేని విధంగా 80 శాతం సబ్సిడీని నిరుద్యోగులకు ప్రకటించారు. కొంత ఆలస్యం జరిగినా ప్రభుత్వం సంకల్పంతో ఉంది, ఆ సంకల్పంతో ఈ దళిత బిడ్డల్ని నిరుద్యోగుల్ని ఆదుకోవడానికి ప్రభుత్వము కట్టుబడి ఉంది. మనసున్న మహారాజు ముఖ్యమంత్రి గారు ఏది అడిగినా కాదనరని వారే ఒప్పుకున్నారు. ఎస్.సి. మరియు దళిత నిరుద్యోగుల్ని ఇబ్బంది పెట్టాలని ముఖ్యమంత్రి గారికి ఉంటుందా. సమయం, పరిస్థితి, జిల్లాల విభజన ఇతరత్రా కార్యక్రమాలు కారణమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. వ్యవసాయం చేసుకునే రైతులకు 40, 50 శాతం సబ్సిడీ ఎవరిచ్చారు? ఈ రోజు ఈ రాష్ట్రంలో వ్యవసాయ శాఖ మంత్రి గారు పోచారం శ్రీనన్న ఉన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం చేసుకునే దళిత రైతులకు గ్రీన్ హౌస్‌లకు, పాలీ హౌస్‌లకు 90 శాతం సబ్సిడీ ఇస్తున్న పరిస్థితిని గమనించాలి. ప్రభుత్వాన్ని అబాసు పాలు చేయాలి, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని వీళ్లకు పాలించే తెలివి లేదని చెప్పడానికి ప్రయత్నించే రాజకీయ పార్టీలు కూడా అర్థం చేసుకోవాలని మనవి చేస్తున్నాను.

గతంలో ఈ భారత దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్.సి., ఎస్.టి.లను పారిశ్రామికవేత్తలుగా డెవలప్ చేయడానికి సబ్సిడీలు పెంచి పరిశ్రమలను పెట్టించి రూ.5 కోట్ల వరకు రుణాలిచ్చిన చరిత్ర ఈ రెండున్నర సంవత్సరాల్లోనే కనబడుతున్నది. బీటెక్ కంప్లీట్ చేసిన ఎస్.సి. ఎస్.టి. విద్యార్థులకు సబ్సిడీ ఇచ్చి కాంట్రాక్టర్లుగా పైకి తీసుకురావాలనే ప్రయత్నం చేస్తున్న ప్రభుత్వం ఏదంటే ఈ రాష్ట్ర ప్రభుత్వమే అని నేను మీకు మనవి చేస్తున్నాను. ఎస్.సి. ఎస్.టి. చదువుకున్న వారందరినీ ప్రయోజకుల్ని చేయడానికి పరిశ్రమల వైపు గాని, ఇంజనీరింగ్ వైపు, కాంట్రాక్టు వైపు గాని వ్యవసాయం వైపు గాని పెద్ద మనసుతో ప్రత్యేక ఆలోచనతో ముందుకు తీసుకు వెళుతున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రసమితి, తెలంగాణ రాష్ట్రప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి గారు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారని నేను తెలియజేస్తున్నాను.

ఈ రోజు చాలా మంది చాలా విషయాలు మాట్లాడారు. గిరిజనుల కోసం కమిటీ వేసి 12 శాతం రిజర్వేషన్ కల్పించి వాళ్ల హక్కులను, జీవితాలను మార్చాలని ప్రయత్నం చేస్తున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. తండాలను గ్రామ పంచాయితీలుగా చేసి వచ్చే ఎన్నికల్లో గ్రామ పంచాయితీలకు ఎన్నికలు పెట్టే దిశగా ప్రయత్నం చేస్తున్నది వాస్తవం. ముఖ్యమంత్రి గారు చేస్తున్న మంచి

పనులు కనబడినా కనబడనట్లుగా రాజకీయ పబ్బం కోసం మాట్లాడ్డం బాగోలేదు. ప్రజలు గమనిస్తున్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ఆనాటి ఉద్యమ నాయకుడు, ఈనాటి ముఖ్యమంత్రి గారు ఈ తెలంగాణను నవ తెలంగాణ, బంగారు తెలంగాణ చేస్తానని చెప్పారు. ఆ దిశగా వెళుతున్న ప్రయత్నాన్ని మనం చూస్తున్నాము. ఉద్యమ నేతగా ఈ రాష్ట్ర కష్టం తెలిసిన వ్యక్తిగా అన్ని దిశలుగా అన్ని వర్గాలు, కులాలు, మతాలను కలుపుకొని అభివృద్ధి వైపు ముందడుగు వేస్తున్నారు. మన ముఖ్యమంత్రి కె.సి.ఆర్. గారు. ప్రతి మండల హెడ్ క్వార్టర్‌లో ఒక అంబేద్కర్ భవనాన్ని నిర్మాణం చేయాలని దళితుల పక్షాన నేను గౌరవ ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేయదలుచుకున్నాను. అలా ఏర్పాటు చేసిన భవనం అక్కడున్న దళితులకు స్టడీ సెంటర్లుగానో, ఇతరత్రా కార్యక్రమాలకో, ఫంక్షన్స్‌కో ఉపయోగపడుతుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. కాలికి మట్టి అంటిన దగ్గరే దళితవాడ ఉంటుందని బాలకిషన్‌గారు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్ ద్వారా బి.టి. రోడ్ల నిర్మాణం అన్ని తండాల్లో, అన్ని గ్రామాల్లో జరుగుతున్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారికి తమరి ద్వారా నేనొక్కటే విజ్ఞప్తి చేస్తున్నాను. దళిత వాడలకు ప్రత్యేక ప్యాకేజీ పెట్టి సి.సి.రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతున్నాను.

నిరుద్యోగ దళితుల కోసం ఇప్పటి వరకు చేసిన కార్యక్రమాలతో పాటు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేసి వారి నైపుణ్యాన్ని బయటకు తీసి వారికి ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మనవి చేస్తున్నాను. 70 సంవత్సరాల నుంచి జరగని అభివృద్ధి రెండున్నర సంవత్సరాల్లో జరగాలంటే జరగదు. ఖచ్చితంగా దశల వారీగా, ప్రణాళిక వారీగా, పద్ధతి వారీగా ముందుకు సాగుతుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు పట్టుదలతో ఈ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుతూ, ఎస్.సి., ఎస్.టి.ల అభివృద్ధి దిశగా ముందుకు వెళుతున్న విధానాన్ని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తూ నాకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను. జై తెలంగాణ.

**శ్రీ జి.జగదీష్ రెడ్డి: –** దళితులు, గిరిజనుల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న చర్యల పైన చర్చలో గౌరవ సభ్యులు భట్టి విక్రమార్క గారు, సండ్ర వెంకట వీరయ్య గారు, రసమయి బాలకిషన్‌గారు, మౌజమ్ ఖాన్‌గారు, పాయం వెంకటేశ్వర్లు గారు, ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ గారు, సున్నం రాజయ్య గారు, హనుమంత్ షిండే గారు, సంపత్ కుమార్ గారు, ఆరూరి రమేష్ గారు పాల్గొని సలహాలు సూచనలు ఇచ్చారు. వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. చాలా మంది మిత్రులు ప్రభుత్వానికి చేసిన సూచనలను అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రత్యేకించి ఈ చర్చ ప్రారంభించినప్పుడు చర్చ చేయాలను కున్నప్పుడు ఈ చర్చ ఎన్ని గంటలైనా సాగాలి, ఒకరు మాట్లాడేటప్పుడు ఇంకొకరు అభ్యంతరాలు చెప్పకుండా ఉండాలని ముఖ్యమంత్రి గారు ఆశించారు. సభ కూడా అదే పద్ధతిలో నడిచింది. అధ్యక్షా, తమరు కూడా అనుకున్న విధంగా ప్రతిపక్ష సభ్యులకు కావాల్సినంత సమయాన్ని వారు అలసిపోయేంత సమయాన్ని ఇచ్చినందుకు తమరికి కూడా ధన్యవాదాలు. దీంట్లో ప్రధానంగా గౌరవ సభ్యులు వెంకట వీరయ్య గారు, ప్రభాకర్‌గారు, మౌజమ్ ఖాన్ గారు ఇతర సభ్యులు కొన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చారు.

5.40 సా. కొన్ని సూచనలు చేశారు. దళిత, గిరిజనుల భూములకు సంబంధించి, నీటి వసతికి సంబంధించి వెంకటవీరయ్య గారు ప్రస్తావించారు. ఆ విషయాల గురించి రాసి పంపిస్తే వెంటనే వాటిపైన చర్యలు తీసుకుని తగిన వసతులు ఏర్పాటు చేస్తామని వారికి తెలియజేస్తున్నాను. ఎస్సీ శాసనసభ్యులతో సమావేశం నిర్వహించాలని చెప్పారు. దళిత సలహా మండలి, ఎస్సీ సభ్యులతో సలహా మండలి ఏర్పాటుచేస్తే బాగుంటుందని కూడా అన్నారు. అది కూడా ప్రభుత్వం అంగీకరించింది. జిల్లాల బైఫర్కేషన్ అయిన తరువాత ఐ.టీ.డీ.ఏ. కార్యకలాపాలు అస్తవ్యస్తంగా ఉన్నాయని రాజయ్య గారితో సహా అందరూ చెప్పారు. అది కూడా ప్రభుత్వం పరిశీలిస్తుందని, మంచి అడ్మినిస్ట్రేటివ్ యూనిట్‌గా ఉండే విధంగా ఐ.టీ.డీ.ఏ.ని చేద్దామని తెలియజేస్తున్నాను. ఈ చట్టానికి సంబంధించి ఏమైనా మార్పులు చేసే అవకాశం ఉందా అని వీరయ్య గారు అన్నారు. చట్టానికి సంబంధించి తప్పకుండా మార్పులు చేసుకోవలసిన అవసరం ఉంది. నాన్‌ప్లాన్ బడ్జెట్ అని లేకుండా ఒక గొప్ప పద్ధతిని ప్రవేశపెట్టడానికి కేంద్రం ఆలోచిస్తుందని, అది అన్ని రాష్ట్రాలు కూడా అవలంబించవలసిన అవసరం వస్తుంది. ఇప్పుడున్న చట్టానికి ఇంకా మెరుగైన పద్ధతులలో ఎస్సీ,ఎస్టీ ప్రజలకు ఎక్కువ ఉపయోగకరమైన పద్ధతులలో తప్పకుండా మార్పులు చేసుకోవలసిన అవసరం ఉంది. వచ్చే బడ్జెట్ సమావేశాల సమయంలో ఆ విషయాన్ని సభ దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. రూల్స్ ఫ్రేమ్ చేసుకోడానికి అవకాశం ఉంది. అదే విధంగా మోజం ఖాన్ గారు, ప్రభాకర్ గారు ఇతర సభ్యులు మాట్లాడారు. ఏ,బి,సి,డి వర్గీకరణకు సంబంధించి కేంద్రప్రభుత్వం వద్దకు అఖిలపక్ష సమావేశాన్ని తీసుకెళ్లాలని అడిగారు. అందుకు

ప్రభుత్వం కట్టుబడి ఉంది. వీలైనంత తొందరగా తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ప్రతిపక్షాల నుండి ఇంకా గొప్పగా సలహాలు, సూచనలు రావాలని ప్రభుత్వం కోరుకున్నది, ఆ విధంగా వస్తాయని ఆశించింది. నేను ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో చాలా స్పష్టంగా చెప్పాను. ఇంత కాలంగా ఎన్నో ప్రభుత్వాలు, ఎన్నో ప్రణాళికలు రచించినా, ఎంతో ధనం వెచ్చించినా, దళితవాడలు, ఆదివాసి గూడేలు, గిరిజన తండాలు ఇంకా పేదరికానికి, వెనుకబాటుతనానికి గుర్తులుగానే మిగిలి ఉన్నాయని చెప్పాను. గత ప్రభుత్వాలు ఏమి చెయ్యలేదని చెప్పాను. గౌరవ సభ్యులు విక్రమార్క గారు, సంపత్ గారు ఇతర సభ్యులు చాలా విషయాలు మాట్లాడారు. విక్రమార్క గారు, రెండు, మూడు మంచి విషయాలు చెప్పారు. అదిలాబాద్ నుండి వాజేడు, వెంకటాపురం వరకూ బార్డర్ సిస్టమ్ నడుస్తోంది. 1980లోనే ఇందిరాగాంధీ గారు అన్ని రాష్ట్రాలకు ఉత్తరాలు రాసారు, అయినప్పటికీ ఇంకా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. వాస్తవం అధ్యక్షా, నేను విమర్శ జోలికి పోదలచుకోలేదు. మా ప్రభుత్వంలో ఒకేసారి, తెల్లవారేసరికి అన్నీ జరిగిపోతాయి, తెల్లవారేసరికి స్వర్గాలు వస్తాయని చెప్పలేదు. 2012-13,2013-14,2014-15 లెక్కలు చాలా స్పష్టంగా చెప్పాము. మేము exaggerate చెయ్యలేదు. స్టేట్‌మెంట్‌లో రాయబడిన ప్రతి అక్షరానికి మేము కట్టుబడి ఉన్నాము. భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది మీరే. 1980లో మీకు జ్ఞానం వచ్చినప్పుడు 2014లో ఎందుకు ఈ పరిస్థితి వచ్చింది, ఈ బార్డర్ సిస్టమ్ ఎందుకు కొనసాగుతుంది, ఎందుకు దళిత వాడలు ఇట్లా ఉన్నాయి? వాటికి కారకులు ఎవరో ప్రజలకు తెలుసు. ఊరికే విమర్శలు, దాడులు చేద్దాము అని అనుకుంటే మంచిది కాదు. ప్రభుత్వం చేసిన మంచిని గుర్తించము, వస్తున్న మార్పును గుర్తించము అంటే అది మీ విజ్ఞతకే వదిలేస్తున్నాము. దాని గురించి మాట్లాడదలచుకోలేదు. నేను చాలా స్పష్టంగా గతంలో జరిగిన విషయాలు చెప్పాను. భూ పంపిణీ కార్యక్రమానికి సంబంధించి కేవలం భూములు కొనిచ్చే కార్యక్రమాలు మేము చేయలేదు. 1982లోనే వారి ప్రభుత్వం ఆలోచన చేసింది. వాళ్లున్న 16 సంవత్సరాలలో 7796 ఎకరాలు 7333 మందికి పంచారని చెప్పారు. లెక్కలో తేడాలుంటే మీరు అడగవచ్చు. ఈ రెండున్నర సంవత్సరాలలో 9623 ఎకరాల భూమిని 3671 మందికి పంచామని చెప్పాము. అభివృద్ధి జరిగిందా, అభివృద్ధి వెనక్కి వెళ్లిందా? ద్రోహం జరిగిందా అధ్యక్షా? ప్రభుత్వం చెప్పిన పద్ధతులలో ముందుకు పోయిందా లేదా అనేది గౌరవ సభ్యులకు తెలియాలి. మార్కెట్ కమిటీలలో, మీరు అధికారంలో ఉన్న ముప్పై, నలభై సంవత్సరాలలో ఈ రాష్ట్రంలో ఎంత మంది దళితులు, ఎంత మంది గిరిజనులు పనిచేశారు? మేము మార్కెట్ కమిటీ ఛైర్మన్ల పదవులను వారికే ఇవ్వాలని ఒక హక్కుగా పెట్టాము. అది అభివృద్ధా, వెనుకబాటు తనమా? రెసిడెన్షియల్ స్కూల్స్ ఆనాడు ఎన్ని ఉన్నాయి, ఇప్పుడెన్ని ఉన్నాయో మీకు తెలుసు. ఒకే సంవత్సరంలో ఎస్సీలకు 103, ఎస్టీలకు 51 ప్రారంభించామని తెలియజేశాము. ఇది అభివృద్ధా, వెనుకబాటుతనమా గౌరవసభ్యులకు తెలియాలి. 30 ఉమెన్ రెసిడెన్షియల్ కాలేజీలు ఇచ్చాము. డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న అమ్మాయిల పరిస్థితి ఘోరంగా ఉండేది. వారిపై వివక్ష ఉండేది. ఆ పరిస్థితి ఇంకా కొనసాగుతుంది. 1980 నుండి మీరు గొప్పగా పరిపాలిస్తే, 2016కి వచ్చేసరికి ఇంకా ఆ పరిస్థితి ఎందుకు ఉంది? ఆ పరిస్థితిని పోగొట్టడానికి మేము ప్రయత్నం చేస్తున్నాము. ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్ గురించి మాట్లాడారు. దానికి సంబంధించి అయినా సంతోషపడతారని అనుకున్నాము. గతంలో బయటకి వెళ్లి చదువుకోవాలనుకున్న వారికి పది లక్షల రూపాయలు ఇచ్చేవారు. వారు నానా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఫీజులు సరిపోవడం లేదని చెబుతున్నారు. అది అశాస్త్రీయంగా ఉందని చెప్పారు. మా ప్రభుత్వం ఒక్క నిమిషం కూడా ఆలోచించకుండా దాన్ని ఇరవై లక్షల రూపాయలకు పెంచాము. గతంలో మీరిచ్చిన లెక్క చెప్పాము. దశాబ్ద కాలంలో మీరు 42 మంది ఎస్సీలకు, 4 ఎస్టీలకు ఇచ్చారు. మేము వచ్చిన రెండున్నర సంవత్సరాలలో 283 మంది ఎస్సీలకు, 85 మంది ఎస్టీలకు ఇచ్చామంటే అభివృద్ధిలో ముందుకు వెళ్లామా, వెనక్కి వెళ్లామా, వారిని పట్టించుకోకుండా ఉన్నామా అనేది వివిధ దేశాలలో చదువుతున్న ఆయా విద్యార్థులకు తెలుసు. ఖర్చు గురించి చెప్పారు. వారు ఎంత ఖర్చుపెట్టారు, ఇప్పుడు ఎంత ఖర్చు జరిగింది? నాలుగు కోట్ల రూపాయలు వారు ఖర్చు పెడితే, రెండున్నర సంవత్సరాలలో రూ. 46 కోట్లను ఖర్చు పెట్టాము.

**5.50 సా.** కొత్తగా ఏం చేయలేదని అన్నారు. మిత్రుడు మేనిఫెస్టో గురించి చెప్పారు. మా మేనిఫెస్టోనే మాకు బైబిల్, ఖురాన్, భగవద్గీత. మన భారతదేశంలో ఎన్నికలకు ముందు విడుదలచేసిన మేనిఫెస్టోలో అన్నింటినీ అమలుచేసిన ఏకైక పార్టీ టీ.ఆర్.ఎస్. పార్టీ. స్వాతంత్ర్యం వచ్చినపుడు ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చని పార్టీలు మన దేశంలో ఉన్నాయి. మేనిఫెస్టోలో ఉన్నవి మాత్రమే కాకుండా లేనివి కూడా – అంటే కల్యాణలక్ష్మి పథకం అమలుచేస్తున్నాం. ఆ

పథకం గురించి ఏ సంఘం కూడా డిమాండ్ చేయలేదు, మేనిఫెస్టోలో కూడా లేదు. ఎవరి మస్తిష్కంలోకి కూడా రాలేదు. ఈ ఆలోచన ముఖ్యమంత్రిగారికి వచ్చినపుడు ఆ సమస్యను పరిష్కరించేలా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, కుటుంబ పెద్దగా ఎన్నికలకు ఏమాత్రం సంబంధం లేకపోయినా తీర్చవలసిన బాధ్యతగా గుర్తించి ఎంత ఖర్చు అవుతుందని కూడా ఆలోచించకుండా, ఖర్చు ఎక్కువైనా సరే సామాజిక రుగ్మతలను తొలగించాలని, ఆడపిల్లల అమ్మకాలు నిలపాలని, ఆడశిశువుల హత్యలు ఆపాలనే ఉద్దేశ్యంతో కల్యాణలక్ష్మి పథకం తీసుకొచ్చారు. ఈ రెండేళ్లలో 51,287మంది ఎస్సీలకు, 28,833 మంది ఎస్టీలకు ఆ పథకం అందించిన సంగతి నిజమా, కాదా? అది అభివృద్ధా, లేక వెనుకబాటుతనమా అని చెప్పాలి.

స్వయం ఉపాధి గురించి కూడా పెద్దలు మాట్లాడారు. నిజమే, గతంలో తమరు అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చినది లక్ష రూపాయలవరకు ష్యూరిటీ, రూ.60వేలవరకు సబ్సిడీ. మా ప్రభుత్వంలో యూనిట్ కాస్ట్ పెంచాం, రూ.5 లక్షల వరకు సబ్సిడీ చేశాం. ఎంత మందికి ఇచ్చామో కూడా చెప్పాం. మేం కోట్ల మందికి ఇచ్చామని చెప్పడంలేదు. రెండున్నరేళ్లలో 32,081 మంది ఎస్సీలకు, 14,732 మంది ఎస్టీలకు రూ.880కోట్ల సబ్సిడీ ఇచ్చామని చెప్పాను. ఇది అభివృద్ధా, కాదా? ఆయా వర్గాల మీద ప్రేమ ఉంటే కదా ఇస్తుంది.

మిత్రులు రసమయి బాలకిషన్‌గారు చెప్పినది నిజమే. కళాకారులు మేం అధికారంలోకి వచ్చిన తర్వాతనే పుట్టలేదు. దశాబ్దాల తరబడి, శతాబ్దాల తరబడి ఉన్నారు. ఆ కళాకారులను గుర్తించి, వారిని కూడా ఆదుకోవాల్సిన అవసరముందని భావించిన మొదటి ప్రభుత్వం 550 మందికి ఉద్యోగాలిస్తే వారిలో 312 మంది ఎస్సీలు, 32 మంది ఎస్టీలున్నారు. ఇదేరకమైన అభివృద్ధో పెద్దలు చెప్పాలి. ఆరు కిలోల బియ్యం గురించి కూడా మిత్రులు ప్రస్తావించారు. 63 లక్షలు ఎలా వచ్చిందని అడిగారు. వారు చెప్పిన లెక్కల ప్రకారం కరెక్టే. గతంలో కుటుంబంలో ఎంత మంది ఉన్నా నలుగురికి మాత్రమే రేషన్ ఇచ్చే విధానం ఉండేది. కానీ ప్రస్తుతం కుటుంబ సభ్యులు ఎంత మంది ఉంటే అంత మందికి రేషన్ బియ్యం ఇవ్వడంతోబాటు, ఆ కుటుంబంలోని పిల్లలు పాఠశాలలో చదువుతుంటే వారికి కూడా బియ్యం ఇస్తున్నాం. ఆ విధంగా మొత్తం 63 లక్షల యూనిట్లు వచ్చింది. వారిలో 19.50 లక్షల మంది ఎస్సీలు. గతంలో ఒక్కొక్కరికి నాలుగు కిలోలు పొందుతుంటే ప్రస్తుతం ఒక్కొక్కరు ఆరు కిలోలు పొందుతున్నారు.

ఆసరా పెన్షను కింద గతంలో మీరు ఇచ్చిన పింఛను మొత్తం కేవలం రెండు వందల రూపాయలు. ఇపుడు పించను మొత్తం వెయ్యి నుంచి రూ.1500 అయినది. 4,66,167మంది ఎస్సీలు, 2,34,817 మంది ఎస్టీలు లబ్ధి పొందుతున్న మాట వాస్తవమా, కాదా? ఇది అభివృద్ధా, కాదా చెప్పాలి. బీడీ కార్మికుల గురించి ఎపుడైనా మీకు ఆలోచన వచ్చిందా? బీడీ కార్మికుల గురించి ఎటువంటి డిమాండ్ లేకపోయినా, వారి పరిస్థితుల గురించి ముఖ్యమంత్రిగారికి పూర్తిగా అవగాహన ఉంది కాబట్టి వారికి కూడా పెంచారు. అందులో లబ్ధి పొందుతున్న ఎస్సీలు 6,01,024, ఎస్టీలు 4,61,000 పెన్షన్లు పొందుతున్నారు.

ఎంత సమయమైనా చర్చించడానికి కూడా మేం సిద్ధంగా ఉన్నాం. ఆలంపూర్ నియోజకవర్గంలో పచ్చర్ల గ్రామంలో జరిగిన మూడెకరాల భూపంపిణీ కార్యక్రమంలో మీరు కూడా హాజరైన సందర్భం ఉంది. కానీ ఇంతకు ముందు మాట్లాడినపుడు ఒక గ్రామంలో కూడా దళితులకు మూడెకరాల భూమి ఇవ్వలేదని చెప్పినట్లు నాకు గుర్తుంది. నేను లెక్కలు చాలా స్పష్టంగా చెప్పాను. ఇంకా ఈ సంవత్సరంలో కూడా ఇవ్వాల్సినది ఉంది. దళితుల అభివృద్ధి విషయంలో ప్రత్యేకంగా మెస్ ఛార్జీల గురించి కూడా కొంత అశాస్త్రీయ విధానం ఉన్న మాట వాస్తవం. ఇంజనీరింగ్ విద్యార్థులకు ఒక విధంగా, సాధారణ డిగ్రీ విద్యార్థులకు ఒక విధంగా ఉంది. మెస్ ఛార్జీలు పెంచాల్సిన అవసరం కూడా ఉంది. రాబోయే బడ్జెట్ సమావేశాలలో పూర్తిగా శాస్త్రీయ విధానంలో మెస్ ఛార్జీలు పెంచేందుకు చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మా ప్రభుత్వం ప్రత్యేకించి గౌరవ ముఖ్యమంత్రిగారికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందే తెలంగాణ ప్రత్యేక ఉద్యమ సమయంలో పూర్తి అవగాహన ఉంది. 1985లో మొదటిసారిగా వారు ఎమ్మెల్యేగా గెలవగానే దళితుల అభివృద్ధికి సిద్ధిపేటలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు తెలంగాణ రాష్ట్రం వస్తే రేపటి పరిస్థితులు ఎలా ఉంటాయో తెలుసు. అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు సూర్యాపేటలో పెద్ద బహిరంగ సభ ఏర్పాటు చేసినపుడే వారు చాలా స్పష్టంగా చెప్పారు. ఈ రాష్ట్రంలో అత్యంత దారుణ పరిస్థితులను ఎదుర్కుంటున్నది తెలంగాణలో 85శాతానికి పైగా ఉన్న దళితులు, గిరిజనులు, బడుగు, బలహీనవర్గాలు, మైనారిటీలని వారికి బాగా తెలుసు. వారి మొహంలో సంతోషం చూసినపుడే తెలంగాణ రాష్ట్రంలో తాను సంతోషపడతానని చెప్పారు. ఆయా వర్గాల అభివృద్ధికోసం ఈ

దేశంలో ఏ రాష్ట్రమూ చేయని విధంగా దాదాపు రూ.35వేల కోట్లకు పైగా సంక్షేమ రంగంలో ఖర్చు పెడుతున్నారు. ఏవో నిధులు కేటాయించి వారి సంక్షేమం చేస్తున్నామని సంతోషపడకుండా నిజంగా దళితులు, గిరిజనుల బతుకులలో మార్పు రావాలంటే వారికి విద్య ఉండాలి, విద్య ఉండాలంటే వారిలో చైతన్యం రావాలి, వారు తమ హక్కులకోసం పోరాడే విధంగా వారు ఉండాలన్నారు. అందుకోసం తెలంగాణ రాష్ట్రంలో కె.జి. నుంచి పి.జి. వరకు విద్యను ముందుగా దళితుల నుంచే ప్రారంభించాలని చెప్పారు. ముందుగా ఎస్సీ, ఎస్టీ పాఠశాలలనుంచి ఈ పథకాన్ని ప్రారంభించారు. మా ప్రభుత్వం పూర్తిస్థాయిలో దళితుల అభివృద్ధికి కట్టుబడి ఉంది. ఎస్సీ, ఎస్టీలకు పూర్తి స్థాయిలో అనగా సబ్‌ప్లాన్ ప్రకారం వచ్చే నిధులకన్నా ఎక్కువే ఖర్చు పెట్టడానికి, సంక్షేమాన్ని పూర్తి స్థాయిలో చేపట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తమరి ద్వారా తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

6.00 సా. **శ్రీ కె. జానారెడ్డి:** – అధ్యక్షా, మొదటగా నేను రెండు క్లారిఫికేషన్స్‌ని అడుగుతాను. ఆతరువాత మా మెయిన్ స్పీకర్ భట్టి గారు క్లారిఫికేషన్స్ అడిగి ముగిస్తారు. నేను డిబేట్ చేయాలనుకోవడం కానీ, పొడిగించాలని అనుకోవడం లేదు. చేసిందే చెప్పామని మీరు చెప్పడం వాస్తవమే. దానిని మేము కూడా ఒప్పుకుంటున్నాము. చెప్పింది చేయలేదనేదే సంగతి. మీరేదైతే చెప్పారో దానిని చేయలేకపోయారు, ఎప్పటిలోగా దానిని చేస్తారు, ఎలా చేస్తారు, చేయమని, విజ్ఞప్తులు కాస్త ఎమోషనల్‌గా, చాలెంజ్‌గా వచ్చినా విషయమదనే అంశాన్ని గుర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు చేస్తామన్నంత చేయడానికి సారదులు కాండి, అంత చేస్తారా, లేదా? అంతా చేయాలి. చెప్పింది చేయలేదు, చేసింది చెప్పారు. 2015–16వ సంవత్సరానికి గాను 37,643 మందికి ఎకనామిక్ సపోర్ట్ చేస్తామని ఒప్పుకున్న దానికనుగుణంగా బడ్జెట్‌లో రూ. 380 కోట్ల రూపాయలను శాంక్షన్ చేసి, రూ. 136 కోట్ల రూపాయాలను మాత్రమే రిలీజ్ చేశారు, సుమారు 40 శాతం మాత్రమే విడుదల చేశారు. అంటే 2015–16లో 60 శాతం హరిజనులు ఎకనామికల్ సపోర్ట్‌ను పొందలేకపోయారు, ఇంతవరకు రిలీజ్ కాలేదనే, గ్రౌండ్ కాలేదనే విషయం నిజమా, కాదా? అదే విధంగా 7,376 మంది గిరిజనులకి సపోర్ట్ చేస్తామని, 67 కోట్ల రూపాయలను కేటాయించి, 33 కోట్లు మాత్రమే రిలీజ్ చేశారు. ఇంకా 34 కోట్లు రిలీజ్ చేయాల్సి ఉంది. ఎస్టీలకు 50 శాతం, ఎస్సీలకు 39 శాతం మాత్రమే ప్రోగ్రామ్ అయింది.

మీకు ప్రేమ ఉన్నదని, మాకు ప్రేమ లేదని కాదు. మీ ప్రేమను మీరు ప్రయత్నం చేస్తున్నారు. మా ప్రేమను మీకు గుర్తు చేస్తూ, సాధించాలనే ప్రయత్నం చేస్తున్నాను. అది డిబేట్ యొక్క సారాంశం. ఇది నిజమా, కాదా? 2015–16వ సంవత్సరానికి సగం కూడా ప్రోగ్రాం కాలేదు. 2016–17వ సంవత్సరం పూర్తి కావొస్తోన్నప్పటికి, మొదలు పెట్టలేదంటే, ఎకనామిక్ సపోర్ట్ చేసే విషయంలో ఈ ప్రభుత్వం వెనక్కు పోయిందని చెప్పను కానీ, చాలా వైఫల్యం చెందిందా, లేదా? ఇంతమంది ఆందోళనగా ఉన్నారని తెలియజేస్తున్నాను. లబ్ధిదారులు ఒకటిన్నర సంవత్సరం నుంచి ఎదురు చూస్తున్నారు. ఆ ఆందోళనను ఈప్రభుత్వం ముందుకు తీసుకురావడం మా బాధ్యతా, కాదా? మిమ్మల్ని గుర్తు చేయడానికి, అమలు చేయించడానికి ప్రయత్నం చేస్తే మీరది చేసి చూపించి మరల మీరు అభిమానం పొందడం, ఆ విధంగా చేసేలా మేము చేసింది ఈ సభకు అవసరమా లేదా? మాది కొంచెం అటుఇటుగా ఉండొచ్చు, మీది కొంచం అటుఇటుగా ఉండొచ్చు, అందుకని ఇది వాస్తవమా కాదా అనే విషయాన్ని గుర్తు చేసుకోండి. ఇవన్ని గజిబిజిగా ఉంటాయనేది మరో విషయం. సవాలు చేయడానికి కాదు, ఒక్కోసారి ఇలాంటి తడబాటులు వస్తాయని, వాటిని సరిచేసుకోవాలని, ఒకరిపై ఒకరం మాట్లాడే సమయంలో దీనిని గుర్తుంచుకోవాలని చెబుతున్నాను. హాస్టళ్లు , స్కూళ్లల్లో సన్న బియ్యం అన్నం పెడుతున్న కారణంగా 6,56,000 ఎస్సీ విద్యార్థులు, 2,03,000 మంది ఎస్టీ అభ్యర్థులు లబ్ధి పొందుతున్నారనే విషయంలో సంఖ్యలు అటుఇటుగా ఉన్నాయనుకొంటున్నాను. అక్షరాలు తప్పు పోయాయా లేదా? ఒక్క అక్షరం కూడా తప్పుపోలేదనట్లుగా మాట్లాడుతున్నారు. ఒక్కోసారి అలా అవునేమో అనుకొని, తెలియ పరిస్తే ఒకసారి ఇదేనేమో అనిపిస్తుంది. ఇది పెద్ద పొరపాటని కాదు, సరిచేసుకొండి.

హాస్టళ్లు, స్కూళ్లల్లో సన్న బియ్యం అన్నం పెడుతున్న కారణంగా 6,56,000 ఎస్సీ విద్యార్థులు, 2,03,000 మంది ఎస్టీ అభ్యర్థులు లబ్ధిపొందుతున్నారని చెప్పారు, అవునా ఇది, తప్పు కదా. తప్పే లేండి, సరిచేసుకోండి. నేను తప్పు పట్టడం లేదు. కొందరు తడబడుతారు, అటుఇటు ఉంటే సరిచేసుకోవాలని చెబుతున్నాను. దానికిందనే ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా లబ్ధి పొందిన వారిలో ఎస్సీలు 5,51,743, ఎస్టీలు 3,87,000 ఉన్నారని చెప్పడం జరిగింది. అవి ఫ్యామిలీల సంఖ్యనా, ఫ్యామిలీలలోని జనాభా సంఖ్యనా? మరల ఇంకొచోట కళ్యాణ లక్ష్మిని 51,000 ఎస్సీ కుటుంబాలకు, 28,834 ఎస్టీలకు ఇచ్చామని చెప్పారు. అంటే అంత మందికి ఇచ్చామని చెప్పారు. కానీ,

ప్రయోజనం పొందుతున్న వారు 5,51,000 అని చెప్పారు. ఆ లెక్క ఎక్కడ నుంచి వచ్చింది.

(ట్రెజరి బెంచీల నుంచి 'సరిచేయడం జరిగింది')

నేను అర్థం చేసుకున్నాను. మీరు సన్న బియ్యానికి సంబంధించిన విషయాన్ని సరిచేసుకోండి. మిషన్ భగీరథ కింద నల్లాల ద్వారా మంచి నీరందుకునే వారిలో ఎస్సీ కుటుంబాలు 1,68,000, ఎస్టీ కుటుంబాలు 70,000, మనం మొత్తం 20 లక్షల కుటుంబాలకు ఇస్తున్నప్పుడు, వాళ్ల పేరెందుకు అన్ని కుటుంబాలని రాస్తే సరిపోతుంది.

**6.10 సా.** ఒక్క అక్షరం కూడా పొల్లు పోదు అంటే అప్పుడప్పుడు పోతాయి సరి చేసుకోవడం తప్పు కాదు. 2016-17 ఎప్పుడు మొదలు పెడతారు, ఎప్పుడు పూర్తి చేస్తారు? ఇవ్వాల్సిన 50 శాతం ఎప్పుడు రిలీజ్‌చేస్తారు? మరో మూడు నెలలు పూర్తైతే రెండు సంవత్సరాలు గడిచిపోతుంది. ఇది వాస్తవమా కాదా అనే విషయమై వెంటనే సమాధానం ఇవ్వండి.

**శ్రీ జి. జగదీశ్ రెడ్డి :–** అధ్యక్షా, జానా రెడ్డి గారు అడిగిన ఎకనామిక్ సపోర్ట్ స్కీములను వెంటనే రిలీజ్ చేస్తాము. వారు చెప్పిన లెక్కలు వాస్తవము. వాటి గురించి ఇప్పటికే చెప్పాము, వెంటనే రిలీజ్ అవుతాయి.

**శ్రీ మల్లు భట్టి విక్రమార్క :–** అధ్యక్షా, ఈ సభలో దాదాపు ఇప్పటి వరకు జరిగిన అన్ని లఘు చర్చలపైన రాష్ట్ర ముఖ్యమంత్రి గారే సాధ్యమైనంత వరకు సమాధానాలు చెప్పడం కోసం ప్రయత్నం చేసేవారు.

**శ్రీ టి. హరీష్ రావు :–** చాలా విషయాల్లో సభను తప్పు దోవ పట్టిస్తూ మాట్లాడారు. అప్పుడే క్లారిఫై చేద్దామని అనుకున్నాను. కాని, ఈరోజు ఈ అంశం మీద డిస్టర్బ్ చేయద్దని అనుకున్నాము. అన్ని ప్రశ్నలకు ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పారనడం కరెక్ట్ కాదు. శాఖకు సంబంధిత మంత్రులు కూడా సమాధానం ఇచ్చారు. ప్రతి అంశాన్ని తప్పుదోవ పట్టిస్తూ మాట్లాడడం సరైనది కాదు.

**శ్రీ మల్లు భట్టి విక్రమార్క :–** అధ్యక్షా, సంబంధిత మంత్రులు కూడా మాట్లాడారు. కాని ప్రధానంగా రిప్లై మాత్రం ముఖ్యమంత్రి గారే చెప్పారు.

**శ్రీ జి. జగదీశ్ రెడ్డి :–** అధ్యక్షా, నేను సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. గౌరవ బట్టి విక్రమార్క గారికి లెజిస్లేటివ్ అఫైర్స్ మంత్రి గారు చెప్పారు. నేను మరల ఒకసారి చెప్తున్నాను. అన్ని అంశాల మీద ముఖ్యమంత్రి గారే సమాధానం చెప్పారు అన్న మాట సరైనది కాదు. సంబంధిత మంత్రులు కూడా సమాధానం చెప్పారు. ఒకటొరెండు విషయాల్లో మాత్రమే ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పారు. మిగతా లఘు చర్చల మీద ఏ శాఖకు సంబంధించిన మంత్రులు ఆ శాఖల విషయంలో సమాధానం చెప్పారు.

**శ్రీ మల్లు భట్టి విక్రమార్క :–** అధ్యక్షా, సమాధానం వినను అని నేను చెప్పడం లేదు. వారి సమాధానం కూడా వింటాము. కాకపోతే గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ సబ్జెక్ట్ మీద ఎక్కువ మక్కువ కలిగిన వ్యక్తిగా నేను చూశాను. ఈ శాఖ నా వద్దనే పెట్టుకుంటాను, తద్వారా పెద్ద ఎత్తున మేలు చేయాలని అనుకుంటున్నాను అనే విషయం వారే ఈ సభలోనో బయటో ఎక్కడో చెప్పారు. నేను విన్నాను కూడా. అందుకోసమే వారు ఉండి చెబితే ఇంకా ఎక్కువ మేలు జరుగుతుందేమోనని ఆశించాను. అంతే తప్ప మీరు చెప్పొద్దు, వారే రావాలి అని నేనేమీ అడగడం లేదు. నేను కొన్ని అంశాలను గౌరవ సభాపతి గారి ద్వారా ఈ ప్రభుత్వాన్ని అడిగాను. అన్ని సమస్యలకు పరిష్కారం ధనమే. ధనం మూలం ఇదం జగత్. ఇప్పటి వరకు మనం చర్చించుకున్న అన్ని సమస్యలకు పరిష్కారం ధనమే. ఆ ధనాన్ని షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్, ట్రైబల్స్ సబ్ పాన్ అనే చట్టం ద్వారా రూల్స్ ఫ్రేమ్ చేసి చీఫ్ మినిస్టర్ గారు స్టేట్ కౌన్సిల్ ఛైర్మన్‌గా ఉండి ఆయా శాఖలకు సబంధించిన మంత్రులు అందరూ సభ్యులుగా ఉండి ఆయా వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్లకి, నోడల్ ఏజెన్సీస్‌కి సంబంధించిన మంత్రులు ఛైర్మన్‌లుగా ఉండి, నోడల్ డిపార్ట్‌మెంట్ల ద్వారా వచ్చిన ప్రపోజల్స్ అన్నీ టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్‌తో తయారు చేసిన స్కీములన్నీ నోడల్ ఏజెన్సీ దగ్గర నుండి వచ్చి స్టేట్‌కౌన్సిల్‌ద్వారా రెండు సార్లు రివ్యూ చేసుకుని యాక్షన్ ప్లాన్‌ను తయారు చేశాము. ఛాప్టర్ నెం. రెండులో "Earmarking of Scheduled Caste Sub Plan / Tribal Sub Plan funds from plan outlays." ఛాప్టర్ నెం. మూడులో "Appraisal of the Scheduled Caste Sub Plan / Tribal Sub Plan schemes by the nodal agencies" అని ఉన్నాయి. ఈ చట్టం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో ఉన్న ప్లాన్ ఔట్‌లే నుండి జనాభా దామాషా ప్రకారం కొంత ధనాన్ని చట్టం ద్వారా పోగేసి, ఈ నోడల్ ఏజెన్సీస్ స్కీము తయారు చేసి, స్టేట్‌కౌన్సిల్ ద్వారా వీళ్ల అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున ఖర్చు పెట్టడానికి అవకాశం ఉంది. ఈ స్కీములన్నీ మా ప్రభుత్వ దయతో మేము ఇస్తున్నాము లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వ దయతో వాళ్లు ఇచ్చారు. ఎవరి దయా అవసరం లేదు. ఈ సబ్‌ప్లాన్ చట్టం ద్వారా చాలా స్పష్టంగా ఈ నిధిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నిధి రాష్ట్ర ప్రజానీకానికి ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చట్టం ద్వారా హక్కును కల్పించింది. ఈ హక్కును

మేము కావాలని కోరుకుంటున్నాము. ఈ హక్కును నిజం చేయడం కోసం తెలంగాణలో గిరిజనుల కోసం దళితుల కోసం, సామాజిక తెలంగాణ కోసం బాగా మాట్లాడే ముఖ్యమంత్రి గారు తప్పనిసరిగా దృష్టి సారించి చేస్తారని ఆశించాము. అందుకోసమే వారు ఉండి ఉంటే స్టేట్ కౌన్సిల్ ఛైర్మన్‌గా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా సంవత్సరానికి రెండు సార్లు రివ్యూ చేయాల్సిన అవసరం ఉంది. దీనికి సంబంధించిన సమాధానం కూడా వారు చెప్తేనే ఈ రాష్ట్రానికి గాని, ఈ సభకు గాని స్పష్టత వస్తుంది. మేము రూల్స్ ఫ్రేం చేయము, ఈ చట్టం అవసరం లేదు, మా దయా దాక్షిణ్యాలతోనే, మేము ఇచ్చే నిధులతోనే మీరు బ్రతకాలి అంటే అది వారి ఇష్టం. కాని మేము కోరుకునేది తప్పకుండా ఈ రాష్ట్రంలో సబ్ ప్లాన్ చట్టాన్ని రూల్స్ ఫ్రేం చేసి అమలు చేయాలని కోరుతున్నాము. మనం చర్చించేది రాష్ట్రంలో ఉన్న లక్షలాది ప్రజల భవిష్యత్తు గురించి. అట్టడుగు వర్గాల గురించే పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నాము. వారి గురించే చర్చించకపోతే ఎలా? ఈ రాష్ట్రానికి ఒక దళితుడ్ని ముఖ్యమంత్రి చేస్తామని అన్నారు. చేయలేదు. డిప్యూటి సిఎమ్‌గా ఉన్న రాజయ్య గారిని ..

(కొంత మంది టిఆర్ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

(మైక్ కట్ చేయబడింది.)

**మిస్టర్ స్పీకర్ :–** క్లారిఫికేషన్స్ అడగండి అంటే మీరు స్పీచ్ ఇస్తున్నారు. మీకన్నా ముందు ఎల్ఓపి గారు జానారెడ్డిగారు ఒకటిరెండు విషయాలు సూటిగా మాట్లాడారు. మీరు కూడా సూటిగా అడగండి.

**శ్రీ మల్లు భట్టి విక్రమార్క :–** అధ్యక్షా, నేను చట్టం గురించే అడుగుతున్నాను. నేను చట్టం తప్ప వేరే అంశం జోలికి పోవడం లేదు. చట్టం గురించి నాకు సమాధానం రాలేదు. కాబట్టే క్లారిఫికేషన్ అడుగుతున్నాను. చట్టంలో ఉన్న నిధులు, ఆత్మగౌరవ సమస్యల గురించే మాట్లాడుతున్నాను.

6.20 సా. చట్టానికి సంబంధించిన సమాధానం సరిగా రానందునే వీటి గురించి అడుగుతున్నాను. ఈ నిధులన్నీ చట్టం ద్వారా పోగుచేసిపెట్టినవే, కాని అవి రావడం లేదని, ఖర్చు పెట్టడానికి కావలసిన చట్ట బద్ధతను, రూల్స్‌ని ఫ్రేమ్ చేసి అడాప్ట్ చేయమని చెబుతున్నాము. దీనికి సంబంధించి సరైన సమాధానం రాలేదు. కేంద్ర ప్రభుత్వం మారబోతున్నది, అది మారిన తరువాత బడ్జెట్ గురించి మాట్లాడమని అంటున్నారు. అప్పుడు కావాలంటే చట్టంలో మార్పులు చేర్పులు చేసుకోవచ్చు.

(అంతరాయం)

**మిస్టర్ స్పీకర్ః–** ఈ విషయాలను తెలిపారు. మిగిలిన అంశాల గురించి మాట్లాడండి.

**శ్రీ మల్లు భట్టి విక్రమార్క:–** నేను శాసన సభ్యుడిగా మాట్లాడుతున్నాను. మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా అడుగుతున్నాను. ఈ చట్టానికి సంబధించిన రూల్స్ ఫ్రేమ్ చేస్తారా, చేయరా? మీరు ఇప్పటి వరకు ఎందుకు రూల్స్‌ని ఫ్రేమ్ చేయలేదు? వీటిని ఎప్పటిలోపు ఫ్రేమ్ చేస్తారు? చట్టానికి సంబధించిన స్టేట్‌కౌన్సిల్ ఛైర్మెన్‌గా ఉండవలసిన ముఖ్య మంత్రి గారు ఈ సభకు వచ్చి ఈ విషయాలపై సమాధానం చెప్తారా, లేదా? అని అడుగుతున్నాను.

గిరిజనులకు సంబంధించి పోడు భూముల్లో ఒక వ్యక్తి మరణించిన విషయాన్ని సభ దృష్టికి తీసుకువచ్చాను. ఖమ్మం జిల్లాలోని చింతకుంట్ల మండలం, మర్రిగూడెం గ్రామంలోని మడకం వెంకటేశ్వర్లు, తండ్రి పేరు ముత్యాలు వీరు అనాదిగా ఆ భూమిలో పోడు సేద్యం చేసుకుంటున్నారు. అక్కడ స్థానికంగా నివసిస్తున్న వ్యక్తి దగ్గర నుండి డబ్బు తీసుకుని, ఎకరానికి 30వేల రూపాయల పెట్టుబడి పెట్టి పత్తి పంటను వేసుకుంటే, హరితహారం పేరుమీద పోడు గిరిజన భూములన్నిటినీ ట్రాక్టరుతో దున్ని తొక్కిస్తే, అప్పు ఎలా తీర్చాలో తెలియక ఆత్మహత్య చేసుకున్నారు. కాని ఇది మంచి విషయం కాదని, దీనిపై సమాధానం చెప్పమని అడిగాము, కాని ప్రభుత్వం నుంచి సమాధానం రాలేదు.

(కొంతమంది టిఆర్ఎస్ సభ్యుల నుంచి అంతరాయం )

ఈ అంశంపై మాట్లాడుతూ ఉంటే ఇంత అసక్తత ఈ రకంగా వ్యక్త పరుస్తుంటే మేము ఏమి చెప్పలేము. మేము అడుగుతున్న ప్రశ్నలకు సమాధానాలు రావడం లేదు. గతంలో మీరు చెప్పిన వాగ్దానాలు, చెప్పిన విషయాలు చెప్పినట్లు జరగడం లేదు, కనుక ప్రత్యేకంగా అన్ని విషయాలను అడుగుతున్నాను. మీరు ఖర్చు చేసిన దాని కంటే, ఖర్చు చేయకుండా ఉన్న అన్‌స్పెంట్ మనీ ఎక్కువగా ఉన్న లెక్కలను తెలిపాను. వీటికి సంబంధించి సమాధానం రాలేదు. వీటిని నాన్ లాప్సబుల్ ఫండ్స్‌గా ఉంచాలి, క్యారీఫర్వర్డ్ చేస్తారా, అదే విధంగా క్యారీఫార్వర్డ్ అయ్యే ఫండ్‌ను వచ్చే బడ్జెట్‌లో కలిపి అలాట్ చేస్తారా, లేదా? దీనికి కూడా సమాధానం రాలేదు. కనుక అన్ని సమస్యల పరిష్కారంగా ఈ చట్టాన్ని తీసుకువచ్చారన్న విధంగా కాకుండా, దీనిని ఎప్పటి నుంచి అమలు చేస్తారనే విషయాలను స్పష్టం చేయమని అడుగుతున్నాను.

**శ్రీ చింతల రామచంద్రారెడ్డి:–** అధ్యక్షా, ఎస్.సి కమీషన్‌ను, ఎస్.టి కమీషన్‌ను వేస్తున్నారా లేదా? అదే విధంగా

2015-16, 2016-17లో బడ్జెట్‌లో మిగిలిన నిధులను వచ్చేటటువంటి బడ్జెట్‌లోకి నిధులను క్యారీఫార్వర్డ్ చేస్తారా లేదా? అనే విషయంపై స్పష్టమైన సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను. Telangana State for Rapid Incubation of Dalith Entrepreneurs దానిలో కేంద్ర ప్రభుత్వం నుంచి 500కోట్ల రూపాయలు దళితుల గురించి ఒక నిధి పెట్టిన Stand up, Start up అని పెట్టిన దీనిలో మన రాష్ట్రం నుంచి ఎవరైనా లబ్ధి పొందేందుకు అవకాశం కల్పించామా అనే విషయాలు తెలపాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ ఎ.రేవంత్ రెడ్డి:-** అధ్యక్షా, దళితులు, గిరిజనులు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి పథంవైపు నడిపించడానికి 2013లో మేము శాసనసభలో విస్తృత స్థాయిలో చర్చించి ఎస్.సి, ఎస్.టి సబ్ ప్లాన్‌ను తీసుకురావడం జరిగింది. సమైక్య రాష్ట్రంలో ఉన్న చట్టాలను, జీ.ఓలను తెలంగాణ రాష్ట్రం పరిపాలనకు అనుకూలంగా, అనుగుణంగా మార్చుకుని, కొన్నింటిని అడాప్ట్ చేసుకుంటూ పోయింది. కాబట్టి ఇప్పుడు తెలంగాణ సమాజంలో కీలక భాగస్వామ్యం నిర్వహిస్తున్న ఎస్.సి, ఎస్.టిలకు సంబంధించిన సబ్‌ప్లాన్‌ను ఎప్పటిలోపు అడాప్ట్ చేసుకుని అవసరమైన మార్పులు చేర్పులు పూర్తి చేస్తారనే దానిపై సమాధానం చెప్పాలని కోరుతున్నాను. మంత్రి గారు మాట్లాడుతూ, ఎన్నికల మేనిఫెస్టోనే బైబిల్, ఖురాన్, భగవద్గీత అని అన్నారు. ఈ విధంగా గుర్తు పెట్టుకున్నందుకు సంతోషం. కాని ఇదే ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతి సంవత్సరం రూ. 10వేలకోట్లు ఎస్.సి అభివృద్ధి కోసం కేటాయిస్తామని, 5 సంవత్సరాలకి రూ. 50వేల కోట్లు నిధులు కేటాయిస్తామని అన్నారు. ఈ ప్రభుత్వం ఇప్పటికీ మూడు బడ్జెట్‌లను ప్రవేశ పెట్టింది, ఇంక రెండు బడ్జెట్‌లు మాత్రమే మిగులున్నాయి. మీ బైబిల్‌లో ఉన్నట్టుగా రూ. 30వేలకోట్లు ఎందుకు ప్రవేశ పెట్ట లేదు. 2014-15, 2015-16 ఈ రెండు సంవత్సరాలకు సంబంధించి పూర్తి స్థాయిలో ప్రభుత్వం రూ.5,150కోట్లు ఖర్చు పెట్టారు. రూ.20వేల కోట్లు ఖర్చు పెట్టవలసిన ఎస్.సి సబ్‌ప్లాన్‌లో కేవలం రూ.5,150కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. అంటే, దాదాపు 25 శాతం మాత్రమే ఖర్చు పెట్టారు, కనుక ఈ ఆర్థిక సంవత్సరాన్ని కౌంట్ చేసుకుంటే, ఇంకా మార్పులు చేర్పులు ఉంటాయి. కనుక మీరు ఇచ్చిన మాట ప్రకారం ఎప్పుడు ఈ చట్టాన్ని అమలు చేస్తారు, ఈ నిధులు క్యారీఫార్వర్డ్ చేస్తారా, ఒకవేళ క్యారీఫార్వర్డ్ చేస్తే ఏవిధంగా వీటిని క్యారీఫార్వర్డ్ చేస్తారనే విషయాలను తెలపాలని కోరుకుంటున్నాను. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో ప్రతి పౌరుడు, ప్రతి వ్యక్తి వివరాలను సేకరించారు కనుక రాష్ట్రంలో ఎంత మంది దళితులు, గిరిజనులు, భూమి లేని కుటుంబాలు ఉన్నాయని లెక్కలను చూపి, ఆ కుటుంబాలకు ఎప్పటిలోగా మూడు ఎకరాల భూమిని కొనిస్తారో వాటి వివరాలను చెప్పాలని కోరుతున్నాను. రాష్ట్రప్రభుత్వం వివిధ సందర్భాల్లో ప్రభుత్వం వద్ద నిధులు ఉన్నా కూడా కొనుగోలు చేయడానికి గ్రామాల్లో భూమి దొరకడం లేదని చెబుతున్నది. కనుక మీ వద్ద ఎకరాకి దాదాపు 5 లక్షల నుంచి 6 లక్షల రూపాయలు పెట్టి భూమిని కొనిస్తామని పెట్టారు. ప్రతి దళితునికి మూడు ఎకరాలంటే రూ. 15 లక్షల నుంచి 18 లక్షలు ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది కనుక ప్రతి భూమి లేని దళిత కుటుంబానికి రూ. 15 లక్షలు ఆర్.డి.ఓ మరియు భూమి అనుభవదారుడు ఉన్నాడో వీరి ఇద్దరి పేరుపై బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తే దాని ద్వారా వచ్చే ఇంట్రెస్ట్‌తో ఆ కుటుంబం బాగు పడే అవకాశం ఉంటుందని ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను. మంత్రిగారు 9వేలకు పైగా ఎకరాలు భూములిచ్చారని తెలిపారు. నల్గొండ జిల్లాలోని, అరవపల్లి మండలంలోని నాగారం గ్రామంలో 76 మంది దళితులు, ప్రభుత్వానికి అప్లికేషన్లు పెట్టుకున్నారు. అందులో 68 మందికి అర్హత ఉందని తేల్చారు, కాని ఒక్క ఎకరా భూమి కూడా ఇవ్వలేదు. నాగారం అనే గ్రామంలో గుంతకళ్ల జగదీష్‌రెడ్డిగారు మంత్రిగా ఉన్న సొంత ఊరులోనే ఒక దళితునికి ఒక ఎకరా భూమి ఇవ్వలేదంటే, ఈ రోజు దళితులకు భూములు ఇస్తున్నామని చెబుతున్న దానిలో ఏ రకమైన డీవియేషన్ ఉందో ఒక్కసారి ఆలోచన చేయవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

**6.30 సా.** దళిత కాలనీలలోని ఎస్‌సిలకు ఉచిత కరెంటును ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. గత ప్రభుత్వాల నుంచి ఈ రోజు వరకు వారికి కరెంటు ఇవ్వలేదు. నల్గొండ జిల్లాలో ప్రధానంగా కాటిపాక యాదయ్య S/o ఊసయ్య, మాదిగ ఎస్‌సికాలనీ, అంగడిపేట్ చెందూర్ మండలం అతను ఎస్‌సి ఉచిత కరెంటు వాడుకుంటున్నాడని నోటీసు ఇచ్చి డబ్బులు కట్టమని కేసు పెట్టారు. ఎస్‌సిలకు ఉచిత కరెంటు ఇవ్వాలని ప్రభుత్వ స్కీమ్ ఉంటే ఎందుకు ఈ విధంగా అక్రమ కేసులు పెడుతున్నారు. ఈ నోటీసును కూడా మీ దగ్గరకు పంపిస్తున్నాను. వాళ్ల మీద పెట్టిన కేసులను తొలగించవలసినదిగా కోరుతున్నాను. గిరిజనులకు సంబంధించి..

(మైక్ కట్ చేయబడింది)

**శ్రీ సున్నం రాజయ్య:-** అధ్యక్షా, ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ చాలా ముఖ్యమైన అంశం. సభలో ముఖ్యమంత్రిగారు ఉంటే బాగుండేది. టిఆర్ఎస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సర కాలంలో దారి మళ్లించిన

డబ్బులను మళ్లీ వేంటనే ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్‌కు ఖర్చు చేయాలని కోరుతున్నాను. గిరిజనులకు ఇస్తున్న మూడు ఎకరాల భూమిని ఎప్పటిలోగా ఇస్తారు. అదే విధంగా తమరి జిల్లాలో ఉన్న భూముల కోసం గిరిజనులను ఖాళీ చేయిస్తున్నారు. దానిని వెంటనే ఆపవలసినదిగా కోరుతున్నాను. అదే విధంగా 10 శాతం రిజర్వేషన్లు ఎప్పటి నుంచి అమలు జరుపుతారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా అనేక ఉద్యోగాల నోటిఫికేషన్ పెట్టారు. ఒక్క ఉద్యోగం కూడా గిరిజనులకు కేటాయించలేదు. వారికి కూడా కేటాయించవలసినదిగా కోరుతున్నాను. అదే విధంగా సబ్సిడి రుణాలను ఎప్పటిలోపు పూర్తి చేస్తారు. అలాగే ఎస్‌సి,ఎస్‌టి సబ్‌ప్లాన్‌ను నోడల్ ఏజన్సీ ద్వారా ఫుల్‌ఫిల్ చేసి వంద శాతం నిధులు దీని ద్వారా గిరిజనులక ఖర్చు చేస్తారా లేదా చెప్పమని అడుగుతున్నాను.

(కొంతమంది కాంగ్రెస్,టిడిపి సభ్యుల నుంచి అంతరాయం)

**మిస్టర్‌స్పీకర్:–** భట్టి గారు, సంపత్‌గారు మీరిద్దరూ మాట్లాడారు కదా.

**శ్రీ జి. జగదీష్ రెడ్డి:–** పెద్దలు జానారెడ్డిగారు, భట్టి విక్రమార్కగారు, రామచంద్రారెడ్డిగారు, రేవంత్ రెడ్డిగారు, రాజయ్య గారు క్లారిఫికేషన్లను అడిగారు. ముఖ్యంగా పెద్దలు జానారెడ్డిగారు హాస్టళ్లకు సంబంధించి స్టేట్‌మెంట్‌లో ఉన్న అంకెలు కరెక్టేనా అని అడిగారు. అవి కరెక్ట్‌గానే ఉన్నాయి. అక్కడ ఏమి తేడా లేదు.

**మిస్టర్ స్పీకర్:–** మంత్రిగారు ఒక నిముషం ఆగండి. సంపత్‌గారు మాట్లాడుతారు.

**శ్రీ ఎస్.ఎ. సంపత్ కుమార్:–** సార్, మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో ఏదైతే టీ ప్రైడ్ ఉన్నదో దాని గురించి నేను ప్రస్తావించాను. దాని గురించి క్లారిఫికేషన్ రావాలని నేను కోరుతున్నాను. ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ డిపార్ట్‌మెంట్ జి.ఓ.ఎం.ఎస్. నెం.29, తేది.29.11.2014లో మీరు చెప్పింది ముమ్మాటికి తప్పు. ఒక్క రూపాయి కూడా ఎస్‌సి, ఎస్‌టి ఎంటర్‌ప్రైజర్స్‌కు రిలీజ్ కాలేదు అన్న దానికి ఎవిడెన్స్‌గా జి.ఓ.ను కూడా ఇస్తున్నాను. Government will have to create Fund ie., Rs.200.00 crores for SCs and Rs.100.00 crore for STs. కనీసం ఒక్క రూపాయి కూడా రిలీజ్ కాలేదు. దాని గురించి క్లారిఫై చేయాలని అడుగుతున్నాను. కళ్యాణ లక్ష్మీ కోసం లక్షరూపాయలు ఇవ్వమని కోరాము. మీరు దాన్ని ఒప్పుకుంటున్నారా లేదో చెప్పవలసినదిగా కోరుతున్నాను. సబ్సిడీ గురించి పెద్దలు జానారెడ్డిగారు అడిగారు. 2016–2017 సబ్సిడీ ఇంకా మొదలు కావడం లేదు. వేలాది మంది దాని కోసం ఎదురుచూస్తున్నారు. ఆ విషయంలో కూడా క్లారిటీ ఇవ్వమని కోరుతున్నాను. (మైక్ కట్ చేయబడింది)

(కొంతమంది కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

**శ్రీ జి.జగదీష్ రెడ్డి:–** అధ్యక్షా, కొంత మంది సభ్యులు క్యారిఫార్వర్డ్ గురించి అడిగారు. అటువంటివి ఏమి లేదు. చట్టానికి సంబంధించి విక్రమార్కగారు అడిగినట్లు తప్పకుండా చట్టంలో సవరణలు తెచ్చుకోవలసిన అవసరం ఉన్నది. చట్టాన్ని చేసి రూల్స్ ఫ్రేమ్ చేసుకుంటామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాము.

**శ్రీ కె.జానారెడ్డి:–** కొన్ని విషయాల గురించి మా సభ్యులు మాట్లాడుతారు.

(కొంతమంది కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:–** జానారెడ్డిగారు, మంత్రిగారు పాయింట్‌వైజ్‌గా సమాధానం చెప్పారు.

(కొంతమంది కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:–** మీరు ఏమంటున్నారు ప్రొటెస్ట్ చేస్తారా?, ఎల్‌ఓపి గారు మీ తరపున వాళ్లు చెబుతున్నారా?

(At that juncture Sri K. Jana Reddy, Leader of Opposition swayed his Head in affirmation)

Ok. I am allowing for protest.

**శ్రీ మల్లు భట్టి విక్రమార్క:–** అధ్యక్షా, ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ చాలా ముఖ్యమైనది. దీనికి సంబంధించి ఇప్పటివరకు జరిగిన చర్చల ద్వారా రాష్ట్రప్రభుత్వం నుంచి మేము ఆశించిన విధంగా పెద్ద ఎత్తున మీరు సమాధానం చెప్పలేదు. మేము ఆశించిన అంశాలను మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి మేము తీసుకొని వచ్చాము. ఈ సబ్‌ప్లాన్ పేరు మీద సబ్‌ప్లాన్ ఔట్‌లేలో ఎస్‌సిపికి కానీ, టిఎస్‌పికి కానీ మీరు అలాట్ చేసినటువంటి బడ్జెట్ నుంచి ఖర్చుపెట్టే దానికంటే ఖర్చుపెట్టని నిధులు 2014, 2015, 2016 సంవత్సరాలో ఎక్కువగా మిగిలిపోయాయి. అలా జరగడానికి ప్రధాన కారణం చట్టాన్ని ఈ రాష్ట్రంలో యథావిధిగా అమలు చేయలేకపోవడమే కారణం. ఈ విధంగా ఈ నిధులు దుర్వినియోగం అవుతున్నాయని చాలా స్పష్టంగా చట్టం తెలిసిన వాళ్లందరికి అర్థం అవుతుంది.

**మిస్టర్ స్పీకర్:–** ప్రొటెస్ట్ కోసం పాయింట్స్ చెప్పండి.

**శ్రీ మల్లు భట్టి విక్రమార్క:–** సార్, నేను ప్రొటెస్ట్ కోసం పాయింట్స్ చెబుతున్నాను. ప్రొటెస్ట్ చేసేటప్పుడు ఏఏ అంశాల మీద

మేము ప్రొటెస్ట్ చేస్తున్నామో చెప్పాలి కదా. సబ్‌ప్లాన్‌కు సంబంధించిన విషయం గురించి గత బడ్జెట్ సమావేశంలో కూడా చర్చ వచ్చినప్పుడు కూడా ఇదే సమాధానం ఇచ్చారు. ఇంకా బాగా చట్టాన్ని చేసుకోవాలి. కాబట్టి భవిష్యత్‌లో చట్టాన్ని అమలు చేస్తాము, రూల్స్ ఫ్రేమ్ చేస్తామని చెప్పారు. సంవత్సరం తరువాత కూడా అదే సమాధానం గౌరవ మంత్రిగారి నుంచి వస్తోంది కాబట్టి ఇది మాకు సమ్మతంగా లేదు కాబట్టి ఈ అంశం మీద కూడా మేము ప్రొటెస్ట్ చేయదలచుకున్నాము. ఈ చట్టం ద్వారా రాష్ట్రముఖ్యమంత్రిగారు స్టేట్ లెవల్ కౌన్సిల్ ఛైర్మన్‌గా ఉండి సంవత్సరానికి రెండుసార్లు రివ్యూ చేయాలి వారు రివ్యూ చేయడం లేదు కాబట్టి ఈ అంశంపై కూడా మేము ప్రొటెస్ట్ చేస్తూ ఉన్నాము. ట్రైబల్ సబ్‌ప్లాన్‌కు సంబంధించిన నిధుల సక్రమంగా ఖర్చుపెట్టడం లేదు. డీవియేట్ అవుతున్నాయి కాబట్టి దానికి వ్యతిరేకంగా ప్రొటెస్ట్ చేయదలచుకున్నాము. అలాగే మిగిలిపోయినటువంటి నిధులను క్యారీ ఫార్వడ్ చేయకుండా నాన్‌ల్యాప్సబుల్‌గా ఉంచి రాబోయో సంవత్సరంలో కలిపి ఖర్చు పెట్టకుండా ఉండే విధానంలో స్పష్టత ఇవ్వనందుకు మేము ప్రొటెస్ట్ చేయదలచుకున్నాము.

6.40 సా. ఈ రకంగా ఈ రాష్ట్రంలో దళితులకు, గిరిజనులకు ఈ చట్టం ద్వారా వచ్చే ఆర్థిక స్వాతంత్ర్యం గాని, సామాజిక ఆత్మ గౌరవం గాని రాకుండా అడ్డు పడుతున్న ఈ ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా మేము ప్రొటెస్ట్ చెబుతున్నాము.

**మిస్టర్ స్పీకర్: –** మీరు ప్రొటెస్ట్ చెప్పారు. ప్రొటెస్ట్ కూడా పదిసార్లు చెప్పడం అనేది ఉంటుందనే విషయం గౌరవ సభ్యులు మీకే తెలియాలి.

**శ్రీ మల్లు భట్టి విక్రమార్క: –** ఈ అంశాలన్నింటి మీద మేము సంతృప్తి చెందలేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వం దళిత గిరిజనులకు సంబంధించిన నిధులను ఖర్చు పెట్టకుండా డైవర్ట్ చేస్తున్నందున అన్నీ మోస పూరిత లెక్కలు చెబుతున్నారు కాబట్టి మేము ప్రొటెస్ట్ చేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

( కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

**శ్రీ ఎ.రేవంత్ రెడ్డి: –** మంత్రి గారు ఇచ్చిన నోట్‌లో తెలంగాణ బిడ్డలు పూర్ణ, ఆనంద్‌లు ఎవరెస్ట్ శిఖరం ఎక్కారని అభినందించారు. పి.వి.సింధు ఒక మెడల్ తెచ్చిందని 4 కోట్ల రూపాయలు ఇవ్వడమే కాకుండా జూబ్లిహిల్స్‌లో అత్యంత ఖరీదైన ప్రాంతంలో వెయ్యి గజాల స్థలాన్ని కూడా కేటాయించారు.

**మిస్టర్ స్పీకర్:–** రేవంత్ రెడ్డి గారు సింధుకు, ప్రొటెస్ట్‌కు సంబంధం ఏమిటి. మీరు ప్రొటెస్ట్ చెప్పాలనుకున్నారు చెప్పండి.

**శ్రీ ఎ.రేవంత్ రెడ్డి:–** ప్రొటెస్ట్ ఎలా చెప్పాలో కూడా మీరే చెబితే ఎలా సార్. పూర్ణకు, ఆనంద్‌లకు హైదరాబాద్‌లో ప్లాట్‌లు కేటాయించనందుకు గాను ఎస్.సి. ఎస్.టి. కమీషన్ల నియమించనందుకు గాను, గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు ఇవ్వనందుకు గాను, దళితులకు, భూమి లేని పేదలకు భూములు ఇవ్వనందుకు గాను, సంబంధిత శాఖ మంత్రిగా ఒక దళితుణ్ణో, గిరిజనుణ్ణో నియమించనందుకు నిరసనగా ఒక ఉన్నత వర్గానికి చెందిన వ్యక్తిని మంత్రిగా నియమించినందుకు గాను, ముఖ్యమంత్రి గారు సభలోకి రానందుకు గాను నిరసన తెలుపుతూ తెలుగు దేశం పార్టీ వాకౌట్ చేస్తోంది.

(తెలుగు దేశం పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు )

**శ్రీ సున్నం రాజయ్య: –** ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్ నిధులను ఫుల్‌ఫిల్ చేయనందుకు గాను, అమలు పూర్తిగా ప్రభుత్వం ఇవ్వనందుకు సి.పి.ఎమ్. పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాము.

**శ్రీ జి. జగదీష్ రెడ్డి: –** వాస్తవానికి ప్రభుత్వం దళితుల, గిరిజనుల సంక్షేమం పట్ల ఎంత చిత్త శుద్ధితో ఉందనే విషయాన్ని ఈ రోజు ప్రజలంతా గమనించారు. ఆ బెంచీల వైపు ప్రతి పక్షాల వైపు నుంచి సభ్యులు లేచినప్పుడు ఇటు వైపు పాలక పక్షం నుంచి చిన్న అభ్యంతరం కూడా రాలేదు. వారికున్న సమయానికి మించి తమరు ఇచ్చారు. దళితుల గురించి, గిరిజనుల గురించి చర్చ జరుగుతోంది, కాబట్టి వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నానికి ప్రతిపక్షాల నుంచి కూడా సహకారం లభించి, ఇంకా మంచి సూచనలు ఏమన్నా వస్తే అందరం కలిసి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ముఖ్యమంత్రి గారు ఆశిస్తున్నారు కాబట్టి ఈ రోజు ఇన్ని గంటల చర్చకు అవకాశం లభించింది. వారు అడిగిన దానికి క్లారిఫికేషన్స్ ఇవ్వాల్సిన బాధ్యత మాకు ఉంది, కాబట్టే ప్రతి విషయానికి కూడా స్పష్టంగా సమాధానం చెప్పాము. సభలో లేని విషయాలను, అంతకు ముందు ప్రస్తావించిన విషయాలను, వ్యక్తిగత విషయాలను తీసుకు వచ్చి వాటికి క్లారిఫికేషన్స్ ఇవ్వలేదంటూ వారు ఏదైతే మాట్లాడారో ఆ మాటలు వింటే ప్రజలు ఏమనుకుంటారని నాకు ఇప్పుడు అనిపిస్తోంది. వంద కోళ్లను తిన్న పిల్లి తిరిగి అదే వచ్చి ఈ కోళ్లకు నివాళులు అర్పించిన విధంగా వీరి ప్రొటెస్ట్ ఉంది. ఒకటి వంద కోళ్లను తింటే ఇంకొకటి వెయ్యి కోళ్లను తిన్న పిల్లిలాగా వీరి ప్రవర్తన ఉంది.

ఈ రాష్ట్రంలో ఈ దేశంలో ఉన్న పరిస్థితులేమిటో వారే స్వయంగా చెప్పారు. ఈ రాష్ట్రంలో అనేక జిల్లాల్లో ఇంకా Barter system కొనసాగుతోంది అంత వెనుకబాటు తనముందని వారి

మాటల్లోనే చెప్పారు. 1985లోనే మా నాయకురాలు ఇందిరా గాంధి ఉత్తరాలు వ్రాసింది అన్ని రాష్ట్రాల్లో ఎస్.సి. ఎస్.టి.లను ఎలా అభివృద్ధి చేయాలో సూచించినట్లు చెప్పారు. ఆ ఉత్తరం వ్రాసాకవారే ఈ దేశాన్ని 25 సంవత్సరాలు పాలించడం జరిగింది. ఆ ఉత్తరం వ్రాసాకనే ఈ రాష్ట్రాన్ని 16 సంవత్సరాలు వారు, 16 సంవత్సరాలు వీరు ఇద్దరూ కలిసి పరిపాలించారు. మీరిద్దరూ ఉద్ధరించిన తెలంగాణ ఇలా ఉంది. మా మిత్రుడు బాల కిషన్ చెప్పినట్లుగా ఏ వార్డులలోకి వెళితే ఏముందో ఏ బజార్లోకి వెళితే ఏముందో ఈ రోజు కనిపిస్తోంది. అధ్యక్షా, ఈ రోజు ఎవరైతే దళితులకు అన్యాయం జరిగిందని చెప్పారో దళితులకు ఆత్మ గౌరవం లేదని చెప్పారో వాళ్లే సాక్షులు, వాళ్లే పాత్ర ధారులు, వాళ్లే సూత్రధారులు. 60 సంవత్సరాల పరిపాలన ఫలితమే ఇది, మీ పాప ఫలితమే ఇప్పటికీ దళితుల, గిరిజనుల బ్రతుకుల్లో చీకట్లు ఉన్నాయన్న విషయం దేశ ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు అందరికీ తెలుసు.

సబ్ ప్లాన్ నిధులే కాకుండా ఇంకా ఎక్కువ అవసరమైతే కూడా ఈ ప్రభుత్వం వారి కోసం ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉందని గౌరవ ముఖ్యమంత్రి గారు స్పష్టంగా చెప్పారు. చట్టాలు మేమే తయారు చేసి, అమలు చేసామని గొప్పగా గంట సేపు వారు ఉపన్యాసాలు ఇచ్చారు. మీరు తయారు చేసి అమలు చేసిన చట్టం ఏదైతే ఉందో దాంట్లో ఒక అక్షరం కూడా ఈ రోజు ఈ ప్రభుత్వం డీవియేట్ కాలేదు. దాంట్లో కొన్ని లోపాలున్నాయి, దళితులకు, గిరిజనుల అభివృద్ధికి సంబంధించి అనేక అంశాలను రూపొందించాల్సిన అవసరం ఉంది. వారి జీవితాల్లో వెలుగులు నింపాల్సిన అవసరం ఉందని స్పష్టంగా చెప్పాము. అన్నింటికి మించి ప్రధానంగా దళితుల జీవితాల్లో చైతన్యం రావాలంటే వారికి ముందుగా విద్యను అందించాలి. మొత్తం ఒక తరానికే సరైన పద్ధతిలో ఆ విద్యను అందించగలిగితే ఇక ఆ సమాజం అద్భుతంగా ఎదుగుతుందని ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారు ఒక మహోన్నత ఆలోచనతో స్ఫూర్తితో ఆ వైపుగా అడుగులు వేస్తున్నారు. ముఖ్యమంత్రి గారికి అతి ఇష్టమైన ప్రణాళిక ఏదైతే ఉందో కె.జి. టు పి.జి. దాన్ని కూడా ముందుగా దళితులు గిరిజనుల కోసం ప్రవేశ పెట్టి అందుకు కావాల్సిన మొత్తం నిధులను కూడా అందించడం జరిగింది. ఏ విషయంలోను వారు అసంతృప్తికి గురి కాకుండా చూడాలన్నదే మా ఉద్దేశం. మహిళలకు డిగ్రీ కళాశాలలు కావాలన్న విషయం ఒక్కసారైనా వీరి దృష్టికి వచ్చిందా అధ్యక్షా. దళిత గిరిజన కుటుంబాల్లో ఆడ పిల్ల పుడితే వారిని చదివించ లేక వారికి పెళ్లిళ్లు చేయలేక కొందరు కడుపులోనే చంపేస్తుంటే మరికొందరు 9 నెలలు మోసి కని ఇష్టం లేకున్నా బాధ కల్గించే విషయమే అయినా రోడ్ల మీద వదిలేసి వెళుతున్నారు. మరికొందరు ఐదారు సంవత్సరాలు పెంచిన తరువాత అమ్మాయిలు భారమౌతున్నారని అమ్ముకుంటున్నారు. ఈ విషయాలను ఒక్క రోజైనా వీళ్లు ఆలోచించారా అధ్యక్షా. కానీ ముఖ్యమంత్రి గారి దృష్టికి ఈ విషయాలు వచ్చిన వెంటనే ఎంత ఖర్చు అవుతుందనే విషయాన్ని ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా వెంటనే వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి ఆ కుటుంబాల్లోని ఆడ పిల్లల పెళ్లిళ్ల కోసం కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రారంభించి పెళ్లి చేసుకోబోయే అమ్మాయికి రూ.51 వేలు ఇచ్చేలా కార్యక్రమాన్ని చేపట్టారు.

టి.ఆర్.ఎస్. మేనిఫెస్టోలో ఉన్న ప్రతి అంశాన్ని కూడా చెప్పాము. ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా చెప్పారు, తెల్లారే సరికి ఏదో మాయ చేస్తున్నామని అనుకోవద్దు అది సరైనది కాదు దేనికైనా ఒక స్పష్టత ప్రణాళిక ఉండాలని చెప్పారు. ముఖ్యమంత్రి గారికి ఒక స్పష్టమైన ప్రణాళిక ఉంది. ఈ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెం.1 రాష్ట్రం కావాలని, ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరు సమానమైన హక్కులతో ఉండాలని ఈ రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డ దళితుడైనా, గిరిజనుడైనా, మైనారిటీ అయినా వెనుకబడిన వర్గానికి చెందిన వాడైనా ప్రపంచంలో ఎవరితోనైనా పోటీ పడే విధంగా ఆత్మ విశ్వాసంతో కళాశాల నుంచి బయటకు వెళ్లాలని చెప్పి దానికి కావాల్సిన ఎన్నో ప్రణాళికలు తయారు చేసి, మీరు ఏమి చేసారో చూడకుండా మీ విషయాలను కూడా ప్రస్తావించకుండా మేము ఏమి చేస్తున్నామో మాత్రమే చెప్పాము. దళిత గిరిజనుల అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్న మా ప్రభుత్వం మీరు ఎవరూ కలిసొచ్చినా రాకపోయినా, మీకు ఎవరికీ దళితుల మీద ప్రేమ లేకపోయినా కేవలం రాజకీయాలు ఓట్ల గురించి మాత్రమే మీరు దళితుల గురించి మాట్లాడినా నిజమైన దళిత ప్రేమికుడిగా మా ముఖ్యమంత్రి గారు దళితులు గిరిజనుల మొహాల్లో తప్పకుండా వెలుగులు తెస్తారని, వారి మొహాల్లో వెలుగులు చూసిన రోజే సంతోషపడతానని వారు ప్రతి సందర్భంలో చెప్పారు. ఆ రోజు కోసం తప్పకుండా ఎదురు చూస్తామని, దాని కోసమే మా ప్రయత్నం ఉంటుందని తమరి ద్వారా తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**MR. SPEAKER: –** With the consent of the House and in relaxation of the Proviso to Rule 16 of the Rules of Procedure and with the leave of the House, the House is adjourned to meet again at 10.00 AM on Tuesday, the 17th January, 2017.

(The House then adjourned at 06.49 PM to meet again at 10.00 AM on Tuesday, the 17th January, 2017).

*****

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."